ఓం

శ్రీ వీరశైవ సిద్ధాంత శిరోమణి

గ్రంథకర్త:

డాక్టర్ కె. యమ్. రుద్రప్ప

L. M. S., L. C. P. S., D. P. H.,

ప్రతులు ౧౦౦౦

"పంచాక్షరీ" (ప్రింటింగ్ వర్క్సు) నందు సుముద్రితము.

హైద్రాబాద్ దక్కన్.

వెల ౨రూ. మే. 1938

పీఠిక

ఈ వీరశైవ మ గ్రంథము వివిధ ప్రమాణములచేత వీరశైవమత తత్వములను, ఆచారములను సిద్ధపరచి, సర్వ భాషయందు శ్రమవహించి వ్రాయబడినది. ఈ గ్రంథమును వ్రాయుటయందు యేమీ పక్షపాతబుద్ధియు గలుగకుండ, సద్వివేకము నుపయోగించి, విశాలహృదయముతో, ఆలోచించి, నేక సమాణములు సంగ్రహింపబడి వి కపోల కల్పితము లిందేమియు లేవు. ఆగమ సిద్ధాంతములనే ముఖ్యవీరశైవ మత ప్రామాణ్యములుగా న తన్మత ప్రతిపాదనకై అనేక ప్రామాణ్యములు వేదోపనిషత్పురాణే తిహాసములనుండి కూడ జూ ంప బడినవి. ఈ గ్రంథావలోకన వలన వీరశైవమతము బహుసులభముగా దెలియనగును. ఇందు ప్రతిపాది పబడిన ప్రతి అంశము సూక్ష్మ రూపముగ వివరించిన గ్రంథ నిజతత్వము తెల్లమగునని ఈ ప్రస్తావన వ్రాయబడినది.

౧ వీరశైవమత ప్రా :— వీ శైవులు శివ సృష్ట్యారంభము నందే ప్రమథ గణములై యుద్భవించి రనియు, తద్గణ వంశజులే ఆచార్యుల యు తదాచార్య ప రంపరయే భక్త మాహేశ్వరులనియు, భ మాహేశ్వరు లందు భేదబుద్ధి కల్పిత మనియు ని ర్ణయింప బడినది ఇదియే అప్రాకృత సృష్టియన బడుచున్నది. వీరియందు గురుశిష్య తారతమ్యమే కాని వేరులేదు.

౨ వీర శైవమత గ్రంథములు:— శివోక్త శివాగమములే ముఖ్య ప్రామాణ్యములు. ఇతర గ్రంథములు త తాభిప్రాయ ప్ర పాదితము లనియే ఒప్ప బడుచున్నవి. లేకున్న ఆధా గ్రంథములుగా గ్రహి పబడవు.

3 వీరశైవమతదేవత:— వీరశైవులు యుడైన శివుని మా మే ధ్యేయుడని నమ్మి అర్చింతురు. శివేతర దేవతార్చనాదులను నిషేధింతురు.

౪ వీరశైవసిద్ధాంతము:— శివుడు శక్తివిశిష్టుడు కనుక క్తివిశిష్టాద్వైతమే వీరిమతము. సర్వప్రమాణ సిద్ధమైన ఈ ప్రకృతిరూప ప్రపంచము శివుని పరిణామ భూతమైయున్నందున శివస రూపమనియే నమ్ముదురు. అప్రమాణభూతమిథ్యా వాదమును నిషేధింతురు.

౫ వీ శైవగోత్రములు:— వీరశైవులకు ఆచార్యఋషిగోత్రములు లేవు. శివప్రతాపాదిగుణములెమూర్తివంతములై నంది, భృంగి, వీర, వృషభ, స్కంధ యనువారు ఐదుగురు గోత్రాధి కారులైరి. వీరిగోత్రి ద్భవు పంచాచార్యాదులు. కనుక వీరశైవులకు నంద్యాదులే మూలపురుషులని సిద్ధమగుచున్నది.

వీరశైవమతమును శివుడు పార్వతికి మరియు స్కందునకు బోధించి యున్నాడు. స్కందుడు నంద్యాదులకు మరియు నందా దుల వలన ఇతరాచార్యులకు బోధ యయిన దని తెలియుచున్నది.

౬ వీరశైవమతాచార్యులు:— ప్రతియగమందు శివాంశ సంభూతులైన పంచాచార్యులు వీరశైవ మతోద్ధారముకై వేరువేరు నామములచే నవతరించి వభక్తిని విశ్వమునందంతట వ్యాపింపజేసిరి.

౭ వీరశైవము:— శివుని బో ంచు మతమే శైవము. తన్మతము నాచరించు వారే శైవులు. ఈ శైవుల యందు శివవ్రతమును దీక్షాపూర్వకముగా నాచరించువారే వీరశైవులు. వీరవ్రతముగా నాచరింపబడిన శైవమే వీరశైవమన బడుచున్నది. ఇదియే సర్వోత్కృష్టమైన మతము.

౮ వీరశైవమతధ్యేయము:— శివైక్యమను మోక్షమే ముఖ్యధ్యేయము వీరశైవుడు క్షణిక సుఖప్రదమైన స్వర్గాది సుఖముల నాశింప కుండును.

౯ వీరశైవలక్షణములు - వీరశైవుడు:— శివుడు నిరాకార మూర్తి యైనందున మోక్ష ప్రాప్తికొరకు సాకార వస్తువునందే నిరాకారమూర్తిని భావించి శివలింగ రూపమున పూజించును. శివలింగము నెల్లప్పుడు ధరించును శివదీక్షయే అతని సంస్కారము లింగార్చనయే. అష్టావరణ, పంచాచారములే నియమిత ధర్మాచరణములు. షట్స్థలమే షడంగ యోగము భక్తి జ్ఞాన, వైరాగ్య ములే సాధన మార్గములు. ఇదియే శివవ్రతము. ఈ వ్రతమును ఆజీవాంతము పాలించుటయే వీరశైవుని లక్షణము.

౧౦ వుడు:— శివునకు బ్రహ్మము, ఓంకారము, ప్రణవము, లింగము, యనునవి పర్యాయ వాచకములు అనేక నిగమాగమ ప్రమాణములచే శివుడే జగదుత్పత్తి స్థితిలయ నిగ్రహానుగ్రహ సమర్థుడనియు, బ్రహ్మవిష్ణురుద్ర ఈశ్వర దాశివాగ వతలకు సమస్తచరాచర ప్రపంచమునకు జనకుడనియు, సర్వోత్కృష్టుడని ప్రతిపాదింప బడినది

౧౧ వపూజ సనాతనత్వము:— బ్రహ్మాదిమనుష్య పర ంతము శివుని లింగరూపముగా జించి తమతమ పదవులను బొందిరి. వీరిలో కొందరుస్థావర లింగమును ప్రతిష్ఠించి పూజించిరి. మరికొందరు శరీర త్రయములందు లింగత్రయ ధారణము గావించుకొని లత్రయములను వదలి సదా లింగార్చకులై మోక్ష

మును పొందిరి. ఈ లింగధారులే వీరశైవులు. బ్రహ్మవిష్ణ్వాది దేవతలు, గౌతమాది ఋషులు మొదలైన వారు శివలింగ ధారణ శివార్చనాదుల వలన తమ ఇష్టార్థములను పొందిరి. యని అనేక ప్రమాణములు చూపింప బడినవి. కనుక శివపూజ ఆదికాలమునుండియే రూఢిలో యున్నదని అవగతమగుచున్నది.

౧౨ శివాధిక్యము:— వేదములు రుద్రనామము చేతనే శివుని స్తోత్రము చేయుచున్నవి. ఉపనిషత్తులు పర శివ బ్రహ్మమునే బోధించుచున్నవి పురాణములు సాకార శివ లింగపూజనే చాటుచున్నవి. బ్రహ్మవిష్ణ్వాదులు శివస్తుతి జేయుచు శివునే అధికునిగా జెప్పిరి. ముముక్షువులు శివునియందే మోక్షమును గాంచిరి కనుక శివుడే సర్వశ్రేష్ఠుడని ప్రతిపాదింప బడినది.

౧౩ శివతత్త్వము:— చిచ్ఛక్త్యాత్మకుడైన శివుడు సృష్టి చేయ సంకల్పించుకొని చిచ్ఛక్తిని విస్తరింపజేసి తానందు ప్రవిష్టమానుడై శివ, శక్తి, సదాశివ, ఈశ్వర, శుద్ధవిద్యాయను ౫ శుద్ధతత్త్వములను, మాయా, కలా, అశుద్ధవిద్యా, రాగ, కాల, నియతి, పురుష, యను శుద్ధాశుద్ధ తత్త్వములను, ప్రకృతి, బుద్ధి, అహంకార, మనస్సులను అంతఃకరణ పంచ జ్ఞానేంద్రియము, పంచ కర్మేంద్రియము పంచ తన్మాత్రలు, పంచ భూతములను, ఇరువది నాలుగు అశుద్ధ తత్త్వములను మొత్తము ౩౬ శివ తత్త్వములను సృష్టించెను ఈ ౩౬ తత్త్వములచే కూడినదే చరాచరాత్మక ప్రపంచము. ఇది శివునికన్న భిన్నమైనది గాదు. ఇది శివుని వలెనే సత్యమైనది. ఈ తత్త్వములందు మార్పులు గలుగు చుండును గాని నాశము గలుగదు.

౧౪ శివసృష్టి:— శివునిచే సృష్టింప బడిన ప్రపంచమునకు వస్తుతః అభేదము వ్యక్తితః భేదము సూచింప బడెను. అనగా బంగారము చేసిన సొమ్ములు బంగారము గనుక. వికారములే కాని అన్యము కానట్లు, ప్రపంచము శివస్వరూపమనియే వీరశైవులు భావించు చున్నారు. లేనిది పుట్టవనియు సమస్తము బీజరూపముగ శివునియందు అడగియున్నదనియు వీరి అభిప్రా

రూప శివయోగము శివజ్ఞానము రెండును ముఖ్యమైనవి యోగము లేని జ్ఞానము, జ్ఞానముగలుగని యోగము రెండును వ్యర్థములు.

౧౬ లింగము:— "లీనంగమయతీతి లింగం" ఏపరశివబ్రహ్మము నందు సమస్తము లయించి మరల పుట్టు చున్నదో అదియే లింగము. అనగా చరాచరాత్మక విశ్వమే లింగమని తెలియ వలెను. లింగ బాహ్యము ఏదియు లేదు. కనుక అట్టి విశ్వమయ శివలింగమే వీరశైవులకు పూజనీయమైనది. ఈపరశివలింగమునే వేదములు ఉపనిషత్తులు ఆగమములు పురాణములు పూజకు యోగ్యమని బోధించుచున్నవి. బ్రహ్మాదులు పూజించుచున్నారు. కనుక లింగ పూజ సనాతనత్వము సిద్ధించుచున్నది.

౧౭ లింగధారణము:— వీరశైవులు సర్వకాలావస్థల యందును గురుదత్త లింగమును శరీరముపై ధరింతురు లింగధారణమే వీరిధర్మము. ఆ లింగమును త్రికాలములందు కరపీఠమునందు మాత్రమే పూజింతురు. స్థావరలింగ పూజాదులను వీరశైవులు నిషేధింతురు లింగధారణయుక్త లింగార్చనమే వీరశైవధర్మము.

౧౮ లింగాంగ సామరస్యము:— అంగమే జీవుడు, లింగమే శివుడు ఈరెండిటి ఐక్యసంబంధమే లింగాంగ సామరస్యము. అనగాజీవుడు వస్తురూపుడైనను అజ్ఞానమను మాయాశక్తిచేత ఆవరింపబడి దేహమే నేనని తెలిసి సుఖ దుఃఖాదులను తాపత్రయాదులకు లోబడి తననిజస్వరూపము మరచి యుండి జీవత్వముపొందును. గురుముఖమువల్ల తననిజజ్ఞానము గలిగినంతనే జీవగుణముల బాసి "అహంశివోహం"యను దృఢనిశ్చయ మనస్కుడై శివైక్యము పొందును. ఇదియే శివజీవైక్యము. ఇదియేవీరశైవుల సిద్ధాంత రహస్యము.

౧౯ శివదీక్షా:— వీరశైవులకు గురువునాశ్రయించుట, తన్మూలముగ అజ్ఞాననాశనము గావించుకొని జ్ఞానమును ప్రాప్తించు కొనుట యనునదే దీక్షానామ మబడుచున్నది అట్టిగురుకారుణ్యము గాకున్న లింగపూజాదులు నిరర్థకమగుచున్నవి. వీరశైవులందరు ఈ జ్ఞానైకదీక్షను పొందుటయందును లింగధారణ లింగార్చనాది వకర్మలయందు స్త్రీ పురుషులిద్దరికి సమానాధికారము గలదు.

౨౦ అష్టావరణములు:— గురు, లింగ, జంగమ, భూతి, రుద్రాక్ష, మంత్ర, తీర్థ, ప్రసాదములను నవే అష్టావరణములు ఇవి గలవాడే వీరశైవుడు.

౨౧ పంచాచారములు:— మనోబుద్ధిచిత్తాహంకారములను కుదుర్చు మార్గములు.

౧ లింగాచారము. శివదీక్షనుపొంది ఓంకారాత్మకమైన లింగమును పూజించుట లింగమును తన ప్రాణముగా భావించుట.

౨ సదాచారము. ఎల్లప్పుడు సుచిస్నాతుడై పవిత్రమనో భావముతో వర్తించుట.

3 శివాచారము. శివుని యందే ఐక్యమగుట. శివేతర దేవతలను పూజించకుండుట

౪ గణాచారము. కుల శీలములను పాలించుట.

౫ భృత్యాచారము. గురు లింగ జంగములందు భక్తి, లింగాంగులందు అనురక్తి, దుర్గుణములందు విరక్తి, సమస్త ప్రాణి సమూహమునందు అనురక్తి గలిగియుండుట.

ఈ పంచాచారముల ప్రతి వీరశైవుడు తనకర్తవ్యమని ఆచరించును. లింగైక్యమును గావించు ఆ మేల్మి షట్‌స్థలములు. ప్రతివీరశైవుడు కర్మ జ్ఞానోభయాత్మకమైన ఆరు స్థలములను బొంది మోక్షమును లింగైక్యమును పొందవలెను. లేకున్న జన్మ సార్థకము గాకుండును

ఈ ప్రకారము శాస్త్రానుభవ వేద్యమైన శైవతత్వము నానేర్చినంతవరకు సర్వజన సుగ్రాహ్యము గావలయునను తలంపుతో కృషి జేసి సమకూర్చినాను. ఈ సందర్భమున బ్రహ్మశ్రీ కావ్యతీర్థాది బిరుదాంకితులైన చివరమఠము వీరభద్ర శర్మ గారు 3-4 ప్రకరణములు పరిశీలించి ప్రకటనార్హమని తెలిపి నందులకు ఎంతయు కృతజ్ఞుడను. "పంచాక్షరీ" ముద్రణాలయమువారు అచ్చుతప్పుల దిద్దుటలో ఎంతయో కృషి జేసి యుండిరి. వారికి గూడ నా కృతజ్ఞతను దెలుపుచు, శైవ మహాజనులు ఈ గ్రంథమును లెస్సగ ఆదరింతురని విశ్వసించుచు విరమించుచున్నాను.

డాక్టర్. కె. యమ్. రుద్రప్ప,
చుడీ బజారు, హైద్రాబాద్ ద.

విషయసూచిక.

౧ ఆగమ పరిజ్ఞానము ౧

మోక్ష శాస్త్రము.	౨
వేదములు.	౫
ఉపనిషత్తులు.	౬
ఆగమములు	౭
ఆగమములు స్వతః ప్రామాణ్యములు	౧౦
శివాగమములు వైదికములు	౧౪
శివాగమములు.	౧౫
ఆగమబోధ.	౧౮
ఆగమ సిద్ధాంతము.	౨౪

౨ వీర శైవము ౨౯

పాశుపతము.	౩౨
షడ్దర్శనములు.	౩౫
శైవమత సప్త సోపానములు.	౩౭
శైవభేదనిరూపణము.	౩౯
శైవభేదములు	౪౦
సామాన్య శైవము.	౪౧
మిశ్ర శైవము.	౪౧
శుద్ధ శైవము.	౪౨

౩ శివతత్త్వము. ౫౩

శివతత్త్వస్వరూపము.	౫౪
శివుడే ఓంకారస్వరూపుడు.	౫౯
శివ సర్వాత్మకత్వము.	౬౦
శివుడే బ్రహ్మము.	౬౫
శివాధిక్యము.	౬౮
శివుడే జగత్కారణుడు.	౭౫
శివుడే పూజనీయుడు.	౮౩
శివశక్తి విశిష్టత్వము.	౮౭
శివపురుషత్వము.	౯౨
శివసృష్టి	౯౩
శివగణోత్పత్తి	౯౯
శివుడే పశుపతి.	౧౦౨
శివ స్తుతి.	౧౦౫

౪ లింగతత్త్వము. ౧౧౭

లింగశబ్దార్థము.	౧౧౭
శివలింగ స్వరూపలక్షణము.	౧౧౯
ఓంకారమే శివలింగము.	౧౨౧
శివలింగ పరబ్రహ్మత్వము.	౧౨౨
లింగధారణ ప్రతిపాదన.	౧౨౩
లింగధారణార్చనసనాతనత్వము	౧౪౦

అంతర్లింగము. ౧౫౪
భావలింగము. ౧౫౫
కరపీఠార్చనము. ౧౫౯
లింగపూజాఫలాఫలములు. ౧౬౧

౫ శివయోగము. ౧౬౫

శివయోగాంగములు. ౧౬౭
జ్ఞానమార్గము. ౧౬౮
భక్తిమార్గము. ౧౬౮
కర్మమార్గము. ౧౬౯
ధ్యానమార్గము. ౧౭౦
శివజ్ఞానము. ౧౭౨
తత్త్వవివేచనము. ౧౭౮
జీవస్వరూపము. ౧౮౧
ఆత్మానాత్మవివేకము. ౧౮౭
శివభక్తి ౧౯౧
శివకర్మ ౧౯౪

౬ శివదీక్ష ౨౦౧

త్రివిధ దీక్ష ౨౦౪
దీక్షాహీనత్వము. ౨౦౭
జాతిభేద రాహిత్యము ౨౦౯
అత్యాశ్రమత్వము. ౨౧౭
పంచసూతక రాహిత్యము ౨౧౯
పునర్జన్మరాహిత్యము ౨౨౨
దహనశ్రాద్ధతర్పణాదుల నిరసనము ౨౨౪

౭ అష్టావరణములు. ౨౨౫

౧ గురువు. ౨౨౬
గురుస్వరూపము. ౨౨౭
త్రివిధగురులక్షణము. ౨౩౧
శ్రీగురుస్తోత్రము. ౨౩౩
౨ లింగము. ౨౩౩
౩ జంగమ. ౨౩౪
౪ భస్మము ౨౩౭
త్రిపుండ్రధారణమహాత్మ్యము ౨౪౧
౫ రుద్రాక్ష ధారణము. ౨౪౫
౬ మంత్రము. ౨౪౬
శివమంత్రము. ౨౫౦
ప్రణవముయొక్క మహిమ. ౨౫౨
౭ పాదోదక మహాత్మ్యము. ౨౫౭
౮ ప్రసాదము ౨౫౮

౮ పంచాచారములు. ౨౬౧

౧ లింగాచారము ౨౬౧
౨ సదాచారము ౨౬౨
౩ శివాచారము ౨౬౨
౪ గణాచారము ౨౬౩
౫ భృత్యాచారము ౨౬౪
వీరశైవుని సామాన్యధర్మములు ౨౬౫
సదాచారములు. ౨౬౬
అన్యదేవతార్చన నిరసనము. ౨౭౦
మూర్త్యుపాసనా నిషేధము ౨౭౩
విగ్రహారాధన నిషేధము ౨౭౫
భవి ౨౭౬
అర్ధశిఖాధారణ నిషేధము ౨౮౦

౯ లింగాంగసామరస్యము ౨౮౧

నిర్వాణషట్కమ్ ౨౮౫
లింగాంగసామరస్యము ౨౮౬
గురుశిష్యుల సంవాదము. ౨౮౬

౧౦ షట్స్థలములు. ౩౦౯

షట్స్థలస్వరూప నిరూపణము ౩౦౯

షట్స్థల సామాన్యలక్షణము ౩౦౮

అంగభక్తస్థలము. ౦౫

” మాహేశ్వరస్థలము. ౩౧౨

” ప్రసాది లము ౩౧౪

” ప్రాణలింగ లము ౩౧౯

” శరణ స్థలము ౩౧౮

అంగఐక్యస్థలము. ౩౧౫

లింగభక్తస్థలము. ౩౨౦

లింగ మాహేశ్వరస్థలము ౩౨౩

లింగ ప్రసాది లము. ౩౨౬

లింగ ప్రాణలింగస్థలము ౩౨౫

లింగ శరణ స్థలము ౩౩౧

లింగైక్య లము. ౩౩౪

ఓమ్

శ్రీ శివాయ నమః

శ్రీ వీరశైవ సిద్ధాంత శిరోమణి.

ఆగమ పరిజ్ఞానము

మొదటి ప్రకరణము.

శ్లో॥ యద్బ్రహ్మ ప్రవదంతి విద్ధి మతయ స్సర్వాంతరం శివం
యస్మాజ్జాత మనేకతత్త్వ నిచయం యస్మిన్పునర్లీయతే
యేనేదం ప్రతిబింబితం బహుతరం విశ్వం జగద్భాయతే
తత్తత్త్వం సతతం భజేఽమృతమయం తేజోమయం చిన్మయం॥
నమశ్శివాయ గురవే గురవే శివరూపిణే
శివలింగాయ గురవే శివాయ గురవే నమః॥

శ్లో॥ వందే శంభు ఉమాపతిం సురగురుం వందే జగత్కారణం
వందే పన్నగ భూషణం మృగధరం వందే పశూనాం పతిం
వందే సూర్య శశాంక వహ్ని నయనం వందే ముకుంద ప్రియం
వందే భక్త జనాశ్రయంచ వరదం వందే శివం శంకరం॥

వీరశైవము ఉత్కృష్టమైన శైవమతము. ఇది శైవమత మంథనము నందు జనించిన నవనీతమని కూడ జెప్ప వచ్చును. ఈమతము శివసాంప్రదాయము ననుసరించినది. ఈమతము నందు ప్రాముఖ్యముగ శివజీవైక్య సంధానము గలుగ జేయునట్టి మార్గములే బోధింపబడినవి. సంసారవిషయసుఖభోగములు తుచ్ఛములుగా నెంచబడినందున కామాది వికారములు జీవుని సంసారార్ణమునందే త్రోయునట్టివని తెలిసి, ఈఅల్ప సుఖముల నిచ్చునట్టి కామ్య కర్మల నాశ్రయించక శాశ్వ

మోక్ష శాస్త్రము.

సామాన్యముగ నేవస్తువు యొక్క గుణ ధర్మముల లేక స్వభావ నియమముల వఁవ తి మఁరియు పూర్ణ వివేచనమే ఆ వస్తువు యొక్క శాస్త్ర మనబడును. శ రశాస్త్రమనగ శరీరము యొక్క ఉత్పత్తి తిలయ రచనా వివరము. అనగా ఆరోగ్య అనారోగ్యాదుల వివేచనము. మానవ శాస్త్రమనగ మనస్సు యొక్క గుణధర్మముల మరియుమనస్సుయొక్క అహంకారము, స్మరణశక్తి,బుద్ధిశక్తి, భావనాశక్తి,సంకల్పశక్తి, మొదలైనవాని జాగ్రత్స్వప్న సుషుప్తులయు,సమాధిఅవ ల యొక్కయు, వ్యవ త వివేచనము. అదేరీతి ఆత్మయొక్క మూల స్వరూపము, స్వభావము, అజ్ఞాన వశమున ఆతనికి బంధము. జ్ఞానము వలన ఆతనికి ముక్తి ముక్తిని బొందు సాధనమార్గము. ఈసంబంధముగల అనుభవపూర్ణ వివేచనమే అధ్యాత్మ శాస్త్రమన బడును. మోక్ష ప్రాప్తియే ఈ శాస్త్రము యొక్క ఇష్టధ్యేయమై యున్నందున దీనిని మోక్ష శాస్త్రమని కూడ యందురు. వేదముల యొక్క అంత్యభాగమైన ఉపనిషత్తులందు ఈశాస్త్రము ప్రతిపాదింప బడి యున్నందున దీనికి వేదాంత శాస్త్రమని కూడ సార్థక నామము గలదు.

శైవాగమ శాస్త్రజ్ఞులు ఈవేదాంత నామక అధ్యాత్మ శాస్త్రమునే షట్ ల శాస్త్రమని యందురు. సాధకుఁడు భక్తి నుండి ముక్తస్థితికి జెందువరకు ఆరు స్థలములు గలవని శాస్త్రజ్ఞులు భావించిరి. ఈఆరు లములు లేక అవస్థలే షట్ లములన బడును. కనుక షట్ ల శాస్త్రమనగ ఆ మెట్లు గల అధ్యాత్మ శాస్త్రము.

ఇక మోక్షశాస్త్రమన నేమి? దాని మాహాత్మ్యమేమి? విచారించుట అత్యావశ్యకము. మనము మననావరించుకొని యున్న సృష్టి జడము చేతనము య రెండు భాగములుగా విభాగింప వచ్చును. జడసృష్టి స్వసంవేదరహితమైనందున దానికేవిధమైన ఎరుక అనగ ఎచ్చరిక లేకయున్నందున దానికి బంధమోక్షములు రెండు సమానమే. ఐనను చేతన సృష్టి విచారము జేయు నప్పుడు మాత్రము బంధము క్షము యను సంగతులను మనము విమరింప వలసి వచ్చును. "నేను ఉన్నాను" అను ఎరుకయే సందేహముల యొక్క జ్ఞానముయొక్కయు మూలాధా ము. సమస్త జ్ఞానమునకు అనుభవ సర్వస్వమునకు మూలభూతమైన ఎరుకను దీసివేసిన జ్ఞానమునకు అధవా అనుభవమునకు ముందు అవలంబ

నము లేక ఆశ్రయము మిగిలి యుండదు. "నేనుఉన్నాను" ఈ వాక్యములోని "నేను" అను వ్యక్తి యొక్క యదా స్వరూపమును తెలిసికొని ఆ తెలివినే స్థిరము జేసుకొని ఆ తెలివి ప్రకారమే ఆచరించు చుండుట ఆ జ్ఞాన ఆధాత్మిక ఆచరణములన బడును. తననుతాను తెలిసిననే తానుగురువగును. ఆత్మనిశ్చయ మునందే కైలాసము గలదు. "నేను"అను చిన్న శబ్దమునందు గూఢమైయున్న గహనార్థమును తెలుసు కొనుటయే జ్ఞానముయొక్క పరమావధి యనబడును మన జ్ఞాన జీవనము "కోహం" నేనెవరు? యనిప్రారంభమై "సోహం" అతడేనేను అనగా ఆత్మగాక దేహధారిని నేనుగాను అనువరకు ముగియును. ఇట్టిజ్ఞానమును గలిగించు శాస్త్రమే అధ్యాత్మ శాస్త్రమనబడును. ఆత్మను సంబంధించినదగుట వలన అధ్యాత్మ శాస్త్రమనబడును. మోక్షపరిణామియు, మోక్ష పర వసాయి యైనందున మోక్ష శాస్త్రమన బడును.

సామాన్యముగ "నేను" అనగానే ప్రతివానికి తన పాంచభౌతిక దేహము యొక్క బోధయే యగుచున్నది. కాని విచారాంతము నందు ఈ పాంచభౌతిక దేహముగాని దేహధారక ప్రాణముగాని సంకల్పవిక త్మక మనస్సుగాని, వ సాయాత్మక వాసనా క బుద్ధిగాని "నేనుగాను". "నేను ఇవియన్నిటిని మీరిన చిద్రూపసాక్షినై యున్నాను" అను తెలివి గలుగును. ఈతెలివియేఆత్మజ్ఞానము దేహాదులే తాను అను కల్పన యుండు నంత వరకు మనుష్యునకు దుఃఖాదులు ద్వంద్వములు వదలవు. నేను దేహాదుల గాను. నేను కేవలము చి యా ను అను తెలివి ధృఢమైన ఆతనికి దుఃఖము సంభవించదు. ఆతని ంద ములు ముట్టకుండును. క్షణికములైన బాల్యకౌమారాది మరియు జరా మరణాద వ లకు లోబడి యున్న ఈ దేహమే తానని మనుష్యుడు వాడుకగ తెలియు చుండును. మరియు నేన డను, పాపిని, బద్ధుడను, అజ్ఞాని నని భావించు

వీటిలో అపరావిద్య మరియు సకామ కర్మ మార్గము ఇవి మనుష్యుని పితృయాన మార్గము నుండి హీనమైన స్వర్గ లోకమునకు తీసుకొని పోవును. మరియు పరావిద్యయు, జ్ఞాన సహాయము చేత సాధకుని దేవయాన మార్గము నుండి శ్రేష్ఠమైన అమృతమైన బ్రహ్మ లోకమునకు తీసుకొని పోవును అని ఉపనిషత్తులలో ఋషులు స్పష్టముగా బోధించు చున్నారు. మన అత్యంతిక ధ్యేయము స్వర్గము గాదు, మోక్షమే యని మొదలు నిర్ధారణ చేసుకొని ముందుకు ఏకాంత వాసము, శ్రద్ధ, తపస్సు, బ్రహ్మచర్యము, ధ్యాన, యోగ, నిష్కామ కర్మ, ఆత్మ జ్ఞానము, ఈ మొదలైనవియే దాని సాధనము లని వారు నిర్ణయించిరి. ఇట్లు అక్షయ సుఖ శోధనము జేయు ఋషులు మునులు అనేక చర్చలచేత, ధ్యానము చేత, ప్రయోగాంతరములచేత, స్ఫూర్తి చేత, మరియు స్వానుభవము చేత, అంత్య నిశ్చయమును చేసిరి. ముందుకు గీతాకారులు మరియు వీరశైవ సాంప్రదాయక మహావిచార పరులు, మోక్షమను ఉపనిషత్కారుల అత్యంతిక ధ్యేయమును నమ్మే యుంచి ఆ కాలము వరకు ప్రతిపాదింప బడిన లేక ప్రచారమునకు వచ్చిన సమస్త అధ్యాత్మ మార్గముల సమన్వయమును చేసి, వాటికి భక్తిభావము యొక్క ఒప్పిదమును కల్పించి సర్వార్పణమను సులభసరళ సంపూర్ణ మరియు సమస్తులకు ముక్తద్వారమై యున్న సాధన పథమును ఏర్పరచిరి.

ఈ అధ్యాత్మ శాస్త్రము సమస్తమునకు శ్రేష్ఠమైన మానవీ ధ్యేయమును తత్సాధనమైన విశిష్ట ఉపాసనా మార్గమును లోబరచుకొని యున్నది. ఈ శాస్త్రమునకు శైవాగమములు ప్రత్యక్షముగ, మరియు వేదోపనిషత్తులు అప్రత్యక్షముగ మూలాధారములై యున్నవి. హిందూ అధ్యాత్మ శాస్త్రము నందు ఈ శైవాగమముల స్థానమును తెలియుట ఆవశ్యకము.

వేదములు.

హిందూ ధర్మమునందు వేదములే సమస్తమున కన్న హెచ్చు ప్రమాణభూత గ్రంథములు స్వయం ప్రమాణములు స్వయం సిద్ధములని చెప్పుట వాడుకగలదు. వేద శబ్దార్థము జ్ఞానము, తెలివియని అగుచున్నది. వేదములు శబ్దరూపము

చేత సృష్టితోడనే ఉత్పన్నమైనవని ఇవి పురుషక తము కానందున అపౌరుషేయములని కొందరి మతము. శుద్ధసత్తులైన కవిశ్రేష్ఠులు దేవదేవతలను మరియు ఆత్మ పరమాత్ములను గురించి దైవీస్ఫురణము చేతనో లేక దైవ్యోన్నాద తియందుండు సమయమునందో వ్రాసిన సత్కావ్యములని కొందరి మతము. ఆగమ జ్ఞానసంపన్నులైన వీరశైవులు వేదములు శివునియొక్క శ్వాస నిశ్వాసములనుండి వెడలినవనియే నమ్ముదురు. జ్ఞానము అనంతమైనందున దానిని బోధించు వేదములుకూడ అనంతములుగ ఉండవలయునని భావనగలదు. ఐనను సద్యః ఋక్-యజు-సామ మరియు అధర్వములను ఈ నాలుగు వేదములే ఉపలబ్ధమై యున్నవి. వీటియందుకూడ మొదటి మూడే మహాత్మ్యము గలవి. ఏలనన నాల్గవదైన అధర్వణ వేదము, యంత్ర, తంత్ర, మంత్ర, జారణ, మారణ, అభిచారాదులే మొదలైన సంగతులచే నిండియున్నదని కొందరందురు. మొదటి మూడు వేదములకు త యీావిద్యా, వేదత్రయీా, లేక త్రయీా, యని యను పరిపాటి గలదు. వివిధదేవతుల స్తుతిస్తోత్ర, య యాగాది కర్మములు మరియు వాటి విధివిధానము, యజ్ఞ మంత్రములు, మొదలైనవే ఈ మూడు వేదముల ముఖ్య విషయములు. వేదములయందు, బంగారపు రాశియందు మెరయుచుండు వజ్రగోళములవలె మాత్రము అక్కడక్కడ అధ్యాత్మవిషయిక మంత్రములు కన్పట్టుచున్నవి.

ఉపనిషత్తులు.

నిజమైన అధ్యాత్మ శాస్త్రము ఉపనిషత్తుల యందు ప్రతిపాదింప బడినది. ఇవి వేదముల అంత్య భాగములైనను వీటియందు అధ్యాత్మ శాస్త్రము ఉపాసనా మార్గము ప్రధానముగా చెప్పబడినందున వీటికి ధార్మిక వాఙ్మయము నందు స్వతంత్ర స్థాన మివ్వబడినది. అందువలననే వేదోపనిషత్తులని ప్రత్యేకించు రూఢి ప్రచలితమై యున్నది. ఉపనిషత్తులు అనేకములై యున్నను, ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండక, మాండూక్య, ఐతరేయ, తైత్తిరీయ, ఛాందోగ్య, మరియు బృహదారణ్యకములను ఈ దశోపనిషత్తులే ముఖ్యములు మరియు ప్రమాణ భూతములని [illegible]య బడినవి. ఆత్మానాత్మ విచారము, ఆత్మ స్వరూపము, మోక్షస్వరూపము, బ్రహ్మజ్ఞాన మార్గము, ఇవే విషయములు ముఖ్యముగ

ఉపనిషత్తులయందు చర్చింప బడినవి అందు వలన వేదములు, ఉపనిషత్తులు, క్రమముగ కర్మజ్ఞాన మార్గములను ప్రతిపాదించు నని చెప్ప వచ్చును. వేదము లందు గల కేవల కర్మమార్గమును, సకామ యజ్ఞ యాగాదులను తత్ఫలమైన స్వర్గాది భోగలోకములను ఉపనిషత్తులు హేయముగా జూచు చున్నవి. పశు వధకు కారణమైన యజ్ఞయాగాదులను నిలుపుటకే జ్ఞాన మార్గము సహాయ మైనది. వేదోక్తానేక దేవతలకు మెట్టి మహత్వము నివ్వక ఉపనిషత్తులు బ్రహ్మనే అథవా పరమాత్మునినే పరమ దైవతమని తమ ధ్యేయముగా జేసి కొని యున్నవి. సకామ కర్మమునకు బదులు నిష్కామ ఉపాసనను ముఖ్య ముగా జెప్పి "అకామ హతుడు" అనగ కామముల చేత పీడితుడు కాక యుండు జ్ఞాని పరమ బ్రహ్మానందమును పొందును, అని ఉపనిషత్కారులు విధా నము జేసి యున్నారు. మిత్ర వరుణ ఇంద్ర అగ్ని మరుద్గణాది వైదిక దేవతలకు ఉపనిషత్తులందు స్థలమే లేదనిన చెల్లును.

నిర్గుణ, నిరాకార, అనాది, అనంత, సర్వవ్యాపి, సచ్చిత్స్వరూపుడైన ఏక మేవ పరమాత్ముడే సమస్తమునకు మూల వస్తువు. ఆతని ఇచ్ఛా మాత్రము చేతనే అనేకత్వము ఐనను తత్వతః అతడే ఎల్లెడల గలడు. ఓంకారాది ప్రతీ కముల చేత అతడుపాస్యుడు. శ్రద్ధ, తపస్సు, ధ్యాన, ధారణసమాధి, ఏకాంత వాసము, బ్రహ్మచర్యము, ఇత్యాది సాధనములచేత చిత్తమును శుద్ధి చేసి దానిని పరమాత్ముని యందు ఏకాగ్రము చేసి చిత్త లయమును సాధించి జననమరణరహిత బ్రహ్మైక మును పొందుటయే సమస్తమున కన్న శ్రేష్ఠమైన ధ్యేయమని ఉపనిషత్తులు ప్రతిపాదించు చున్నవి

ఆగమములు.

ఇకముందు వేదోపనిషత్తుల పరంపరనే బోధించు మరియు వాటినుండి స్వల్ప ముగా వేరైె యున్నను వాటికత ంత అవిరోధి యనునట్లు ప్రతిపాదించు జ్ఞాన కర్మ ఉపాసనలను లోబరచుకొని ఆగమములు అస్తిత్వమును పొందినవి. తత్వజ్ఞాన ప్రతిపాదనముకన్న ఉపాసన క్రమములే వీటియందు అధిక విస్తారముగ చెప్ప బడినందు వీటిని తంత్రములని యనుటకూడా కలదు. ఈఆగమ గ్రంథ ములందు శైవాగమ, శాక్తాగమ, మరియు వైష్ణవాగమ లేక పాంచ రాత్రా

గమ యను మూడు ముఖ్యవిధములు గలవు. ఆయా ఆగమములందుక్తమైన ఇష్టదేవతలు అటులే విశిష్ట ఉపాసనాక్రమములు వీటిమూలముననే మూడు భేదములై యున్నవి. ఇదియేకాక వైదిక అవైదికములనియు, దక్షిణాచార వామాచారములనియు, మంచిచెడ్డ ఆచారములను జెప్పుచున్న గ్రంథములును ఈ ఆగమములందు అంతర్భేదముగా గలవు ఐనను యిక్కడ మనకు ప్రస్తుతము వైదికములనబడు యిరువది యెనమిది శైవాగమములే విచారణకు యోగ్యములై యున్నవి.

ఆగమ మనగా జ్ఞానము, శాస్త్రము అని అర్థ మవును. శైవాగమము లనగా శివోక్త ఆగమములు అథవా పరతత్వమైన శివుని విషయమగు జ్ఞానశాస్త్రము. "ఆగమ" ఈ సంస్కృత శబ్దముల యర్థము "వచ్చిన" యని యున్నది. ఇక్కడ ఆగమ గ్రంథములనగ పరంపరమునుండి వచ్చిన శాస్త్రమని ఈ శబ్దముల అర్థమై యున్నది. అయినను "గమ" ఈ ధాతువు "గత్యర్థ"మై యున్నందున అది సంస్కృత వ్యాకరణ నియమముల ప్రకారము "జ్ఞాన"మను అర్థము నిచ్చుచున్నది. దానికి "ఆ"యను ఉపపదమును కూర్చిన, పూర్ణజ్ఞానమని యగును "ఆప్తోక్తి రాగమస్యాపి" ఆప్తుని ఉక్తియే ఆగమమని పౌష్కరసంహిత వచనము గలదు. ఇక్కడ ఆప్తుడనగ పరశివుడని యర్థము. ఈ ఆగమములను తంత్రము లని కూడ అందురు. వేదాగమ, నిగమాగమ, శృతి, తంత్రములని సూక్ష్మాగమమునందు ఉల్లేఖనము గలదు.

"తనతే విస్తార్యతే జ్ఞానం అనేనత్రాయతేచ ఇతి తంత్రమ్" ఈశాస్త్రము చేత జ్ఞానము ప్రసారమై మనుష్యుని యొక్క ఉద్ధార మవుచున్నందున దీనికి తంత్రమనిపేరు, యని దీనికి నిరుక్తము చెప్పబడినది. కామికాగమము యొక్క తంత్రాంతర పటలమునందు.

తనోతి విపులానర్థాన్ తంత్రమంత్ర సమన్వితాన్
త్రాణంచ కురుతే యస్మాత్ తంత్రమిత్యభిధీయతే॥

తంత్ర మంత్రరూప వాక గతములైన విశేషా ములను వివరించునట్టి, శ్రవణమననాది రతులను త ంపచేయునట్టి ఈ ఆగమ శాస్త్రమే తంత్రమని పిలువబడుచున్నది. యని వ్యాఖ్యగలదు. ఈ తంత్ర శాస్త్రమునకే సిద్ధాంత శాస్త్రమని శైవదర్శనమని ఆ మములని పర్యాయ నామములు గలవు. ఈ తంత్రములు

కొన్నిచోట్ల శ్రుతులనికూడ చెప్పబడినవి. "వైదికీ తాంత్రికీ చైవ ద్వివిధా శ్రుతి కీర్తితా" వైదిక తాంత్రికమను రెండువిధముల శ్రుతి ప్రసిద్ధమై యున్నది యని మనుస్మృతి భాష్యకారుల మతము.

వేదము ప్రతి పాదించు తత్త్వములను అనుభవ సిద్ధముజేయ సమమై యున్న ఆచార విచారములను సాధనములను శివాగమములు బోధించు చున్నవి. ప్రసిద్ధ శైవసిద్ధాంతుడైన నీలకంఠుడను బ్రహ్మసూత్ర భాష్యకారుడు "వయం తు వేదశివాగమయోః భేదం నపశ్యామః" యని వేదములు శివాగమ ములు ఏకరూపమైనవి. వాటియందు ఏమిభేదములేదు యని స్పష్టముగ నుడివిరి.

ఇహపరములందు పరమ సుఖమును, నిత్యనిరంతర సుఖమును, అథవా ముక్తి లేక మోక్షమును పొందుటయే మనుష్యుని ముఖ్యధ్యేయమై యున్నది. దీనిని స్వానుభవము చేతనే నిశ్చయించి ఆ తిని పొందుటకు ఈ శివాగ మోక్త విశిష్టజ్ఞానమును వీరశైవులు ప్రతిపాదించిరి. విశిష్ట సాధన మార్గము నను సరించి తద్విశిష్ట సాంప్రదాయాను సారముగనే నడచిరి. వీరశైవుల తత్త్వజ్ఞానము విచారము, ఆచారము, నీతినియమము వీటినన్నిటిని పరిశీలించినవారు శైవా గమములనుండి తిలప్రమాణమైన అటుయిటు కదలినట్లు కన్పించదు. వారుచెప్పిన ప్రత్యేక ముఖ్యసంగతిని ఆగమములయందు తీసి చూపించ వచ్చును. ఆగమ ముల యందు వేదములో లేని వేద సమ్మతమైన కొన్ని సంగతులు క్వచిత్ మార్పులు గలిగినను అవి కలియుగమునకు సరిపోవునట్లు చేయబడిన ఏర్పా టులుగాని వేదబాహ్య సంగతులు గావు యని ఆగమ మరియు ఆగమ భాష్య కారుల అభిప్రాయమై యున్నది శైవసిద్ధాంత పరిభాషయందు, "శ్రూయతే హి వేదసారః శివాగమః" యను వాక్య మీ అభిప్రాయమునే చెప్పుచున్నది. ఇట్టి మార్పులు ప్రత్యేక ధర్మాచారమునందు పూర్వము అయినవి. మరియు ముందు కూడ గావలసినవై యున్నవి. ఇట్లు మార్పులు గలుగుటయే జీవత్ ధర్మము యొక్క లక్షణమని చెప్పవచ్చును.

కృతే శ్రుత్యుక్తా ఆచారా స్త్రేతాయాం స్మృతి సంభవాః
ద్వాపరే తు పురాణోక్తాః కలౌ ఆగమ సమ్మతాః॥

యని శక్త్యాగమ శ్లోకముగూడ ఈ అభిప్రాయమునకే సాక్షియై యున్నది.

ఆగమములు స్వతః ప్రామాణ్యములు.

సిద్ధాంత శిఖామణియందు శ్రీరేణుకాచార్యులవారు అగస్త్య మునిచంద్రునకు వీరశైవ సిద్ధాంతముల బోధించునప్పుడు సిద్ధాంతమనునదే శివాగమ మనియు శివజ్ఞానకరమైనది వేదసమ్మతమైనది యని బోధించియున్నారు.

"సాంఖ్యం యోగః పాంచరాత్రం వేదాః పాశుపతం తథా
ఏతాని మానభూతాని నోపహన్యాని యుక్తిభిః॥

ఈ సాంఖ్యాది పంచవిధ సిద్ధాంతములకు వేదము ముఖ్య ప్రామాణ్యమై యున్నందున అవి ఎట్టి యుక్తుల చేతనైనను ఖండించబడవు.

వేదైకదేశ వర్తిత్వం శైవం వేదమయం మతం
వేదైకదేశ వర్తిభ్య స్సాంఖ్యాదిభ్యో మహామునే॥
సర్వవేదానుసారిత్వా చ్చైవ తంత్రం విశిష్యతే
శైవతంత్ర మితి ప్రోక్తం సిద్ధాంతాఖ్యం శివోదితం॥
సర్వవేదార్థ రూపత్వాత్ప్రామాణం వేదవత్సదా
ఆగమా బహుధా ప్రోక్తా శ్శివేన పరమాత్మనా॥

ఈ పై నుదహరించిన ఐదు సిద్ధాంతములలో పాశుపతము ముఖ్యమైనది దానిలో శైవము వేదమయమైన మతము. ఇది శివునిచే చెప్పబడినందున సిద్ధాంత మనబడినది. ఈ సిద్ధాంతము ఆగమ రూపకముగ శివునినుండి వెల్లినందున వేదమునకు విరుద్ధముగ లేకున్నందున ఇది వేదమువలె ముఖ్యప్రామాణ్యముగ గణింపబడుచున్నది.

వేదధర్మాభిదాయిత్వా త్సిద్ధాంతాఖ్య శివాగమః
వేదబాహ్య విరోధిత్వా ద్వేదసమ్మత ఉచ్యతే॥

కనుక శివాగమములు సిద్ధాంతము లనబడుచున్నవి. అవి వేదధర్మములను స్పష్టీకరించు చున్నవి.

సిద్ధాంతాఖ్యే మహాతంత్రే కామికాద్యే శివోదితే
నిర్దిష్టముత్తరే భాగే వీరశైవ మతంపరం॥

ఈ సిద్ధాంతములను నామముగల కామికాది శివాగమ మహాతంత్రముల యొక్క ఉత్తర భాగమునందు వీరశైవమతము వివరింప బడియున్నది. అనగా పూర్వభా

గమునంగు శైవమతము యొక్క అనేక భేదముల వివరించి తుదకు వీరశైవ మతము చెప్పబడినది. మరియు నీలకంఠ భాష్యమునందు.

ఆగమానాంతు సర్వేషాం స్వతః ప్రామాణ్య ముచ్యతే
ఏకోనత్రింశతో పునరుపదేశే సమాపతః॥
కామికాద్యావాతులాంతాః శివేనోక్తా శ్శివాగమాః
ఈశాన వక్త్ర సంజాతా స్సాక్షాద్దేవస్యశూలినః॥

కామికాద్యాగమములు శివ ప్రణీతములు, అందువలన అవి స్వతః ప్రమాణములన బడినవి. అనగా ఇవి ఇతర ప్రామాణ్యముల నపేక్షింపవు ఆగమవిరుద్ధ ప్రామాణ్య వాక్యములచే ఇవి ఖండింప బడవని యర్థము. అందువలన ఆగమములు స్వతస్సిద్ధములు.

అష్టాదశ పురాణానాం కర్తా సత్యవతీ సుతః
కామికాది ప్రభేదానాం యథా దేవో మహేశ్వరః॥
ఆదికర్తా శివ స్సాక్షా చ్ఛూలపాణి రితి శ్రుతిః॥ సూత సం॥

అష్టాదశ పురాణములను రచించుటకు సత్యవతీ సుతుడైన వేదవ్యాసుడెట్లు కర్తయో అట్లు కామికాది ఆగమములకుకర్త సాక్షాత్ శివుడేననియు ఇది శ్రుతి వాక్యమనియు స్కాందపురాణాంతర్గత సూతసంహితయందు విశదీకరింప బడినది.

అష్టాదశానా మేతాసాం విద్యానాం భిన్నవర్త్మనాం
ఆదికర్తా శివః సాక్షా చ్ఛూలపాణి రితి శ్రుతిః॥
సద్యోజాతేన ఋగ్వేదం వామదేవేన యాజుషం
అఘోరేణ తథా సామ పురుషేణ త్వథర్వణం॥
ఈశానేన ముఖేనైవ కామికాద్యాగమాం స్తథా
జనయామాస విశ్వేశః సర్వసి ప్రదాయకః॥ ఇతి స్మృతిః।

అష్టాదశ విద్యలకు శివుడే ఆదికర్తయైనందున వేదాగమములకు కూడ శివుడే కర్తయని సిద్ధాంత మగుచున్నది. పరమ శివునియొక్క సద్యోజాత ముఖము నుండి ఋగ్వేదము, వామదేవ ముఖమునుండి యజుర్వేదము, అఘోరముఖము నుండి సామవేదము, తత్పురుష ముఖమునుండి అథర్వణ వేదము, ఈశాన్యముఖమునుండి కామికాది అష్టావింశత్యాగమములు పుట్టియున్నవి.

శివాగమస్తు ద్వివిధః శ్రౌతోఽశ్రౌతశ్చ సంస్మృతః
శ్రుతిసారమయః శ్రౌతః స్వతంత్ర స్తితరో మతః॥
స్వతంత్రో దశధా పూర్వం తథా ష్టాదశధా పునః
కామికాది ప్రభేదేన సిద్ధః సిద్ధాంత సంజ్ఞితః॥
శ్రుతిసారమయోఽన్యస్తు శతకోటిప్రవిస్తరః॥ వాయవీయ సం॥అ. ౨౮

ఈ శివోదితశివాగమములు శ్రౌతములనియు అశ్రౌతములనియు రెండువిధములు. శ్రుతిసారమయములే శ్రౌతములు. స్వతంత్రములే అశ్రౌతములు. ఈస్వతంత్రాగమములు మొదలు పదిభాగములై తర్వాత యిరువదియెనమిది భాగములైనవి. అవే కామికాది ఆగమములు వాటినే సిద్ధాంతము లనెదరు. ఇవియే వీరశైవులకు ప్రామాణ్యగ్రంథములు. శ్రౌతాగమములు శతకోటి భాగములై యున్నవి అవి వీరశైవులకు ప్రామాణ్యములు గావని యర్థము.

అథవా శివనిశ్వాస శ్రుతిభ స్తే శివాగమాః
అధికా శివవక్త్రేణ సాక్షాదేవ వినిర్గతాః॥
పరస్పరా విరుద్ధార్థాః శివో నిగమాగమాః
అల్పబుద్ధిభి రన్యోన్య విరోధః పరికల్ప్యతే॥ క్రియాసారే॥

శివునియొక్క నిశ్వాసమునుండి వేదములు వెడలినవి. సాక్షాత్ శివునియొక్క ముఖమునుండియే శివాగమములు పార్వతికి ఉపదేశించ బడినవి. కనుక నిగమాగమములు పరస్పర విరుద్ధములుకావు అల్పబుద్ధిగలవారు వాటియందు విరోధత్వము. అభిప్రాయ భిన్నత్వము కల్పింతురయని క్రియాసారమునందు వ్రాయబడినవి. కనుక ఆగమ ప్రామాణ్యములు స్వతస్సిద్ధములని సిద్ధమగు చున్నవి. ఇంతియేకాక శ్వాసోచ్ఛ్వాసములద్వార వెడలినవేదములకు కొందరు తమతమ ఇష్టానుసారము భాష్యముల వ్రాసి పూర్వాభిప్రాయమును మార్చివేసిరి, కాని శివప్రోదిత ఆగమములు సరళభాషయందు స్పష్టముగా చెప్పబడినవి. వాటియందు కృత్రిమ కల్పితమునకు చోటులేదని స్పష్టముగా చెప్పవచ్చును. కనుక ఆగమ సిద్ధాంతములే ప్రాముఖ్య గ్రంథములు.

సుప్రసన్నేంద్రియగ్రామః సర్వ స్వర గోచరః
యోగయోశ్వర స్స్వామీ స్వతంత్రః పశుపాశహా॥

తస్యోక్తిః పౌరుషైః స్థూలైః ప్రమాణై ర్న ప్రబాధ్యతే
ప్రమాణ మేకం తద్వాక్యం తథ్య మీశ్వరభాషితం॥

తా॥ సర్వజ్ఞమూర్తియై స్వతంత్రుడై పశుపాశహారుడైనట్టి శివునియొక్క వదనమునుండి వెడలిన వాక్యములే శివాగమములు, కనుక అవి ... పౌరుషేయ ప్రమాణవాక్యములచేత అబాధితములైనవి, మరియు స్వతః ప్రమాణములైనవి యని మతంగపారమేశ్వరాగమమునందు స్పష్టముగా చెప్పబడినది.

శివాగమేషు చాఽద్వైతం బభాషే పరమేశ్వరః॥
శివుడు శివాగమములందు అద్వైతమును చెప్పెనని బ్రహ్మగీత యందును గలదు.

శ్రీకంఠేన శివేనోక్తాః శివాయై చ శివాగమాః
శివాశ్రితానాం కారుణ్యాత్ శ్రేయసా మేకకారణం॥ శివ పు॥

శివపురాణాంతర్గత వాయవీయసంహిత యందు ఉపమన్యు ఋషియు శ్రీకృష్ణునికి బోధించిన దేమనగా శివాగమములు శివాశ్రితులైన శివభక్తులకు శుభములు గలుగ జేయుటకై శివునిచే జెప్పబడినవి. కనుక అట్టి ఆగమోక్తులే శ్రేయస్సును గలిగించుట యందు సమర్థములు.

సాంఖ్యం యోగం పాశుపతం నోపహన్యా ద్యుక్తిభిః॥ మహా భా॥
పాశుపతమును బోధించునట్టి శైవాగమములు యుక్తులచే బంధింపబడునవి కావని మహాభారతమునందు కూడ చెప్పబడినది. కనుక శివాగమములు స్వతఃప్రమాణములు అని యనేక శాస్త్రాధార యుక్తి ప్రయుక్తులచే సిద్ధ మగుచున్నది.

"సర్వవేదేషు యద్దృష్టం తత్సర్వం తు శివాగమే॥"
యను వీరాగమ ప్రమాణానుసారముగ వేదశాస్త్రము మరియు సిద్ధాంత శాస్త్రము ఈ రెండున్ను ఒకే అర్థమును ప్రతిపాదించు నంతటి వనియును పండితులు యీ రెండింటికి ఒకేవిధమైన ప్రామాణ్యమును బోధించిరి.

కామికాది వాతూలాంతమైన సిద్ధాంతనామక మహాతంత్రముయొక్క ఉత్తరభాగమునందు పరమపవిత్రమైన వీరశైవ మత స్వరూపము చెప్పబడి యున్నది యని పై సిద్ధాంతశిఖామణి యొక్క శ్లోకముచే సిద్ధమగుచున్నది

శివాగమములు వైదికములు.

శివాగమములు శ్రౌత, అశ్రౌత యని రెండువిధములు.—

"శ్రౌతాశ్రౌతవిభేదేన ద్వివిధా స్తు శివాగమాః॥"

యను వచనము గలదు. తాత్పర్య మేమనగా:-

శైవ, శాక్త, వైష్ణ మొదలగువాటియందు కొన్నిటిని వైదికములని మరికొన్నిటిని అవైదికము లనియు పిలువనారంభించి. ఆ యా ఆగమములందు ఆచార విచారములు వేదసమ్మత, మరియు వెదబాహ్యా మైనవి యని చెప్పుటకే యిట్లు పేరులు పెట్టి రని యభిప్రాయము. ఐనను ఏ యొక్క ఆగమ మందుగల ఆచార విచారములు వేద సమ్మతములుగ గలవో లేక వేదబా ... ములుగ గలవో యిది నిశ్చయము జేయు టెట్లు? మరియు ఎవరు అవైదికములనబడు ఆగమములకుకూడ తత్త్వభాగమందు వైదికతత్త్వములే యను మాన్యతగల్గ జేసి, వైదికమైన పరమాత్మ సాయుజ్యమునే తమ ధ్యేయముగ జేసికొని యున్నారు? భేదము గలిగినది ఆచారముల యందును, సాధనమార్గములయందును గాని ధ్యేయమునందు గాదు. అందువలన యే ఆగమములు సామాన్యనీతికి విరుద్ధమైన మరియు హేయమైన ఆచారములను లేక సాధనమార్గములను ప్రతిపాదించుచున్నవో ఆ వామాచార ప్రతిపాదక ఆగమములు అవైదికములనియు, మరియు మిగిలిన దక్షిణాచారప్రతిపాదక ఆగమములు వైదికము లనియు జెప్పుట సమంజసమై యున్నది.

ఇప్పుడు ఇక్కడ ప్రస్తుతమై యున్న వైదికము లను శైవాగమముల విచారమును జేయుపూర్వము ఆగమము, అథవా తంత్రశాస్త్రము ఎందుకు మరియు ఎట్లు అస్తిత్వములోనికి వచ్చియుండవచ్చును జన సామాన్యమునకు మోక్షసాధన మార్గమును జూపించుటకే నని వ్రాయబడియున్న వనునది వేరె వేరె ఆగమములందు ఉక్తమై ఉద్దేశము చేతనే వ్యక్త మవుచున్నది. ఉపనిషత్తు లందున్నట్లు ఆగమములందు ఆధ్యాత్మిక విషయముల తత్త్వ చర్చయు విశేషముగ లేదు. ఉపనిషదుక్త తత్వములనుండి గృహీతములని తెలసి తదనుసారముగ నిశ్చయింపబడిన ,యమైన మోక్షమును సాధించు సాధన

మార్గముల చర్చయు వాటియందు హెచ్చుగలదు. జన సామాన్య మందు ఆచరించుటకు యోగ్యమైన ఆచారములే వాటియందు చేర్చబడినవి. అందు వలననే సాధనమార్గములను హెచ్చు ప్రచారము జేయుటకే అవి అస్తిత్వ మును పొందిన వనునది స్పష్టమగుచున్న.

వైదికులు తమ ఆచారములను సర్వులకు ముక్త ద్వారమును పెట్టి నట్లు కనుపడుటలేదు. ఏయే జనాంగముల తోడనే తమకు సంబంధము గలిగెనో వారందరు వైదికాచారములకు అధికృతులని వారు తెలిసికొ నలేదు. అదే రీతి ఔపనిషదిక నిర్గుణ బ్రహ్మ ఉపాసనము సమస్తులకు సులభసాధ్య మైనది గాకుండెను. అందువలన వైదికాచార మరియు నిర్గు ణోపాసన యివి రెండు యెవరికి శక్యము గాకుండెనో అట్టి బహుజన సమాజమునకు ముక్తియొక్క మార్గమును కల్పింపవలె నన్న, వైదికతత్త్వము లను విడువక వైదిక ధ్యేయమును ముక్తి సాధన మార్గమును కల్పించుట ఆవశ్యక మాయెను. ఈ ఉద్దేశ సాఫల్యమునకయి జాతి, పంథ, వయ, లింగ ముల నిర్బంధములేక సమస్తులకు అధికారము గలదని చాటుచు, సులభ భాషయందు వ్రాయబడిన ఆగమములు అస్తిత్వమందు వచ్చియున్నవి.

అవి వైదిక ధ్యేయమునే సగుణ ఈశ్వరుని భక్తిచేత మరియు తదను బోధముతో నిర్ణయము జేయబడిన ఆచారముల చేత పొందుటకు అనువగుచు యున్నవి. సమస్త ఆగమములు ఉపనిషదుక్తమైన ముక్తిని తమ ముఖ్యధ్యే యముగ నుంచుకొని యున్నవి. వాటి మార్గము భుక్తి ముక్తి ప్రదాయక మైనది. సమస్త ఆగమములు పరమాత్మ, ఆత్మ, సృష్టిరచన మొదలైన విషయములపైన విస్తారముగ వివేచనముజేసి, ఈ సృష్టిని "మిథ్యా" యని యనక ఈశ్వరుని "మాయా శక్తి" యని బోధించు చున్నవి; ఇదియే శక్తి విశిష్టా ద్వైత మతము.

శివాగమములు.

"అష్టావింశతి తంత్రాణి మూలభేదాగ ప్రకీర్తితాః॥"

మూలము అనగా: ఆగమముల యాద్యంతము, అట్టి మూలము ఇరువదియె నిమిది తంత్రము లాయె ననియు, మరియు—

ఈశానవక్త్రా దూర్ధ్వ స్థాత్ జ్ఞానం యత్కామికాదికం
దశాష్టాదశ భేదేన శివరుద్రావతారకైః॥

శివుని ఈశానవక్త్ర మునుండి వెడలిన జ్ఞానము, కామికాది దశాష్టాదశ (౨౮) ఆగమము లాయెను యని కామికాగమమునందు స్పష్టీకరింపబడినది. కనుక శివాగమములు యిరువదియెనిమిదే యనియు; ఆ ఆగమములే తంత్రముల నియు, శైవసిద్ధాంత సంహిత లనియు కూడ స్పష్ట మగు చున్నది.

శివాగమవివరము.

కామికం యోగజం చింత్యం కారణం త్వజితం తథా
దీప్తం సూక్ష్మం సహస్రం చ అంశుమ త్సుప్రభేదకం॥
విజయం చైవ నిశ్వాసం స్వాయంభువ మథానలం
వీరం చ రౌరవం చైవ మాకుటం విమలం తథా॥
చంద్రజ్ఞానం చ బింబం చ, ప్రోద్గీతం లలితం తథా॥
సిద్ధసంతాన శర్వోక్తం పారమేశ్వర మేవ చ
కిరణం వాతులాంతా హ్యష్టావింశతి సంహితాః॥

ఈ ఇరువదియెనిమిది శివాగమములే వీర శైవులకు ప్రమాణములు. ఆగమేతర గ్రంథములు శివాగమోక్త జ్ఞానమును ప్రతిపాదించు నట్టివయిన వీర శైవులకు మాననీయములు; లేకున్న అప్రమాణ్యములు.

కామికాది వాతూలాంతము ముఖ్యము ఇరువదియెనిమిది ఆగమములు గలవు. ఇదిగాకను ఉపాగమములు కూడ గలవు. వికూడ వేదముల వలె అపౌరుషేయవాణి యనియే శైవుల నమ్మిక గలదు. ఇది దైవస్ఫూర్తి చేత నిరాణమైన శాస్త్రము. తత్వజ్ఞానమునకన్న ఆగమ గ్రంథము లందు సాధన విషయమే హెచ్చుగా గలదు. పరశివుడు తన విమర్శాశక్తిచేత ఈసృష్టిని మరియు తదంతర్గత భూతములను నిర్మించెను. ఇట్లు నిర్మించుచుండగ నుత్పన్నమైన మాయ వలన జీవుడు తన స్వజ్ఞానమును మరచి సంసార చక్రము నందు దుఃఖముచేత తిరుగుచుండును. అందువలన యీ ప్రవృత్తిపూర్వ సృష్టి యందు ఆతడు నివృత్తి మూలకమైన వైరాగ్య, భక్తి, జ్ఞాన, నిష్కామక న

ఈ సాధనముల చేత శివైక్యమును పొందు ప్రయత్నము చేయవలెను. పరమ ధ్యేయమైన యీ శివైక్యమును పంచాచారపాలన, అష్టావరణము మొదలయిన వానితో సాధించవలెను; మరియు ఆ యా స్థలములందు యుండగ షట్స్థలములకు యోగ్యమైన ఆచారములను నిష్ఠచేత ఆచరించవలెను; అని యిట్లు శైవాగమములు ఉపదేశించుచున్నవి. అద్వైత తత్త్వజ్ఞానము, శివ సర్వోత్తమత్వము, శివైక్యమను ధ్యేయము; సర్వభావము చేత పరశివునికి సర్వార్పణము, ఇష్టలింగ పూజ ద్వారా ధ్యాన సాధన, నీతియుక్త సదాచరణ, ఇవే మొదలైనవి శైవాగమములందు గల ఉపదేశముల ముఖ్య లక్షణములు. ఈ శివాగమాచారముల చేతనే మనుష్యుడు జీవత్వమును వదలి శివత్వమును పొందును; అట్టి శివ జీవైక్య రూప ముక్తియు శీఘ్ర కాలములోనే లభించును.

శృణు దేవి ప్రవక్ష్యామి శీఘ్ర ముక్తి ప్రదాయకం
భగవన్నాసికోచ్ఛ్వాసా త్సర్వే వేదా స్సము త్తాః॥

అష్టావింశత్యాగమా స్తే వదనా దేవ నిర్గతాః
వేదోక్తమార్గతో ముక్తి స్తారతమ్యానుసారతః॥

తస్మా ద్వదనసంభూతా ఆగమా శ్శీఘ్ర ముక్తిదాః
కర్మకాండయుతానాం తు శతజన్మని ముక్తిదాః॥

ఇట్టి శివ వదన సంభూతాగమ మార్గానువర్తనులకు మోక్షము శీఘ్రముగా సిద్ధించును; అనగా: అదే జన్మము నందే ప్రాప్తించును. కాని ఈశ్వర శ్వాసోద్గతములైన వేదమార్గము ననుసరించిన వారలకు తారతమ్యముగా అనేకజన్మముల తరువాత మోక్షము సిద్ధించును. ఇంతియే గాక వేదపూర్వ భాగమైన కర్మకాండ ప్రకారము కామ్య కర్మల అనగా: పశుకర్మల జేయు వారలకు నూరుజన్మలకు ముక్తి దొరకును. కనుక ఆగమమార్గము ననుసరించి శీఘ్రముగా ముక్తిని గలిగించుకొనుట శ్రేయస్కరము. కనుక శివాగమములు శివునిచే బోధించ బడిన వనియు, శివతత్త్వమును బోధించు నట్టి వనియు, ముక్తిసాధన మార్గప్రతిపాదకములనియు, సిద్ధాంతమగు చున్నది.

ఆగమబోధ.

౧ ఆగమములు తంత్రములని కూడ పిలువబడుచున్నవి. (వాతూలాఖ్యే మహాతంత్రే) అవి ముఖ్యముగ సాధన విధానమునే చెప్పుచున్నవి

౨ శివాగమముయందు శివుడే ముఖ్య ఉపదేశకుడైయున్నాడు.

౩ సర్వలోకహితామై, యోగులరక్షణామై, సాధకుల హితార్థమై, పురుషార్థప్రసిద్ధికై వుడు ఈ ఉపదేశములను చేసెనని స్పష్టమవుచున్నది.

౪ "భుక్తి ముక్తి ప్రదాయకం" యన్నట్లు భుక్తి ముక్తి యను రెండును మానవ ధ్యేయములనియే చెప్పబడినవి.

౫ ఆగమములు వేదముల మాహాత్మ్యమును శ్రేష్ఠత్వమును కొనియాడుచున్నవి.

౬ బౌద్ధ, సౌగత, చార్వాక, జైన మరియు ఆర్హత యను వేదబాహ్యమైన మరియు శూన్యాక మంత్రముల నుపదేశించు మతముల ఉల్లేఖ కూడ పారమేశ్వరాగమమందు గలదు. దానియందే వీరశైవ, వైష్ణవ, శాక్త, సౌర, వినాయక, కాపాలికము లను షడ్దర్శనముల పేరులు కూడ గలవు. వీరశైవాది భేదములతో శైవము సప్తవిధమైనది; అనగా: అనాది శైవ, ఆది శైవ, అను శైవ, మహా శైవ, యోగ శైవ, జ్ఞాన శైప మరియు వీర శైవ మను యీ యేడు భేదములు జాత్యనుక్రమముచేత జెప్పబడినవి. ఆచార భేదము వలన సూక్ష్మాగమము నందు సామాన్య, మిశ్ర. శుద్ధ మరియు వీర యను నాల్గు శైవ భేదములు చెప్పబడినవి.

౭ అన్యమతములకన్న శైవమతమే శ్రేష్ఠము; శైవ మతము కన్న వీరశైవ మతము ఉత్తమోత్తమము యని ఆగమ కారులు చెప్పి యున్నారు. శివుని యందు పూర్ణ విశ్వాసము భక్తి యుండవలెననియు, శివ నింద వినకూడదనియు, శివ నిందకుల సంగము దోషమనియు, అన్య దేవ పూజకులందరు భవులనియు, భవుల సంగము చేయకూడదనియు యీ ఆచారమును మీరిన తమనిష్ఠకు బాధ గలుగుననియు స్పష్టముగ జెప్పిరి.

౮ ఈ ఆగమములందు "శివుడు" నిష్కళుడు, పరమాత్ముడు, సూక్ష్ముడు, నిత్యుడు, అవ్యయుడు, సర్వగతుడు, అనిందితుడు, అనౌపమ్యుడు, అప్ర

మాణుడు, అనామయుడు, కారణకారణుడు సచ్చిదానంద లక్షణుడు, స్వతఃసిద్ధుడు, నిరంజనుడు, శుద్ధుడు, నిర్మలుడు, నిర్గుణుడు, నిరుపాధికుడు, పరంజ్యోతి, సనాతనుడు, శాశ్వత పురుషుడు, వేద వేదాంత గోచరుడు యని వర్ణింపబడియున్నది.

లోకముల ఉత్పత్తికి కారణమైన మిగిలిన తత్వములను పుట్టించుట కయి పై లక్షణముల చేత యుక్తుడయిన శివుడు స్వేచ్ఛ చేత సంకల్పము చేసెను. అతని సహస్రాంశముచేత పరాశక్తియు, దాని సహస్రాంశము చేత ఆదిశక్తియు ఇటులే ముందు ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తులు ఉత్పన్నము లాయెను. ఈ పంచశక్తులు నిష్కళము లైనందున శివ సృష్టి యనబడును. ముందు సదాశివతత్వము అథవా సాదాఖ్యతత్వము, దాని చేత ఐదుతత్వములు సకల నిష్కలము లయినవి; కొనకు మహేశతత్వము సకలమైనది. మహేశుడు విరాట్పురుషు డనవచ్చును; ఏల ననగా అతని కోట్యంశముచేత బ్రహ్మ, విష్ణు, సోమ, సూర్య, అగ్ని, వాయు మొదలైనవాని ఉత్పత్తి యైనది. మొత్తము తత్వములు ౩౬ లేక ౨౫ అని వివరము గలదు. పరశివుని ఒక్క క్షుద్రాంశమునుండి ఈ సృష్టియు ఉత్పన్నమవుచున్నది. జీవుడు ఈ సృష్టియొక్క అంశాంశుడు; ఇటు లొక్క దృష్టిచేత జీవుడు అత్యంత క్షుదుడు. సకలుడై యున్నను వానియందు ఆత్మతత్వము నిష్కలమైయున్నది. దేహముగలదే సకలము. దేహవర్జితమే నిష్కలము. దేహాత్మ బుద్ధి మూలకమున మనుష్యజీవము దుఃఖమునందు మునుగుచుండును. అహంకార మరియు కర్మములాదు లను పాశముచేత ముక్తుడై, "దేహవర్జిత నిష్కల ఆత్మనే నేను" అను భావనాయుక్తుడై ఆ స్థితిని అనుభవించుటయే జ్ఞాన మనబడును. జ్ఞానచక్షువుచేత అశరీరియైన ఆత్మను చూచుటయే పరమానుభవమని వర్ణింప బడినది. పాశ బద్ధుడే జీవుడు; పాశముక్తుడే సదాశివుడు అని ఆగమముల సిద్ధాంతమై యున్నది.

౯ ఇక ఈ పాశముచేత యీ కార్మిక మాయా మరియు ఆవరణములనుండి ముక్తు డవుటకు జీవునకు సాధనమేమి యను మహత్తరమైన ప్రశ్న గల్గును ముక్తికి అనుభవయుక్త సత్యజ్ఞానమే ముఖ్య సాధన మనుట యందు సంశ

యము లేదు. సగుణశివభక్తిచేత ఆ జ్ఞానము ప్రాప్తించవచ్చు నని ఆగమజ్ఞుల మతము. నిరపేక్ష భక్తి, అనన్యపూజ, స్మరణ, కీర్తన, ధ్యాన మరియు భావపరిశీలనములే ముఖ్యవీరశైవ వ్రతములు. శివ భక్తి నాచరించవలెను. సద్గురువు శివభక్తుడు శివ జ్ఞాని కూడ అయి యుండవలెను ముముక్షు ఈశ్వరభక్తుడై యుండవలయును. శంకరుడు భక్త కాయము నందుండును. నవవిధ భక్తులందు ఆత్మ నివేదనమే అథవా ఆత్మార్పణమే అన్నిటిని మించినది. దేహాదులను శివునకు సంపూర్ణముగ అర్పించుట భక్త పీఠాదు లన్నిటిని శివ ప్రసాద మని సేవించుట, సమస్త ఇంద్రియ క్రియలను శివసేవకై జేయుట, జపాదులను కూడ శివార్పణ భావముచే జేయుట ఇదియే సర్వార్పణ మన బడును. జ్ఞానము లేని యోగము, యోగము లేని జ్ఞానము వ్యర్థ మని ఆగమకారులు నుడివిరి.

౧౦ ఈర్ష్య, పిశునత్వము, దంభ, రాగ, మాత్సర్య, కామ, క్రోధ, భయ, శోకాదులను వదలి నిర్ద్వంద్వుడైనవాడే సర్వజ్ఞుడగును. క్షమ, శాంతి, సంతోష, సత్య, అస్తేయ, బ్రహ్మచర్య, వైరాగ్య, సర్వ సంగ నివృత్తి, భూతదయ, అహింస, శమ, దమ, ఔదార్య, భక్తి, గురు శుశ్రూష, శివజ్ఞానము లివి సాధకుడు పాలించ దగినవి అని పారమేశ్వరాగమమునందు స్పష్టముగా జెప్పబడినది.

౧౧ సాధనములు:- ఆగమ కారులు పరమాత్ముని "ఏక మేవ ప్రతీక" మని లింగపూజను చెప్పుచురు. అటులే "ఓం నమశ్శివాయ" యను షడక్షరి పంచాక్షరీ) మంత్రమును ఉపదేశించిరి లింగము శివుని ప్రతీకము; "తస్మాత్ లింగం పరం బ్రహ్మ" యనియు చెప్పబడినది

నాదరూప శివుడు మరియు బిందురూప శక్తియు కూడి యీ శివలింగము శివ శక్త్యుభయాత్మకమైనది. దీనిని పూజించవలెను; ధ్యానించవలెను. మరియు భుక్తి ముక్తుల పొందవలెను. లింగముయొక్క నిజ స్వరూపము జూచిన అది నిరామయము, నిరాకారము, నిర్గుణము, నిర్మలము, శివము, జ్యోతిర్మయము, నిరాలంబము, సర్వాధారము, సర్వకారణము, అనుపమము, కేవల సచ్చిదానంద లక్షణము; ఈ రీతిని సాక్షాత్

శివ ప్రతీకమైన లింగము ఇష్ట ప్రాణ భావ మని మూడువిధములైనది. గురువు బాహ్యపూజాది కర్మములకై అనుగ్రహించినదే ఇష్ట లింగము. ప్రాణమే లింగ మని భావించి ప్రాణమునందు లింగధ్యానమును జేయుటయే ప్రాణ లింగము. సాధకుడేలింగమునందు ధ్యానస్థుడై నందున ఆతని మనోవృత్తులు లయమగు చున్నవో అదే భావలింగము. ఈమూటిని ఏకభావముచేత పూజింపవలయును. భూతదయ, శివభక్తి, ఎల్లెడల శివదర్శనము, మరియు లింగ ధారణము ఈ నాలుగు "ముక్తిరేషా చతుర్విధా" యని పారమేశ్వరాగమము నందు వ ంప బడినవి. అంగలింగముల యందు సతిపతి న్యాయమే నిశ్చయము. కరతలమందే లింగమునుంచి పూజింప వలయును. అహింస, ఇంద్రియ జయము, సర్వ భూత దయ, క్షమ, ధ్యాన, తప, జ్ఞాన, సత్యము, ఈ ఎనిమిది విధములైన పుష్ప ముల చేతనే లింగము యొక్క మానసిక పూజ సలుప వలయునని ఆగమము లందు చెప్పబడినది. దీనిచే ఆగమకారుల ఉన్నతమైన ఆధ్యాత్మిక ధ్యేయము నిశ్చలమై కనబడుచున్నది.

౧౨ లింగము పరాత్పర శివుని పా వ ప్రతీకమైనట్లు "నమః శివాయ" అథవా "ఓంనమశ్శివాయ" యనుమంత్రమాతనివర్ణ ప్రతీకమై యున్నది. లింగము నందు మరియు మంత్రము నందు భేదము లేదు. లింగము పంచాక్షర మయము. పంచాక్షరము లింగమయము అను రెండు ప్రతీకముల ఐక్య భావము స్పష్టముగ వివరింప బడినది. (పారమేశ్వరాగమము శ్లో॥ ౧౦౧) ఈ ప్రణవ సహిత ప్రణవ రహిత మంత్రము వేదాగమములందు వివరింప బడి యున్నది. అటులే సమస్త ఫలదాయకమైనది. మననము త్రాణము యను ఈ రెండు ధర్మములు దాని యందుండి యున్నందున ఆశబ్దమునకు అథవా శబ్ద సముచ్చయము నకు మంత్రమని పేరుగలిగినది. మంత్ర ప్రయోగము చేత శివుడు స్వతః సన్ని హితుడగును. పవిత్ర స్థానమందు కూర్చుండి మంత్రమును నిర్మలము, నిశ్చ లము అయిన మనస్సు చేత జపించ వలయును: మంత్ర జపము వాచిక, ఉపాంగ, మానస మని మూడు విధములైనది. మానస జపమే అన్నిటి కన్న శ్రేష్ఠ మని వేరె చెప్పుటనావశ్యకము. ఇక లింగము తోడ విభూతి రుద్రాక్షలే శైవ లాంఛనము లని తెలియ వలెను. లాంఛన మనగ బాహ్య చిహ్నము లేక గురుతు. లింగదీక్షాకాలమందు గురువు విభూతి రుద్రాక్షలను

శిష్యున కనుగ్రహింప వలె నని సూక్ష్మాగమమునందు జెప్పబడినది.

౧౩ ఈ ఆగమము లందుదాహరించిన సాధన మార్గము లందు ఆయా సాధకుని విశిష్టప్రగతి మరియు లక్షణములను జూచి ఆగమకారులు ముఖ్యముగ భక్త, మహేశ, ప్రసాది, ప్రాణలింగి, శరణ, ఐక్య, అను ఆరు స్థలముల కల్పించిరి. ఇవి అంగ స్థలములన బడును. వీటి వలెనే గురులింగ, ఆచార లింగ, ప్రసాదలింగ, చరలింగ, శివలింగ, మహాలింగమని ఆరు లింగస్థలములు గలవు. ఈ లముల భేదము ఈముందు వివరింపబడు సామాన్య లక్షణములచే గలిగినది. దేహాదుల అభిమానము వదిలినవాడు భక్తుడు, అమలచిత్తము గలవాడు మహేశుడు, శుద్ధ చిత్తుడైనవాడు ప్రసాదియు, జీవభ్రమవదలి లింగమే ఆత్మయని తెలిసిన వాడు ప్రాణలింగియు, శివతత్వము తెలిసి నిశ్చితుడై ఆనందము ననుభవించు వాడే శరణుడు, మరియు శివ జీవుల ఐక్యమనుభవించువాడే ఐక్యుడని సూక్ష్మాగమమునందు వర్ణన గలదు. మరియు పారమేశ రాగమము నందు గురు లింగ జంగమమును తారతమ్యము చేత పూజించు వాడ భక్తుడు. గురుశాసనము వలనే లింగ జంగమ పూజ చేసి స్వమతాచార ప్రకారము ఆచరించు వాడే మహేశుడు. నిత్యజంగమ పూజ సల్పుచు, శివార్పిత వస్తువులను గ్రహించు వాడే ప్రసాదియు ప్రాణ లింగ శివ ఈ మూడు నేకమను ఏక బుద్ధి గల వాడే ప్రాణలింగి ఈషణత్రయముచేత ముక్తుడై ఏకాంత సేవియై శివ ధ్యాన నిరతుడైనవాడే శరణుడు. మరియు పూజాధ్యానాదుల అవశ్యకతయే లేక సోహంభావపూర్ణుడైనవాడే ఐక్యుడని వర్ణన గలదు. భక్తుడీయారు స్థలములను పొంది ఐక్యుడు కావలయుననునదే దీని యభిప్రాయమై యున్నది.

౧౪ వైదిక కర్మలు జేయుటకధికారము గలుగ వలయు ననిన ఉపనయనమెట్లావశ్యకమో అట్లే తంత్రములందు పూజాదిక్రియలు చేయవలె నన్న దీక్షాసంస్కారమత్యావశ్యకమైనది. దీక్ష అవశ్యమైనందున దీక్ష ఇచ్చు గురువు అవశ్యుడు. దీక్షాక్రియ కర్మసంచయమును నాశనము గావించును.

"దీయతే లింగసంబంధః క్షీయతే క ౹ సంచయః ॥ సూక్ష్మ.

దీక్షఐనవెంటనే పరమార్థ సాధనము ప్రారంభ మగును. ఇష్ట ప్రాణ భావ లింగములకు అన్వయించునట్లు క్రియా మాంత్రీ వేధా యను మూడు దీక్షలు గలవు సాధకుని ధ ౹ జీవనమునందు దీక్ష, శిక్ష, అనుభవము అను మూడు మెట్లు

గలవు. పైనజెప్పిన దేదీక్ష, ధర్మజ్ఞానమును శివజీవసంబంధ జ్ఞానమునుపొందుటయే శిక్ష; మరియు ముందు సాధనముచేతను, స్వప్రయత్నము చేతను ఆ జ్ఞానము ననుభవించునదే అనుభావము; అని సూక్ష్మాగమాభిప్రాయము.

సద్గురువు నిరహంకారి, సత్యవాది, శాంతుడు, దాంతుడు, నిర్మత్సరుడు, స్వదార మాత్ర నిరతుడు, అధీత వేద వేదాంగుడు, సంప్రదాయ విశేషజ్ఞుడు, ఇంగితజ్ఞుడు, ఆత్మజ్ఞుడు, సదాచార సంపన్నుడు, వాగ్మియు, శివతత్వబోధకుడు, గంభీరుడు మరియు కరుణాళుడు నగుచు యుండవలయు నని సంక్షేపముగ జెప్పవచ్చును. అట్టి గురువునే ఆశ్రయించి సాధకుడు మోక్షమార్గమును అవలంబించవలయును. శిష్యుడుకూడ సువినీతుడు సుశాంతాత్ముడు నగుచు యుండి పునఃపునః శంకలను అడిగి సమాధానము చేసుకొనవలెను. దీక్ష పొందిన తరువాత గుర్వాజ్ఞ ప్రకారము నడువవలెను. "గు"కార మనగా అంధంతమస్సు; దానిని "రు"కార మను భాస్కరోదయము పారదోలుచున్నం దున "గురు"వు మోక్షదాయకు డనబడుచున్నాడు. నేను గురువునై అనన్య శరణాగతులగు భక్తుల నుద్ధరించెదను; అని శివుడు సూక్ష్మాగమమునందు వచించియున్నాడు. అందువలన గురుసేవ, గుర్వాజ్ఞ పరిపాలన, గురుపూజ, గురుధ్యానములే అనన్య సాధన లనబడును. గురు కృప పరమాత్ముని కృప వలెనే మాహాత్మ్యము గలది గనుకనే ఆవశ్యకమై యున్నది.

౧౫ సాధకుని యందు విశిష్టజాతి, వర్ణ, లింగ, వయ సేటిని జూచు టకు కారణము లేదు. ఆతని గుణ, కర్మ, ఉద్దేశములు యోగ్యమైనచాలును. ఆతనికి ఆగమమార్గము ముక్తిద్వారమైయున్నది.

శివజ్ఞానముచేత శూద్రాదులు సహా శివత్వమును పొందుదురు. ఎవడు శాంభవదీక్షను పొందెనో ఆతని పూర్వ జాత్యాదులను లెక్కింప కూడదు. అని సూక్ష్మాగమమునందు ఆజ్ఞగలదు. (ప ౫ శ్లో॥ ౬౩, ౬౪) వీరశైవులు లింగధారణకన్న మొదలు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య అథవా శూద్రయను వేరవేరె జాతి వారలైయున్నను, వారు స్త్రీ, బాల, వృద్ధ, కుంటి, గ్రుడ్డి వైశ్య, ఛండాల యను వార లగుచు యున్నను, ఒకసారి లింగధారణ మైనంతనే వారందరు నారూపము గలవారలే యని పారమేశ్వరాగమము నందు (ప ౧ శ్లో॥ ౫౬,౫౭) శివుని వచనము గలదు. ఈ వీర శైవ మతము సర్వాతీతమై

యున్నది. దీనియందు స్త్రీపురుషభేదముగాని, వర్ణాశ్రమముల భేదముగాని గణన చేయబడదు. పార. ప. ౫ శ్లో॥ ౪౧)

గురు లింగ జంగమ పాదోదక, ప్రసాద, విభూతి, రుద్రాక్ష, మంత్ర యీ అష్టావరణముల చేత కూడిన శివ యోగులందరు వీర మాహేశ్వరులు వీరియందు జాతిభేదము, లింగభేదము వీటిని యెంచకూడదు (పా. ప. ౫౩, ౫౫) ఇంతయేకాక లింగధారణమైనందున శివభక్తులకు అప్రాకృతత్వము కలిగి దృష్టి దోషాదులు, స్పర్శదోషాదులు నష్టమవుచున్నవి. అట్టివారు భుజించి విడచిన ఉచ్ఛిష్టము కాదు వారు భుజించిన పాత్రను గూడ కడుగకూడదు; యను మాటలుకూడ చెప్పబడినవి. జన్మ మరణాదుల ఆశౌచముకూడ లింగధారులకు తగులదు యని అదేఆగమమునందు (౫౪, ౫౫) ఉల్లేఖ గలదు. లింగధారులు తిథి, నక్షత్ర, యోగ, కరణ ఇత్యాదులను మన్నించ గూడదు. సమస్తము శివమయ మని భావించుటయే వారికి మోక్షసాధనము.

ఆగమ సిద్ధాంతము.

వేదములు, ఆగమములు యని వాఙ్మయ దృష్టిచే విభాగింప బడుట నిజము; ఐనను వేదాగమములు ఏకా బోధకములే కాని పరా యుపాచకశబ్దములు మాత్రము గావు. రెండును ఈశ్వరప్రణీతము లయినందున స్వతఃప్రమాణములైనవి; అనగా: స్మృతీతిహాసపురాణములవలె ఏదోయొక విషయమును ప్రతిపాదించునప్పుడు ఇతరవాక్యప్రమాణమును అపేక్షించవు. ఇదియేగాక ఎట్లు వేదములు స్వతః ప్రమాణములో అట్లే ఆగమములుకూడ స్వతః ప్రమాణములగు విషయమును సిద్ధాంతీకరించుటయందు పరస్పరప్రమాణత్వము నపేక్షింపవు; అనగా: ఇవి రెండు అపౌరుషేయములేయని తెలియవలెను వేదాగమములు ఏకా బోధకము లనబడుచున్నవే గాని అవి పరస్పరము ఆధారాధేయములుగావు. ఈ రెండింటికి శ్రుతియను పేరుగలదు. ఈశ్వరుని యొక్క ఉపదేశమే శ్రుతియనబడుచున్నది. ఇదియె సద్గురుస్వరూపమును దెలియుటకు ముఖ్య సాధన మంబు యున్నది.

కామికాది వాతూలాంతమైన ౨౮ దివ్య తంత్రములు సిద్ధాంతరూపములై యున్నవి. వీటి యందు జ్ఞాన, జ్ఞేయ, అనుష్ఠేయ, అధికారి, సాధన,

సాధ్యములను షట్పదార్థములయొక్క బోధయే ముఖ్యమైనది. ఋగాదిసంహితలందువలె అభిచార కర్మ ప్రతిపాదనకు స్వల్పమైన ఆస్పదము లేదు. కామికాది సిద్ధాంతసంహితలందు మందులు మొదలైన దుష్టకృతులయొక్క గాలిగానైన తగులదు. మాంత్రములు, ఔషధములు, చేతనాచేతనరూపములైన విష ప్రతిక్రియలు, భూతబాలగ్రహ నివారణాములు, అపస్మారోన్మాద చికిత్సలు, జ్వరాదినానావిధ రోగప్రతీకారములు, స్తంభన, వశీకరణ, ఉచ్చాటన, మారణాదులను కృత్యములు స్వతంత ముగ ప్రతిపాదింపబడిన తంత్రములు వేరయున్నవి. అవి విజ్ఞానకేవలమను ఆత్మవర్గమునందుగల ఆ యా నామధేయముల చేత ఉక్తమైయున్న గారుడ, దక్షిణ, వామ, భూతము లని ప్రసిద్ధములై యున్నవి. ఈ వామాచరణములైన అవైదికక్రియలను ప్రతిపాదించునట్టి తంత్రములు శివ ప్రణీతములు గావు కనుక అవి శివాగమము లనబడవు.

వైదికీ శృతి వలెనే కామికాద్యాగమరూపమైన తాంత్రికీ శృతియును పరశివునివలన జగదుత్పత్తియొక్క సమయమునందే వ్యక్తము చేయబడినదని తాంత్రికీ శృతియందె జెప్పబడినది. మృగేంద్రాగమ విద్యా పాదమునందు ......

సృష్టికాలే మహేశానః పురుషార్థప్ర సిద్ధయే
విధత్తే విమలం జ్ఞానం పంచస్రోతాభిలక్షితమ్॥

సృష్ట్యారంభమునందు మహేశ్వరుడు భుక్తిముక్త్యాత్మక పురుషార్థ సిద్ధి కొరకు తన ముఖములైన సద్యోజాతాది పంచ మంత్రప్రవాహములచేత విమలజ్ఞానమును దివ్యాగమరూపమున అనుగ్రహించుచున్నాడు. అనగా: పరమేశ్వరుడు అవబోధ (స్ఫురణ) రూప జ్ఞానమును సృష్టియొక్క సమారంభమునందే భోగమోక్షాత్మకమైన పురుషార్థ సిద్ధికొరకు మొదలు నాదరూపమున ప్రకాశింపజేసి, తర్వాత అధికారావస్థను పొంది అనగా: సదాశివాదిరూపములతో శబ్దరూపజ్ఞానమును విద్యేశ్వరాదుల కుపదేశించెను.

నాదరూపతయా పూర్వం శివేనాఽవిష్కృతః పునః
సదాశివాదిరూపేణ తేనైవాఽసౌ పృథక్ పృథక్॥
కామికాదిప్రభేదేన శిష్యేభ్యస్సంప్రకాశితః
అష్టావింశతి సంఖ్యోఽసౌ సిద్ధాంత ఇతి సంజ్ఞితః॥

యను వచనానుసారము పరశివుడు తనయందు నిత్యసిద్ధమైయున్న విమలజ్ఞానమును సృష్టియొక్క మూలారంభమునందు నాదరూపము చేత ప కాశింప జేసి దానినే సదాశివరూపముచేత దశ శివులకు అష్టాదశ రుద్రుల నుద్దేశించి వేరె వేరె బోధించినందున కామికాది వాతూలాంతములైన ౨౮ సంహితలచే ప్రసిద్ధమైన ఆ విమలజ్ఞానమే సిద్ధాంత మను సంజ్ఞ గలదైయున్నది

ఆ కామికాది ౨౮ తంత్ర (సిద్ధాంత) సంహితలు మొట్టమొదలు సదాశివుని చేత విద్యేశ్వరులకు, ప్రణవ, శుద్ధ, దీప్తాది దశ శివులకు, అనాది రుద్రాది అష్టాదశరుద్రులకు బోధింపబడినవి. అందువలననే కామికాది సుప్రభేదాంతములైన దశసంహితలు శివసంహిత లనియు, విజయాది వాతూలాంతములైన ౧౮ సంహితలు రుద్రసంహిత లనియు ప్రసిద్ధి గాంచినవి. ప్రత్యాగమమునందు విద్యాపాద, యోగపాద, చర్యాపాద, క్రియాపాద మను నాల్గు భాగములుండును ఈ నాల్గు పాదములందు తత్వ వివేచనము సంపూర్తిగా జేయబడుచున్నది

వేదములు పసుపాశా బోధకములు, స్వర్గాది భోగ రూపా ర ఫలాభిరుచిని గలుగజేయునంతటివి. "త్రైగుణ్యవిషయా వేదాః" యను భగవదుక్తి ప్రకారము వేదములు విశేషముగ ప్రాకృత విషయములనే ప్రతిపాదించుచున్నవి. కాని శివాగమములు పతిరూపుడయిన పరశివుని భక్తి, అర్చన, వ్రత, ధా న, జ్ఞాన మను శివయోగ సాధనములను బోధించి, ఆత్మలకు శివత్వాభివ్యక్తి యను మోక్షమును గలుగజేయుచున్నవి. కనుక ఈ శివాగమములే మోక్షార్థికి పరమోపాదేయములని తెలియవలెను.

దూషయంతి శివజ్ఞానం యే సర్వా ప్రసాదకం
సుమహా త్పాతకం తేషాం నిరయార్ణవగామినామ్॥

యను [పౌష్కరో క్తి ప్రకారము పురుషా సాధనీభూతములైన దివ్యాగమ సమూహమును దూషించు పాపిష్ఠులు శివజ్ఞానమును పొందక నరకార్ణవమును పొందుచున్నారు.

సిద్ధాంతః సేవ్యతే సద్భిః శక్తిపాత పవిత్రితైః
కామకారి యూఽనై స్తు నింద్యతే పశుశాస్త్రవత్॥

ఈ శివాగమ వచన వృందమైన సిద్ధాంతము కూడ శక్తిపాతానంతర భావియైన దీక్ష వలన పవిత్రులైన సత్పురుషుల చేతనే సేవింప బడును గాని పశు శాస్త్ర మోహితులకు (అనగ వేదకామ్యానుసారులకు) ఈసిద్ధాంతములందు శ్రద్ధయ పుట్టకుండును. కనుక పాశబద్ధ జన నింద చేత సిద్ధాంతరూప శివాగమ సమూహమునకు ప్రామాణ్య వ్యాహతి కూడ సంభవించ కుండును.

వైదిక శ్రుతివాఙ్మయము అతిగూఢార్థ మయమైనందున జన సామాన్యమునకు సులభసాధ్యము గాదు. కనుక నానా వాదీయుల సంశయములకు ఆస్పదమై యున్నది. కాని సిద్ధాంత శృతియు సరళముగ నున్నందున వైదికీ శృతులకు విరోధముగాని అంశములనే స్వతంత్రముగ సర్వ జన సామాన్య వేదితమగునట్లు జెప్పుచున్నందున యెట్టి సంశయములకాస్పదము గాదు. అనగ సమస్త విషయములు సిద్ధాంతమునందు స్పష్టముగ ఉపదేశింప బడినవి.

“వేదా సార సంగ్రహాత్మకానాం క్వచిదపి దోషశంకా కలంక రహితానాం శైవాగమానామేవ సర్వాగమేభ్యో బలవత్త్వ న్యాయ సిద్ధేః ॥”

వేదములందు గల సారమైన అంశమేది గలదో తదంశమును సక్రమముగను సుస్పష్టముగను జెప్పుచున్నట్టి, స్వల్పమైనను దోషయుక్తము గానట్టి ప్రసిద్ధమైన సంశయమునకాస్పదము గానట్టి, పవిత్రములై యున్న శైవాగమములకు బలవత్తరమైన ప్రామాణ్యము గలదని అప్పయదీక్షితులు ప్రాకృతుల కర్ణ[illegible] ఘంటాఘోషముగా జెప్పి యున్నారు.

వేదములు, ఆగమములు రెండును ఈశ్వర ప్రణీతములైనందున సమాన ప్రమాణములైనవి. పరమేశ్వరుడు తన యందు గల నిశ్వాసరూపమైన జ్ఞానమును పరాపర భేదము చేత వ్యక్తము జేసి యున్నాడు. ఈపరాపర జ్ఞాన స్వరూపము ముండక శృతియందు పరావిద్య, అపరావిద్య యని. జెప్పబడు చున్నది.

పరైః శైవాదిభిర్దివ్యై రాగమైః పాశమోచకైః
విశిష్ట భోగ విభవ శివత్వ ఫలదాయిభిః ॥
అపరైరపి వేదాద్యైరాగమైః స్వమార్గదర్శకైః
స్వర్గాది ఫలసిద్ధ్యం పశుజ్ఞాన ప్రకాశకైః ॥

జీవాత్మల యొక్క పాశమునుతొలగించి శివత్వాభివ్యక్తియను ఫలప్రదములైన కామికాద్యాగమ సంహితలు పరజ్ఞాన (పరావిద్యా) రూపములైనవి స్వర్గాది

ఫలముల సిద్ధి కొరకు పశుజ్ఞాన ప్రకాశకములయిన ఋగాద్యాగమ సంహితలూ అపరజ్ఞాన (అపరావిద్యా) రూపములయినవి; కామికాదిసంహితలు ఒకే పరమేశ్వర ముఖారవిందమునుండి వెడలినవి యని గలదు కనుక ఆగమములు పతిజ్ఞానమును, వేదములు పశుజ్ఞానమును బోధించుచున్నవనే సిద్ధమగుచున్నది ఇదే అభిప్రాయమును ఈశానశివాచార్యులు తన "పద్ధతి" యను గ్రంథమందు

స శివ స్స్వముఖోద్భూతై రాగమై స్తు పరాపరైః
అనుగృహ్ణాతి హి జగ ద్భోగ మోక్ష ప్రసిద్ధయే॥

ఆ శివుడు జగత్తునందు జీవులకు భోగమోక్షములు సిద్ధించుకొరకు తన ముఖములనుండి పరా (కామికాది) అపరా (ఋగాది) ఆగమములను పుట్టించి సర్వలోకముల ననుగ్రహించుచున్నాడు. మరియు,—

అనాది స్స శివో ముఖ్యో యథాఽన్యేభ్యో విలక్షణః
తథా తద్వదనోద్గీర్ణా వాచోఽన్యేభ్యో విలక్షణాః॥
శివాగమా శ్చ వేదా శ్చ నిత్యా ఏవ ప్రమాణతః
నిత్యా శ్శివాగమా వేదైః శివేనాఽదా వభేదతః॥
నిత్యా తా స్త్వభివ్యక్తా స్తస్మిం స్తేఽనాదయో యతః॥

అనాదియైన ఆ వుడు ఎట్లు అన్యులకన్న విలక్షణుడై యున్నాడో అటులే ఆతని ముఖోద్భవములయిన వాక్యములుకూడ అన్యుల వాక్యములకన్నను విలక్షణ మైనవి. అందువలన శివవచనము లనబడుచున్న శివాగమములు, వేదములు నిత్యప్రమాణములే యయ్యున్నవి. ఏల ననగా: శివుడు అనాది సంసిద్ధుడు, నిత్యుడు. అతనినుండి అభేద (అవబోధ) రూపముచేత శివాగమములు వేదములవలె అనాదినిత్యసిద్ధములే గావలెను. ఇటులే అనాదియు, నిత్యుడు నగు శివునినుండి అభివ్యక్తములయిన ఆగమములు, వేదములు అనాది నిత్యప్రమాణములయినవి.

"తస్మా చ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ" యను భగవదుక్త్యనుసారము స్వతఃప్రమాణములైనందున నెల్లరి దత్పరిజ్ఞానమావశ్యకము

ఓం శాంతిః శాంతిః శాంతిః

ఇతి శ్రీ వీరశైవసిద్ధాంతశిరోమణియందు ఆగమ పరిజ్ఞానమను మొదటిప కరణము సమాప్తము.

ఓమ్

శ్రీశివాయనమః

శ్రీ వీర శైవ సిద్ధాంత శిరోమణి.

వీర శైవము.

రెండవ ప్రకరణము.

యత్కృపా లేశమాత్రేణ వాంఛితం లభతే పుమాన్
తం వందే గిరిజానాథం పరబ్రహ్మ శివాభిధమ్ ॥

శ్రీ వీరశైవసిద్ధాంతము శివతత్వజ్ఞానమును ప్రకాశము జేయునది. సర్వాచరణములను వివరించునది కామికాది వాతూలాంతమైన శైవాగమములచే సకల పురాణముల చేతను కొనియాడ బడినది. వేదమార్గమునకు విరుద్ధము గానిది. జైన బౌద్ధాది నాస్తిక మార్గములను నిరాకరించునది. వేదాగమజ్ఞులగు పండితులకు సంతోషము గలిగింపజేయునది. వీర శైవులకు సకల పురుషార్థ ప్రకాశకమైనది. నిర్మలచిత్తులయిన సత్పురుషుల ప్రీతికి పాత్రమయినది. పూర్వము పరశివునిచే పార్వతికి షణ్ముఖునకు ఉపదేశింపబడినది. ఆ శివసాంప్రదాయస్థుడయిన మహారేణుకగణాధీశ్వరునిచే భూమియందు అగస్త్యమహాఋషులకు బోధింపబడినది. సకలశైవసిద్ధాంతములకన్నను శ్రేష్ఠమైనది. శివాగమాదులలోని సర రహస్యార్థములు గలది. శివాద్వైతజ్ఞానమును ప్రకటించునది. లింగాంగ సమరస భావానుగ్రహముచేత కూడినది వేదాగమజ్ఞులచే శ్లాఘింపబడినది. పాశుపతసిద్ధాంతమునందు శ్రేష్ఠమయినది యని అనేక పండితోత్తములచే శ్లాఘింపబడినది. ఈ వీరశైవసిద్ధాంతము పరిణామ వాదమును, జగత్సత్యత్వవాదమును ఘంటాఘోషముగా చాటించుచున్నది. అందువలననే వీరశైవమతము శక్తి విశిష్టాద్వైత మనబడుచున్నది. శక్తి విశిష్టాద్వైత మనగ: శక్తివిశిష్టజీవునకు శక్తివిశిష్ట శివునకు సామరస్య మనియే అర్థము. "శక్తిశ్చ-శక్తిశ్చ శక్తీ, తాభ్యాం విశిష్టౌ జీవేశౌ, తయోః అద్వైతం శక్తివిశిష్టాద్వైతమ్" అని పూర్వాచార్యులు శక్తివిశిష్టాద్వైతపద

మనయొక్క వృత్తుల్తిని చూపించిరి. కించిత్కర్తృత్వ కించిద్ జ్ఞాతృత్వములు జీవునిశక్తులు; సర్వజ్ఞత్వ సర్వకర్తృత్వములు శివశక్తులు. ఈ ఉభయ విధ శక్తులచే యుక్తులయిన జీవ, శివుల అద్వైతమే (సామరస్యమే) శక్తి విశిష్టాద్వైత మన బడుచున్నది.

శివాద్వైతసిద్ధాంతమే వీరశైవసిద్ధాంతము; ఇదియే సర్వసిద్ధాంతముల కన్న శ్రేష్ఠమయినది. కపిల, పతంజలి మొదలగు నానాఋషుల మనఃప్రీతి ప్రవృత్తచేత అనేకవిధాచారములచే కూడియున్న వివిధాభిప్రాయములు గల సిద్ధాంతములు అనేకప్రకారములయియున్నవి సాంఖ్య, యోగ, పాంచరాత్ర, వేద, పాశుపతము లనునవే ఐదు ముఖ్యసిద్ధాంతములు.

౧ సాంఖ్యశాస్త్రము కపిలఋషి ప్రణీతమైనది; అది ప్రకృతి పురుష లక్షణ వస్తుద్వయనిరూపకమై ఈశ్వరుడు లేడని చెప్పుచున్నది.

౨ యోగశాస్త్రము పతంజలిముని ప్రణీతమైనది; అది కష్టతరమైన యమ నియమాద్యష్టాంగయోగమును నిరూపించుచు ఈశ్వరుడు గలడని చెప్పు చున్నది.

౩ పాంచరాత్ర శాస్త్రము వాసుదేవ ప్రణీత మైనది; విష్ణుదీక్షాంగభూతమైన తప్త శంఖ చక్రాది ధారణమును నిరూపించి, చిత్ - అచిత్ - ఈశ్వర- యను త్రి పదార్థములను ప్రతిపాదించునట్టి వైష్ణవమతపరమైనది.

౪ పాశుపతశాస్త్రము ఆగమరూపమున శివప్రణీతమైనది; అది పశు-పాశ- పతి యను త్రిపదార్థములను ప్రతిపాదించు శైవపరమైనది.

౫ వేదములు శివునియొక్క నిశ్వాసరూపముగ నిష్ప్రయత్నముగ అవతరించి నందున, అకృత్రిమములయి ఋగ్యజుస్సామములను పేరు గలిగియున్నవి ఋక్, యజు, సామ వేదముల పూర్వకాండానుసారమై, జైమిని మహాఋషుల చేత విరచితమైయున్న పూర్వ మీమాంసా శాస్త్రము యాగాది కర్మలను ప్రతిపాదించునంతటిదయి అనీశ్వరవాదియైయున్నది.

ఈ శాస్త్రము లన్నియు ప్రమాణభూతము లైనవి. యుక్తిప్రయుక్తు లచే ఖండింప నలవిగానివి యని రేణుకాచార్యులవారు అగస్త్య ఋషులకు బోధించినట్లు శ్రీ శివయోగి శివాచార్యులవారు "సిద్ధాంతశిఖామణి" యను

గ్రంథమునందు వ్రాసియున్నారు. ఈసాంఖ్యాది సిద్ధాంతముల కన్నిటికి వేదము ముఖ్య ప్రమాణము. ఏలననగా; వేదము అపౌరుషేయము; ఇతరసిద్ధాంతములా వేదము ననుసరించియున్నవి.

సాంఖ్య, యోగ, పాంచరాత్రములు మూడును వేదమునందు యేదో యొకభాగమునందు ప్రతిపాదింపబడి యున్నందువలన వేదైకదేశవర్తములనియు శైవము సకలవేదప్రతిపాదితమంయి యున్నందున వేదమయమనియు వేదాగమజ్ఞులంయిన పండితుల యభిప్రాయమై యున్నది. అందువలన శైవము సర్వశ్రేష్ఠమని చెప్పబడినది. శైవతంత్రములను శివాగమములు పరశివోక్తము లైనందున సిద్ధాంతము లని జెప్పబడినవి. ఆ పరమాత్ముడైన శివుడు శైవ, పాశుపత, సోమ, లాకుళములను భేదముల చేత అనేకప్రకారములైన ఆగమములను బోధించెను. వానిలో శైవాగమము వామ, దక్షిణ, మిశ్ర, సిద్ధాంతమని నాలుగు భేదములు గలదంయియున్నది. వామాగమము శక్తిపరమైనది. దక్షిణాగమము భైరవపరమైనది. మిశ్రాగమము సప్తమాతృకా పరమైనది. సిద్ధాంతమను శైవాగమము వేదార్థపరమైనది. ఈ సిద్ధాంతమను పేరు బడసిన శివాగమము వేదోక్తభస్మ రుద్రాక్ష లింగధారణాది ధర్మమును ప్రతిపాదించుచు, వేదబాహ్యమైన జైన, చార్వాకాది ధర్మములను ఖండించుచున్నందున వేద సమ్మతమైనది. వీరాగమ వచనానుసారము వేద సిద్ధాంతములు రెండును ఒకేఅర్థమును ప్రతిపాదించుచున్నవి. ఈ శివోక్త సిద్ధాంతమని ప్రసిద్ధిజెందిన కామికాది శివాగమముల ఉత్తరభాగములందు ఉత్కృష్టమైన వీరశైవము సూచింపబడినది; అనగా: పూర్వ భాగమునందు శైవము, ఉత్తర భాగమునందు వీర శైవమును ప్రతిపాదింపబడినవి. అందువలన శివాగమ వచనము లన్నియును వీర శైవులకు ప్రామాణ్యములు గావు; ఇందుకు సిద్ధాంత శిఖామణి యందు గల ప్రమాణము:—

సిద్ధాన్తాఖ్యే మహాతంత్రే కామికాద్యే శివోదితే
నిర్దిష్ట ముత్తరే భాగే వీర శైవ మతం పరమ్॥

ఈ సర్వోత్తమ మంయిన వీరశైవము ఇక విస్తరించి చెప్పబడును. మొదలు శివాగమోక్త పాశుపతము చెప్పబడుచున్నది.

పాశుపతము.

పారమేశ రాగమము॥ ప. ౧ - ౧౦౩—

అతో మహారహస్యం హి మత మేత న్మహాత్తరం
శైవం పాశుపతం చేతి య దేకం నామభేదతః॥

శైవమనినను పాశుపతమనినను యేకార్థ ప్రతిపాదకములనియె తెలియ వలెను; గాని వేరనిగాదు; అనగా: శైవము పాశుపతము యను నివి రెండును పర్యాయనామములు. శంకరసంహితయందు:—

పరబ్రహ్మాభిధం లింగం పశుపాశవిమోచకం
యో ధారయతి సద్భక్త్యా స పాశుపత ఉచ్యతే॥

జీవుల సంసారబంధమునుండి విడిపించునట్టి పరబ్రహ్మాత్మక లింగమును సద్భక్తి చేత ధరియించువాడే పాశుపతు డని చెప్పబడినది. కనుక పాశుపతులు లింగధారులయిన శైవు లనియె నిశ్చయ మగుచున్నది.

లింగాంగసంగినాం చైవ పునర్జన్మ న విద్యతే
యేషు పాశుపతో యోగః పశుపాశనివృత్తయే॥
సర్వవేదాంతసారోఽయం అత్యాశ్రమ ఇతి శ్రుతిః॥

ఈ పునర్జన్మ రహితమైన మరియు మోక్షప్రదమైన లింగ ధారణమువలన పశుపాశనివృత్తి గలుగును కనుక ఇదియె పాశుపతయోగము. ఈ లింగ ధారణమే సమస్తవేదాంతములయొక్క సారము. ఇదియే అత్యాశ్రమ మని శ్రుతులు ఘోషించుచున్నవి.

శరీర త్రితయే భక్త్యా లింగం పరశివాత్మకం
యో ధృత్వా విచరే ద్భూమౌ స పాశుపత ఉచ్యతే॥
లింగం శివో భవే త్క్షేత్ర మంగం సంయోగ ఆశ్రయః
తస్మా ల్లింగాంగ సంయుక్తో యో పి సో త్యాశ్రమీ భవేత్॥
బ్రహ్మచారీ గృహస్థో వా వానప్రస్థో యతి స్తు వా
య స్తు లింగాంగసంయుక్తః స ఏవాఽత్యాశ్రమీ భవేత్॥

పరబ్రహ్మాత్మకమైన ఈ శివలింగము ఆణవ, మాయా, కార్మికవములను మల పాశములను నివారించుటయందు సుసమ మైనది స్థూల, సూక్ష్మ, కారణ

ములను శరీర త్రయములందు ఇష్టలింగ, ప్రాణలింగ, భావలింగము లను పర శివాత్మకములైన త్రిలింగములను సద్భక్తిచేత ఎవడు ధరించునో, ధరించి ఎవడు ఈ భూమియందు వర్తించునో, అతడే పాశుపతు డనబడును. లింగ మనగ శివుడు, అంగమగన జీవుడు, ఈ రెంటి ఐక్యమే సంయోగము. ఈలింగాంగియే అత్యాశ్రమియుడనియు, పాశుపత వ్రతము, శాంభవవ్రతము, పాశుపత దీక్షా, శాంభవదీక్షా, శివలింగదీక్షా, భస్మరుద్రాక్ష, శివలింగధారణ, శివపూజనాత్మకములనియు వ్యాసమహాబుషులు ప్రవిరచిత శివపురాణము లందు స్పష్టముగా వాకు చ్ఛియున్నారు. అందువలన పాశుపతదీక్షయే శివదీక్ష యనవచ్చును. మరియు ఆదిత్య, లైంగ్య, స్కాంద పురాణముల వలన పాశుపతవ్రతము అత్యాశ్రమవ్రతము, లింగధారణవ్రతము లనునవి ఏకాభిప్రాయవ్రతము లేగాని వేరు వేరు వ్రతములుగావని తెలియుచున్నది. "వ్రత మేతత్ పాశుపతం పశుపాశవిమోక్షాయ వ్రతమేతచ్ఛాంభవం తత్ సమాచరేత్ ముముక్షు స్సపునర్భవాయ"యని కైవల్య, అథర్వణశిరస్సు, కాలాగ్నిరుద్ర, ముండకాది ఉపనిషత్తులందుకూడ పాశుపత వ్రతాచరణము గలవానికే బ్రహ్మాధికారము గలదని ప్రతిపాదింప బడినది.

స్కాందపురాణాంతర్గత కేదారఖండము అ. ౬ పు ౧౧-౧౨ యందు:- "రుద్రునిచే చెప్పబడిన శివధర్మములు అత్యంత ప్రాచీనములైనవి. వీరభద్ర, నంది, భృంగి, వృషభ, స్కంద యను ఐదుగురు గురువు లనబడుదురు. ఈగురువులచే యుత్పన్నులైన వారు మూడులోకములందు సుప్రసిద్ధ గురువులై వెలసిల్లిరి. శివలింగమహిమను యథార్థముగా శిలాద పుత్రుడైన నందీశ్వరుడు తెలుసుకొని ఆశివధర్మముల నున్నది యున్నట్లుగా బోధించెను.

శ్లో॥ లింగేనసహ పంచత్వం లింగేన సహజీవితం।
ఏతేధర్మాః సుప్రతిష్ఠాః శైలాదేన ప్రతిష్ఠితాః॥ ౪౨
ధర్మః "పాశుపత" శ్రేష్ఠః స్కందేన ప్రతిపాలితః॥ ౪౩

శివలింగము తోడనే జీవించుట, శివలింగము తోడనే మరణించుటయే ముఖ్యమైనట్టి యీ పాశుపతధర్మములు (వీరశైవ మతములు) శిలాదపుత్రుడైన నందీశ్వరునిచే స్థాపింపబడినవి. అతిశ్రేష్ఠమైన ఈపాశుపత

వీరశైవ) ధర్మము స్కందునిచే రక్షింపబడినది. పంచాక్షరీ మంత్ర విద్యయు స్థూల పంచాక్షరి యనియు, ప్రసాద పంచాక్షరి యనియు నానా రూపములైనది. ఆ పంచాక్షరీ షడక్షరీ విద్యయు మొదలు స్కందునిచేత మహిమాశాలి యైన అగస్త్య మహాఋషికి బోధింపబడినది. అటుతరువాత ఆచార్య భేదమువలన ఆగమములు అనేకములాయెను.

స్కందా త్తత్పు మనుప్రాప్త మగస్త్యేన మహాత్మనా
పశ్చాదాచార్యభేదేన హ్యాగమా బహవోఽభవన్॥ ౬౫

"ఇటుక ఆదియందు కైలాసమున పాశుపతము వీర నంది భృంగి వృషభ స్కంద మొదలను గురువర్యులచేత ప్రతిపాదింపబడి ఆగమరూపమును పొందెను"

యోగాత్మానో మహాత్మానో బ్రాహ్మణా వేదపారగాః
ప్రాప్య మాహేశ్వరం యోగం విమలా హ్యూర్ధ్వరేతసః॥ ౧౩౨
రుద్రలోకం గమిష్యంతి పునరావృత్తిదుర్లభమ్
తే పాశుపతా స్సిద్ధా భస్మోద్ధూ ళవిగ్రహాః॥ ౧౩౩
లింగార్చనరతా నిత్యం బాహ్యాభ్యన్తరత స్తతా
భక్త్యా మయి చ యోగేన ధ్యాననిష్ఠా జితేన్ద్రియాః॥ ౧౩౪
సంసారబంధచ్ఛేదార్థం జ్ఞానమార్గ ప్రకాశకమ్
రూపజ్ఞానసిద్ధ్యం యోగం పాశుపతం మహత్॥ అ.౫ ౧౩౫

యను వాక్యము నాను సారముగ పాశుపతులనగా లింగధారులైన శైవులనియు సిద్ధమగుచున్నది సంసార ముక్తిబొందుటకై జ్ఞానసంపాదనమెవారియోగమైనది.

సారాంశమేమనగా శైవమతమే మొదలు పాశుపతమని పిలువ బడుచుండెను. ఇప్పుడు అది పాశుపత వ్రతమ పిలువబడుచున్నది. పాశుపతులు లింగ ధారులుగారని కొందరి అభిప్రాయమై యున్నందున వారు లింగ ధారులేయని సప్రమాణముగ జూపింప నైనది.

వయం బ్రహ్మాదయః సర్వే పశవః ... శ్రితా
మస్మాకం పతి ర్యస్మాత్ స్మా త్పశుపతి శ్శివః॥ లైంగే ॥

బ్రహ్మాయే మొదలై మేమందరము పశువులము మాయందరికి శివుడవై నీవే పతివైనందున పశుపతివనియు, దేవతలందరు శివలింగ ధారణ ... గలవా

శ్వైతె పాశుపతు లనబడిరనియు లింగపురాణమునందు చెప్పబడినది కనుక శివుని సంబంధించిన మతమే పాశుపత మనఁబడుచున్నది.

పద్మపురాణాంతర్గత శివగీతయందు:—

ధర్మార్థ కామమోక్షాణాం పారం యాస్య నియేన వై
మునయస్తత్ప్రవక్ష్యామి వ్రతం పాశుపతాభిదమ్॥ ౩౬

ఓమునిశ్రేష్ఠులార! మునులు యేవ్రతము జేసి ధర్మము, అర్థము, కామము, మోక్షమను చతుర్విధ పురుషార్థముల మేరనారయుదురు పాశుపతమను నావ్రతమును జెప్పెదను. అని సూతుండు శౌనకాది ఋషుల గురించి పాశుపత వ్రతము అతిశ్రేష్ఠమైనదని ఉపదేశించియున్నాడు. ఈ పాశుపత వ్రతము వలననే జీవుడు మాయాబంధము నుండి వదలి మోక్షమును పొందును.

షడ్దర్శనములు.

మనుష్యుని సుఖదుఃఖములు కర్మానుసారముగ ఐహికములని ఆముష్మికములని రెండు విధములు. ఈ లోకమునందు వనితాది విషయములందు గలుగు ఆనందమే ఐహికసుఖము. యజ్ఞాది సత్కర్మానుష్ఠానము యొక్క సంస్కార బలముచేత దేహానంతరము స్వర్గాది పుణ్యలోకములయందు లభించు ఆనందమే ఆముష్మిక సుఖము. చోరవ్యాఘ్రాదుల చేతను, రోగాదుల చేతను, క్షామడామరాదుల చేతను, సంభవించు దుఃఖమే ఐహిక దుఃఖము. దుష్కర్మాచరణముచేత దేహానంతరము గలుగు నరక యాతనమే ఆముష్మికదుఃఖము. మనుష్యుడు ఐహికాముష్మిక సుఖముల ననుభవించినను

"క్షీణేపుణ్యే మర్త్యలోకం విశంతి"

"పునరపి జననం పునరపి మరణం పునరపి జననీ జఠరే శయనం"

"జాతస్య హి ధ్రువోమృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ॥"

ఇత్యాది ప్రమాణములచేత ఐహిక సుఖమైనను ఆముష్మిక సుఖమైనను జనన మరణములను తప్పించలేవు. జననమరణ ప్రవాహమునకే సంసారమని పేరు. మోక్షము తప్ప ఈ సంసారమునకు నాశము గలుగదు. సుఖము నిత్యమని అనిత్యమని రెండు విధములు. ఐహికాముష్మికములు రెండున్ను అనిత్యములే. మోక్షసుఖమే నిత్యమైనది. అజ్ఞాన దుఃఖములెల్ల అడగిన తరువాత

కలుగు అవిచ్ఛిన్నానందమే మోక్షమనబడును. అట్టి ముక్తియు సాధన బలము చేత ఈ దేహముండగనే గలిగిన అది జీవన్ముక్తి యనియు, దేహానంతరము గలిగిన విదేహ కైవల్యమనియు సిద్ధాంతమగును.

వేదవేదాంగాది విద్యాధికారులు, జ్ఞానాధికులు, కర్మ మార్గమునం [illegible] నడచి పరిపక్వాంతఃకరణులై మోక్షమార్గమును విచారించి తాము జీవించి యుండగనే దుఃఖస్పర్శములేని సహజానందానుభవమను జీవన్ముక్తిని పొంది ఆ మార్గమునే ఇతరులకు బోధించి వారిని ఆ మార్గమునందే ప్రవర్తింప జేసిరి. ఇవియే మతములని ప్రఖ్యాతి జెందినవి. ఏమతము ననుసరించినను తదభ్యాస స్వానుభవములచే గలుగు ఫలము మాత్రము ఒక్కటియే యని [illegible] యనగును. ఆ మతములేవనగా:—

శ్లో॥ శ్రీవీరశైవమత వైష్ణవ శాక్తసౌర వైనాయకాని మహితాని శివాగమేషు
కాపాలికేన సహితాని వదంతి సంతష్షడ్దర్శనాని విదితాగమ సంప్రదాయాః
తేష్వాద దర్శనమిదం కిలవీరశైవం తత్సత్తథా భవతి తత్త్వకృతం వదామి
యద్దానతః పశుజనోపి భవేద్విముక్తః పాశాన్మహేశ పదపంకజ భక్తిభాజః

వీరశైవము, వైష్ణవము, శాక్తము, సౌరము, వైనాయకము, కాపాలికము లన నవి ఆరు మతములు. ఇవి వేద సమ్మతములైన వైనందున ఆస్తికమతములన బడుచున్నవి. ఈ ఆరు మతములు షడ్దర్శనములనియు, ఆగమ సంప్రదాయకము లనియు, ఆమతములలో వీరశైవమతమే సర్వోత్కృష్టమనియు, మరియు ఆమతానుసారవర్తనుకు జ్ఞానబోధ వలన శివభక్తి యుత్పన్నమై [illegible] పాశబంధము క్షీణించి మోక్షసంప్రాప్తి యగుననియు ఈ సూక్తి శ్లోకద్వయము చే తెలియుచున్నది. కనుక మంగళకరుడైన శివుని అనుగ్రహము వలన [illegible] క్షము లభించుట సుప్రసిద్ధము. అట్టి మోక్షదాయకుడైన శివుని [illegible] శివ [illegible] శైవము. ఆశైవమునందు విశేషముగ రమించు మూడు వారలే వీరశైవులు. ఈ విశుద్ధ జ్ఞాన సంప్రాప్తి సర్వులకు అత్యావశ్యకము దీనిచే మనుజులు కర్మ చక్రమునుండి తొలగింపబడుదురు.

శ్లో॥ వైనాయకం పదం ప్రోక్తం శాక్తం కటితటం స్మృతం
కాపాలం జఠరం ప్రోక్తం సౌరం హృదయముచ్యతే
వైష్ణవం కంఠయుగళం వీరశైవం శిరస్స్మృతం॥ యోగజాగమే.

పరమేశ్వరునకు వైనాయకము పదమనియు, శాక్తము నడుమనియు, కాపాలికము జఠరమనియు, సౌరము హృదయమనియు, వైష్ణవము భుజద్వయమనియు, వీరశైవము శిరస్సనియు, షడ్దర్శనవివరము యోగజాగమమునందు గలదు.

శ్లో॥ ఆదౌ త్తు సౌగత మతా దధికం ద్వితీయం
యద్వైదికం తదను సౌరమతః పరంతత్
యద్వైష్ణవం తదను శైవమిదం సమస్తా
దుత్కృష్ట మిత్యుపదిదేశ శివశ్శివాయై॥

సుగతమూర్తి యనగా బుద్ధుడు. ఆబుద్ధుని బోధించుమతమే సౌగతము (బుద్ధమతము) ఈబుద్ధమతము కన్నను రెండవదియైన వైదికమతము అధికమైనది. దీనికన్నను సూర్యుని బోధించు మతము (సౌరము) అత్యధికమైనది. ఈ సౌరమతము కన్నను తత్ప్రసిద్ధ విష్ణుమూర్తిని బోధించు వైష్ణవము అధికమైనది. మరియు ఈవైష్ణవము కన్నను శివప్రోక్తమైన శైవము ఉత్కృష్టమనియు శివుడు పార్వతికి బోధించెను. అందువలన శైవము షణ్మతములలో అత్యుత్కృష్టమైనదని అవగతమగుచున్నది.

శైవమత సప్తసోపానములు

ఈ వీ శైవము ప్రథమమున ఏడువిధములుగా విభజింపబడినది. అనాది శైవము, ఆదిశైవము, అనుశైవము, మహాశైవము, యోగశైవము, జ్ఞానశైవము, వీరశైవము. వీటియొక్క వివరము పారమేశ్వరాగమ ప్రమాణాను సారముగ చెప్పబడు చున్నది.

(౧) అనాది శైవలక్షణము:— ఎవడు త్రికాలములందు శివపూజనము జంగమార్చనము జేయుటయందు సమర్థుడో, కర్మజన్యఫలము నందు ఆనందమును, విఫలమునందు శోకమును బొందడో, బంధ ముక్తిభయమ్ములను వీడి ఒకేకర్మనే ముఖ్యముగా జేయుచుండునో, అతడు అనాది శైవుడనబడును. ఇతడు ప్రమాదములందు ప్రాయశ్చిత్తమును గొనును. శుభాశుభములందు శుభకర్మలనే జేయుచుండును.

(౨) ఆది శైవలక్షణము:— త్రికాలములందు శివలింగపూజ, జంగమ మరియు అతిథి సత్కారము జేయుట, ఎల్లపుడు శివనామ స్మరణమునందు సంతుష్టుడగుట ఇవియే లక్షణములుగల జ్ఞానియే ఆదిశైవుడనబడును.

(3) అను శైవలక్షణము:— లింగార్చనము, జంగమార్చనము, అతిథి ఇష్టప్రదానము జ్ఞానాధిక్యము, కామ్యకర్మ పరిత్యాగము, నైమిత్తికము ఇవి అనుశైవుని లక్షణములు. అనగా అనుశైవుడు కర్మమును విడచినవాడై శక్త్యనుసారము శాస్త్రముల పఠించి మితిమీరకుండ వర్తించునని అభిప్రాయము.

(౪) మహాశైవ లక్షణము:— ఈ మహాశైవుడు జంగమపూజలేక ప్రసాదము భుజింపకుండును. అతడు కరపంకజమునందె లింగమును పూజించును. ఇ నికి ఈవిశ్వమంతయు శివరూపమని తెలిసియున్నను "శివోహం" యను భావన యందు పూర్ణ దృఢత్వము లేక యుండును.

౫ యోగ శైవలక్షణము:— యోగశైవుడు బహిఃపూజ సలుపడు. లింగపూజ చేయడు. అష్టాంగ సహితమైన యోగమున కాశ్రయుడై సకలేంద్రియాదులను జయించి చిదాత్మడైన శివునియందు హృదయమును నిలిపి స్వస్థుడై అనగా భాహ్య వ్యాపారోన్ముఖుడై ఆనందమయుడై యుండును. ఇక్కడ బాహ్య లింగపూజయు నిషేధింపబడినది.

(౬ జ్ఞానశైవలక్షణము:— సాక్షాత్ శివునిచే సులభమైన అనుష్ఠేయ ధ ్మములు చెప్పబడినవి. వాటిని తెలిసినవాడే జ్ఞానశైవుడు, మరియు అతనిని ాక్షాత్ శివుడన చ్చును. అట్టి జ్ఞాన శైవునకు సాకార యోగము తోడను, జంగమ పూజాది కర్మములతోడను, స్వయం పరిపూర్ణత్వము వలన యే ప్రయోజనము లేక యుండును. అనగా ఇతడు ఎట్టికర్మలను జేయకుండును.

(౭) వీరశైవ లక్షణము:— యోగ జ్ఞానోభయమునందు భక్తి గలిగి అతీతుడై, నిస్పృహ గలవాడై శివోహ ను భావమునందు అచలుడైన వాడె వీర వుడన బడును. దీని ముఖ్యం మేమనగా అనాది, ఆది, అను, మహాశైవులు శివకర్మలనే ప్రాముఖ్యముగా జేయుచుందురు. యోగ, జ్ఞాన శైవులు జ్ఞానమునే ప్రధానముగా సంపాదింతురు. కాని వీరశైవులు కర్మ జ్ఞానముల రెంటిని అవశ్యముగా నెంతురు.

శైవభేద నిరూపణము.

దీక్షా హోమాదికం సర్వం సర్వత్ర సమమేవ హి
ఆచారాశ్చాపి భక్తిశ్చ సమాః సర్వ మతేష్వపి॥ ౩౨
లింగస్య పూజనం నిత్యం జంగమానాంచ పూజనం
కర్తవ్యం నియతో భక్తిః సర్వభేదేష్వపి ప్రియః॥ ౩౩
అనాదిశైవనిష్ఠాస్య కర్మైవ పరమాగతిః
ఆదిశైవ మతస్థస్య స్మరణం సతతం విధిః॥ ౩౪
అనుశైవ మతస్థస్య మననం ముఖ్యసాధనం
మహాశైవ మతస్థస్య నిశ్చయః పరమాగతిః॥ ౩౫
యోగశైవ మతస్థస్య యోగ స్యాష్టాంగ లక్షణం
జ్ఞానశైవ మత స్య జ్ఞానానాం భావనాఽఖిలా॥ ౩౬
వీ శైవ మతస్థస్య జ్ఞానయోగో హి సాధనం
వినాజ్ఞానేన యోగః స్యాన్నజ్ఞానం యోగతో వినా॥ ౩౭
నవినాజ్ఞాన యోగాభ్యాం వీరశైవ మతాశ్రయః
సంతారణాయ భవతి వ్యవతే నాత్ర సంశయః॥ ౩౮

త్రివిధదీక్ష, పంచాచారములు శివభక్తి, లింగపూజ, భక్తిపూర్వకమైన జంగమార్చన ఇవి సమస్త శైవభదములందు వ్రమతములందు, సమానముగా సామాన్య కర్తవ్య ధర్మములై యున్నవి. విగాకను ప్రతి శైవభేదము నందు విశేష ధర్మములు గూడ యున్నవి అట్టి ధర్మములే ఆ మతభేద స్వరూపమును నిరూపించు చున్నవి. ఎట్లన అనాది శైవమునందు కర్మ నాచరించుటయే అనగా శివార్చన జేయుటయే ముఖ్యధర్మము. ఇదియే అనాది శైవము యొక్క ముఖ్య లక్షణము. ఇటులే రణము ఆదిశైవము యొక్క ముఖ్య ధర్మము. మననము అనుశైవమునకు, నిశ్చయమే మహాశైవమునకు, అష్టాంగ యోగము నాచరించుటయే యోగశైవమునకు, జ్ఞాన మొక్కటే జ్ఞానశైవ మునకు, మరియు జ్ఞానము యోగము (క్రియాజ్ఞానము) రెండును వీరశైవ మునకు ముఖ్యలక్షణములు. జ్ఞానము లేక యోగము, యోగము లేక జ్ఞానము కుదురదు. యోగము జ్ఞానము రెండును లేక వీరశైవుడు సంసారమును తరించి

ముక్తిని బొందలేదు యని పారమేశ్వరాగమము ఏడవ పటలమునందు శైవ మతభేదములయొక్క ముఖ్యధర్మములు జెప్పబడినవి.

శైవ భేదములు.

శ్లో॥ వామాః పాశుపతాశ్చైవ కాలాముఖ మహావ్రతాః
కాపాలా భైరవాశ్శాక్తా శ్రావకా యోగధారణాః॥
శైవా బహువిధాశ్చైవ వైష్ణవాః పాంచరాత్రికాః,
వైఖానసాః కులాః కౌలా స్తత్సంభేదాస్తథా ఉమే॥
సాంఖ్యాశ్చ లాకులాశ్చైవ తథా హంసపరాయణాః
ఏతే సమయినస్సర్వే అన్యోన్య కలహప్రియాః
ఏతాన్ సర్వాన్ పరిత్య- వీరశైవం వదస్వమే॥ వీరాగమము.

సామాన్యముగ శైవులనబడు వారిలో గొన్ని భేదములు గలవు. ఆభేదములు పాశుపతము, కాలాముఖము, కాపాలికము, మొదలగు పేళ్లు గలవి శివుడే పరతత్వమని విశ్వసించు వారైనను వీరిలో బరస్పరము మత స్పర్ధలు విరోధములు గలవు. కనుక వీరాగమమునందు ఈ అనేక భేదములు గలిగి పరస్పర కలహప్రియులైయున్న శైవులను వైష్ణవులను విడచి వీరశైవమును బోధించుమని పార్వతి శివుని వేడుకొనినట్లు వ్రాయబడి యున్నది. ఈ శైవ సాంప్రదాయులు వర్ణాశ్రమ భేదములను విడనాడిన వారుగారు. పాశుపత వ్రతము అథర్వ శిరోపనిషత్తునందు జెప్పబడినది. బ్రహ్మప్రణవ పంచాక్షరీ ప్రసాదాది మంత్రములు, పశు, పతి, పాశాది వ్యవహారము, భస్మోద్ధూళన త్రిపుండ్ర ధారణ లింగార్చన రుద్రాక్ష ధారణాది ధర్మములు పాశుపతులకు గలవని శ్రీకరభాష్యము వలన దెలియనగును. పాశుపతులు అద్వైత మతమును మిక్కిలి గర్హించిరి. వారు జీవేశ్వరులకు భేదము చెప్పుదురు. పశువులగు జీవులు పతియగు రుద్రుని యనుగ్రహముచే పాశమయిన సంసారమునుండి ముక్తులై మోక్షసుఖము ననుభవింతురు. పాశుపతులు విశిష్టాద్వైత సిద్ధాంతము వారు. విశిష్టాద్వైతుల వలె వీరును శ్రౌతస్మార్త కర్మలతో సమానముగా శైవాగమోక్తములయిన కర్మములను గూడ నాచరింతురు.

పాతులాగమమునందు మరల ఆచారభేదమువలన శైవము నాలుగు విధములుగ విభజింపబడినది.

శైవం చతుర్విధం జ్ఞేయం సమాసాచ్ఛృణు షణ్ముఖ
సామాన్య మిశ్రకం చైవ శుద్ధం వీరం యథాక్రమం॥

సామాన్య, మిశ్ర, శుద్ధ, వీర యని శైవము నాలుగు విధములు.

సామాన శైవము.

తత్రాదౌ సంప్రవక్ష్యామి శైవ సామాన్య లక్షణం॥
శివలింగం యదా పశ్యే త్తదా కుర్యాత్సమర్చనం॥
ప్రదక్షిణం వా ప్రణతిం దర్శనం వాఽత్ర కారయేత్
భ ధారణ మాత్రేణ శుద్ధోభవతి సర్వదా॥
వ ర్తేత తదాలాపె ప్రీతిమాంశ్చైవ భక్తకె
ఏతేషాం నియతి ర్నాస్తి యథాలబ్ధం సమాచరేత్॥

సామాన్యశైవుడు లింగము నెప్పుడుదర్శించినో అప్పుడే పూజించును, అనగా లింగము లభించునప్పుడె ప్రదక్షిణము, నమస్కారము, దర్శనము గావించును. నియమప్రకారము పూజించుట, లింగమును ధరించుట, అతని నేమము గాదని తెలియవలెను. భస్మధారణ మాతనికి ప్రాముఖ్యము. ఎల్లప్పుడు భస్మము ధరించి తత్ప్రభావముననే శుద్ధుడగును, అనగా ఇతడు శివకీర్తన శివవచన శివభక్తులయందు తగిల్లవాడైయున్నను శివార్చనయందు మాత్రము నియమము లేనివాడని అర్థము.

మిశ్ర శైవము.

సామాన్యం లక్షణం ప్రోక్తం వక్ష్యే మిశ్రస్య లక్షణం
శైవంచ వైష్ణవం శాక్తం కౌమారం గణపత్యకం॥
సౌరం చాఖిల దైవత్యం పూజనం చ సమాచరేత్
ఏతేషూక్తేషు సర్వేషు త ంత్రేషు మిశ్రణాత్॥
సమభక్తిం మాయుజ సర్వాణ లింగేషు భావయేత్
మిశ్రశైవమితి ప్రోక్తం శుద్ధశైవ మథ శ్రుణు॥

శివ విష్ణు శక్తి కుమార గణపతి సూర్య ఇత్యాద్యఖిలదేవతల పూజించు వాఁడే మిశ్రశైవుఁడు, ఇట్టి మిశ్రశైవుఁడు శివుఁడు సర్వోత్తముఁడని తెలిసియుండి శివధర్మములను అన్యధర్మములను సహా ఆచరించును. సమస్తదేవతలందు సమభక్తి గలిగినవాఁడైనందున సమస్తదేవతలు శివలింగమునందు గలరని భావించి లింగమును పూజించుచుండును. కనుక ఆతఁడు మిశ్రశైవుఁ డన బడును.

శుద్ధశైవము.

శుద్ధత్వం శివముద్దిష్టా చ్ఛివజాతా త్తు శైవకం
శుద్ధశైవ సమాయోగాచ్ఛుద్ధ శైవమితి స్మృతం॥

శివుని ఒక్కనినే దేవుఁడుగాభావించి మిగిలినదేవతలను అతనిభక్తులు, అతనితో జన్మించిన వారలని తెలిసి శివునినే పూజింతురు గనుక శుద్ధశైవు లన బడుదురు. వారిమతమే శుద్ధశైవమనబడును. ఇక వీరాగమమందు:—

శుద్ధశైవా [illegible]హాసేన తస్మాజ్జాతః శివద్విజః
శివద్విజాస్తు విప్రేంద్రా ఆదిశైవాః ప్రకీర్తితాః॥
కౌశికః కశ్యపశ్చైవ భారద్వాజోఽ త్రిరేవచ
గౌతమశ్చేతి పంచైతె పంచవక్త్రేషు దీక్షితాః॥

శుద్ధశైవులే శివద్విజులన బడుదురు. వీరలే ఆదిశైవులు. కౌశిక కశ్యప భారద్వాజ అత్రి గౌతమయను పంచఋషులే పంచవక్త్రములనుండి దీక్షను పొందిరి.

కామికాదిషు తంత్రేషు చాష్టావింశతిషు క్రమాత్
వేదశాస్త్రాదిసర్వేషు కృతాభ్యాస శ్శివవ్రతీ॥

కౌశికాది పంచఋషులు కామికాది ఆగమములందు వేదశాస్త్రములందు అధికాభ్యాసము గలిగినందున ఆ ద్విజులను శివవ్రతులని కూడ పిలుతురు.

మంత్రయంత్రక్రియా ముద్రా నా సా వాహన కాదిభిః
ఉపచారై ర్బహువిధై ర్లి గ[illegible]ంహ నే యజే[illegible]

మంత్ర యంత్ర కి యలు జేయుట, ముద లు నా[illegible]లు జేయుట, ఆవాహనము జేయుట, బహువిధోపచారములు[illegible] వలి[illegible]మును [illegible]ంహాసనము ందు పూజించుట, ఇట్టి యాచారము గలవాఁడు శుద్ధశైవుఁడు ఇతఁడు లింగమును కరస్థలమునందు బూజించఁడు; ఇ యెగా శుద్ధశైవుఁడన శివ ద్విజుఁడు

స్వార్థము కొరకు సాలగ్రామ లింగమును పూజించును. పరార్థము కొరకు గా మన్య లింగముల బూజించును.

శివావరణ దేవాం శ్చ సర్వా న్సంపూజయే ద్గృహే
పృథ క్స్థాన తా స్సర్వా న్నార్చయే దన్యదేవతాః॥

ఓ షణ్ముఖా! ఈ శుద్ధ శైవు డయిన శివద్విజుడు శివసంబంధమైన దేవతలను అనగా: దుర్గ, పార్వతి, గణపతి, కుమార, వీరభద్ర ఇత్యాదులను పూజించును; కాని అన్యస్థానములందు వేరుగాగల శివేతరదేవతలను పూజించడు. అనగా: శివ, శివదారాపుత్రాదులను విడచి ఇతర దేవతలను పూజించనివాడే శుద్ధ శైవు డని య ము.

మంత్ర లింగ శ్శరీరం స్యా త్స ఏవ పరమ శ్శివః
శుద్ధ శైవ మిదం ప్రో క్తం వీరశైవ మథ శృణు॥

గురుదత్తలింగమును బాహ్యపీఠము నందుగాని, కరపీఠమునందు గాని పూజించుచు, గురూపదిష్ట వ్రతముల నాచరించుచు, లింగలోపమునందు ప్రాయశ్చిత్తముల పొంది, మరియొక లింగమును పొందుచు, వ్రతాదులు లోపములైన మూల పంచాక్షర జపముచేత ప్రాయశ్చిత్తమును పొంది శుద్ధుడగును. కనుక అతడు మంత్రలింగశరీరు డనబడును. అతడు సాక్షాత్ పరమశివునకు సమానుడనవచ్చును. ఇక వీరశైవమును వినుము.

వీరశైవము.

ఏక ఏవాఽయ మస్మిన్ -- సర్వేఽస్మిన్ జగతీతలే
విశేష ఈరతే యస్మా ద్వీ ఇత్యభిధీయతే॥
శివేన సహ సంబంధం శైవ మిత్యుదితం బుధైః
ఉభయో స్సంపుటీభావా ద్వీరశైవ మితి స్మృతమ్
శివార్థార్పితజీవత్వా ద్వీరతంత్ర సముద్భవా
వీర శైవ సమాయోగా ద్వీరశైవ మితి స్మృతమ్॥ వాతులే॥

భూతలమునందంతటను శివు డొక్కడే య వీరవ్రతము గలిగినందునను, శివునితో ఆత్మకు నికట సంబంధము గలిగించు ని నందునను, జీవత్వమును శివున కర్పించి శివజీవై యుక్తు డయినందునను, వీరతంత్రముల ననుసరించిన

ఆచారము గలిగినందునను, ఈ మతము వీరశైవ మనబడినది. ఇదియే శైవ మతములందు ఉత్కృష్టమైనది. ఎవడు శివదీక్షాపూర్వకమైన గురుదత్తలింగ మును తల, మెడ, రెట్ట, పొట్ట, ఎద, చెయ్యి వీటియందు ఏదో యొక స్థాన మునందు ధరించి, త్రికాలములయందు హస్తపీఠమునందు పూజించుచు, శివ పాదోదక శివ ప్రసాదములను సేవించుచు, లింగలోప, వ్రతలోపము లందు ప్రాణత్యాగమే ప్రాయశ్చిత్తముగా నెంచి, శివైక్యుడగువాడె వీరశైవు డన బడును. అందువలననే ఈతని వ్రతము వీరవ్రతమనబడును.

ప్రాణలింగవ్రతే లుప్తే ప్రాయశ్చిత్తం న విద్యతే
ప్రాణత్యాగాత్పరం తస్మాత్సావధానేన ధారయేత్॥
ప్రాణలింగే చ విచ్ఛిన్నే లింగే ప్రాణాన్ పరిత్యజేత్
ప్రతిదీక్షాం ప్రాప్య తిష్ఠేత్ రౌరవం నరకం వ్రజేత్॥

వీరశైవులు "ఏలింగం కరాద్యంగే వీరశైవస్తు ధారయేత్" అను విధిచొప్పున లింగధారణము చేసుకొందురు. వారు ధరించిన ఆ లింగమునకు ప్రాణలింగ మనియు ఇష్టలింగ మనియు బేరు. అది లోపించెనేని ప్రాణత్యాగము జేతురు.

ఇష్టలింగ మిదం స్థూలం యద్బాహ్యే ధార్యతే సదా
ప్రాణలింగం తు తత్సూక్ష్మం యదంతర్భావనామయమ్॥
బాహ్యపీఠార్చనా దేత త్కరపీఠార్చనం వరమ్॥

సిద్ధాంతశిఖామణియందు బ్రాణలింగమనగా నంతర్లింగమనియు, కరపీఠార్చ నము ఉత్తమమనియు గలదు. కనుక లింగార్చకు లందరు వీరశైవులుగారు. కరపీఠమందు ఇష్టలింగమును నుంచి తన శరీరముపై యెల్లప్పుడు ధరించుకొను లింగధారులే వీరశైవులని సిద్ధాంతమగుచున్నది.

యో వామహస్తే నిలింగ మిష్టం విన్యస్య తల్లీన మనః ప్రచారః
బాహ్యోపచారై స్సముల్లసద్భి స్సంపూజయత్యంగ స వీరశైవః॥

ఎవడు తన వామహస్తమునందు ఇష్టలింగమును ధరించి, తల్లింగమునందే తన మనస్సును లయముజేసి, మరియు తత్పూజాకాలము బాహ్యోపచారము లందు మనఃప్రవర్తనములేక ఏకాగ్రచిత్తుడయి లింగపూజ చేయుచున్నాడో వాడే వీరశైవుడని వీరాగమము చెప్పుచున్నది. కనుక కరపీఠమునందు లింగమును పూజించువారే వీరశైవులని సిద్ధాంతమగుచున్నది.

శ్లో॥ విశబ్దేనోచ్యతే విద్యా శివజీవైక్య బోధికా
తస్యాం రమంతే యేశైవా వీరశైవాస్తు తేమతాః॥
వేదాంత జన్యం యద్జ్ఞానం విద్యేతి పరికీర్తితా
విద్యాయాం రమతే యః స వీరఇత్యభిదీయతే॥
విద్యాయాం శివరూపాయాం రమంతే యే విశేషతః
తస్మాదేతే మహాభాగా వీరశైవా ఇతి స్మృతాః॥

శివజీవైక మును బోధించునంతటి విద్యయందు రమించు నంతటి వారలే వీర శైవులనియు, వేదాంత జన్యమైనట్టి ఏవిద్యగలదో అట్టి విద్యయందు ఆనంద మును పొందువారే వీరశైవులనియు, శివస్వరూపమైన ఏ జ్ఞానము గలదో అట్టి జ్ఞానసంపన్నులే వీరశైవులనియు సిద్ధాంత శిఖామణియందు ఉల్లేఖింప బడి నది. మరియు వీరాగమమందు:—

విశబ్దో వా వికల్పార్థో రశబ్దో రహితా కః
వికల్ప రహితం శైవం వీరశైవం ప్రచక్షతే॥

సంకల్ప వికల్పములులేని శైవమే వీరశైవమనబడును యని గలదు. మరియు ఇదే విచారమును శ్రీనీలకంఠ శివాచార్యుని బ్రహ్మసూత్రము యొక్క వీర శైవపర భాష్యమునకు కారికారూపముగ సంగ్రహించిన నీలకంఠాచార్యుడు కూడ తన క్రియాసారమునందు వీరశైవమును శివజీవైక్య బోధ రూపమైనదని బోధించి యున్నారు. ఇక వీరశబ్దముయొక్క నిరూపణము పారమేశ్వరా గమ వచనానుసార సంక్షేపముగా వివరింప బడును.

వీరశైవునకు వీరయను శబ్దము అతని గుణవిశేషముల వలననే గలిగినదిగాని అన్యథాగాదు. భటుడు రణమునందు వీరుడైనట్లు వీరశైవుడు భక్తిచేత మార్గము నందు వీరుడనబడును. ఈషణత్రయములు వదిలినవారు జ్ఞాన విజ్ఞాన తత్పరులు, మరియు దృఢవైరాగ్యసంపన్నులే వీరులనబడుదురు. ఈ వీరులని పిలువబడు శివయోగులు పరస్త్రీదర్శనమునందు అంధులవలె వర్తింతురు. పరదూషణము జేయుటయందు మూగవారగుదురు. పరకాంతలయందు షండులు, అన్యుల పీడించుటయందు అశక్తులు, రసాస్వాదమునందు జిహ్వలేని వారగుదురు. వీరి యందు అభిమానము, దంభము, హింసా కృత్యము, అశాంతి, అహంకారము,

యనునవి యుండకుండును. వీరు సర్వత్ర సమచిత్తము గలిగి శివునియందు విశుద్ధభక్తి గలిగియుందురు. సత్యవ్రతము, అస్తేయము, అపరిగ్రహము, వీరులయొక్క శీలమైనది. అద్వేషము, అనసూయ, అతిరస్కారము ఇవియే ఈ వీరుల భూషణములైనవి.

వీరశైవ భేదములు.

వీరమాహేశ్వరం తంత్రం జ్ఞాతవ్యం త్రివిధం స్మృతం
సామాన్యంచ విశేషం చ నిరాభారం క్రమాద్భవేత్॥

వీరశైవము సామాన్యము, విశేషము, నిరాభారమని మూడు విధములైనదని వాతులాగమునందు విస్తరింపబడినది.

సామాన వీరశైవ లక్షణము.

తత్రాదౌ చ ప్రవక్ష్యామి వీర సామాన్య లక్షణం
హస్తమస్తక సంయోగా దూ శివ స్య ధారణాత్॥
శివదేహీతి విజ్ఞేయ సర్వపాపైః ప ముచ్యతే
గురుణా దత్తలింగంతు సావధానేన ధా యేత్॥
మూర్ధ్ని కంఠే భుజే హస్తే హృత్స్థలే నాభిమండలే
ఏతేషామేకదేశే తు ధారయేచ్ఛివలింగకం॥
ఏకకాలం ద్వికాలం వా త్రికాలం వా సమర్చయేత్
గురౌ లింగే సదా భక్తిం కుర్యాత్తద్భసితవ్రతీ॥

గురువుయొక్క హస్తమస్త ంయోగమైనందు వలన అనగా వ దీక్షా పూర్వక లింగాంగ సామరస్య జ్ఞానోపదేశమైనందున విభూతి ధరించిన దున, శివదేహి యగును. స ౦పాపములనుండి ముక్తుడగును. ఇట్టివాడు గురుదత్త లింగమును ఎల్లప్పుడు తలపైనను, కంఠమునందైనను. భుజహస్తముల దైనను, వక్షస్థలమునందైనను, ధరించుకొనును. ఒకసారియైనను, రెండుసారులైనను లేక మూడు సారులైనను లింగార్చనము జేయుచు గురులింగ జంగమాదుల యందు భక్తి యుంచువాడే సామా య వీరశైవుడనబడును. అ గా సామాన్య వీ శైవునకు భస్మ లింగ ధా ణాదులు ముఖ్యధర్మములు.

సత్యం భూతదయాఽహింసా శమో దమ ఉదాహృతః
వివిక్తాపేక్షయా భక్తి రద్వంద్వం మమ పూజనం॥ ౩౫
స్మరణం కీర్తనం ధ్యానం మద్భావ పరిశీలనం
మద క్షేత్రేషు పరాభక్తిః మద్దైకాత్మ్య మమాయయా॥ ౩౬
గురుః శుశ్రూషణం భక్త్యా మతభేదేన సర్వదా
త్రికాల మర్చాలింగస్యా హింసయా భక్ష్యజీవనం॥ ౩౭
ఇత్యాదిని పురోక్తాని పూర్ణా న్యంగాని తస్య తత్
సామాన్య వీరశైవ ం ంగినో వీరయోగినః॥ ౩౮

సామాన వీరశైవుడు ఈ పైధర్మముల నాచరింప వలెను. ఎల్లప్పుడు సత్యముసే పలుకవలెను. ప్రసంగవశాత్తుగ నైనను అసత్యమాడదగదు. సమస్త ప్రాణులయందు అనగా పిపీలికాది బ్రహ్మపర ంతము దయగలిగియే వర్తింప వలెను. ఇదియే సర్వభూత దయాళుత్వము. మనస్సుచేతను, వాక్కుచేతను, లేక కాయిక కర్మల చేతనైనను, ప్రాణిమాత్రులను హింసించ గూడదు. కామ క్రోధ లోభ మద మోహ మత్సరములను వదలి శాంతిబొంది యుండుటయే శమమన బడును. బ్రహ్మచర్యాది క్లేశముల సహించి అంతరింద్రియ నిగ్రహము గలవాడగుటయే దమమన బడును. దానప్రదానమునందు, అతిథి సత్కారమునందు, పరహితోపక ులందు విశాలమైన ఉదా బుద్ధి గలిగియుండ వలయును. విశేష భక్తిభా ము . లిగ వపూజయందు మగ్నుడై యుండ వలెను. పరశివు యొక్క స్మ ణము, కీ నము, ధ్యానము, భావపరిశీలనము త్రికాల లింగార్చనము, అహిం , సాత్వికాహారము ఇత్యాదులు గలవాడ సామాన్య వీరశైవుడన బడునని పారమేశ్వరాగమము నందు చెప్పబడినది.

ఈ సామాన్య వీరశైవుడు గ్రామమందేగాని వనమందేగాని యుండ వచ్చును. దైవవశాత్ లింగలోపమైనను వ్రతలోపమైనను గురుకృపాపాత్రుడై మరల ధరించుకొన వచ్చును.

విశేష వీరశైవ లక్షణము.

శేషాణి సర్వకర్మాణి దీక్షాం విధ్యుక్త మాచరేత్
దేహప్రాణం సమాయోజ్య ప్రాణంలింగే ప్రకల్పయేత్॥

గురువు విధియుక్తముగా దీక్షగావించి మలత్రయములు నశించుటకు దేహత్రయములయందు లింగత్రయధారణము చేయును. శిష్యుడు అట్టి ప్రాణలింగమును తన ప్రాణముతో సమానము జూచుకొనును. శుద్ధద్రవ్యములచే లింగపూజ సలుపును. ఇతడే విశేషవీరశైవుడని వాతులాగమమందు చెప్పబడినది.

శుద్ధద్రవ్యం సమాదాయ లింగానాంచ సమర్పణం
ఇతివ్రత సమాయుక్తో వీరశైవో విశిష్యతే॥

ఈ విశేష వీరశైవులు దీక్షా సంపన్నులైనందున షట్స్థల జ్ఞానసంపన్నులగుదురు. శివజీవైక బోధమే షట్స్థల శాస్త్రము కనుక వీరికి జ్ఞానసంపాదనము మరియు లింగార్చన కర్మయనునవి రెండును ప్రాముఖ్యధర్మములు.

మౌనీ నియతచేష్టః స్యాదతిరోధం జనుష్మతాం।
నాత్మనః క్లేశజనన మాచరేద విశ్రమాత్॥ ౪౭
పూజాధ్యానం మత్స్మరణ మనీహా కామ లోభిషు।
వ్రతాని వీరశైవస్య సత్యం ప్రాణిదయా శివే॥ ౪౮

మౌనవ్రతము, అ ము పోయినందున దుఃఖము ఇత్యాదులు లేక యుండును. లింగపూజ, శివధ్యానము, పంచాక్షరీ ్మరణము, అరిషడ్వర్గములందు అనుహాము భూతప్రాణియందు దయాళుత్వము ఇవియే విశేష వీరశైవునియొక్క ధ ములని పారమేశ్వరాగమ మందు చెప్పబడినది.

ఈ విశేష వీరశైవులు గ్రామముయొక్క బహిర్భాగమునందే యుండవలయును. వీరికి గ్రామవాసముతోడను, గ్రామవార్తలతోడను, స్త్రీసంగముతోడను, ఎ ంధము యుండకుండును. భిక్షాటనమే వీరివృత్తి. దైవవశాత్ లింగలోపము గలిగి ను తనదేహమునే ఇష్టలింగముగ భావించుకొని పునఃలింగధారణము గావించుకొన గూడదు.

నిరాభార వీరశైవ లక్షణము

విశేష వీర ఖ్యాతం నిరాభారం తత ్ణం।
సర్వ ర సౌఖ్యాని త్యక్త్వా చిత్తం శివేలయేత్॥
దండ కౌపీన కాషాయ జటా వల్కల ధారకః
ముండీ వా శివచిహ్నాని ధా యే దజినాదికం॥

భిక్షాశీ నియతాహార స్సుఖసంసారవర్జితః
నిరాధారీతి విజ్ఞేయ స్స ఏవ పరమ శ్శివః॥

సకల సంసార సౌఖ్యముల విడచి, తన చిత్తమును శివునియందు లయింపజేయువాడు; దండ, కౌపీన, కాషాయ, జటా, వల్కల, అజినాదుల ధరించినవాడు; భిక్షావృత్తిచే జీవించువాడు; మితాహారముగలవాడు; అకస్మాత్ లింగలోపము గలిగిన ప్రాణమును విడుచువాడు. ఇట్టి గుణములు గలవాడే నిరాధారవీర శైవుడని తెలియబడును. అతడే సాక్షాత్ పరమేశ్వరుడు; అనగా: సంసారమును లెక్కింపక శివుని యందు లయించినవాడే నిరాధారుడని అవగత మగుచున్నది. ఇదియే వీరశైవునికి అంత్యసోపానము. కనుక ప్రతివీరశైవుడు ఆజీవాంతము ఈ మూడు సోపానముల నధిరోహించి ముక్తిని బొందవలెను.

వీరశైవ మతోత్కర్ష.

వీ శైవమతం సద్యో భోగమోక్షైకసాధనం
సర్వోత్తమం మమ మతం యతః సర్వోత్తమోఽ హ్యహమ్॥
న వీరశైవ సదృశం మత మస్తి జగత్త్రయే
సర్వభోగప దం పుణ్యం శివసాయుజ్యదాయకమ్॥ ౩౯ - ౪౦

పారమేశ్వరాగమము. ప ౧

యని పరమాత్ముడు "మూడులోకములందు వీరశైవమునకు సాటియైన మతము లేదు; ఈ మతము భోగమోక్షకరమైనది; నా వలెనే సర్వోత్కృష్టమైనది." అని పార్వతినిగురించి చెప్పెను. మరియు పారమేశ్వరాగమము. ప. ౭—

కృపాణధారాగమనం వ్యాఘ్ర కర్ణావలంబనం
వీరశైవ మతం దేవి సత్యం త్వవిదుషాం మమ॥ ౯౮

అవివేకులకు వీరశైవమతము నిశిత ఖడ్గధారా గమనమువలె, వ్యాఘ్ర కర్ణావలంబనమువలెను కష్టతరమైనదని ఈ మతముయొక్క గాంభీర్యమును తెలిపియున్నాడు. మరియు:— పారమేశ్వరాగమము. ప. ౮—

సర్వోత్తమా హి మనుజా స్తత విపా మహోత్తమాః
వేదః కర్మకర్తార స్తదర్థజ్ఞా విశేషతః ౭౦

తతో వేదాంతసారజ్ఞా స్తత స్సన్న్యాసినః పరాః
తతః పాశుపతా శ్శ్రేష్ఠా లింగిన స్తు తతోఽధికాః॥ ౭౧
తతోఽధికా మహాశ్రేష్ఠా వీరమాహేశ్వరా శ్శివే
న తేభ్యో స్త్యధికః కశ్చి ద్వీరశైవాశ్రయా త్పరః॥ ౭౨
తావ న్మహిమసంపన్నో వీరశైవః పర శ్శివః॥ —

పా ణులందు మనుష్యులు సర్వోత్తములు; వారియందు విప్రులు మహోత్తములు; ఆ విప్రులందు వేదపాఠీయులకన్న వైదికకర్మల నాచరించు వారును, వారికంటె వేదా ము తెలిసినవారును, వారికన్న వేదాంతసారమును తెలిసి కొన్న వారును శ్రేష్ఠులు. వారియందు సన్న్యాసులు అధికులు. వారికన్నను పాశుపతులు అధికులు. వారికన్నను లింగధారులు అధికులు. వారికన్న వీర మాహేశ్వరులు ఉత్కృష్టులు. వీరు వీరశైవమును ఆశ్రయించిన వారైనందున వారికన్న మిగతవారులేరు. అంతటి మహిమగల వీరశైవులు పరశివస్వరూపులే యగుదురు. అనగ విప్రులకన్న వీరశైవులు అత్యధికాధికులని చెప్పబడెను.

క్రిమికీటపతంగేభ్యః పశవః ప్రజ్ఞయాఽధికాః
పశుభ్యోపి నరా శ్శ్రేష్ఠా స్తేషు శ్రేష్ఠా ద్విజాతయః॥
ద్విజాతిష్వధికా విప్రా విప్రేషు క్రతుబుద్ధయః
క్రతుబుద్ధిషు కర్తార స్తేభ్య స్సన్న్యాసినోఽధికాః॥
తేభ్యో విజ్ఞానినః శ్రేష్ఠా స్తేషు శంకరపూజకాః
తేషు శ్రేష్ఠా మహాభాగ మమ లింగాంగ సంగినః॥
లింగాంగసంగిష్వధికః షట్స్థలజ్ఞానవాన్ పుమాన్
స వంద్య స్సర దా పూజ స్సంసార విజిగీషుభిః
బహునోక్తేన ం త్స స ఏవాఽహం న సంశయః॥　స్కాందే॥

భూమియందు క్రిములకన్నను కీటకములు బుద్ధియందు శ్రేష్ఠమయినవి. ఆ టక ములక పక్షులు శ్రేష్ఠము. వాటికన్న పశువులు, టికన్న మనుష్యులు శ్రే లు. మనుష్యులలో ఉపనయ ము పొందినవారు శ్రేష్ఠులు. వారికన్నను వేదాధ్యయనము జేయువారు శ్రేష్ఠులు. వా న్న యజ్ఞవిధానమును తెలిసిన వారు, వారికన్నను యజ్ఞమును జేయువారు శ్రే లు, వారిలో సన్న్యాసులు శ్రేష్ఠులు. వారికన్న సహజజ్ఞా ముగలవారు, వారి న్న వపూజకులు శ్రే లు.

వారికన్నను లింగాంగులే శ్రేష్ఠులు. వారిలో భక్తాది ఐక్యాంతమైన షట్స్థల జ్ఞానముగల నిరాభారియే శ్రేషుడు. అనగా నిరాభారియైన జంగమమూర్తియే వందనీయుడు. ఓషణ్ముఖా ఆనిరాభారియైన జంగమమూర్తియే నేను; ఇందు సంశయము లేదని ఈశ్వరుడు ష.. ఖునిగురించి చెప్పియున్నాడు. కనుక షట్ స్థలాత్మకమైన వీరశైవమతమె సర్వోత్కృష్టమని సిద్ధమగుచున్నది.

తథా విద్ధి మతం దేవి మమ శైవం మహత్తరం

తన్మంథనోత్థం సారం వీరశైవం పరం శివే॥ ౯౦ ప. ౭॥

శివుని సంబంధించిన మతమే శైవము. ఆశైవము మహత్తరమైనది. అట్టి మహత్తరమైన శైవముయొక్క సారమే వీరశైవమని శివుడు పార్వతికి బోధించి వీరశైవమతోత్కర్షను పారమేశ్వరాగమమునందు ప్రకటించెను.

రుద్రాక్షమాలాభరణో ధృతపాశుపతవ్రతః

అతి వర్ణాశ్రమీ యోగీ జీవన్ముక్తో జగద్గురుః॥ ౯౭

పాశు వ్రతస్థుడై జీవన్ముక్త వీరశైవుడు రుద్రాక్షాదుల ధరించినను అతడు వర్ణాశ్రమ ధర్మముల అతిక్రమించిన వాడగును. అతడేయోగి అతడే జగద్గురువగును. యని స్కాందపురాణము శంకర సంహిత అధ్యాయము. ౮గి నందు వీరశైవునియొక్క శ్రేష్ఠత్వము జగద్గురుత్వము చాటింపబడినది.

వీరశైవం మహాశ్రేష్ఠం సర్వ శాస్త్రేషు విశ్రుతం

శ్రీవీరశైవసిద్ధాంతం శాస్త్ర తు శ్రుతిపూర్వం

సామవేద మహావాక్యం తత్వమస్యాది భాషితం॥

వీరశైవమతము మహాశ్రేష్ఠ మయినదని అనేక శాస్త్రములందు చెప్పబడినది. మరియు వీరశైవ సిద్ధాంతము శ్రుతి శాస్త్రముల ననుసరించియే యున్నది. సామవేద మహావాక్యమయిన "తత్వమసి" యను వాక్యమునే వీరశైవ సిద్ధాంతము బోధించు చున్నది యని యున్నది. గనుక వీరశైవులు శ్రేష్ఠమైన వైదికులనియు అందరికన్న ఉత్కృష్టులనియు సిద్ధమగుచున్నది.

వీరశైవమతము గుణప్రధాన మైనది. శివాగమములందు దీని విషయమై కావలసినన్ని ప్రమాణములు గలవు. సిద్ధాంత శిఖామణియందు:—

శివసంస్కార యుక్తేషు జాతిభేదో న విద్యతే

కాష్ఠేషు వహ్నిదగ్ధేషు యథారూపం న విద్యతే॥

తస్మాత్ సర ప్రయత్నేన వ సంస్కార సంయుతః
జాతిభేదం న కుర్వీత శివభక్తే కదాచన॥ సి॥ శి.

ఇత్యాది ప్రమాణములచేత వీరశైవతత్త్వజ్ఞానము పారమా క మార్గమునందు స్త్రీపురుషభేదమును ఒప్పునట్లు చాతుర్వర్ణ్యములనుకూడ ఒప్పుకున్నది. వర్ణా మముల పక్షపాతము, యజ్ఞయాగాదుల ప్రాణహింసను జూచి విచారపరుల సమునందు గలిగిన క్రాంతిఫలమే వీరశైవమని చూపట్టుచున్నది.

వీరశైవసిద్ధాంత మార్గమునందు చెప్పబడిన తత్త్వములే ముఖ్యమయినవి

(౧) శివదీక్షా. (౨) అష్టావరణములు. (3) పంచాచారములు. (౪) షట్స్థలములు. (౫) లింగాంగ సామరస్య స్వరూప మోక్షము.

జిజ్ఞాసువైన అంగము (జీవము) లింగమునందు లయించవలెనన్న (బ్రహ్మైక్య) శివదీక్ష యను పవిత్ర సరోవరమునందు స్నాతుడై ఆణవ మల, కార్మిక మల, మాయామలమను త్రిమలములను దాటి, వేధా, క్రియా, మను యను దీక్షాత్రయముచేత పవిత్రుడై, ఇష్ట ప్రాణ భావములను లింగత్రయములను స్థూలసూక్ష్మ కారణ శరీరములందు ధరించుకొని, శ్రీగురు ఆశీర్వాదమను ఆజ్ఞాపత్ర సహితుడై, గురు, లింగ, జంగమ, తీర్థ, ప్రసాద, భస్మ, రుద్రాక్ష మంత్రములను అష్టావరణ నామకోటియందు అనుభవజ్ఞుల మతము నాశ్రయించి వెళ్లి, లింగాచార, శివాచార, సదాచార, భృత్యాచార, గణాచారమను పంచాచారాత్మక రాజమార్గమునందు నడచి, భక్త, మహేశ, ప్రసాది, ప్రాణలింగి, శరణ, ఐక్యమను సోపానములనెక్కి లింగాంగ సామరస్యమను ద్వారమునుదాటి మోక్షనామక స్థానమునుచేరి శాంతిసుఖము నందుండవలయును.

వీరశైవ శాస్త్రమునందు శివదీక్ష సంస్కార ప్రధానము, అష్టావరణము క్రియా ప్రధానము, పంచాచారము నీతి ప్రధానము, ష లము జ్ఞానప్రధానము, సామరస్యము వైరాగ ధానమ, ఇట్లు వీరశైవ కర్మ, జ్ఞాన, భక్తియను త్రివేణీసంగమమై " వీరశైవ స శం మత మస్తి జగత్త్రయే" యను ఆగమవచనమును సా కము జేయుచు ది.

ఓం శాం : శాంతిః శాంతిః

ఇతి శ్రీ వీరశైవ సిద్ధాం రోమణి యందు వీరశైవ మను
రెండవ ప రణము సమాప్తము.

ఓం

శివాయనమః

శ్రీ వీరశైవ సిద్ధాంత శిరోమణి.

శివతత్వము.

మూడవ ప్రకరణము.

"జ్యోతిర్మాత్ర స్వరూపాయ నిర్మలజ్ఞాన చక్షుషే
నమః శివాయ శాంతాయ బ్రహ్మణే లింగమూర్తయే॥
నమః శివాయ నిశ్శేష క్లేశ ప్రశమ శాలినే
త్రిగుణగ్రంధి దుర్భేధ్య భవబంధ విభోధినే॥"
సానంద మానందవనే వసంతమ్ ఆనందకందం హతపాపవృందమ్
వారాణసీనాథ మనాథనాథం శ్రీవిశ్వనాథం శరణం ప్రపద్యే॥

వీరశైవులకు శివుడే పరమదేవతయైనందున ఆశివునియొక్క అస్తిత్వము, జగద్వ్యాపకత్వము, ఆనంద కల్యాణగుణైకత్వము, జగత్కారణత్వము, పరమపతిత్వము, ఇత్యాది గుణములయొక్క వర్ణనజేయుట మరియు అనేక గ్రంథరాజములనుండి ప్రమాణములచేత సిద్ధపరచుట ఇత్యాదులే ఈ ప్రకరణముయొక్క ముఖ్యోద్దేశమై యున్నది. ఈ ప్రకరణమునందు శివుడే బ్రహ్మమనియు మరియు ఓంకార స్వరూపుడనియు స్పష్టముగా జెప్పబడినది. మరియు వేదవేదాంగాగమ ఉపనిషత్ కాక అనే పురాణములు ఇతిహాసములు మొదలైన అనే గ్రంథములు దేవదేవుడైన మహాదేవుడే పూజనీయుడని, ధ్యేయుడని ఘంటాఘోషగా జెప్పుచున్నందున అట్టి శివునియొక్క వర్ణన సవిస్తారముగా జేయబడినది. అనేక అద్వైతవాదులు శివుడు సగుణము శివకార్యమైన జగత్తు మిథ్యయని వాదించు మిథ్యావాదమును ఖండించుటకై శివశక్తి [illegible] యను భాగము వ్రాయబడినది. శివుని యొక్క సర్వశ్రేష్టత్వమును [illegible] ఇతర దేవగణమునకన్న ఆధిక్యతను మరియు సృష్టిస్థితిలయా నిగ్రహానుగ్రహ సమతను వెల్లడిజేయుటయే ఈ ప్రకరణముయొక్క ముఖ్యోద్దేశమై యున్నది. శివునియందు భక్తిభావములు గలుగుటకు ఈ ప్రకరణము యొక్క ఉపయోగమగుగాక యని సర్వమంగళకరుడైన శివుని ప్రార్థించుచున్నాను.

శివతత్వ స్వరూపము.

"శివః శామ్యతి పరమానందరూపత్వాన్నిరాకారో భవతీతిశివః"

బ్రహ్మానంద స్వరూపుడును, నిర్వికారుడును గనుక శమించువాడు, "శేరతే సజ్జనమనాం స్యస్మిన్నితివా" ఇతనియందు సజ్జనుల మనస్సుండును. "శేతే సజ్జన మనస్స్వితివా" సాధుల మనస్సునందు శయనించువాడు. "శివం కల్యాణం తద్యోగాద్వా" శుభముతో గూడినవాడు. "శివప్రదత్వాద్వా" శుభముల నిచ్చువాడును యని అమరమునందుశివశబ్దము శుభావహము మరియు శ్రేయస్కరమగు వస్తువాచకమని చెప్పబడి యున్నది. అందువలననే శివశబ్దము బ్రహ్మవాచక మైనది. బ్రహ్మమే శివుడని సిద్ధమగు చున్నది. "శేతే అసౌశివః" శయనించువాడే శివుడు - అర్థాత్ మహా ప ళయానంతరము ప కృతియొక్క కార్యములు నిలచి పోవును. ఆసమయములో నిశ్చేష్ట, శాంత, నిష్క యు, కేవల చేతన క్రియావిశిష్టమగు బ్రహ్మమును శివుడందురు. మరియు:

"శయతి తనూ కరో శుభమితి శివః ఇత్యౌణాదికాత్ శయతేఃశివః॥"

ఏది అశుభ అకల్యాణమును హా సించునో, ఏది సుఖస్వరూపమో, ఏదిమంగళ మయమో అదియే శివుడు అని అర్థము.

అనాదిమల సంశ్లేష పా గభావాత్స్వభావతః
అత్యంత పరిశుద్ధాత్మే త్యతోఽయం శివఉచ్యతే॥
అథవాఽశేష కలా ణ గుణైక ఘన ఈ శ్వరః
ఆశ్రితాత ంత శివదః శివ ఇత్యుచ్యతే బుధైః॥ శివపురాణం

భావతః మలరహితుడు, అత్యంత పరిశుద్ధుడే శివుడనియు, అత్యంత కల్యాణైక గుణవిశుష్టుడు, ఆశ్రితులకు శుభములనిచ్చువాడే వుడని శివపురాణము నందు శివు యొక్క అ ము చేయబడినది.

క ఏవ శివః సాక్షాత్ చిదానందమయో విభుః
నిర్వికల్పో నిరాకారో నిర్గుణో నిష్ప్రపంచకః॥
అస్తికశ్చిదపర్యాప్త రమణీయ గు శయః
మహామాయాం జనాజాల వ్యతీత తను శ్వరః॥
జ న్మమృత్యు జరామోహా కామక్రోధా భవోద్భవాః
న ద ంతే యతస్తస్మాచ్ఛైవం శివపదం తతః॥

శివం పరాత్పరం సూక్ష్మం నిత్యం సర్వగమవ్యయం
అనిందిత మనౌపమ్య మప్రమేయ మనామయం॥
శుద్ధత్వాచ్ఛివ మిత్యాహుః పరాదూర్ధ్వం పరాత్పరం
వ్యోమాతీతతయా సూక్ష్మం నిత్యంకారణ శూన్యతః॥
వ్యాప్త్యా సర్వగతం ప్రోక్త మక్షీణత్వేన చావ్యయం
అనిందితం నిర్మలత్వా దసాదృశ్యాద నౌపమం॥
ప్రమాణాదతి రిక్తత్వా దప్రమేయ మితిస్మృతం
అనామయం నిర్గుణత్వా దేవం లక్షణ వాంశ్ఛివః॥

శివుడు ఒక్కడు అనగా అద్వితీయుడు, జ్ఞాన స్వరూపుడు, ఆనంద మయుడు, ప్రభువు, నిర్వికల్పుడు, నిరాకారుడు, నిర్గుణుడు, నిష్ప్రపంచకుడు, రమణీయమైన గుణయుక్తుడు, జరామరణ రహితుడు, కామక్రోధాది విరహితుడు, అతిసూక్ష్ముడు, నిత్యుడు, సర్వవ్యాపీ, అవ్యయుడు, నిందారహితుడు, సాటిలేనివాడు, అప్రమేయుడు, అనామయుడు, శుద్ధతత్త్వములచే సంయుక్తుడై నందున శివుడనియు, పరముకన్న మించినవాడైనందున పరాత్పరుడనియు, ఆకాశము కన్న అతిసూక్ష్ముడైనందున సూక్ష్ముడనియు, కారణ శూన్యత్వము గలిగినందున నిత్యుడనియు, సమస్త వస్తుజాలమునందు వ్యాపించి యున్నందున సర్వగతుడనియు, క్షీణత్వము లేకున్నందున అవ్యయుడనియు, నిర్మలుడైనందున అనిందితుడనియు, అతనికి సాదృశుడు లేనందున అనౌపముడనియు, ప్రమాణములకు అతిరేకుడైనందున అప్రమేయుడనియు, నిర్గుణత్వము గలిగినందున అనామయుడనియు, లువబడ్డుచున్నాడు. కనుక ఇట్టి లక్షణసంపన్నుడే శివుడని తెలియవలెను

ఈశానం పరమం విద్యాత్ ప్రేరకం బుద్ధిసాక్షిణాం
ఆకాశాత్మక మవ్యక్త మోంకార స్వరభూషితం॥ బ్రహ్మోపనిషది

ఈశ్వరుడు పరమస్వరూపుడనియు, ప్రేరకుడనియు, బుద్ధిచే సాక్షి మాత్రుడనియు, ఆకాశాత్మకుడనియు, అవ్యక్తుడనియు, ఓంకారస్వరముచే నలంకృతుడనియు, చెప్ప బడుచున్నాడు.

సపర్యగాచ్ఛుక్ర మ కాయమవ్రణ మస్నావిరగ్ంశుద్ధమ పాపవిద్ధం
కవిర్మనీషీ పరిభూః స్వయంభూర్యా థాతథ్యతోర్థా వ్యదధా
చ్ఛాశ్వతీభ్యః సమాభ్యః॥ యజు॥ అ.౪౦. మం.౮

ఆపరమాత్ముడు సర్వవ్యాపకుడు, శీఘ్రకారి, అనంత బలవంతుడు, శుద్ధుడు, సర్వజ్ఞుడు, సర్వాంతర్యామి, సనాతనుడు, స్వయంసిద్ధుడు, అనాది, అశరీరియు జననమరణాది రహితుడు, ఛిద్రరహితుడు, నాడిబంధములు లేనివాడు, పాపము జేయనివాడు, క్లేశరహితుడు, దుఃఖములేనివాడు, మరియు అజ్ఞాన సంబంధ రాగద్వేషాది గుణదూరుడు యనియజుర్వేదమునందు శివునియొక్క సగుణనిర్గుణ స్తుతిగలదు.

“ఈశానః సర్వవిద్యానామీశ్వర స్సర్వభూతానాం బ్రహ్మాధిపతిః
బ్రహ్మణోధిపతిః బ్రహ్మ శివో మే అస్తు సదాశివోం॥

అను ఈశాన మంత్రార్థ ప్రకారము సర్వవిద్యా పదముచేత వివక్షితమై యున్న చతుష్షష్టికళలకును సదాశివుడే అధిపతియై యుండును. దీనిచేత శివునకు నిరంకుశ సర్వజ్ఞత్వము ఉక్తమైనది. మరియు “సర్వ భూతానాం” అనుశబ్దము చేత నుత్పత్తి స్వభావముగల చరాచరాత్మక సకలవస్తువులకు సదాశివుడే నియామకుడని చెప్పినందున శివునకు సర్వకర్తృత్వము ఉక్తమగుచున్నది.

మరియు ఈశాన, తత్పురుష, అఘోర, వామదేవ, సద్యోజాతములను, పంచబ్రహ్మ మూర్తులకు సదాశివుడే అధిపతి యాయెను. ఇటులే తిరోధాన సంహార, తి, సృష్టియను నాలుగు కార్యములయందు క్రమముగా అధికృతులై యున్న, ఈశ, రుద్ర, విష్ణు, బ్రహ్మ”యను లుగురికి శివుడే యధిపతి యగును. ఏలనగా వీరికి కారణభూతుడైనందున వీరికితడే నియామకుడని పించును. సర్వ నియామకుడైనందువలన ఈశ్వరుడనబడుచున్న పరమాత్ముడే అనంత కల్యాణ గుణములకు ముఖ్యనిధియై యున్నందున మంగళ స్వరూపత్వము శివునియందే పరిపూర్ణమైయుండును. ఇదియే సదాశివునియొక్క చిద్రూపము.

“సదాశివ” యను శబ్దమునందు సత్-ఆ-శివఃయను పదవిభాగము గలదు.

“సత్” యను పదముచేత పరమాత్ముని యందు నిరుపాధిక సత్తాశ్రయత్వము బోధింప బడుచున్నది.

“ఆ” యను పదము చేత రమా ్మ యందు నిరుపాధికానంద స్వరూపత్వము బోధింప బడుచున్నది.

“శివ” యను పదముచేత అదే పరమాత్ముని యందు .. భావిత చిద్రూపత్వము బోధింప బడినది.

ఇటుల సద్రూపత్వ, చిద్రూపత్వ, ఆనంద రూపత్వములు గల పరమాత్ముండే ఈ సదాశివ శబ్దమునకు వాచ్యుడగును కాని మహాకారుగారు. "ఓం" యను నిర్దేశము పరమాత్మునకే అసాధారణమైనందున అట్టి "సదాశివోం" యను ఓంకారము పరమాత్మ యైన శివునినే నిర్దేశించుచున్నది. అట్టి శివుని వేదాగమోపనిషత్పురాణ కారులు ఏక కంఠులై ఇట్లు వర్ణించుచున్నారు.

శివుడు అవ్యక్తుడు, స్తోత్ర యోగ్యుడు, నిష్కలుడు, అద్వితీయుడు, స్వయంభువు, విభుడు, నిరంజనుడు, సచ్చిదానందుడు, నిత్య పరిపూర్ణుడు, మూలమూర్తి, మహాదేవుడు, వేదవేద్యుడు, సదా శివుడు, ఆదికర్త, ఉమా సహితుడు, కారణుడు, సర్వానుడు, సర్వ వ్యాపి, సర్వగతుడు, భగవంతుడు, సర్వాంతర్యామి, మంగళకరుడు, ఒక్కడు, ఆది మధ్యాంత రహితుడు, అద్భుతుడు, పరమేశ్వరుడు, త్రిలోచనుడు, నీలకంఠుడు, ప్రశాంతుడు, పశుపతి, స్థాణువు, రుద్రుడు, వాచాతీతుడు, మనోతీతుడు, భావాతీతుడు, [illegible] రు[illegible], సర్వశూన్యుడు, నిరాలంబుడు, నిశ్శబ్దుడు, పురాణ పురుషుడు, అకాయుడు, అవ్రణుడు, అస్నావిరుడు, అపాపవిద్ధుడు, సర్వజ్ఞుడు, తేజోమయుడు, చిన్మయుడు, మృత్యుంజయుడు, నిత్యుడు, అవ్యయుడు, [illegible], సనాతనుడు, ఈశానుడు, అపరాజితుడు, మహాత్ముడు, జగ[illegible], ద్వంద్వ రహితుడు, అఖండుడు, అద్వయుడు, స్వతంత్రుడు, నిరా[illegible], నామరూప క్రియాతీతుడు, నిరవయుడు, నిర్లేపుడు, నిరంజనుడు, నాద[illegible] కలాతుడు, విశ్వాతుడు, విశ్వతోముఖుడు, సూక్ష్ముడు, [illegible], అనిందితుడు, అనౌపమ్యుడు, అప్రమేయుడు, కారణకారణుడు, స్వ[illegible], నిర్గుణుడు, నిరుపాధికుడు, పరంజ్యోతి, శాశ్వతుడు, [illegible], శక్తియుతుడు, ఓంకారుడు, అష్టమూర్తి, ఉరుక్రముడు ([illegible]), మిత్రుడు, వరుణుడు (సర్వోత్తముడు), ఆర్యముడు ([illegible]), ఇంద్రుడు (సకలైశ్వర్యవంతుడు), ఈశ్వరుడు (సామర్థ్యవంతుడు, [illegible], స్వయం ప్రకాశుడు, శుద్ధుడు, బుద్ధుడు, ముక్తుడు, [illegible], కూటస్థుడు అధారుడు), సర్వశక్తిమంతుడు, న్యాయకారి, [illegible], అద్వైతుడు, విశ్వంభరుడు, జగదీశ్వరుడు, కాలుడు ([illegible] వాడు), శేషుడు (మిగిలినవాడు), ఆప్తుడు, ప్రియుడు, శివు, [illegible],

(జ్ఞాన స్వరూపుడు), విశ్వుడు (విశ్వమయుడు), హిరణ్య గర్భుడు, సృష్టి స్థితి సంహార నిగ్రహానుగ్రహ సమర్థుడు, మహా పండితుడు, అక్షయుడు, అజుడు, అమరుడు, మోక్షప్రదుడు, ధ్యేయుడు, త్రిలోచనుడు, భూతయోని, సాక్షీమాత్రుడు, త్రికాలాబాధితుడు, విశ్వాధికుడు, మహర్షి, ఉపాస్యుడు, అని అనేక నామములు గలవు. అట్టి పరమ శివుడే బ్రహ్మము, లింగము, ఓంకారము, ప్రణవము అను నామాంతరములచే పిలువబడుచుండును. ఈ పరమ శివుడే అందరికన్న గొప్పవాడైనందున బ్రహ్మ యనియు, సకలైశ్వర్య వంతుడైనందున ఇంద్రుడనియు, నశ్వరుడైనందున అక్షరుడనియు, సర్వవ్యాపి యైనందుననే విష్ణువనియు,జగత్ పదా ములను జీవులను ఎంచుచున్నాడు కనుక కాలుడనియు, సమస్త అన్యాయములకు వైరైనవాడైనందుననే యముడనియు, అగస్త్యాదులకు ఉపదేశము గావించి అవినాశి యైనందున గురువనియు, అందరి ఆనందము కలుగజేయు వాడైనందుననే చంద్రుడనియు, చరాచరమును ప్రకాశపరచు వాడైనందుననే సూర్యుడనియు, సమస్త జీవాది జగత్తునందు నిరంతరము వ్యాపకుడైనందుననే ఆత్మ యనియు, సర్వ జీవాదులకంటె నుత్కృష్టుడు, జీవ ప్రకృత్యాకాశాదులకంటె నతి సూక్ష్ముడు, సమస్త జీవులకు నంతర్యామి యైనందుననే పరమాత్ముడు యనియు, అతడు నిర్భ్రాంతుడును, జ్ఞాన యుక్తుడును, సమస్త చరాచర జగత్తుయొక్క వ్యవహారము నందున్నట్లు తెలియువాడు నగుటచే ప్రాజ్ఞుడనియు, అందరికిని క్షమించుటకు యోగ్యుడగుటచే మిత్రుడనియు, అనంత పరాక్రమ యుక్తుడగుటచే ఉరుక్రముడనియు, సామర్థ్యవంతుడైనందున ఈశ్వరుడనియు, తానెన్నడు జన్మము నొందనివాడు గనుకనే అజుడనియు అతని కాదికారణమేమియు లేదు కాబట్టి అనాది యనియు, ఆనంద స్వరూపుడై జీవులకు ఆనందము నిచ్చువాడు గనుక ఆనందుడనియు, భూత భవిష్యత్ వర్తమాన కాలములచే బాధింపబడని వాడగుటచే "సత్" యనియు, చైతన్య స్వరూపుడై సమస్త జీవులను దెల్వితో గూర్చి త్యాజ్య త్యములను దెల్పు వాడగుటచే "చిత్" అనియు, ఈసత్, చిత్ ఆనందమను మూడు శబ్దముల విశేషణములు కలవాడగుటచే సచ్చిదానంద స్వరూపుడనియు, నిశ్చలుడును, అవినాశియు నగుటచే నిత్యుడనియు, స్వయం పరిశుద్ధుడై అందరిని పరిశుద్ధులజేయువాడగుట

వలన శుద్ధుడనియు, అన్నిటిని దెలియువాడగుటచే బుద్ధుడనియు, ముముక్షువుల నందరిని క్లేశములనుండి తొలగించువాడగుటచే ముక్తుడనియు, ఎన్నడు శరీర మును ధరించకున్నందున నిరాకారుడనియు రాగద్వేషాదులను చక్షురాదీంద్రి యముల విషయములనుండి వేరైనవాడు గనుక నిరంజనుడనియు, ప్రకృత్యాది జడములు సమస్త జీవములను నీ ప్రఖ్యాత పదార్థములకు స్వామియు, వీని పాలించువాడు నగుటచే గణేశ, గణపతి యనియు, రెండుగాక ఒక్కడే అయి యున్నాడు గనుక అద్వైతుడనియు, శబ్ద స్ప॑ రూపాది గుణ రహితు డగుటవలన నిర్గుణుడనియు, సర్వజ్ఞత్వము, సర్వ సుఖము, పవిత్రత, అనంత బలము, మొదలగు గుణములచేత యుక్తుడు కాబట్టి సగుణుడనియు, సమస్తమైన ప్రాణిరూపమును, అప్రాణి రూపమునగు జగత్తునందంతటను వ్యాపకుడై అన్నిటిని నియమించువాడు కాబట్టి అంతర్యామి యనియు, సమగ్రైశ్వర్య యుక్తుడైనందున భగవంతుడనియు, జగత్తునందంతట పూర్ణుడై యున్నందున పురుషుడనియు, కల్యాణము ననగా సుఖమును గలుగజేయువాడు గనుక శ కరుడనియు, గొప్ప దేవతల కందరికి దేవుడు గనుక మహాదేవుడనియు, తనంతటనేయుండి, ఎవనినుండి యెన్నడు నుత్పన్నమైనవాడు కాడు కనుక స్వయంభువనియు, వేదముల మూలముగ సమస్త విద్యలను ఉపదేశించు వాడును, సమస్తము నెరుంగువాడును కాబట్టి కవి యనియు, కల్యాణ స రూపుడును, కలా ణకారియు నగుటచే శివుడనియు, అనేకానంతనామము లచే పిలువబడుచు ఉను.

శివుడే ఓంకార స్వరూపుడు

య ఓంకారః స ప్రణవః యః ప్రణవః స సర్వ వ్యాపీ యః సర్వ వ్యాపీ సోఽనంతః యోఽనంతస్తత్తారమ్ యత్తారం తత్సూక్ష్మం యత్సూక్ష్మం తచ్ఛుక్లం యచ్ఛుక్లం తద్వైద్యుతమ్ యద్వై ద్యుతమ్ తత్పరం బ్రహ్మ సఏకోరుద్రః స ఈశానః స భగవాన్ మహేశ్వరః స మహాదేవః ॥

అథర్వోప నిషది:

అర్థము :— ఏది ఓంకారమో అదియే ప్రణవము. ఏది ప్రణవమో అదియే సర వ్యాపి. ఏది సర్వ వా పియో అదియే అనంత శక్తియుత స్వరూపి ఉమయు, ఉమయే తారక మంత్రమైన బ్ర॑ ్మ విద్యా. ఏది తారకమో

అదియే సూక్ష్మ జ్ఞాన శక్తి. ఏది సూక్ష్మమో అదియే శుద్ధము. ఏది శుద్ధమో అదియే విద్యుత్ అధిష్ఠాతి ఉమ యనబడును. ఏది ఉమయో అదియే పరబ్రహ్మము. అదియే అద్వితీయ రుద్రుడు. అతడే ఈశానుడు. అతడే భగవాన్ మహేశుడు. అతడే మహాదేవుడు.

ఈ వేదమాత్రమునందు ఓంకారముయొక్క వాచ్యము మరియు లక్ష్యము భగవాన్ మహాదేవుడు. ఓంయొక్క ఉపాసనవలన భగవాన్ శంకరునియొక్క సాకార మరియు నిరాకార రూపము ప్రత్యక్ష మగును.

"ఓమిత్యేవం ధ్యాయత ఆత్మానం స్వస్తివః పారాయ తమసః పరస్తాత్॥"

అర్థము:—ఓంకార రూపముతో తన ఆత్మను ధ్యానించుము. దీనిచే మీయొక్క కల్యాణముగా గలదు. మరియు మీ అజ్ఞానాంధకారము విధ్వంసమై స్వయంజ్యోతి స్వరూపము గలుగును. దీనిచే ఓంకారమే శివ స్వరూపమని ముండకోపనిషత్తునందు సిద్ధము జేయబడినది.

శివ సర్వాత్మకత్వము.

శివుడు ఒక్కడు, అద్వితీయుడు, సమస్త కల్పనా రహితుడు, శుద్ధ సంవిత్ రూపుడు. అజరుడు, అమరుడు, కేవలుడు, నిష్కలుడు; తన మాయా శక్తిచేత విశ్వరూపమును ధరించి అనేక రూపుడగును. శివుడే సృష్టించుటకు బ్రహ్మయు; పోషించుటకు విష్ణువు. సంహరించుటకు రుద్రుడగును. శివుడే సూర్య రూపుడై బ్రహ్మాండమునకు ప్రకాశము నిచ్చుచుండును. అగ్నిరూపుడై అన్నమును పచనము గావించును. ఇంద్ర రూపముతో వర్షము గురిపించును. ధర్మరాజయి ధర్మాత్ములకు సుగతి నిచ్చును. యమరాజయి పాపాత్ములను దండించును. నైఋతియై దైత్యుల రక్షించును. వరణుడై జలచరములను పాలించును. వాయువై సమస్త క్రియల జేయును. కుబేరుడై ధనాభిలాషులకు ధనము నిచ్చును. చంద్రుడై ఓషధులందు రసోత్పన్నము గావించును. ఈశానుడై సమస్తము నియమమునందుంచును. ఆదిశేషుడై పృథివిని ధరించియుండును. ధ్రువ రూపుడై నక్షత్రాదులను స్వస్థానమునందుంచును. బ్రహ్మయొక్క శక్తి బ్రహ్మాణి. విష్ణు శక్తి లక్ష్మి మరియు శివ శక్తి భవాని. ఇవి యన్నియు శివరూపములే అయి యున్నవి. శివుని నుండియే వెడలుచున్నవి. శివునియందే నిలుచుచున్నవి. మరియు అంత్యమందు శివునియందే లయమగుచున్నవి.

ఆకాశ, వాయు, అగ్ని, జల మరియు పృథివి ఇవి యన్నియు శివుని నుండియే వ్యాప్తమైనవి; నుక శివస్వరూపములైనవి. శివుడొక్కడే నిత్యుడు. ఇతనికన్న అన్యము మిథ్య. శివ ధ్యానమే కైవల్య పదము. శివేతర ధ్యానము జన్మాద్యనంత దుఃఖకారణ మగును. ఎటులు శివుడు సమష్టి రూపుడో అటులే శివుడు వ్యష్టిరూపుడుకూడ యగును. సమష్టి వ్యాపారమును శివుడే జేయుచుండును. శ్రోత్ర రూపుడై శివుడు శబ్దములను వినుచుండును. త్వచరూపుడై కోమల కఠిన శీతోష్ణ స్పర్శములను గ్రహించును. నేత్ర రూపుడై నీల పీతాది రూపములను జూచుచుండును. జిహ్వా రూపుడై షడ్రస సస్వాదము గుర్తించును. నాసికయై సుగంధమును దుర్గంధమును ఆఘ్రాణించును. వాణియై శబ్దముల నుచ్చరించును. హస్తముచే గ్రహణము; పాదముచే చలనము, ఉపస్థచే ఆనందము; వాయువుచే విసర్జనము జేయును.

శివుడే ప్రాణమై పైకి బోవును. అపానమై క్రిందికి బోవును. వ్యానమై భారమును లేపును. సమానమై అన్న రసమును నమలి అవయవములందు జేర్చును. ఉదానమై శరీరమును భూమిపై పడకుండ నిలుపును.

శివుడే మనస్సయి మననము జేయును. చిత్తమై ఆలోచించును. బుద్ధియై నిర్ణయించును. అహంకారమై అభిమానించును. ఈ ప్రకారము కర్త; భోక్త; మంత; ప్రమాత; విజ్ఞాత; అహంకర్త శివుడే యగును. సమస్త క్రియలు శివుడే జేయుచుండును. మరియు పరమాత్మ ముచే ఏమియుచేయకుండును. ఇదియంతయు యతని మాయా శక్తి యొక్క ప్రభావమై యున్నది. మరియు కర్మ, భోగ, ప్రమేయ, విధేయములుకూడ శివుడే. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధమను పంచ జ్ఞానేంద్రియ విషయములుకూడ శివుడే. వచన; ఆదాన; గమన; ఆనంద; విసర్జనముకూడ శివుడే. పంచ ప్రాణముల యొక్క క్రియకూడ శివుడే మంతవ్యము; చింతితవ్యము; బోద్ధవ్యము; అహంకర్తవ్యముకూడ శివుడే. ఏలనన శివుడు నిర్వికారుడు. నిరాకారుడు; నిర్మలుడు; శుద్ధ బోధుడు; అప్రియుడు; అసంగుడు; అనంగుడు; ప్రపంచ రహితుడు; నిష్కలుడు; నిరవయవుడు; నిరంజనుడు; ఏకమాత్రుడు; భేద వర్జితుడు; శోకశోకలులేనివాడు; జనన మరణ శూన్యుడు; అయినను అతని మాయయు నిర్వికల్పమునందుకూడ కల్పమును ప్రదర్శింపజేయుచున్నది. అందువలననే శివునిని అఘటనా ఘటన

సమర్థుడనియెదరు. అట్టి సమర్థుడైన శివుని నామ స్మరణముచేతనే మాయ మారమగును. శివజ్ఞానములేక మోక్షముయొక్క ఫలము గలుగదు. కనుక శివ శివయని స్మరింప వలయు.

వేదములందు శివ సర్వాత్మ భావము స్పష్టముగ చెప్పబడినది.

సర్వానన శిరోగ్రీవః స ర్వభూత గుహాశయః
సర్వవ్యాపీ స భగవాన్ తస్మాత్ సర్వగతః శివః॥ 3-౧౧

"తదేవాగ్ని స్తదాదిత్యః తద్వాయు స్తదు చంద్రమాః
తదేవ శుక్రం తద్బ్రహ్మ తదాప స్తత్ప్రజాపతిః॥
త్వం స్త్రీ త్వం పుమానసి త్వం కుమార ఉతవా కుమారీ
త్వం జీర్ణో దండేన వంచసి త్వం జాతో భవసి విశ్వతోముఖః
నీలః పతంగో హరితో లోహితాక్షః తడిద్గర్భ ఋతవః సముద్రాః॥
అదృష్టమవ్యవహార్య మగ్రాహ్య మలక్షణ మచింత్య మవ్యపదేశ్య
మేకాత్మ ప్రత్యయ సారం ప్రపంచోపశమం శాంతం శివమద్వైతం
చతుర్థం మన్యంతే స ఆత్మా స విజ్ఞేయః॥ మా. ౭

సూక్ష్మాతి సూక్ష్మం సలిలస్యమధ్యే విశ్వస్య స్రష్టారమనేక రూపమ్
విశ్వస్యైకం పరివేష్టితారం జ్ఞాత్వాశివం శాంతి మత్యంతమేతి॥ శ్వేతా

శివ తత్త్వము సూక్ష్మము కన్న అతి సూక్ష్మమై దుర్విజ్ఞేయమైనది. సలిల ...వా కత ప్రభృతి ద్వైత ప్రపంచ) ము యొక్క మధ్యన అనంతర్యామి ...పముచేత విద్యమానుడై యున్నాడు. సమస్త సంసారముయొక్క ఉత్పాద కుడు రక్షకుడు మరియు భక్షకుడై యున్నాడు. శివుడు సృష్టియందు అనేక విచిత్ర రూపములచే ప్రాదు వమును బొందును. తథాశివుడే సమగ్ర సంసార మును స్వయం ఏకమాత్రుడై పరివేష్టింప (వ్యాప్తము జేసెను. ఇట్టి సర్వరూప ...ణమయ, ఆనంద నిధియైన శివుని తన ఆత్మ స్వరూపముచే దెలసి అధికార ...ద ద్వైత ప్రపంచమునుండి విముక్తుడై అక్షయ నిశ్చల శాంతిని పొందును.

వి తశ్చక్షురుత వి తోముఖో విశ్వతోబాహు రుతవిశ్వత స్పాత్,
ంబాహుభ్యాంనమతి సంప త్రై ర్ద్యా వా భూమీ నయందేవఏక ॥

విశ్వపాలకుడను, వి మే నేత్రములు, ముఖములుగ, బాహువులుగ పాద ములగ గలవాడ..., భూర్భువస్వర్గాదుల స్రష్టను నేనేయ వగీత ౬-౮

యందు శ్రీభగవాన్ శంకరుడు శ్రీరాముల వారికుపదేశించెను.

అహం తు నిర్మలః పూర్ణః సచ్చిదానంద విగ్రహః
అసంగో నిరహంకార శ్శుద్ధం బ్రహ్మ సనాతనం ॥

నేను నిర్మలుడను, పూర్ణుడను, సత్యజ్ఞానానంద శరీరుడను, సంగము లేని వాడను, అహంకార రహితుడను, శుద్ధుడను, శాశ్వతుడ ననియు,—

సత్యం జ్ఞానమనంతం యదానందం బ్రహ్మ కేవలమ్॥
సర్వధర్మ విహీనం చ మనోవాచామగోచరమ్
సజాతీయ విజాతీయ విరుద్ధానా మసంభవాత్ ॥
అత స్తద్వ్యతిరిక్తానా మద్వైతమితి సం తమ్
మత్స్వరూపమిదం రామ! శుద్ధం యదభిధీయతే ॥
మయ్యేవ దృశ్యతే సర్వం జగత్ స్థావర జంగమమ్
వ్యోమ్ని గంధర్వ నగరం యథాదృష్టం నదృశ్యతే ॥
అనాద్య విద్యయా విశ్వం సర్వం మయ్యేవ కల్ప్యతే
మమ స్వరూప జ్ఞానేన యదాఽవిద్యా ప్రణశ్యతి॥

ఇట్లని సదాశివుడు శ్రీరామమూర్తికి ఆత్మజ్ఞానముపదేశించెను.

యో రుద్రో అగ్నౌ యో అప్సు య ఓషధీషు యో రుద్రో
విశ్వాభువనావివేశ తస్మై రుద్రాయనమో అస్త్వితి॥ శృతిః

ఏరుద్రుడు అగ్ని, జలములు, ఓషధులు, భువనములందు వ్యాపించి యుండునో అట్టి రుద్రమూర్తికి నమస్కారమని యభిప్రాయము.

తమేవ భాన్తమనుభాతి సర్వం - తస్యభాసా సర్వమిదం విభాతి
తచ్ఛుభ్రం జ్యోతిషాం జ్యోతి - స్తత్తదాత్మవిదో విదురితి॥ శృతిః

ఆపరమాత్మ స్వరూపము స్వతః ప్రకాశించు నట్టిది సర్వమును ప్రకాశింప జేయునట్టిది. ఈ చరాచరా ్మక జగత్తు ఆప్రకాశము చేతనే ప్రకాశించు చున్నది. ఆశివతేజము శుభ్రమైనది. సూర్యచంద్రాగ్ని జ్యోతిర్మయ మైనది. మరియు ఆనక్షత్రములందంతర్యామి వలె యుండి ప్రకా ంచు చున్నది.

"యో దేవానాం ప్రభవశ్చోద్భవశ్చ విశా ధికో రుద్రో మహర్షిః ॥
హిరణ్య గర్భం పశ్యత జాయమానగ్ం
సనోదేవ యా స్మత్యా సంయు క్తు॥

యని శివునకు బ్రహ్మవిష్ణ్వాది జనకత్వము, ప్రథమత్వము సిద్ధించు చున్నది.

విశ్వం భూతం చిత్రం బహుధా జాతం జాయమానం చ యత్
సర్వోహ్యేష రుద్రస్తస్మై రుద్రాయ నమో అస్త్వితి॥ శృతిః

చిత్ర విచిత్రమైనట్టి ఈచరాచర జగత్తు అనేక రీతుల పుట్టి యున్నది. మరియు పుట్టుచున్నది. ఈ సర్వము శివమయమైనది. కావున అట్టి సర్వాత్మభూతుడైన రుద్రునకు నమస్కారమనుచు శివునకే సర్వాత్మకత ము ఒప్పబడి యున్నది.

ఖం వాయుర్జ్యోతిరాపః పృథివీ విశ్వస్య ధా ణీ
యత్పరం బ్రహ్మ సర్వాత్మా విశ్వస్యాఽఽయతనం మహత్॥ కైవల్యే.

పంచభూతాత్మకమైన పరశివ బ్రహ్మమే వి శ్వమందంతట నిండియున్నది

"తత్సృష్ట్వా తదేవాఽనుప్రావిశత్" శృతిః.

ఈ రీతిగ మొదట బ్రహ్మాది స్తంభ పర్యంతము సృష్టించి, తదంతర్యామియై సర్వత్ర ప కాశించుచుండును యని యీ శృత్య ము

ధ్యాయీ తే శానం, ప ధ్యాయితవ్యం, సర్వమిదం బ్రహ్మ, విష్ణురుద్రాస్తే సంప్ర సూయంతే, సర్వాణి చేంద్రియాణి సహభూతైర్న కారణం, కారణానాం ధ్యాతా, అథర్వశిఖ.

మాయాం తు ప కృతిం విద్ధి మాయినం తు మహేశ్వరం
తస్యాఽవయవభూతైస్తు వ్యాప్తం సర్వ మిదం జగత్॥

శివునియొక్క పరబ్రహ్మత్వము, త్రిమూర్తికారణత్వము, చరాచరప్రపంచకారణత్వము ప్రతిపాదింపబడినది. విష్ణు బ హ్మదులు పుట్టువారలు కనుక జగత్కారణులుగారు. శివుడే పరమకారణుడు. మాయయే ప కృతి మాయామయుడే మహేశ్వరుడు. ఆ శివునియొక్క అవయవభూతమైనదే యీజగత్తు యని జగత్సత్యత్వము, శక్తి విశిష్టత్వము నిరూపింపబడుచున్నది.

శివ మద్వైతం చతు ం మన్యంతే స ఆత్మా స విజ్ఞేయః॥ మాండూక్యే.
అణోరణీయా నహ మవ తద్వ న్మహా నహం విశ్వ మిదం విచిత్రం
పురాతనోఽహం పురుషోఽహ మీశో హిరణ్మయోఽహం శివ రూప మస్మి॥ కైవల్యే.

వ రుద్రో న ద్వితీయాయ తస్థే॥ శృతిః.

యని శివునియొక్క అనన సామ్యత్వము స్పష్టముగా జెప్పబడినది.

"సర్వో హ్యేష రుద్రః" శివుని విశ్వాత్మకత్వము తేటపడుచున్నది.

యదా తమస్తం న దివా న రాత్రి ర్న స న్నచాఽసచ్ఛివ ఏవ కేవలః
వేదాఽహ మేతం పురుషం మహాంత మాదిత్యవర్ణం తమసః పరస్తాత్॥

ఉమాసహాయం పరమేశ్వరం ప్రభుం త్రిలోచనం నీలకంఠం ప్రశాంతం
ధ్యాత్వామునిర్గచ్ఛతి భూతయోనిం సమస్తసాక్షిం తమసఃపరస్తాత్॥

తమసఃపరస్తాత్ - మహాప్రళయ సాక్షి శివునకు తమోరూప, ప్రకృతివిలక్షణత్వము, యని కైవల్యమునందు జెప్ప బడుచున్నది.

ఏకో దేవ స్సర్వభూతేషు గూఢ స్సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా,
కర్మాధ్యక్ష స్సర్వభూతాధివాస స్సాక్షీ చేతా కేవలో నిర్గుణ శ్చ।

శ్వేతాశ్వతరమున శివుని సర్వకర్మాధ్యక్షత్వము సర్వగతత్వము సిద్ధించుచున్నది.

స ఏవ సర్వం యద్భూతం యచ్చ భవ్యం సనాతనం
ధ్యాత్వా తన్మృత్యు మత్యేతి నాఽన్యః పంథా విముక్తయే।

శివునియొక్క పరబ్రహ్మత్వ సర్వదేవతామయత్వము, తదుపాసనమే మోక్షసాధ్యమని చెప్పి, సర్వదేవతాస్వరూప పరబ్రహ్మమే శివుడని ప్రతిపాదింపబడినది.

శివుడే బ్రహ్మము.

యద్బ్రహ్మ ప్రవదంతి విద్ధి మ య స్సర్వాంతరస్థం శివం
యస్మా జ్జాత మనేకతత్త్వనిచయం యస్మి న్పున ర్లీయతే
యేనేదం ప్రతిబింబితం బహుతరం విశ్వం జగ ద్భిద్యతే
త త్తత్త్వం సతతం భజేఽమృతమయం తేజోమయం చిన్మయమ్।

సృష్టి స్థితి సంహార కర్త యైన శివు సర్వాంతర్యామి యనియు, బ్రహ్మము యనియు అనేకమతములు బోధించుచున్నవి. అట్టి శివతత్త్వమునకు తేజోమయస్వరూపమునకు నమస్కారము.

వాచోతీతో మనోతీతో భావాతీతో హ్యగోచరః
సర్వశూన్యనిరాలంబో నిశ్శబ్దో బ్రహ్మ చోచ్యతే।

మనోవాక్కాయముల కగోచరమై, విషయాసక్తి లేక, ఆశ్రయరహితమును

7 నిశ్శబ్దమైయున్న పరిపూర్ణవస్తువే పరబ్రహ్మము.

అస్తి నాస్తి ద్వయాతీతోఽ వాఙ్మనోగోచరాత్మకః
అవర్ణో వ సంయుక్తో విరూపో విశ్వరూపభృత్।

ఉంకి లేనిదై, వాఙ్మానస గోచరాగోచరమయి, వర్ణసంయుక్తమై వర్ణము లేనిదై, రూపము లేక విశ్వరూపము ధరించినదై యున్నదే పరబ్రహ్మము. అది తానే తానై యుండును. అట్టి పరబ్రహ్మము శివుడని తెలియవలెను. ఇందుకు ప్రమాణము లనేకము లున్నవి.

శృ. ఋతగ్ంసత్యం పరం బ్రహ్మ పురుషం కృష్ణపింగళమ్
ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయ వై నమః ॥

నిష్కల్మషమును, సత్యమును, తేజస్వంతమును, నీల పీత వర్ణము గలదియును, జితేంద్రియమును, విలక్షణ నేత్రమును గలదియును, పరబ్రహ్మమును నగు విశ్వరూప శివధామమును నమస్కరించుచున్నాను.

తత్పరం బ్రహ్మేతి స ఏకః రుద్రః స ఈశ స్స భగవాన్
స మహేశ్వర స్స మహాదేవః ॥ అథర్వణశృతి।

బ్రహ్మమే రుద్రుడు, ఈశుడు, భగవంతుడు, మహేశ్వరుడు, మహాదేవుడు యని పర్యాయ నామ పరముగ పొగడబడినందున శివ బ్రహ్మల యందు అభేదము సూచింపబడినది.

సత్యజ్ఞానానందం బ్రహ్మేతి. బ్రహ్మ శివ ఇతి.

అను శృతివచనానుసారము సత్యం-ఎల్లపుడు నిలుచునట్టిది. జ్ఞానం-చిదాకారమైనది. ఆనందం-సుఖప్రదమైనది. ఇట్టి త్రివిధ లక్షణములచే యుక్తమయినవాడే బ్రహ్మమనియు, ఆ బ్రహ్మమే శివుడనియు సిద్ధమగుచున్నది.

శృ. తత్పరం బ్రహ్మ విభాతి న తత్ర దేవాః
ఋషయః న పితరో న ఈశ తే ప్రతిబంధస్య
సర్వం బుద్ధ తే స శివ ఏకో దేవ స్సర్వభూతేషు గూఢః
సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా।

సర్వమును తెలియునటువంటి ఏకమాత్రుడైన శివుడే సర్వభూతములయందు వ్యాపించి యుండును. సర్వాంతర్యామి యగును. అట్టి శివుడే పరబ్రహ్మ యనబడును. అతడే సర్వులయందు వ్యాపించియుండును; కాని ఇతర దేవతలు, ఋషులు వ్యాపించరు అని శృతి వాక్యముగలదు.

శృ. బ్రహ్మాధిపతిః బ్రహ్మణోధిపతిః సదాశివో దేవతా
బ్రహ్మ వో మే అస్తు యనియు,

అద్వితీయాయ తన్మై తు యం బ్రహ్మ యత్స్వయమ్
భూతాన్యాత్మని సంహృత్యాఽఽథైకో రుద్రో వసామ్యహమ్॥

యను శ్రుతివచనముల ప్రకారము శివుడే బ్రహ్మాధిపతి యనియు, ఆతడే బ్రహ్మమనియు, రుద్రుడనియు, మహాదేవుడనియు, ఒక్కడేననియు తెలియును.

శ్లో॥ దాతా చ భోక్తా చ భోగం చ
ఏత త్త్రివిధం పరబ్రహ్మ మేతత్॥

ఇచ్చువాడు, తీసుకొనువాడు, ఇవ్వబడిన పదార్థము యీ మూడును ఆ పర బ్రహ్మమే యని బృహదారణ్యకోపనిషత్తునందు చెప్పబడినందున,—

"దాతా భోక్తా స్వయం శివః" యను శ్రుత్యంతర వాక్య చేత ఆ పర బ్రహ్మము స్వయంశివుడె యని సిద్ధమాయెను.

ఓంకారప్రణవముచేత సచ్చిదానందస్వరూపుడైన పరశివుడే పరబ్రహ్మ మని ప్రకాశింపబడుచున్నాడు.

త్రైలోక్య సంపదాలేఖ్య సముల్లేఖన చిత్తయే
సచ్చిదానందరూపాయ శివాయ బ్రహ్మణే నమః॥ సిద్ధాన్తశిఖామణౌ॥

ఆ సచ్చిదానందరూపుడయిన శివుడే బ్రహ్మమనియు, అట్టి శివబ్రహ్మము నకు నమస్కారమనియు శ్రీ జగద్గురు పంచాక్షర శివాచార్య మహాస్వాముల వారు హిందీ శివాంకమునందు నీ శ్లోకముతో శివబ్రహ్మ భేదమునే స్థిరీకరించిరి.

"సర్వో వై రుద్రః - సర్వం ఖల్విదం బ్రహ్మ"

ఆ రుద్ర స్వరూపుడైన పరమశివుడే సర్వము; ఆతడే బ్రహ్మము.

"న స న్న చాఽస చ్ఛివ వ కేవలః" వేదవాక్యము.

సృష్టిపూర్వమునందు "సత్ — అసత్" యను రెండును లేని కాలమునందు కేవలము శివుడు మాత్రమే యుండెను. ఏ వస్తువు సృష్టికి పూర్వమునందు గలదో అదే జగత్సృష్టికి కారణ మగును; ఏది జగత్తునకు కారణమో అదియే బ్రహ్మ మనబడును. బ్రహ్మ యొక్క లక్షణమును ప్రతిపాదించు వేదము ఈ ప కారము జెప్పుచున్నది.

"యతో వా ఇమాని భూతాని జాయన్తే యేన జాతాని జీవన్తి- యత్ప్ర యన్త్య భిసంవిశంతి త ద్విజిజ్ఞాసస్వ - తద్బ్రహ్మ" శ్రుతౌ॥

అర్థాత్ ఈ భూతములు దేనినుండి పుట్టియున్నవో, పుట్టి యేకారణమువలన

జీవించియున్నవో, ప్రళయ కాలమునందు యే వస్తువు యందు ప్రవిష్టమగు చున్నవో, అదియె జిజ్ఞాసకు యోగ్యమయినది; అదియే బ్రహ్మము.

త్రిషు ధామసు యద్భోజ్యం భోక్తా భోగ శ్చ యద్భవేత్
తేభ్యో విలక్షణ స్సాక్షీ చిన్మాత్రోఽహం సదాశివః ॥
మయ్యేవ సకలం జాతం మయి సర్వం ప్రతిష్ఠితం
మయి సర్వం లయం యాతి తద్బ్రహ్మాఽద్వయ మస్మ్యహమ్॥

నేను బ్రహ్మమును, నాయందు సకలము పుట్టి పెరిగి లయమగుచున్నది. భోజ్యము, భోక్త, భోగముల మూడింటికి విలక్షణుడనై సాక్షిమాత్రుడనై యుండువాడను. జ్ఞాన మాత్రుడనై యున్నాను అని పరమశివుడు తన బ్రహ్మత్వమును చాటించెను; కనుక సదాశివుడే బ్రహ్మమని సిద్ధము.

శివాధిక్యము

"శివ ఏవ కేవలః"
"శివ మద్వైతం చతుర్థం"
"సర్వగత శ్శివః"
"తం దేవానాం పరమం చ దైవతం"
"తస్మా ద్దేవ శ్శివ స్స్మృతః"
"జ్ఞాత్వా శివం శాంతి మత్యంత మేతి"
"ఈశం జ్ఞాత్వా అమృతా భవంతి"
"శివ ఏకో ధ్యేయ శ్శివంకర స్సర్వ మన్య త్పరిత్యజ్య"

యను యీ అనేక శృతివాక్యములచేత పరమశివుడు ఒక్కడనియు, అద్వితీయుడనియు, సర్వవ్యాపియనియు, దేవదేవుడనియు, మంగళకరుడనియు, శాంతిస్వరూపుడనియు; అట్టి శివనామక దేవుడే ధ్యేయుడనియు, ఆతనిని తెలిసియే అమృతులగుదురనియు, ఇతరులు త్యాజ్యులనియు బోధపడు చున్నది. కనుక ఏకత్వము, సర్వవ్యాపకత్వము, శుభకారకత్వము శివునకే సిద్ధించుచున్నది; గాని యితరులకుగాదు.

"న చాఽస్య కశ్చి జ్జనితా న చాఽధిపః"
"న తత్సమ శ్చాభ్యధిక శ్చ దృశ్యతే" శ్వేతాశ్వతరే।

ఆ పరశివునకు కారణభూతుడు మరొకడు లేడు. ఆతడే స్వయంభువు యన బడును. అతనికన్న అధికులైనను సమానులైనను లేరు; అనగా శివుడే సర్వశక్తిమంతుడని తెలియవలెను.

> విశ్వేశ్వర ముమాకాంతం విశ్వాన్తర్యామిణం శివమ్
> న బ్రహ్మాద్యై స్సమం బ్రూయా చ్ఛక్తిభి శ్చాఽపి పార్వతీమ్॥
> బ్రూయా ద్యది సమం శంభుం బ్రహ్మవిష్ణ్వాదిభి స్సురైః
> యః కశ్చి త్తమసాఽవిష్టం కదాచి న్నైవ తం స్పృశేత్॥
> సర్వస్మా దధికం బ్రూయా ద్భగవంత ముమాపతిమ్।

ఆ పరమశివుడు సమస్త విశ్వమునకు స్వామియు, అతడే "ఉమా" యను పార్వతికి వల్లభుడు, సమస్త విశ్వ ప్రపంచమునకు అంతర్యామి (అంతట వ్యాపించియుండువాడు.) కనుక అట్టి శివునకు బ్రహ్మాదిదేవతలు సమానులు గారు. ఆ శంభునకు బ్రహ్మ విష్ణ్వాదులు సమానులని నట్లయిన ఎప్పుడైనను ఆతనిని పొందకుందురు; యనగా శివుని జేర రని యర్థము. ఆ ఉమాపతి యైన శివుడు సర్వదేవతలకన్న అధికుడనియే చెప్పబడు నను శృతి వాక్యము చేత శివుడు బ్రహ్మవిష్ణ్వాదిదేవతలకన్న అధికుడనియే సిద్ధమగుచున్నది.

> "శివం స్వప్రకాశమ్"

శివుడు స్వప్రకాశుడని శృతివాక్యము గలదు. ఆ శివునివల్లనే సూర్యాగ్ని చంద్రాదులు ప్రజ్వలించుచున్నారు. అతని తేజస్సువలననే సమస్తతేజస్సులు గలుగుచున్నందున శివునియొక్క తేజస్సు స్వతస్సిద్ధమయినదే గాని అన్యము నపేక్షించు నట్టిది గాదు.

> "విశ్వాధికో రుద్రో మహర్షిః" "సర్వం ఖల్విదం బ్రహ్మ"

ఆ పరశివుడయిన రుద్రుడు విశ్వాధికుడు. మహర్షి యనబడుచున్నాడు. ఈ చరాచర ప్రపంచమంతయు బ్రహ్మమే యని యున్నందున శివునియొక్క ఆధిక్యత వెల్లడి యగుచున్నది.

> శివం విశ్వాధికం సాంబ మనన్యసదృశం ప్రభుమ్
> 8 యోఽన్యథా మనుతే మోహా త్స భవే త్పుల్కసాధమః॥
> విప్రా విశ్వాధికో రుద్రో యది విష్ణుసమ స్తథా
> శృతి ర్విశ్వాధికో రుద్ర ఇత్యేషా బాధితా భవేత్॥ శివరహస్యే॥

సాంబమూర్తి యైన శివుడు విశ్వాధికుడు. (సమస్తదేవతాదులకన్న అధికుడు.) ఆతనికి సదృశు లెవరును లేరు. ఆతనికన్న సమానులు, లేక అధికులు గల రని భ్రమించిన అధములగుదురు. ఏలననగా రుద్రుడే విశ్వాధికు డని శృతి ప్రమాణము గలిగినందున శివాధిక్యము అబాధితమైనదని శివరహస్యమునందు స్పష్టముగా జెప్పబడినది. మరియు

యే మాం బ్రహ్మాదిభి స్తుల్యాం యే త్వాం లక్ష్మ్యా దిశక్తిభిః
గురుం యే ప్రాకృతై స్తుల్యం సంస్మరం త్యల్ప బుద్ధయః
తేషాం పాపాని నశ్యంతి శివరాత్రిప జాగరాత్॥ స్కాందే॥

శివునకు బహ్మాదులు సమానులనియు, పార్వతికి లక్ష్మ్యాదులు సమానులనియు. గురువునకు ప్రాకృతులు సమానులనియు అల్పబుద్ధిమంతులు తలంతురు; అట్టివారి పాపములు శివరాత్రి జాగరణము చేతనే నశించును. అనగా: బ్రహ్మ విష్ణ్వాదిదేవతలు శివునకు సమానులు గారని స్కాందపురాణము శివాధిక్యమును చాటించుచున్నది.

"త్ర్యంబకం యజామహే" - యజుర్వేదే॥

త్రియంబకుడయిన శివుడే యజుర్వేదమునందు పూజింప బడుచున్నాడు.

"నీలకంఠాయ సర్వేశ్వరాయ సదాశివాయ శ్రీ మహాదేవాయ నమః" నీలకంఠుడైన సదాశివుడే మహాదేవుడు సర్వేశ్వరు డని శృతి ఘోషించుచు అట్టి దేవాధిదేవుడైన శివునకు నమస్కారము జేయుచున్నది.

"తవ శ్రియే మరుతో ర్జయంతః రుద్ర యత్తే జనిమ
చారు చిత్రం పదం యద్విష్ణో రుపమం న్యధాయి"

ఓ రుద్రుడా! బహ్మాది దేవతలు నీ యొక్క ఐశ్వర్యముకొరకు విష్ణువు యొక్క వైకుంఠస్థానమును దృష్టాంతముగా యుంచుకొని నీ మనోహరమైన విచిత్ర సౌవర్ణ మణిమయరాజత తామ్ర కాంస్యాది నానా ప్రకార లింగమును పూజించుచుందురు. యనియు, ఋగ్వేదమునందు దేవతలే శివార్చన జేయుదురని చెప్పబడినందున శివుడు దేవాదిదేవుడని సిద్ధమగుచున్నది.

సర్వానన శిరోగ్రీవః సర్వభూతగుహాశయః
సర్వవ్యాపీ చ భగవాన్ తస్మా త్సర్వగత శ్శివః ॥ శ్వేతాశ్వతరే॥

సర్వభూతాంతర్యామియు, సర్వవ్యాపియైన భగవంతుడు శివుడే యని, యీ

వాక్యమువలన అవగత మగుచున్నది. అట్టి శివుడు ఒక్కడే యయినందున అద్వితీయు డనబడును. ఈ మహావాక్యములచే శివునియొక్క సర్వాంతర్యామిత్వము, సర్వైకత్వము సిద్ధించుచున్నది.

"రుద్రో ఏకత్వ మాహుః"

"ఏకో దేవో సర్వదా వినిష్టః"

"తత్పరం బ్రహ్మేతి, స ఏకో రుద్రః"

"స శివ ఏం దేవః"

"ఏక ఏవ రుద్రో న ద్వితీయో యో న బ్రహ్మ న విష్ణుః
న సూర్యో నాఽగ్ని ర్న చంద్రతారకాః"

యను శ్రుతివచనములు రుద్రనామక శివునికే ఏకత్వమును, సర్వ వ్యాపకత్వమును, బ్రహ్మత్వమును ప్రతిపాదించుచున్నవి. ఆ పరమశివుడు ఒక్కడే కాని అతనికి సమానులు లేరు. బ్రహ్మ విష్ణు సూర్య అగ్నిచంద తారకాదులు ఆతనికి సమానులు కారు.

"తదాదిమ ంత విహీన మేకం విభుం చిదానంద మరూప మద్భుతం
ఉమాసహాయం పరమేశ్వరం ప్రభుం త్రిలోచనం నీలగళం ప్రశాంతం
ధ్యాత్వా ముని ర్గచ్ఛతి భూతయోనిం సమస్తసాక్షిం తమసః పరస్తాత్॥

ఆది మధ్యాంతరహితుడు, ఒక్కడు, చిదానందస్వరూపుడు, రూపరహితుడు, సమస్తమును మించిన వాడు, ఉమాసహాయుడు, శ్రేష్ఠమయిన ఈశ్వరుడు ప్రభువు, సూర్య సోమాగ్ని యను త్రిలోచనయుక్తుడు, నీలకంఠము గలవాడు, విశేషశాంతియుతుడు, అయిన శివుడే సమస్తచరాచరప్రపంచమునకు జనకుడు; సాక్షిమాత్రుడు. ఆ శివుడే సర్వులకు పూజ్యుడని శ్రుతుల యందు శివాధిక్యము పొగడబడుచున్నది.

"వ్యోమకేశో భవో భీమ స్థాణూ రుద్ర ఉమాపతిః"

శివుడే ఘూలస్తంభుడయిన దేవదేవుడనియు, బ్రహ్మాండమాదంతట నిండియున్న వాడనియు నామలింగానుశాసనము నందుగూడ శివాధిక్యము సిద్ధించుచున్నది.

వా ప్నోతి సర్వాన్ విదిశో దిశశ్చ
త్వం విశ్వ మేవ పురుషం పురాణం
నష్టేపి తస్మిం స్తవ నాశహానిః
ఘటే వినష్టే నభసో యథైవ॥

ఈశ్వరుడు విశ్వమయుడనియు, పురుషుడనియు, అతి ప్రాచీనుడనియు, ప్రళయకాలమునందు శోచనివాడనియు, ఆకాశమువలె ఎల్లప్పుడు శాశ్వతుడై యుండువాడనియు తెలియదగినది.

సహస్రశీర్షా పురుషః సహస్రాక్షస్సహస్రపాత్
స భూమిం విశ్వతో వృత్వా అత్యతిష్ఠ ద్దశాంగులమ్।

యను యజుర్వేదవచన ప్రకారము శివుడు సర్వశక్తియుతుడు, సర్వజ్ఞుడు, సర్వవ్యాపి, సర్వాంతర్యామి, సర్వనియామకుడు, నిరవధి నిరంజన నిరాకారాది లక్షణ యుక్తుడు. ఆతనికి తల, తొండము, పాదములు, అవయవములులేవు. బ్రహ్మాండములోని సమస్తప్రాణస్వరూపములే ఆతడై యుండునని ఈ యజుర్వేదమంత్రమునకు శౌనకాదిమహర్షులు అర్థము జేసిరి. ఇదే అర్థమును మహీధరాచార్యులుకూడ సిద్ధాంతీకరించిరి. మ యు

అపాణిపాదో జవనో గ్రహీతా పశ్యత్యచక్షుస్స శృణోత్యకర్ణః
స వేత్తి వేద్యం న చ తస్యాఽస్తి వేత్తా తమాహు రగ్ర్యం పురుషం పురాణమ్।

ఆ శివుడు కాళ్ళు లేకనే నడచును. చేతులు లేకనే పనిచేయును. కన్నులు లేకనే చూచును. చెవులు లేకనే వినును. మరియు ఆతడన్నిటిని తెలుసుకొనుచుండును. కాని యతనిని తెలియ సమర్థు లెవ్వరును లేరు. కనుక అతడు సర్వత్రశ్రేష్ఠుడనియు, పురాణపురుషుడనియు ముండకోపనిషత్తునందు శివాధిక్యము ప్రతిపాదింపబడినది.

"న తస్య ప్రతిమాఽస్తి" యను వేదవచన ప్రకారము ఆ పరశివునకు ప్రతి గాని, ఉపమ గాని లేదని యర్థమగుచున్నది.

"అయం మే విశ్వభేషజోఽయం మే శివాభిమర్శనః"

అను ఋగ్వేదవచనము వలనను,—

"నమ శ్శివాయ చ శివతరాయ చ" యను యజుర్వేద వచనము,—

"అపి వా య శ్చణ్డాల శ్శివ ఇతి వాచం వదే త్తేన సహ సంవదేత్"

యను సామవేద వచనమువలనను,—

"అచింత్య మవ్యక్త మనంతరూపం శివం ప్రశాంత మమృతం బ్రహ్మయోనిమ్" యను కైవల్యోపనిషద్వచనము వలనను,—

"శివతత్త్వం మహాసేన నిష్కళం త్వతి కీర్తితమ్"

యను వాతూలాగమ వచనాద్యనంతాగమ వచనములవలనను,—

మహాపాతకవిచ్ఛిత్త్యై శివ ఇత్యక్షరద్వయం
అలం నమస్క్రియాయుక్తో ముక్తయే కల్పితో మనుః॥

అను మొదలయిన స్మృతి వచనములవలనను మరియు అనేక **సూత** సంహితా వచనములు మొదలయిన పురాణవచనముల వలనను కూడ ప్రసిద్ధమైన శివుడు పరబ్రహ్మ ప్రకాశకు డగును. అతడే సర్వ శ్రేష్ఠుడు. అతని వలననే సర్వు లకు ముక్తి గలుగుచున్నదని తెలియవలెను.

శివం పరాత్పరం సూక్ష్మం నిత్యం సర్వగ మవ్యయమ్। శివాగమే॥

శివుడే పరమేశ్వరుడు. పరాత్పరుడు, సూక్ష్ముడు, ఎప్పటికినుండువాడు, సర్వ వ్యాపకుడు మరియు అవినాశి యని శివాగమములు కూడ శివుని యొక్క ఆధిక్యమును సర్వవ్యాపకత్వమును చాటించుచున్నవి.

"రుద్రో వై శాశ్వతం వై పురాణం" ఇతి.
"అజ మేకం లోహిత శుక్ల కృష్ణం" ఇతి. శ్రుతౌ॥

శివుడే నశింపులేక యెల్లపుడు నుండువాడు. ముప్పది మూడుకోట్ల దేవతల కన్న పురాతనుడు. జన్మాద్యంతములు లేనివాడు. మరియు ద్వంద్వరహి తుడై ఒకడే యైనవాడు. ఆతడు ఎరుపు, తెలుపు, నలుపు యను రంగులతో గూడియుండును. అనగా త్రిగుణాత్మకుడయి ప పంచనాటకమును సాగించు నని శ్రుతి ప్రమాణములు గలవు.

'విశ్వాధికో రుద్రో మహర్షిః త్వం దేవేషు బ్రాహ్మణః
తం దేవానాం బ్రాహ్మణానా మధిపతిః-
విష్ణుః క్షతి యాణా మధిపతిః"

శివుడు బ్రాహ్మణులయిన దేవతలకు అధిపతి యైనందున బ్రాహ్మణు డనియు, విష్ణువు క్షత్రియులకు దేవుడనియు స్పష్టముగా జెప్పబడి ందున శివుడు దేవ దేవు డనియే అవగతమగుచున్నది.

సాంఖ్యం యోగః పాంచరాత్రం వేదాః పాశుపతం తథా
జ్ఞానా న్యేతాని పంచైవ ...య శ్చైకో మహేశ్వరః॥
9 ర్వాకారో నిరా ...రో మహాత్మా పార్వతీపతిః
తస్మాత్ప త ... నాస్తి జ్ఞానజ్ఞేయా త్సదాశివాత్॥

అను పద్మపురాణ వచన ప్రకారము పార్వతీపతియే మహేశ్వరు డనియు, నిరాకారు డనియు, సర్వకారణు డనియు, మహాత్ము డనియు, అతనికి మించినది యేమియు లేదనియు, సాంఖ్య యోగ పాంచరాత్ర వేద పాశుపతములను పంచవిధజ్ఞానశాస్త్రములు ఆతనినే తెలుపుచున్న వనియు స్పష్టముగ చెప్పుచున్నది. కనుక శివాధిక్యమే ఒప్పతగినది.

తమీశ్వరాణాం పరమం మహేశ్వరం
తం దేవతానాం పరమం చ దైవతమ్
పతిం పతీనాం ప్రథమం పురస్తాత్
విదామ దేవం పరమేశ మీశమ్॥ శ్వేతాశ్వతరః।

ఈశ్వరులకు మహేశ్వరుడు, దేవతలకు పరమదేవత, పతులకు పతియు నైయున్న పరశివుని తెలిసికొంటిమి యను శృతి వాక్యము వలన శివాధిక్యము సిద్ధించుచున్నది.

పరాత్పరతరం బ్రహ్మా తత్పరాత్పరతో హరిః
యత్పరాత్పరతో ఈశ స్తన్మే మన శ్శివసంకల్పమస్తు। శృతిః.

శివునియొక్క సర్వదేవతాధికత్వము వెల్లడి జేయబడుచున్నది. బ్రహ్మకన్నను హరియు శ్రేష్ఠుడు. అట్టి హరికన్నను శివుడే శ్రేష్ఠుడు. అట్టి పరాత్పరు డయిన శివునకు నమస్కారమని శృతియందు గలదు.

న తస్య కార్యం కరణం చ విద్యతే న తత్సమ శ్చాఽభ్యధిక శ్చ దృశ్యతే
న తస్య కశ్చి త్పతి రస్తి లోకే న చేశితా నైవ చ తస్య లింగమ్।
స కారణం కరణాధిపాధిపో న చాఽస్య కశ్చి జ్జనితా న చాఽధిపః॥

బ్రహ్మాదిదేవతాజాలం మోహితం మాయయా సదా
అశక్తం ముక్తిదానే తు క్షయాతిశయసంయుతమ్।
అనాదిముక్తో భగవా నేక ఏవ మహేశ్వరః
ముక్తిద శ్చేతి యో వేద స వై మాహేశ్వర స్స్మృతః॥

జననమరణబద్ధమైన బ్రహ్మవిష్ణ్వాది సమూహము తన పరశివుని మాయా చేత యెల్లప్పుడు ఆవరింపబడియుండు ది కనుక ఆ సమూహము మోక్షము నిచ్చుటకయి అశక్తి గలదయి యుండును. అనాదియైన పరశివుడే ముక్తి నిచ్చువాడు. అతడే మాహేశ్వరుడు. ఇట్లు దెలిసినవాడే మాహేశ్వరుడు.

శివుడే జగత్కారణుడు.

ఘృతకాఠిన్యవన్మూర్తి స్సచ్చిదానందలక్షితః
మూలమూర్తి మహాదేవో వేదవేద్య స్సదాశివః
ఆదికర్తా జగన్నాథ శ్శూలపాణి రితి శ్రుతిః ॥

ఈ జగత్తునకు మూలకారణుడై, సచ్చిదానందుడై, వేదవేద్యుడై యుండు పరమేశ్వరుడు శూలపాణియైన సదాశివుడే యని శ్రుతులు బోధించుచున్నవి; అని స్కాందపురాణమునందు చెప్పబడినది.

ఉమయా సహితో దేవ స్సోమ ఇత్యుచ్యతే బుధైః
స ఏవ కారణం నాఽన్యో విష్ణో రపి చ వై శ్రుతిః ॥

యని ఆదిత్యపురాణము ౨౮ వ అధ్యాయమునందుకూడ ఉమా సహితుడయిన సోమ యను నామముగల శివుడే విష్ణువునకుగూడ కారణుడనియు, అన్యులు గారనియు, ఇదియే శ్రుతివచనమనియు స్పష్టీకరింపబడినది. మరియు

వేదమాతా చ గాయత్రీ మంత్రమాతా షడక్షరీ
సర్వదేవపితా శంభుః భర్గో దేవస్య ధీమహి ॥

యను శ్లోకరాజముగూడ సమస్తదేవతలకు శంభువు అనగా శివుడు జనకుడనియు మరియు అతడే శ్రేష్ఠుడనియు బోధించుచున్నది.

"సోమః పవనో జనితా మతీనాం జనితా దివః జనితా పృథివ్యాః
జనితాఽగ్నే ర్జనితా సూర్యస్య జనితేంద్ర స్య జనితాఽథ విష్ణోః"

సోమనామకుడయిన శివుడే సకల వేదాగమములకు, సకల మంత్రములకు, సకల దేవతలకు. మరియు సకల కరణములకు, స్వర్గ భూమి అగ్ని సూర్య ఇంద్ర విష్ణ్వాది దేవతలకు తండ్రి యని యజుర్వేదమున ప్రతిపాదింపబడెను.

త్వత్తో హి జాతం జగ దేత దీశ
త్వయ్యేవ భూతాని వసంతి నిత్యమ్
త్వయ్యేవ శంభో విలయం ప్రయాంతి
భూమౌ యథా వృక్షలతాదయో హి॥

ఈ భూమియందు వృక్షలతాదు లుత్పన్నమై ఎట్లు లయించుచున్నవో అటులే ఈశ్వరునియందు జగత్తుయొక్క ఉత్పత్తి స్థితి లయములు కలుగుచున్నవి.

బ్రహ్మేంద్రరుద్రాగ్నిమరుద్గణాశ్చ
గంధర్వ యక్షా సుర సిద్ధ సంఘాః
గంగాదినద్యో వరుణాలయాశ్చ
వసంతి శూలే తవ వక్త్రయాత్రే॥

బ్రహ్మ, ఇంద్ర, రుద్ర, అగ్ని, వాయువు మొదలయిన దేవగణములు, గంధర్వులు, యక్షులు, సురలు, సిద్ధులు మొదలగు సంఘములు, గంగాది నదులు, సముద్రములు మొదలైనవన్నియు నీ కుక్షియందే వసించియుండు ననియు జెప్పి, శివుడే విశ్వమయుడని జగద్భరితుడని ప్రతిపాదింపబడినది.

శివస్యాజ్ఞాబలాద్విష్ణు ర్జాయతే మ్రియతేపిచ
బ్రహ్మా స్వజగత్కర్తా విరాట్ సామా ద్వరాదపి॥
శిరోష్టమవతేత్ముద బ్రహ్మా విష్ణ్వాదయో భవేత్
బ్రహ్మణశ్చ తథా విష్ణు ర్విష్ణో రంశస్య కస్య చ
ప్రవృత్తేశ్చ నివృత్తేశ్చ హేతురిచ్ఛా పినాకినః॥

అని సూతసంహితయందు కూడ ఈశ్వరుని ఆజ్ఞవలననే బ్రహ్మ విష్ణ్వాదులు ఉద్భవించి లయించుచుందురనియు వీరికి పినాకియే హేతువనియు (కారణుడనియు) స్పష్టముగా జెప్పబడినది. మరియు

దక్షిణాంగభవో బ్రహ్మా వామతశ్చ జనార్దనః
నేత్రేభ్యస్తస్య సంజాతా సూర్యసోమాగ్నయస్స్మృతాః॥

శివుని దక్షిణభాగమునుండి బ్రహ్మయు, వామభాగమునుండి విష్ణువు, మరియు నేత్రత్రయమునుండి సూర్య చంద్ర అగ్ని త్రయము పుట్టెనని లింగపురాణము చాటించుచున్నది. కనుక శివుడే జగత్కారణుడని సిద్ధమగుచున్నది.

సోసృజద్దక్షిణాదంగా ద్బ్రహ్మాణం లోకభవమ్
వామపార్శ్వా త్తథా విష్ణుం లోకరక్షార్థమీశ్వరః
హృదయాత్కాలరుద్రాఖ్యం॥ అనుశాసనికే॥

ఆ జగత్కర్తయయిన పరశివుడు తన దక్షిణాంగమునుండి జగత్సృష్టి కొరకు బ్రహ్మను, వామాంగమునుండి జగద్రక్షణార్థము విష్ణువును, మరియు హృదయమునుండి జగత్ప్రళయముకొరకు రుద్రుని పుట్టించెను. అని కలదు. గనుక త్రిమూర్తులుకూడ శివునివలననే పుట్టిరని తెలియుచున్నది.

తయస్తే కారణాత్మానో జాతా స్సాక్షా న్మహేశ్వరాత్
చరాచరస్య విశ్వస్య సర్గ ంత హేతవః ॥
పిత్రా నియమితాః పూర్వం త యో పి త్రిషు కర్మసు
బ్రహ్మ సర్గే హరి స్త్రాణే రుద్ర స్సంహరణే పునః ॥
తథాఽప్యన్యోన్య మాత్సర్యా దన్యోన్యా తిశయానః ॥
తపసా తోషయిత్వా తం పితరం చంద్రశేఖరం
బ్రహ్మ నారాయణః పూర్వం రుద్రః కల్పాంతరే సృజత్ ॥
కల్పాంతరే పునర్బ్రహ్మ బ్రహ్మాణాంచ పునర్భవః
విష్ణుశ్చ భగవా స్తద్వ ద్బ్రహ్మాణ మసృజ త్పునః ॥

శైవ వాయవీయ సంహితయందుకూడ పై విషయమే స్పష్టముగా జెప్పబడి నది. కనుక శివుడే బ్రహ్మ విష్ణు రుద్రులకు కర్త యగుచున్నాడు.

యత్ర యో వచనం వ్యాస శృణు మూఢ యథా వత్
యః కర్తా సర్వభూతానాం శివ ఏవ భవే త్సన్మతిః ॥
యజ్ఞకర్తా చ దేవేంద్ర వేదకర్తా చ వాక్పతిః
అహ మేవ జగత్కర్తా మమ కర్తా మహేశ్వరః ॥
తస్య దేవాదిదేవస్య కర్తా కో పి న విద్యతే
దేవతానాం మహాదేవో దేవో స్మాకం మహేశ్వరః॥ స్కాందే॥

వ్యాసభుజ ంభనానంతరము వ్యాసుని గురించి విష్ణుభగవానుడు ఓ వ్యాసా! సమస్త భూతములకు ఎవడు కర్తయో అతడే శివుడు. యజ్ఞములకు దేవేం ద్రుడు కర్త; వేదములకు బ్రహ్మ కర్త; నేను (అనగా విష్ణువు) జగత్తునకు కర్తను; నాకు మహేశ్వరుడు కర్త. ఆ దేవాదిదేవుడయిన మహాదేవునకు కర్త యెవ్వరునులేరు; అనిస్కాందపురాణ కాశీఖండము నందు బోధించెను.

శివస్య పూజ్యతే లింగం సర్వై ర్వా సురై ర్నరైః
శివేన పూజితః కోవా వదంతు ప్రతిపాదినః ॥
స్వనామ్నా బ్రహ్మణా లింగం మయా కన్ణేశ్వరం మునే
సర్వాపేక్షిత సిద్ధ్యైం వారణస్యాం ప్రతిష్ఠితమ్॥

20 సమస్తదేవతలు నరులు, అసురులు వీరందరు యిష్టా సిద్ధికొరకు శివలింగ మును పూజించుచుందురు. శివుడు ఎవరిని పూజింప..., అందువలననే నా

పేరుగల కృష్ణేశ్వరలింగమును వారణాసి (కాశి)యందు సమస్తజనుల యిష్టా సిద్ధికొరకు నాచే స్థాపింపబడినది యని విష్ణుభగవానుడు దెలిపెను, దీనిచే వునియొక్క ఆధికత వెల్లడి యగుచున్నది.

పూజ్య త దేవదేవేశం పురాణం సర్వకారణం
ఆగమానాం చ సర్వేషాం మితి వేదాంతనిశ్చయమ్।

శివుడు అతిపురాతనుడు. సమస్తచరాచర జగత్తునకు కారణుడు. సమస్తాగమములకు కూడ కర్త. అట్టి దేవదేవుడయిన శివుని పూజింపవలెనని వేదాంతశాస్త్రమునందు నిశ్చయింపబడిన దని శివగీతయందు జెప్పబడినది,

అదృష్టపూర్వం తం దృష్ట్వా దేవా విష్ణుపురోగమాః
ప ణిపత్య మహాదేవ మపృచ్ఛన్ కో భవా నితి।
సో బ్రవీ ద్భగవా ను ద్రః ప నాం పతి రీశ్వరః
సర్వ స్సర్వభూతానాం తత్త్వభూత స్సనాతనః॥
అహ మేవ జగద్ధేతు రాసం ప థమ మీశ్వరః
వర్తామి చ భవిష్యామి న మత్తోఽ న్యోస్తి కశ్చన।
మన్మాయా శక్తి సంక్లుప్తం జగత్సర్వం చరాచరమ్
ఇ క్త్వా భగవాన్ రుద్రః పు రూప మథావిశత్॥
నాఽపశ్యం శ్చ తతో రుద్రం దేవా విష్ణుపురోగమాః॥ సూతసం:

ఒకానొక సమయమందు బ్రహ్మ విష్ణ్వాది దేవతలు అదృష్టపూర్వ ... జూచి సంశయనివృత్తికొరకు పరమేశ్వరు ... పశ్నించిరి; భగవంతు ... యా రుద్రుడు నేనె సర్వజ్ఞుడను; సనాతనుడను; ... దర్తమానములును; నన్ను యెవరు తెలియలేరు. నా మాయాశక్తి చేత ఈ చరాచ గత్తంతయు ఉద్భవించెను యని చెప్పి అంతర్థానుడాయెను. తరా త విష్ణ్వాదులు ఆతని చూడలేరైరి. ఈ ప కారము ... పురాణమునందును:

త మపృచ్ఛం స్తతో దేవాః కో భవా ని మోహితాః
సోఽబ వీ గవాన్ రుద్రో హ్యహ మేకః పురాతనః॥

... శయనివారణారమయి శివుడు నేనె జగత్కర్తనని తెలియజెప్పెను.

కిం కా ణం బ హ్మ కుత స్స్మ జాతా
జీవామ కేన క్వచ ప తిష్ఠాః

అధిష్ఠితాః కేన సుఖేతరేషు
వర్తామహే బ్రహ్మవిదో వ్యవస్థామ్॥ ౧
కాల స్స్వభావో నియతి ర్యదృచ్ఛా
భూతాని యోనిః పురుష ఇతి చింత్యం
సంయోగ ఏషాం నత్వాత్మభావా
దాత్మాఽప్యనీశ స్సుఖ దుఃఖ హేతోః॥ ౨
తే ధ్యానయోగానుగతా అపశ్యన్
దేవాత్మశక్తిం స్వగుణై ర్నిగూఢాం
యః కారణాని నిఖిలాని తాని
కాలాత్మయుక్తా న్యధితిష్ఠ త్యేకః॥ శ్వేతాశ్వతరే.

ఇత్యాది వాక్యములచేత దెలియుచున్నదేమనగా: పరమప్రాచీనులయిన యనేక బ్రహ్మవాదులు, బ్రహ్మస్వరూపము నిర్ధరించుట కుపక్రమించి, మొదలు నానావిధ సంశయములను బొందియుండిరనియు, మొదటి ఋక్కు చూపెట్టు చున్నది; దాని యర్థమేమనగా:—

"సమస్తమైన కార్యవస్తువులకు కారణభూతమైన బ్రహ్మవస్తు వను నది యేది? మేమందరము యే వస్తువువలన ఉత్పన్నులైతిమి? పుట్టియున్న మేము యే వస్తువువలన సత్తను (ఉనికి) పొంది జీవించుచుంటిమి? ఇట్టి మేము చివరకు యే వస్తువునందు లయము పొందగలము? మరియు మేము యే వస్తువుచేత ఆక్రమింపబడినవారమై ప్రాపించినట్టి సుఖదుఃఖముల ననుభవించుచు నుండియుంటిమి?" అనునదియే మొదటిమంత్రమునకు అర్థము.

ఇట్టి జగత్కారణ వస్తువునందు సంశయము గలిగిన సమయమందు నానా వాదులు నానావిధములుగ తమతమ మతములను చెప్పెదరనియు రెండవ ఋక్కు తెలుపుచున్నది; అది యేమనగా:—

"కాలమే జగత్కారణ వస్తువని కొందరు, ఆయా వస్తువుల స్వభావ విశేషమే ఆయా వస్తువుల యుత్పత్తికి కారణమై యున్నదని కొందరు, "నియతి" యను నియామక విశేషమే (తప్పక జరుగవలసినదే) జగత్కారణమని మరికొందరు, ఏ కారణము లేకనే ఆకస్మికముగానే ప్రపంచము పుట్టియున్న దని మరికొందరు, సూక్ష్మములైన పంచభూత పరమాణువులే స్థూలప్రపంచో

త్పత్తికి కారణ భూతమై యున్నదని మరికొందరు, ఇవి యన్నిటి కన్నను విల క్షణుడైన పురుష శబ్దవాచ్యుడైన జీవాత్ముడె సమస్తప్రపంచమునకు కారణ భూతుడై యున్నాడని వేరె కొందరు, ఇటులె నానా వాదులు నానా రీతులుగ తమతమకు తోచినట్లుగ కారణ వస్తువుల యొక్క కథలను చెప్పు చుందురు. పంచభూతముల యొక్క సంయోగ విశేషము చేత శరీర కారణమై పరిణమిం చిన తర్వాత అట్టి శరీరమందు జీవాత్మ వ్యక్తియు అభివ్యక్తమైనను, ఈజీవునకు ఏదేనొక విషయమునందు స్వాతంత్ర్యము గలుగదు. ఏలనన? "సుఖమే నాకు కావలెను" యని యెంతగా యపేక్షించినను, అతని యిష్టప్రకారము ఆసుఖము దొరుక నేరదు. "దుఃఖము నాకక్కరలేద" ని యెంత చింతించు చున్నను, ఘోరదుఃఖము ప్రాప్తించుటయే గాక ఇష్టప్రకారము నిర్వహింప బడుట లేదు. ఇట్లు సుఖప్రాప్తి యందును దుఃఖ నివృత్తి యందును స్వాతంత్ర్య మును పొంద క అత్యంత పరతంత్రుడన బడిన ఈ జీవాత్ముడు ప్రపంచమునకు కారణ భూతుడు నిర్వాహకుడు కానేరడు" యనునది రెండవమంత్రార్థమై యున్నది.

ఇట్లే జగత్కారణ వస్తు విషయమై నానావిధ సంశయముల బొంది, ఆ బ్రహ్మవాదులు సకల సంశయ నివారణమునకై అష్టాంగయోగ క్రమమును సరించి ధ్యాన యోగమునందు నిరతులైరి. ఇట్లు దీర్ఘ కాలము వరకు ఆచ రించిన ధ్యానయోగ ప్రభావము చేత పరమాత్ముని శక్తి స్వరూపిణియై, కరు ణా మూర్తియైయున్న దేవియు ప్రసన్నురాలై వారియందు విశేషానుగ్రహము చూపించి, పరమాత్మ తత్వము వారికి స్పష్టముగా ప్రకాశించు సటుల జ్ఞాన విశేషమును ప్రసాదించెను. పూర్వోక్తమైన పంచబ్రహ్మములకు, ప్రకృతి కాల మనుజడవస్తువులకు, జీవస్వరూపమునకు నిఖిల కారణత్వము సాధవింపనున్నను, కొన్ని వస్తువుల గురించి కారణత్వము శాస్త్రములలో అవగతమై యున్నం దు కారణ శబ్దముచేత నిర్దేశింప బడ నర్హమై యున్న ఆసమస్త కారణ ములను, శక్తి స్వరూపిణియైన దేవిని తన నియామ్య వర్గమునందు చేర్చి తాను సర్వ నియామకము కాగల అద్వితీయమైన పరమ శివతత్వమును బ్రహ్మస్వరూ పమును దేవ్యనుగ్రహముచేత ఆ బ్రహ్మవాదులు సాక్షాత్కరించుకొని" రని మూడవమ త ముయొక్క అ ము. ఇట్లే దేవీ ప సాదముచేత "శివతత్వమే బ్రహ్మ మనబడు నను ని యము బ్రహ్మవాదులకు లభించినదానిని విస్పం

యము గా చూపు ఈ శ్వేతాశ్వతరోపనిషత్తునందు

యదా తమ స్తన్న దివా న రాత్రి
ర్న స న్నచాఽస చ్ఛివ ఏవ కేవలః
త దక్షరం తత్సవితు ర్వరేణ్యం
ప్రజ్ఞా చ తస్మా త్ప్రసృతా పురాణీ।

యను మంత్రము నాల్గవ అధ్యాయము నందు (౪-౧౮) విదితమయి యున్నది. దీని యభిప్రాయమేమనగ- "స్థూలమైన సమస్తజడప్రపంచమునకు ఉపాదాన కారణముకాగల 'ప్రకృతి-ప్రధాన'మను పర్యాయనామాంతరములను పొంది యున్న అతిసూక్ష్మావస్థాపన్నమైన తమస్సను వస్తుమాత్రమే మిగిలియున్న ప్రళయకాలమునందు పగలు రాత్రి యను విభాగముగాని, స్థూల చేతనాచేతనము లను సదసద్వస్తువుల విభాగము గాని, లేదని చూపి, అట్టి సమయమునందు శివశబ్దవాచ్యమైన పరమాత్మ యొక్కడే మిగిలియుండె" నని చెప్పియున్నందున, శివవ్యతిరిక్తమైనవానికి ఆ సమయమునందు స్థితియు సంభవించదు. మరియు శివశబ్దవాచ్యుడై, సర్వప్రేరకుడై యున్న పరమాత్ముని అత్యద్భుతమైన తేజస్సనునది యెన్నడయిన యేవికారమును పొంద సర్వదా ఏకరూపము గలదై యుండుటవలన అక్షర మనబడుచున్నది. పరమాత్ముని నాశరహితమైన తేజస్సే పరమాత్మోపాసకులందరికి వరణీయమయి యున్నది. (ఆశ్రయించుటకు యోగ్యమై యున్నది. అద్భుతమైన తేజస్సుతో కూడి యున్న పరమాత్మునివలననే ఐహికాముష్మికములైన సకల శ్రేయస్సులకు సాధనమై యున్న జ్ఞానవిశేషమునకె నిధియై, అనాదియైయున్న వేదవాణియు లోకానుగ్రహమునకు ఆవిర్భూతమైనది." యనునది యీ మంత్రముయొక్క అభిప్రాయమైయున్నది. ఇటులే సమస్త ప్రపంచముయొక్క సృష్ట్యారంభమునకన్న పూర్వమునందు శివుని కొక్కనికే సద్భావము చెప్ప బడినందున మరి యొకరికి ఆ సమయమునందు సద్భావము సంభవించదు గనుక, శివునికే జగత్కారణత్వమును అంగీకరించవలసినదేకాని, మరొకరి కంగీకరించుట కాశములేదు,— మరియు నిదేమంత్రమున కన దూ మునందు—

21 "అజాత ఇత్యేవం కశ్చి ద్భీరుః ప్రపద్యతే
రుద్ర యత్తే దక్షిణం ముఖం తేన మాం పాహి నిత్యం" ౪.౨౧

యను మంత్రముపఠితమై యున్నది. దీని యభిప్రాయ మేమనగా:— "జనన మరణాదిరూపమైన నానావిధసాంసారికోపద్రవములచేత సంతప్తుడగు చున్న యున్న జీవుడు, నిన్ను జననమరణాదిరహితుడవని దెలిసి, నా సంసారము నివృత్తికొరకు నిన్నే ఆశ్రయించును; నిన్నే శరణు వొందును. నీ ముఖము ములలో దక్షిణముఖమును భజించును; కావున ఓ రుద్రా! ఆ దక్షిణముఖముచేతనే నీవు నన్ను చెయి వదలక యెల్లప్పుడు సంరక్షింపుము." యనునదే యీమంత్రాభిప్రాయమై యున్నది. ఈ మంత్రము మునందు రుద్రశబ్దవాచ్యుడైన పరమశివునకే జననమరణాదిరాహిత్యము సిద్ధమయియున్నందున, జననమరణాదులచేత పరిపీడితులైన జీవులకు ఉపాస్యత్వము, ఆశ్రయణీయత్వము, జ్ఞానిరక్షకత్వము శివునకే సిద్ధమగు యున్నందున శివుడే జగత్కారణు డని ఒప్పవలసియున్నది.

"యదా చర్మవ దాకాశం వేష్టయిష్యంతి మానవాః
తదా దేవ మవిజ్ఞాయ దుఃఖస్యాంతో భవిష్యతి" ...

యను మంత్రము పఠితమైయున్నది. దీని అభిప్రాయ మేమనగా:— సమస్త దుఃఖ నివృత్తికొరకు పరమాత్మ తత్త్వజ్ఞానమే కావలెనుగదా! అట్టి తత్త్వజ్ఞానము లేకయే దుఃఖాంత్యము గలుగునా? యను సందేహమును నివారించి తత్త్వజ్ఞానముచేతనే దుఃఖనివారణము కలుగునుగాని, వేరే మార్గము లేదు. యను నియమమును చేయుటకై ఈ మంత్రము ప్రవర్తించినది. ఈ మంత్రఫలితాంశ మేమనగా: "అపరిచ్ఛిన్నమైన ఆకాశమును మనుష్యులు సర్వ వ్యాపక శాచ్ఛాదనమనునది అనంతకోటికల్పకాలములనుండియు గాని యెట్లున్నదో, అటులే దేవశబ్దవాచ్యుడయి శివశబ్దప్రతిపాద్యుడయి యున్న పరమాత్ముని జ్ఞానములేకయే సంసారదుఃఖనివృత్తి లభించవచ్చు ననుట కూడ కోటికోటికల్పములనుండి కానరని పనియైయున్నది. కావున సంసార దుఃఖముయొక్క కొనను చూడవలెనన్నవానికి శివతత్త్వ జ్ఞానము ఆవశ్యకమే అయియున్నది." యనునదే ఈ మంత్రఫలితాంశము.

శివుడే పూజనీయుడు.

[illegible]ములందగు [illegible]లు శివుడే అధికుడనియు, విష్ణువే అధికుడనియు కల [illegible] వ్యర్థముగా కోలాహలము కల్పించుచున్నారు. విచారశీలురు [illegible] శాస్త్రవిచక్షణజేసి దేవుడెవడని నిశ్చయింతురు. శివుని [illegible] వేదోపనిషత్తులు, పురాణేతిహాసములే ప్రమా[illegible] ప్రమాణ్యములచేతనే దేవుడెవడని సిద్ధముజేయవల[illegible] [illegible]ోపనిషత్తునందు—

“[illegible] స్వర్గం లోక మగమం స్తే దేవా రుద్ర మపృచ్ఛన్
[illegible] భవా నితి॥ సో బ్రవీత్ అహమేకః ప్రథమ మాసం వర్తా
[illegible] భవిష్యామి చ నాఽన్యః కశ్చిన్మత్తో వ్యతిరిక్త ఇతి॥

[illegible] ఇంద్రుడు, అగ్ని, వాయువు మున్నగుదేవతలు రుద్రుడు [illegible] స్వర్గలోకమునుగూర్చి పోయిరి. స్వర్గమనగా: రుద్రుడు నివ[illegible] [illegible], స్వర్గలోకమును చేరిన దప ఆ యింద్రాదిదేవ[illegible] [illegible]ను, త్రిలోచనుడును, పినాకపాణియు నగు ఆ చిత్రమయ[illegible] [illegible] సర్వదుఃఖనాశకుడును సృష్టిస్థితిలయ కర్తయు [illegible] “[illegible]” అని యడిగిరి. అందులకు రుద్రుడీవిధముగ సమాధానము [illegible]— స్వయం ప్రకాశ చిదానంద రూపుడను. దే[illegible] [illegible] శూన్యుడ నగు నేనొక్కడనే జగదుత్పత్తికంటె ముదు [illegible]; వెనుక ఎప్పుడో ఉండి ఇప్పుడు లేక పోలేదు [illegible]; ఇకముందుకూడ ఉండగలను. నావలె మఱొక్క [illegible] ఇప్పుడు లేడు; ఇకమీాద నుండబోడు.” అని రుద్రుడు సమాధాన[illegible]. కనుక రుద్రుడే దేవుడని స్పష్టమగుచున్నది.

“[illegible] పరమేశ్వరం ప్రభుం త్రిలోచనం నీలగళం ప్రశాంతమ్॥

[illegible] భగవంతుడు ఈశ్వరుడే యనుటకు కైవల్యోపనిషత్తు [illegible]యుతనియు, త్రిలోచనుడనియు, నీలకంఠుడనియు విశేష[illegible] వాడబడినందున శివుడే పరమేశ్వరుడని సిద్ధమగుచున్నది.

యః కర్తా సర్వలోకానాం శివ ఏవ భవేత్తు సః॥ కా ఖ డే॥

యని యున్న[illegible] సర్వభూతములకు ఎవడు కర్తయో యనగా ఎవనివలన [illegible] చరాచరాత్మక ప్రపంచముయొక్క ఉత్పత్తి, స్థితి, లయ, నిగ్రహానుగ్రహ

ములు గలుగుచున్నవో అతఁడు శివుడే యని స్పష్టమగుచున్నది. మరియు

జగామ శరణం దేవం సర్వభావేన శంకరం
సంత్యజేత్తృణవత్సర్వం బ్రహ్మవిష్ణ్వాదికాం స్తథా॥ కా ఖం డే॥

ఎవముచే నైనను శుభకరుడయిన శివునినే శరణు బొందుము. తృణము మునువలె బ్రహ్మవిష్ణ్వాది సమస్త దేవతలను విడనాడుము. యని చెప్పబడి యున్న మన శివుడుదప్ప వేరు దేవతలు శరణమునకు యోగ్యులు గారనియు, వా నాశ్రయించిన ఎట్టిఫలమును సిద్ధించ దనియు అవగత మగుచున్నది.

సర్వాన్ దేవాన్ పరిత్యజ్య కర్మణా మనసా గిరా
త్వామేవ సాంబ సగుణం భవభావపురస్సరమ్॥ వాయవ్య సం॥

అని యుండుటచేత మనోవాక్కాయకర్మములచేత సమస్తదేవతలను త్యజించి, సాంబమూర్తియైన సగుణరూప పరశివునినే పూజింపవలె నని తెలియుచున్నది.

బ్రహ్మేంద్ర విష్ణు సుర దానవ లోకపాలై
రన్యైశ్చ దివ్యమునిభిః పరిపూజితం త్వామ్
దృష్ట్వాఽపి యస్తు పున రిచ్ఛతి దేవ మన్యం
సంసారిణో నరకహేతు రయం విమోహః॥ మల్హణ స్తుతి॥

బ్రహ్మ, ఇంద్ర, విష్ణు, సురలు, దానవులు, ఇతరులు, మునీశ్వరు లందరు న్ను పూజించుచుందురు. ఇది చూచికూడ ఎవడు శివేతరదేవుని కోరునో ఆ ంసారికి నరకమే హేతువగును; ఆతడు విమోహితు డనియే తెలియ వ ను- అనగా: శివేతరదేవతలు పూజ్యులు కారనియే దీని య ము.

సర్వ మిదం బ్రహ్మ విష్ణు రుద్రేంద్రాః తే సంప్రసూయంతే
సర్వాణి చేంద్రియాణి సహభూతైర్న కారణం కారణానాం
ధాతా- ధ్యాతా కారణం తు ధ్యేయః సర్వైశ్వర్యసంపన్నః
సర్వేశ్వరః శంభు రాకాశమధ్యే॥ అథ ర్వశిఖోపనిషత్॥

సర్వమును బ్రహ్మ విష్ణు రుద్రేంద్రా దులు వీర దరు పుట్టువారలు. సకలేంద్రి యములును సకలభూతములును పుట్టుచు వి. వీనికన్నిటికిని కారణ మయిన వస్తువుమాత్ర ము పుట్టుటలేదు; అ గా: నాశరహితమైనది. ఇట్లు సకలకార ణములకును కారణమైనవాడును, స ర్వైశ్వర ములు గలవాడును, సర్వేశ్వరు శంభువును, ఆకాశమధ్యమందు సకలచేతనుల హృదయాకాశమధ్యమందు

వసించు వాడను, అగు పరమాత్మను ధ్యానింపవలయును. ఆ పరమాత్మే ధ్యేయ వస్తువు. అనగా, శంభుడైన శివుడే ధ్యేయుడు గాని, బ్రహ్మాదులు గారని స్పష్టమగుచున్నది. మఱియు,

" శివ ఏకో ధ్యేయ శ్శివం కరః సర్వమన్య త్పరిత్యజ్య సమాప్తాऽథర్వశిఖా "

తా॥ శివంకరుడైన (మోక్షము నొసంగు వాడైన) శివుడే (శుభప్రదుడైన పరమాత్మ యొకడే సర్వమును పరిత్యజించి రోపాసనలు విసర్జించి ధ్యానింప దగిన వాడు ఇట్లు అధర్వశిఖోపనిషత్తు సమాప్తమైనది. యని గలదు గనుక శివుడే పూజనీయుడు గాని, ఇతరులుగారు.

ఉమయా సహితో దేవ సోమ ఇతు చ్యతే బుధైః
స వ కారణం నాన్యో విష్ణో రపి వై ॥

యని ఆదిత్య పురాణము ౨౧గవ అధ్యాయమునందుకూడ ఉమాసహితుడైన సోమ నామకుడైన శివుడే కారణుడనియు అన్యులు కారణులు గారనియు చెప్పుటయేగాక విష్ణువు కు కూడ శివుడే కారణుడనియు ఇదియే శృతి వచనమనియు స్వీకరింప బడి యున్నందున శివుడే పూజనీయుడు గాని విష్ణువు గాడని తెలియు చున్నది.

బ్రహ్మా విష్ణు నకర్తవ్యం బ్రహ్మణైవచ నైవచ
సతతం పూజయే ద్రుద్రం బ్రహ్మా విష్ణా ర్జేత్॥ కూర్మే ॥

బ్రహ్మ విష్ణ్వాదులకు బ్రహ్మత్వము సిద్ధించ నందున వారిని విడచి బ్రాహ్మణుండైన రుద్రునినే పూజింప వలయును.

సర్వ మన్యత్పరిత్యజ్య హేయా న్విష్ణ్వాదికాన్సురాన్
శివ ఏవ సదా ధ్యేయ స్సర్వ సంసార నాశకః ॥

పరశివుడే సంసార నాశకుడుగనుక ఇతర విష్ణ్వాది దేవతలను విడచి ఆశివునినే పూజించ వలయునని పిప్పలాద శృతియందు గలదు.

విష్ణ్వాదయ స్సురగణా శ్శివ స్సంప్రసూతా
స్తత్కారణస్య హి జనిర్నకుతోపి దృష్టా
ధ్యేయ స్సఏవ ఇత్యపరాన్నిషిధ్య
నిర్ధార్య వస్తి దమితి ప్రబలా సమాప్తా ॥

విష్ణు మొదలైన సురగణములు శివ జనితులైనందు మరియు, ఆశివునకు జననము లేనందున ఆతడే (ఆ శివుడే ధ్యేయుడు. అపరులైన వి

దలు విడువదగిన వారని సమస్త బుద్ధిమంతులు నిర్ధారణము చేసిరి.

బ్రహ్మా విష్ణ్వాదయో దేవాః ఏకచిద్యణు జంగమాః
ఉమాధవస్య తే సర్వే బాల క్రీడనకాఇవ॥ కాశీఖండే।
సస్సర్వైశ్వర్య సంపూర్ణో నామ్నా సర్వేశ్వర స్స్వ యం
సర్వైర్ముముక్షుభిర్ధ్యేయః శంభు రాకాశ మధ్యగః।
సర మన్య త్పరిత్యజ్య శివ ఏవ శివంకరః
పురో ధ్యేయశ్చ సర్వేశః సమాప్తా అథర్వణీ శృతిః॥ సూతసం.

ఈశ్వరుడే ముముక్షువులచేత పూజనీయుడు, అన్యులు పరిత్యజించ దగిన వారు. మంగళకరుడైన శివుడే ధ్యాన యోగ్యుడు. ఇది అథర్వ శృతి ప్రమాణమని చెప్పబడి యున్నందున శివుడే పూజనీయుడని ... శ్రీమచ్ఛంకరా చార్యులవారు—

సహస్రం వర్తంతే జగతి విబుధాః క్షుద్రఫలదా
నమన్యే స్వప్నేవా తదనుసరణం తత్కృతఫలం
హరి బ్రహ్మాదీనామపి నికట భాజ మసులభం
చిరం యాచే శంభో శివ తవ పదాంభోజ భజనం॥

జగత్తు నందనేక దేవతలు గలరు. వారు క్షుద్రఫలప్రదులు ... నేను స్వప్నమందును కూడ దలంపను. హరి బ్రహ్మాదులకు ... పస్థుడై యున్నను సులభ సాధ్యుడు కాని శివునికే ... చుందును. యనియు, నిష్పక్షపాత బుద్ధిచేత శివుడే సర్వోత్కృష్టుడని ...

తస్మాత్సర్వం పరిత్యజ్య చరేదామరణాంతకం
సర్వైర్దేవైరపి సదా భజనీయ స్సదా శివః।
కింపున ర్మానవై స్తుచ్ఛైః కో న్యో స్తి భవతారకః
తస్మాత్సర్వ ప్రయత్నేన పూజయే పరమేశ్వరం॥
తస్మాద్భక్తిం సమాస్థాయ పూజనీయో మహేశ్వరః
ధర్మార్థ కామమోక్షార్థం పూజ్యో ధ్యేయశ్చ మానవైః।
వ స్సర్వ మితిజ్ఞాత్వా శివోహ మితి నిశ్చితం
నాస్తి నా . శివాదన్యః నదేవో స్తి శివాత్పరః॥
సత్యం సత ం పున స్సత్యం శివాదన్యం నకించన

శివ పాదద్వయం స్పృష్ట్వా వదా మ్యాదం నకించన॥" స్కాందే॥

చరాచర జగత్తంతయు శివమయమే, నేను శివస్వరూపుడనే, శివునికి యన్యమైన దేమియు లేదని నిశ్చయించుకొని శివునికన్న అన్య దేవుడు లేడని శివునియొక్క పాదద్వయ సాక్షిగ సత్యమునే చెప్పు చున్నానని స్కాందుడు ఋషులకు బోధించెను. కనుక, సర్వం శివమయం జగత్తనియే తెలియవలెను.

శివ శక్తి విశిష్టత్వము

సః హృదయ ప్రకాశో భవనక్రియాయా భవతి కర్తా

సైవక్రియా విమర్శః స్వస్థా క్షుభితా చ విశ్వ విస్తారా॥

"హృదయ ప్రకాశః" యను పదము ఆత్మ ప్రకాశమను పదమును బోధించును. "ఆత్మ ప్రకాశమను పదము" ప్రకాశ స్వభావము గల "ఆత్మ స్వరూపము" యను అర్థమునందు పర్యవసానము పొందుచున్నది. "సన్-అ... త్యంగీకరణీయః" ఆ ఆత్మ ప్రకాశమను పదార్థము (పర శివ బ్రహ్మము) ఉన్నదనియే యంగీకరింప బడును. లేకున్న సంపూర్ణ జగత్తునకు నాస్తిత్వ రూప అంధత్వము ఏర్పడును యని సారస్వత సూత్రమందు గలదు.

ఆ హృదయప్రకాశ మనబడు ఆత్మ స్వరూపము భవన[క్రి]య కాశ్రయ మైనందుననే కర్త్ర వనబడును. ఆ భవన క్రియయే, బ్రహ్మ స్వరూపము నందు విశ్రాంతి పొంది యున్నపుడు "విమర్శః" యనబడును. ఈ విమర్శ యనునది "అస్మి" యను సద్రూపమై, "ప్రకాశే" యను చిద్రూపమై "నందామి" ఆనంద స్వరూపమై, యుండును. ఇదియే స్వ... యన బడును. ఈ భువనక్రియ యనబడు విమర్శయు నుక్తరూపమై స... తను వదిలి "బహుస్యాం ప్రజాయే యేతి" యనుసృష్ట్యాది కాం... న్ముఖత యను "క్షోభ"ను పొందిననే అప్పుడు "విశ్వ విస్తారా" యను పరును పొందును. అనగా, విశ్వ శబ్ద వాచ్యమైన విచిత్ర ప్రపంచముయొక్క యాకారమును గలుగ జేసుకొనును. పరశివ బ్రహ్మము నందుగల భవ క్రియాయను విమర్శ శ...యే యీ వి[శ్వ]విస్తారరూప ప్రపంచమాయను, యని యున్నందు యీ విమ... శక్తి పరశివుని నుండి వేరేయని తెలియుట అసంగతము. శివుడు శ... విశిష్ట బ్రహ్మమనియే తెలియ వలెను మరియు శ్వేతాశ్వతర శ్రుతియందు,

"పరాఽస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞాన బలక్రియాచ॥"

ఆ పరశివ బ్రహ్మముయొక్క శక్తియు గొప్పదై యున్నది. నానా విధమైనది. ఆగంతుకముగా స్వాభావిక మైనది. జ్ఞాన క్రియేచ్ఛా నులను శక్తి విశేషములు గలదనియు "పరా, వివిధా, స్వాభావిక, జ్ఞాన, బల క్రియా" యను పదములు ఉక్తమై యున్నందున శక్తి పర శివునియందు స్వతస్సిత మైనదనియే యవగత మగుచున్నది.

తస్మిన్ కామాః సమాహితాః॥ శ్రుతిః॥

కామ సంకల్ప ఇచ్ఛా జ్ఞాన క్రియాదు లన్నియు పరమాత్మని యందు స్వాభావిక ధర్మము లనబడు చున్నవి. ఇట్లు బ్రహ్మ స్వరూపము నందు యనంత శక్తి కలదని సిద్ధ మగుచున్నది.

సత్ చిత్ ఆనంద కామ సంకల్ప ఇచ్ఛా క్రియలలో మొదట మూటికి యెప్పుడు నిత్యత్వమే యున్నందున, విక్షోభయు సంభవించదు. అనగా, యీ మూడు (సత్ - చిత్ - ఆనంద) త్రికాలాబాధితములై నందున, నిత్యమై ఏకరూపమై యుండును.

కామ సంకల్ప ఇచ్ఛా క్రియ యను, వానికి విక్షోభము కలుగు చున్నది. అనగ, యివి కాల బాధితములై మార్పును పొందును. ఎప్పుడును యేక రూపముగ నుండవు. బ్రహ్మ స్వరూపము నందు స్వస్థ మనబడుచున్న, కాలము నందు విమర్శ యను పేరును పొంది యక్రమ ము బడుచున్నది. సృష్ట్యున్ముఖమైన విక్షోభమును పొంది నపుడు విస్తృత ప పంచరూపమైన పరిణామమును పొ ది సక్రమ మనబడుచున్నది.

ఉదాహరణము:— వాయువుయొక్క చలన మువలన సముద్రము నందు తరంగ బుద్బుద ఫేనములు పుట్టుచున్నవి. మరియు, వాయువు చల ము శాంతమైనంతనే యా తత్కాలిక తరంగ బుద్బుద ఫేనములు పున యా సముద్రమునందే లయించు వి. ఈ తరంగాదులు ఉన్మేష కాలము నందు సముద్రము నుండి ప్రకాశ మై వే , సముద్రమునకు అతిరిక్త మైనవికావు. అటులే సృష్ట్యున్ముఖమను గాలియొక్క చలనముచేత పర వ బ్రహ్మమునందు స్ఫుటీభూతములైన ఇచ్ఛాక్రియాది శక్తులు తత్కాలము నందు నా యా రూపములచేతను, నామములచేతను, ఉపలబ్ధమై యున్నాడు.

ఆగాలి శాంతమైనంతనే పరశివబ్రహ్మము శాంతమగును. అపుడు ఆశక్తులన్నియు బ్రహ్మమునందు లయమై బ్రహ్మ స్వరూపమునే బొందు చున్నవి. అనగ పరబ్రహ్మ నామరూపములనే పొంది పర బ్రహ్మము నందు అస్తిత్వమునే పొందుచున్నవి. కనుక శక్తులు పర శివ బ్రహ్మము నుండి వేరుగా నుండ నేరవనియే సిద్ధ మగు చున్నది.

మరియు సువర్ణము నుండి కుండలాద్యాభరణములు పుట్టు చున్నవి. కారణభూతమైన సువర్ణమునకు కార్యభూతమైన కుండలాదులకు ఏవి మైన విభాగము లోకానుభవ సిద్ధమై యున్నదో అట్టి విభాగమే భేదమన బడుచున్నది. యను భేద పదార్థమే వీరశైవ సిద్ధాంతమునందు నిరూపింప బడినది. ఘటపటములకు ఆత్యంతిక భేదము కలదు. కాని సువర్ణకుండల ములకు అట్టి ఆత్యంతిక భేదమేర్పడదు. స్వరూపమాత్ర భేదమే గాక వస్తు భేదము గానరాదు. సువర్ణమే కుండలమైనది. కుండలము సువర్ణ మయమే ఐనందున సువర్ణ కుండలములకు వస్తుభేదము గానరాదు. ఇటులే ఇచ్ఛాక్రియాది రూపమైన ఈశక్తి విశేషము వ్యక్తావస్థను పొందినను, బ్రహ్మము నుండియే వెడలి బ్రహ్మస్వరూపము చేతనే తన స్వరూప సత్తా స్థితి ప్రవృత్తులను పొందు చున్నందున బ్రహ్మము యొక్క ప్రాధాన్యతకు క్షతి లేకుండును. అనగా శివ శక్తులు భేదముగ గన్పట్టినను శక్తి శివునియందే లయించి యుండు నని ముఖ్యా రము. ఉత్పత్తి విలయములు గలది శక్తి యైనందున శివునకివి లేనందున శి వునకు ప్రాధాన్యము జెప్పబడినది.

"జాయతే, అస్తి వర్ధతే, పరిణమతే, అపక్షీయతే వినశ్యతి" యను షడ్భావ వికారములు శక్తి స్వరూపమైన ప్రపంచమునకు తప్పనట్టివి కావు. కనుక ప్రపంచము అనిత్యమగును. శివుడు శక్తి విశిష్టుడైనందున శివుడు కూడ అనిత్యుడగును అను శంకగలుగును కాని "ఘటో నశ్యతి" యన్న నాశమను క్రియయు ఘటనిష్ఠమైనది గాదు. ఏలనన? నాశమను ద కాలాధీనమై కారణ సామగ్రా ధీనమై యున్నది కనుక ఘటనాశము ఘటమువలన గాదు దీనికి కాలాధీ మై కారణ సామగ్రులు గావల యున్నవి. ఈ కారణ సామగ్రులు

23 కర్మేంద్రియముల సహాయ మపేక్షించు చున్నవి ఆ కర్మేంద్రియములు జ్ఞానేంద్రియముల , జ్ఞానేంద్రియములు అంతరింద్రియమైన మనస్సును, ఆమ

వస్సు జీవాత్మని సహాయమునకై కోరుచున్నవి. ఆ జీవాత్మను దేశ, కాల, కర్మములకు పరతంత్రుడైనందున స్వతంత్రుడుకాడు. నిరంకుశ స్వాతంత్ర్యము గలవాడు ఈశ్వరుడే అయినందున, ఇట్టి స్వాతంత్ర్య ప్రయుక్త నాశక్రియయు ఈశ్వర నిష్ఠమే యైయుండును. కనుక ఈశ్వరునకు అనిత్యత్వము సంభవించదు. ఈశ్వరుడే ప్రకృతి రూపనాశము గావించు చున్నందున తాను నశింపడనియే సిద్ధమగుచున్నది కార్యభూతమైన కుండలాది వస్తువులు రూపాంతరము పొందినను కారణభూతమైన సువర్ణమునకు మాత్రము నాశము గలుగ కుండును. కనుక కారణభూతుడైన పరశివునకు కార భూతమైన శక్తియందు పరివర్తనములు గలిగినను అనిత్యత్వము సంభవించదు

ఈరీతి శక్తి విశిష్ట వస్తువే జగత్కారణమనియు చూపించినందున విశిష్ట వస్తువు కారణమగు కాలమున కారణాంతరము యొక్క సహాయము నపేక్షించక తానే కారణమగునని స్థాపించినందున ఈ వీరశైవ సిద్ధాంతమునందు అద్వైత నిర్వాహమునకు ఎట్టి కొరతయు లేకుండును కనుక వీరశైవులు శక్తివిశిష్ట మునే ఒప్పుదురు. ఇందుకు శ్రీపతి పండితుడు తన | కరభాష్యమునందు

ద్వైతాద్వైతమతే శుద్ధే విశేషాద్వైత సంజ్ఞికే
వీరశైవైక సిద్ధాంతే సర్వశ్రుతి సమన్వయః॥

యని వ్రాసియున్నారు దీనివలన వీరశైవమతము భేదాభేదాత్మక మైనదని సిద్ధమగు చున్నది. చంద్రకాంత శిలయందు నీరును, సూర్యకాంత శిలయందు అగ్నియు, బీజమునందు అంకురము ఎట్లు స్వాభావికముగా నున్నవో, అట్లే జీవునియందు పరశివుడు స్వాభావికుడైయుండును.

ఔష్ణ్యం హుతాశ ఇవ శీతల మానవమిందా
శయ్యాసుమార్దవమి వాశ్మను కర్కశత్వం॥

అను ప్రమాణాను సారముగ అగ్నియందు ఉష్ణము, చంద్రునియందు శీతలము పాన్పునందు మృదుత్వము, పాషాణమునందు కర్కశత్వము, స్వభావ సిద్ధమై యున్నట్లు,సచ్చిదానందరూప పరశివ బ్రహ్మమునందు అనాదియైన విమర్శ శక్తి కూడ స్వభావ సిద్ధమైయుండును.

"మయూరాండ రసన్యాయ" ము వలె (నెమిలిగ్రుడ్డు రసము ఒక ముందుకు ఉత్పన్నమగు నెమిలియొక్క పాద-పత్రాదులు, నానావిధవర్ణములు

అడగి యున్నట్లు) ఆ విమర్శ శక్తియందు సకల చరాచరాత్మకమైన జగత్తు అడగియున్నది. చరాచర విశ్వాత్మకమైన విమర్శ శక్తియు స్వవిభాగ పరామర్శ దశయందు సత్త్వ-రజో - తమోగుణ రూపమై యున్నది - సత్త్వరజస్తమో గుణముల వైషమ్య (తారతమ్య) ము చేత ఆవిమర్శ శక్తియు శుద్ధ చిద్రూపుడైన పరశివునియందు భోక్తృ, భోజ్య, ప్రేరకరూపములు గలదై పరిణమించును.

తదీయా పరమాశక్తిః సచ్చిదానంద లక్షణః
సమస్తలోక నిర్మాణ సమవాయ స్వరూపిణీ॥
తదిచ్ఛయాఽభవత్సాక్షా త్తత్స్వరూపాను కారిణీ॥

పరశివ సంబంధినియైన ఆశక్తి సమస్తలోక నిర్మాణమునందు సమవాయ స్వరూపముచే నుండి, అతని ఇచ్ఛాను సారముగ సాక్షాత్ అతని స్వరూపమే అగును, అను ప్రమాణానుసారముగ శక్తి పరశివునకు అభిన్నమై యుండి విశ్వోత్పాదన కారణ భూతమై యున్నది

చిదాత్మైవ హిదేవోఽంతః స్థితమిచ్ఛావశాద్బహిః
యోగీవ నిరుపాదాన మర్థజాతం ప్రకాశయేత్॥

ఈ లోకమునందు యోగి తన ఇచ్ఛాను సారముగ పదార్థములను ప్రకాశింప జేయునట్లు, పరశివుడు తనయందు అడగియున్న జగత్తును విమర్శ శక్తిచేత ప్రకాశింప జేయును; అను ప్రమాణము చేత చరాచరాత్మకమైన జగత్తు ఆ పర బ్రహ్మమునందు సద్రూపమై యున్నదనియు సిద్ధమై యున్నది. ఇదే విషయము గీతయందు కూడ "నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః॥" యనువాక్యముచేత సమర్థింపబడుచున్నది. దీనిచే చరాచరాత్మకమైన ఈజగత్తు మాయావాదులు చెప్పునట్లు మిథ్యగాక సత్యమనియే సిద్ధాంత మగుచున్నది.

మిథ్యాఽస్తి సదా సమస్త జగతాం మానం యదస్త్యేవచేత్
తత్సత్యం యది సంభవేదభి మతాద్వైతస్యహానిస్తతః
మిథ్యాచేద్యది తన్నసిద్ధ తి జగన్మిథ్యాత్వమేతత్తథా
సత్యం బ్రహ్మ తదన్యదేతదఖిలం మిథ్యేతి వక్తాజడః॥

యని శివాధిక్యరత్నావళి కారులు బ్రహ్మ సత్యం జగన్మిథ్యా యనువారు దోషారోపణము చేయుచున్నారు. అందువలన నిష్కల బ్రహ్మమే అనేకాకారమై పరిణమించినదని తెలియవలెను.

నశివేన వినా శక్తిర్న దేవ్యాచ వినా శివః
నానయోరంతరం కించి చ్చంద్ర చంద్రికయోరివ॥

కనుక శివుని నుండి శక్తిని శక్తినుండి శివుని వేరుజేయ జాలము చంద్రుని నుండి వెన్నెలను విడదీయ లేనట్లు శివశక్తులకు ఐకత్వమే చెప్పవలసి వచ్చును దీనిచే పరమేశ్వరుడు సవిశేషుడనియే అవగత మగుచున్నది.

శివ పురుషత్వము

"పురుషో వైరుద్రస్తన్మహాో నమః" "తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్॥" "పురుషం కృష్ణపింగళం॥" "పురాతనోహం పురుషోహమీశోహిరణ్మయోహం శివరూపమస్మీతి॥" యని యిట్లు శృతులందు శివునియొక్క పురుషత్వము ప్రకటింప బడినది.

ఏకైవశక్తిః పరమేశ్వరస్య చతుర్విధా భూద్వినియోగకాలే
భోగే భవానీ పురుషేషు విష్ణుః క్రోధేచ కాళీ సమరేచదుర్గా॥ రుద్రసూ॥

ప్రకృతిస్త్వం పుమాన్ రుద్రస్త్వయితద్వీర్య మాహితం
త్వన్నాభి పంకజా జ్జాతః పంచవక్త్ర పితామహః॥ శివపు॥
శివకేశవ సంభూతం కలయే శాస్తి భైరవమ్॥

అ అష్టభైరవస్తుతియందు నారాయణుని యొక్క శివపత్నీత్వము నిస్సందేహముగా ప్రకటింపబడినది.

ప్రకృతిస్త్వం సురశ్రేష్ఠ పురుషోహం నసంశయః
త్వన్మయా మన్మయం విశ్వ మవ్యక్త పురుషాత్మకం॥ ఆదిత్యపు॥
పురుషానాం పూర్ణః సాంబమూర్తి స్సనాతనః॥
వాసుదేవః పురాశక్తి రివేదే పంచితం॥ సూతసం॥
వాసుదేవ పురాప్రకృతి రితి॥ కృష్ణగీత।
ప్రకృతిః పరమోవిష్ణుః పురుష పరమశ్శివః॥ కూర్మపు॥

ఇత్యాది పురాణములందు శివునియొక్క పురుషత్వము, విష్ణువు యొక్క స్త్రీత్వము భగవాన్ వ్యాసునిచే నిర్దేశింపబడినది.

శంకరశ్శూల పాణిశ్చ ఖట్వాంగీ విష్ణువల్లభః॥

యని శివునకు విష్ణువల్లభత్వము శివ సహస్ర నామావళియందు చెప్పబడినది.

శ్లో॥ బాణస్త్వం వృషభస్త్వ మర్ధ వపుషా భార్యాఽస్య మార్యా పతేః
ఘోణీత్వం సఖితామృదంగవహతా చేత్యాది రూపం దధౌ
త్వత్పాదే నయనార్పణంచ కృతవాన్ త్వద్దేహ భాగోహరిః
పూజ్యాత్పూజ్యతరస్సఏవహి నచేల్లోకే వా తదన్యోధికః॥

ఓ పరమేశ్వరా! శ్రీమహావిష్ణువు త్రిపుర సంహార సమయమున నీకు బాణ మయ్యెను. వృషభాకారమును ధరించి వాహనమయ్యెను. అర్ధ శరీరమును ధరించి భార్యయయ్యెను. నీ పాద దర్శనమునకై వరాహ రూపము నొందెను. మోహినీ రూపము దాల్చి సఖిత్వ మొందెను. తాండవ సమయమున మద్దెల వాయించుచు మెలంగెను. సహస్ర కమలార్చనము జేయునప్పుడొక్క కమలము తక్కువ కాగా, తన నేత్రమునుదీసి మీపాదముల నర్పించెను. నీయర్ధాంగి యగుట చేతనే పూజ్యులగు బ్రహ్మాదులకంటె బూజ్యతరుడై ప్రకాశించెను. అతని కంటె శివభక్తులలో నధికుడు లేడని వచింపబడినది. కనుక విష్ణువు కూడ శివభక్తుడని శంకరాచార్యకృత శివానందలహరియందు గలదు.

శివసృష్టి.

"ఆ ప్రవా ఇదమగ్ర ఆసీత్" - "బ్రహ్మావా ఇదమగ్రఆసీత్"
"హిరణ్యగర్భ స్సమవర్తతాగ్రే - భూతస్యజాతః పతిరేక ఆసీత్"
"ఓం ఇత్యేకాక్షరం బ్రహ్మ" - "అసావాదిత్యో బ్రహ్మం"
"సదేవ సోమ్యా ఇదమగ్రా త్" - "ఏక మేవాద్వితీయం బ్రహ్మ"

ఈ శృతివచనములచే బ్రహ్మ నామకుడైన శివుని వలననే సృ యయ్యెనని అతడే అద్వితీయుడని తెలియును. మరియు ప్రకృతియొక్క సత్యత్వము సిద్ధించును.

యస్యాజ్ఞయా జగత్ స్రష్టా విరించిః పాలకోహరిః
సంహారకాల రుద్రాఖ్యో నమస్తస్మై పినాకినే॥ బ్రహ్మోత్తర ఖం॥

అపర శివుని వలననే బ్రహ్మ విష్ణు రుద్రులు జన్మించిరి కనుక ఆశివునకే నమస్కారము

మాయాంతు ప్రకృతిం వింద్యాత్ మాయినంతు మహేశ్వరం
తస్యావయవ భూతైస్తు వ్యాప్తం సర్వమిదం జగత్॥

మాయయే ప్రకృతి, మాయామయుడు వుడు - ఈ సమస్త భూతములే ఆశివుని

అవయవములు - అట్టి శివ అవయవములు ఈ జగత్తంతయు నిండి యున్నవి. అనగా ఈజగత్తే శివస్వరూపమని తెలియవలెను.

సర్వైశ్వర్య సంపన్నః సర్వేశ్వరః శంభు రాకాశ మధ్యే ధ్రువం సర్వాధికం.। బ్రహ్మ విష్ణాదులు శివునివలన జన్మించిరి కనుక అట్టి పరశివునినే పూజింప వలయును. అన్యులు త్యాజ్యులని అథర్వ శిఖోపనిషత్తునందు బోధింప బడుచున్నది.

యుతామృతత స్యే శానః సర్వమిదం శివ ఏవ విజానీయః
శుద్ధో నిరంజనో విభురద్వయం శివమేకం శివమద్వైతం చతుం
మన్యంతె స ఆత్మా స విజ్ఞేయః శివోఽద్వైతః॥
ఏకఏవ రుద్రో నద్వితీయాయతస్థే నాసన్నచాసత్
శివ ఏవ కేవలః విశ్వాధికో రుద్రోమహర్షిః॥ ఇతిః॥

శివుడే అద్వైతుడు కనుక ఆతడే బ్రహ్మమని అనేక ప్రమాణములు గలవు.

దుర్జ్ఞేయా శాంభవీ మాయా తయా సమ్మోహ్యతే జగత్
మాయాంతు ప్రకృతిం విద్ధి మాయినంతు మహేశ్వరమ్। ౨౭
తస్యావయవ భూతైస్తు వ్యాప్తం సర్వమిదం జగత్
సత్య జ్ఞానాత్మకోఽనన్తో విభురాత్మా మహేశ్వరః॥ ౨౮ శివగీత॥

ఆ శాంకరిమాయ యెవరిచేనయిన దెలిసికొన సుసాధ్యముకాదు అట్టి మాయచేతనే ఈ జగము మోహింప బడుచున్నది ఆమాయను ప్రకృతిగ నెఱుగుము, మాయావియుడు మహేశ్వరుడని తెలిసికొనుము. మహేశ్వరుడన్ననో సజ్ఞాన స్వరూపుండును, నాశరహితుండును, ప్రభుండును, ఆత్మయు నగును. వాని యవయవ భూతములగు చేతనా చేతనములతో జగత్తు నిండియున్నది.

తతోఽయే పరిదృశ్యన్తే పదార్థా మది భూతయః
మయ్యేవ సకలం జాతం మయిసర్వం ప్రతిష్ఠితమ్॥ ౬-౪౩
మయిసర్వం లయం యాతి తద్బ్రహ్మాఽద్వయమస్మ్యహమ్.

కనబడు పదార్థములన్నియు నా విభూతులే. సర్వము నాయందు పుట్టినది. నాయందే యున్నది. నాయందే లయించును. గాన అద్వితీయ బ్రహ్మమును నేనే యని శ్రీ శంకరుడు రామునకు శివ గీతయందు బోధించెను.

మయిసర్వం యథారామ జగదేతచ్చరాచరమ్
వర్తతే తద్దయామి నద్రష్టుం క్షమతే భవాన్॥ శివగీత. ౭-౧౦

శ్రీరామా! ఈ స్థావర జంగమ రూపమగు జగమంతయు నా కుక్షిలో నున్నది. కనుగొనుటకు నీకు సామర్థ్యము చాలదు యని శ్రీశంకరుడు రామునకు దివ్య చక్షువుల నిచ్చి తన దివ్యస్వరూప సందర్శనము గావించెను.

అహమేవాత్మాఽన్తరాత్మా బ్రహ్మజ్యోతిర్య స్మాన్నమత్తోఽన్యః పరః
అహమేవ పరో విశ్వాధికః మామేవ విదిత్వాఽమృతత్వమేతి తరతిశోకమ్॥

"సోఽహం సర్వాకారః - యతోవా ఇమాని భూతాని జాతాని జాయంతే- యేన జాతాని జీవంతి - యత్ ప్రయంత్యభి సంవిశంతి - తం మామేవం విదిత్వోపాసీత"

"సోఽహం పృథివీ - సోఽహ మాపః - సోఽహం తేజః - సోఽహం వాయుః- సోఽహం కాలః - సోఽహం దిశః - సోఽహమాత్మా- మయిసర్వం ప్రతిష్ఠితం - బ్రహ్మవిదాప్నోతి పరం - బ్రహ్మ శివోమేఽస్తు సదాశివోం- అచక్షుర్విశ్వతశ్చక్షురకర్ణో విశ్వతః కర్ణోఽపాదో విశ్వతః పాదోఽపాణిర్విశ్వతః పాణిరహమశిరా విశ్వతః శిరా విద్యామంత్రైక సంశ్రయో విద్యారూపో- విద్యామయో - విశ్వేశ్వరోఽహమజరోఽహం - మామేవం విదిత్వా సంసృతి పాశాత్ ప్రముచ్యతే॥" భస్మజాబాలోప నిషత్.

తా॥ భగవాన్ మహాదేవుడు భుసుండ మహాఋషితో చెప్పుచున్నాడు ఓ భుసుండా! నేను సమస్త భూతములయొక్క అంతరాత్మను, ఏవం స్వయం ప్రకాశసాక్షిని నాకన్న అన్యమైన వస్తువు వేరేలేదు. నేనే సంసారమునందు సారమును, ఏవం అన్నిటికన్న ఉత్కృష్ట వస్తువును. నాయొక్క స్వరూపము తెలిసినచో విద్వాంసులకు అమృతరూప బ్రహ్మముయొక్క ఆత్మ స్వరూపముతో ఆవిర్భాగము గలుగుచున్నది. మరియు మృత్యురూప సంసారముయొక్క సమస్త దుఃఖములనుండి విముక్తి గలుగును

నేనే సంసారమునందు సర్వరూపములతో ప్రతీతుడనౌదును. నావలననే ఆకాశాది సమగ్ర భూతప్రాణి ఉత్పన్న మవుచున్నవి. నా సత్తా వలననే తమ జీవనముల ధరించుదురు మరియు అంత్యమునందు నాయొక్క స్వరూపమునందె లయమగుదురు. ఈ కారము నీవు నా సర్వవ్యాపక రూపమును తెలిసి స్వాత్మ రూపముతో ధ్యానించుము"

నేనే సర్వాధారమగు పృథివిని, నేనే జీవనప్రదమైన జలమును, నేనే ప్రకాశమయమైన అగ్నిని, నేనే పావనకర్తయైన పవనుడను, నేనే సర్వసంహారకుడైన మృత్యుదేవతను, నేనే దశదిశలను, నేనే ఆత్మను, నాయందే ఈ సర్వదృశ్య సమగ్ర సంసారము కల్పితరూపముచే వర్తమానమై యున్నది. బ్రహ్మస్వరూపమును తెలిసి విద్వాంసుడు బ్రహ్మనే ప్రాప్తించుకొనును. నేనే బ్రహ్మను. సదాశివ ఏవం ఓంకారుడను, వస్తుతః నిర్గుణ నిరాకార స్వరూపుడను నాకు చక్షు, కర్ణ, పాద, హస్త, శిరాదులు లేకున్నను, మాయారూప ఉపాధి వలన అసంఖ్య విచిత్రచక్షు, కర్ణ, పాద, హస్త, శిరాదులు గలవాడనగుదును. బ్రహ్మవిద్యారూపమైన "ఓం నమశ్శివాయ" యను మంత్రమునందే నా నివాసము. ఈ మంత్రరూప మందిరమునందే నా ఉపలబ్ధి యగును. నేనే విశ్వేశ్వరుడను, అజుడను, అమరుడను మరియు మంత్రరూప విద్యామయుడను, నా సాక్షాత్కారముచేతనే అధికారి గణములు నిఖిల సంసార బంధములనుండి ముక్తులగుదురు

అస్తి సచ్చిత్సుఖాకార మలక్షణ పదాస్పదం
నిర్వికల్పం నిరాకారం నిరస్తాశేష విప్లవం। ౩
పచ్ఛేద కథాశూన్యం ప్రపంచాతీత వైభవం
ప్రత్యక్షాది ప్రమాణానా మగోచర పదే స్థితం॥ ౪
స్వప్రకాశ విరాజంత మనామయ మనౌపమం
సర్వజ్ఞం సర్వగం శాంతం సర్వశక్తి నిరంకుశం॥ ౫
తత్ర లీన మభూత్సర్వం చేతనా చేతనం జగత్
స్వాత్మలీనం జగత్కార్యం స్వప్రకాశ్యం తదన్వితం॥ ౬

సృష్టికి పూర్వమునందు సచ్చిదానంద మయమై, తెలియరాని ఉనికిపట్టు గలదై నిర్వికల్ప, నిరాకార, నిరస్త విప్లవము గలదై, ప్రపంచము యొక్క వైభవము నుండి దూరమై, ప్రత్యక్షాది ప్రమాణములకు అగోచరమై, "అతాయం పురుషస్స్వయం జ్యోతిః తమేవ భాన్త మను భాతి సర్వం" యను శృతివచనాను సారము జ్యోతిస్స్వరూపమైనందున స్వప్రకాశమై, జనన మరణాది రోగములు లేనిదై ఉపమాతీతము, సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము, రాగద్వేషాది రహితము, సకల నియామకత్వము, సర్వనిగ్రహానుగ్రహ సామర్థ్యములచే యుక్తమై శివ, రుద్ర, మహాదేవ, భవ ఇత్యాది నామములు గలదై,

స్వజాతీయ విజాతీయ స్వగతభేద రహితమై, నిర్దేశింప నసాధ్యమై శాశ్వతమై యున్న "ఏకమేవా ద్వితీయం బ్రహ్మ" యను శృతిచే సిద్ధమైన పరబ్రహ్మ మొక్కటే సర్వత్ర వ్యాపించి యుండెను.

"సదేవ సౌమ్యేదమగ్ర ఆసీత్" యను శృతివచనాను సారము పూర్వోక్త శక్తి సమేత శివాభిద పరబ్రహ్మము నందు చరాచరాత్మక మైన జగత్తు సృష్టి కన్నను ముందే జ్ఞానకర్మేంద్రియములకు గోచరముగాకుండ అడగి యుండెను.

శ్లో॥ శివాభిదం పరబ్రహ్మ జగన్నిర్మాతు మిచ్ఛయా
స్వరూప మాదదే కించి త్సుఖ స్ఫూర్తి విజృంభితం। ౮
నిరస్త దోష సంబంధం నిరుపాధిక మవ్యయం
దివ్య మప్రాకృతం నిత్యం నీలకంఠం త్రిలోచనం। ౯
చంద్రార్ధ శేఖరం శుద్ధం శుద్ధస్ఫటిక సన్నిభం
శుద్ధముక్తా ఫలాభాస ముపాస్యం గుణమూర్తిభిః। ౧౦

శివుడను పేరుగల ఆపరబ్రహ్మము జగత్తును సృష్టించవలెనను ఇచ్ఛగలదై, ఆనంద బాహుళ్యముచేత ఉబ్బి ఒక ఆకారము గలదాయెను. ఆసగుణస్వరూప మెట్టిదనగా దోషరహితమైనది. ఉపాధి రహితమైనది అవ్యయమైనది. దివ్య స్వరూపముగలది. ప్రకృతి జన్యముగానిది. శాశ్వతమైనది. నీ కంఠము గలది. మూడుకన్నులు గలది. చంద్రఖండమే శిరోభూషముగా గలది. పవిత్రమైనది. నిర్మల స్ఫటిక తుల్యమైనది. శుద్ధముత్యముల కాంతివంటి కాంతిగలది. బ్రహ్మ విష్ణు రుద్రులన త్రిగుణవిశిష్ఠ దేవతలచే ఉపాసింప బడునది మరియు నిర్మల జ్ఞానమయ చక్షురాది ఇంద్రియములు గలది సర్వయోగులచే గోచరింపదగినది ప్రకృతి సంబంధమైన సర్వజ్ఞత్వాద్యనంత కల్యాణ గుణాశ్రయము గలది. ఘటనాఘటనాద్యనంత మహత్త్వాశ్రయ మైనది. ఇట్టి విచిత్ర స్వరూపము చేత స్వశక్తియైన పరాశక్తిచే కూడికొనియున్న ఉమామహేశ్వర స్వరూపమును ధరించెను.

శ్లో॥ సశంభుర్భగవాన్ దేవ స్సర్వజ్ఞ స్సర్వశక్తిమాన్
జగతి సృష్టుః ప్రథమం బ్రహ్మాణం సర్వ దేహినాం। ౧౪
25 ర్తా సర్వలోకానాం విదధే విశ నాయకః
త ప్రమ పుత్రాయ ంకరశ్శక్తి మాన్విభుః। ౧౫

సర్వజ్ఞ స్సకలావిద్యా న్నానుగ్రహాముపాదిశత్
ప్రాప్తవిద్యో మహాదేవాత్ బ్రహ్మా విశ్వ నియామకాత్॥ ౧౭
సమస్తలోకాన్నిర్మాతుం సముద్యమ పరోఽభవత్
కృతోద్యోగోపి నిర్మాణే జగతాం శంకరాజ్ఞయా॥ ౧౮

" ఐక్షత లోకానసృజత యథాపూర్వ మకల్పయత్" యను శృతి వచనాను సారము ఆశివశక్తి స్వరూపుడైన పరమేశ్వరుడు జగత్ సృష్టిజేయవలయునను ఇచ్ఛగలవాడై ౧౪ లోకముల సృష్టికన్న మొదలే బ్రహ్మను సకల ప్రాణులకు స్వామిగా నిర్మించెను.

"విశ్వాధికో రుద్రో మహర్షిర్హిరణ్య గర్భం జనయామాస
పూర్వం సనోఽబుద్ధ్యా శుభయా స్మృత్యా సంయునక్తు"

యను యజుర్వేద వచనముకూడ ఇదే అర్థమును జెప్పుచున్నది సర్వశక్తి సమన్వితుడై, సర్వ వ్యాపియై, సర్వజ్ఞుడైన పరమేశ్వరుడు ఆతని ప్రథమ పుత్రుడయిన బ్రహ్మకు అనుగ్రహ పూర్వముగా వేదాది సకల శాస్త్రములు ఉపదేశించెను.

"యోబ్రహ్మాణం విదధాతిపూర్వం-యోవై వేదాంశ్చ ప్రహిణోతితస్మై"

యను శ్వేతాశ్వతరోపనిషద్వచనము ఇదే అర్థమును జెప్పుచున్నది. జగన్నియామకుడయిన ఆ పరశివునిచేత సకల విద్యలను పొంది బ్రహ్మ సకలలోకములను సృష్టింప ప్రయత్నించెను, గాని మాయాబద్ధుడై యున్నందున జగన్నిర్మాణము జేయ నసమర్థుడాయెను. అందువలన పరశివుని గురించి అనేక విధముల ప్రార్థన చేయదొడగెను.

ఇత్యేవం ప్రార్థిత శ్శంభు ర్బ్రహ్మణా విశ్వయోనినా
ససర్జాత్మ సమప్రఖ్యాన్ సర్వగాన్ సర్వశక్తికాన్। ౨౮
ప్రబోధ పరమానంద పరివాహిత మానసాన్
ప్రమథాన్ విశ్వనిర్మాణ ప్రళయాపాదన క్షమాన్॥ ౨౫

ఇట్లు జగత్కారణ నిర్మాణుడైన బ్రహ్మచేత ప్రార్థితుడై పరమేశ్వరుడు తనకు మారైన తేజస్సు గలవారిని, సర్వవ్యాపకులను, సర్వసమర్థులను, ఉత్కృష్ట జ్ఞానానంద స్వరూపులైన మనస్సు గలవారిని జగన్నిర్మాణ ప్రలయముల జేయు సమర్థులైన ప్రమథుల సృజించెను. ఈ శివసృష్టిని జూచి బ్రహ్మకూడ సృష్టి

ప్రారంభము జేసెను. అది బ్రహ్మసృష్టి యనబడుచున్నది. ఈ సిద్ధాంత సిఖామణిమతానుసారమే కూర్మ పురాణముకూడ ఇట్టిసృష్టి క్రమమునే జెప్పుచున్నది.

ఏకఏవ శివస్సాక్షాత్సత్య జ్ఞానాది లక్షణః
వికార రహితః శుద్ధః స్వ శక్త్యా పంచధాస్థితః॥ ౧౩

వికార రహితుడు, శుద్ధుడు మరియు సచ్చిదానందుడైన పరశివుడొక్కడే సాక్షాత్ తనశక్తివలన ఐదు విధములాయెననియు, సృష్టికార్యము శివుని వలననే ఏనదనియు సూతసంహిత జ్ఞానయోగ ఖండమునందు గలదు.

"ఏనేదం పంచవిధం సర్వం॥" అథర్వశిరోపనిషత్, ఆశివుని వలననే ఈ పంచ భూతాత్మకమైన ప్రపంచ మాయను అని గలదు. మరియు ఆ పరశివునియొక్క పంచముఖములనుండియే పంచభూతము లుత్పన్నమైనవని బ్రహ్మజాబాలోపనిషత్తునందు చెప్పబడినది.

సద్యోజాతాత్పృథివీ, వామదేవా దుదకమితి, అఘోరా ద్వహ్నిరితి, తత్పురుషాద్వాయురితి, ఈశానా దాకాశమితి॥

సద్యోజాత ముఖమునుండి పృథివియు, వామదేవ ముఖము నుండి జలము, అఘోర ముఖమునుండి అగ్నియు, తత్పురుష ముఖమునుండి వాయువు, ఈశాన ముఖమునుండి ఆకాశము, ఇట్లు పంచముఖముల నుండి పంచభూతములు పంచభూతాధిపతులుత్పన్నమయ్యెనని వాతూలాగమము జెప్పుచున్నది.

శివగణోత్పత్తి

ఆదా వ్యోమ్ని స్థితోభాతి సాక్షాద్దేవః సదాశివః
సదాశివాదీశ్వరో భూత్సం భూతః పవనేస్థితః॥
ఈశ్వరాదభూద్రుద్రో వహ్నితత్వే వ న తః
విష్ణుతత్త్వో దితో బ్రహ్మ పృథ్వీత త్వా వ్యవ తః॥
ఏవం పరాంశ క్తి జాతాపి విశ్వరూపాః పంచమూర్తయః॥ వాతూలె॥

ఆకాశమునకు - అనాది పరశివుడు అధిపతి. వాయువునకు - సదాశివుడు అధిపతి. అగ్నికి - రుద్రుడు అధిపతి. జలమునకు - విష్ణువు అధిపతి. పృథ్వికి బ్రహ్మ అధిపతి.

పరశివుని రెండవ స్వరూపుడైన సదాశివుడే పంచముఖుడు, దశభుజ

త్రినేత్రములు గలవాడు. అతనికే సాకారమూర్తి యనియు, సగుణ బ్రహ్మమనియు, సదాశివుడనియు, మూలమూర్తియనియు, మహాదేవుడనియు, వేదవేద్యుడనియు, పంచవింశతి లీలామూర్తియనియు, పంచకృత్యాదీశ్వరుడనియు మాహేశ్వరుడనియు, అనేకపర్యాయనామములు గలవు. ఇందుకు ప్రమాణము.

శ్లో॥ ఘృతకాఠిన్య వన్మూర్తిః సచ్చిదానంద లక్షణః
మూలమూర్తిర్మహాదేవో వేదవేద్యః సదాశివః
ఆదికర్తా జగన్నాథ శ్శూలపాణి రితిశ్రుతిః ॥

ఈ సదాశివునకు సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష, ఈశాన్యము లను ఐదు ముఖములు. వీటిలో మొదటి నాలుగు నల్దిక్కులందును, ఈశాన్య ముఖము ఊర్ధ్వమునందు గలదు.

సద్యోజాతాద్బ్రాహ్మణా స్సాంబభూవుః
వామదేవాత్ క్షత్రియా విశశ్చాఘోరా చ్ఛూద్రా
స్తత్పురుషాత్ శివస్య పంచాత్మకస్య గణా ఈశాన్యతస్యః॥

సద్యోజాత ముఖమునుండి బ్రాహ్మణులు, వామదేవ ముఖమునుండి క్షత్రియులు, అఘోర ముఖమునుండి వైశ్యులును, తత్పురుష ముఖము నుండి శూద్రులును, ఈశాన్య ముఖమునుండి ప్రమథ గణము లుద్భవించిరని సిద్ధాంత శిఖోపనిషత్తు నందు గలదు.

లింగధారణోప నిషత్తునందు కూడ "పంచమో లింగధారకః" యని చెప్పబడి యున్నందున ఈశాన్య ముఖమునుండి అత్యాశ్రమములైన లింగ ధారులు పుట్టిరనియే తెలియు చున్నది.

ఈశాన ముఖసంజాతా వీరశైవా మహాజనః
వీర నందీ తథా భృంగీ, వృషభస్కంద వచః।

ఈశాన్య ముఖోద్భవులైన వీర, నంది, భృంగి, వృషభ, స్కంద యను ఐదు గురే గణాచార్యులు. వీరే ప్రథమ వీరశైవ మతస్థులు. మహాతేజస్సంపన్నులు యని పాశుపత తంత్రమునందు గలదు.

కనుక అట్టి వీర నంది భృంగి వృషభ స్కందయను పంచగణముల వంశ లందుపుట్టిన లింగధారులకు అత్యాశ్రమత్వము గలిగి యున్నందున ఆజన్మాం దీక్ష విధింప బడి యున్నది. అనగా ఈశాన్య ముఖము నండి ...ద్భవించిన

గణముల వంశపరంపరయే లింగాంగులని (వీరశైవులని) స్పష్టమగు చున్నది.

అత్యాశ్రమిత్వాత్ గణవంశజానాం లింగాంగసంగినాం తత్రాజన్మాంత
దీక్షా యథాగంగా శివసంగాత్తథైవ నసూతకంవా నాప్యశుచిత్వమేషాం॥

యను సిద్ధాంత శిఖోపనిషత్ప్రమాణము పైయ మును స్వీకరించు చున్నది.

మజ్ఞానమేవ నందిస్యాత్ భృంగి వైరాగ్య మేవచ
ప్రతాపో వీరభద్రస్యాత్ సద్ధర్మో వృషభస్మృతః। ౧
కీర్తిస్కంద ఇతిప్రోక్తం పంచైతే మత్స్వరూపిణః
నందీ భృంగీ తథావీరో వృషభస్కంద ఏవచ। ౨
మత్స్వరూపా స్సముత్పన్నాః పంచగోత్రాది కారిణః
రేణుకో దారుకశ్శంఖుః కర్ణశ్చ ధేనుకర్ణకః। 3
విశ్వకర్ణశ్చ పంచైతే పంచగోత్ర సముద్భవాః
ఏతేషాం పంచనామాని యుగభేదేన సర్వశః॥ సుప్రభేదాగమే. ౪

శివునియొక్క జ్ఞానమే నందియైనది వైరాగ్యమే భృంగియైనది. ప్రతాపమే వీరభద్రుడాయెను. సద్ధర్మమే వృషభుడు. కీర్తియే స్కందుడాయెను. ఈ ఐదుగురిని ఈశ్వరునియొక్క స్వరూపులనియే తలంప వలెను. నంది, భృంగి, వీర, వృషభ, స్కందయను ఈ ఐదుగురే గోత్రాధి కారులు అనగా వీరి గోత్రములే గణవంశజులైన లింగాంగులకు జెల్లును. వీరి గోత్రోద్భవులే పంచాచార్యులు. అనగా రేణుక, దారుక, శంఖుకర్ణ, ధేనుకర్ణ, విశ్వకర్ణ యను పంచాచార్యులు ఈ పంచ గోత్రీయుల నుండియే పుట్టియున్నారు లేక ఈ పంచగోత్రముల నుద్ధరించుటకే పుట్టినారు యన్నను సరిపోవును. ఈ పంచాచార్యులు వేరువేరు యుగములందు వేరువేరు నామములతో ప్రసిద్ధిజెందిరి. యని సుప్రభేదాగమ మతము.

కృత యుగమునందు ఏకాక్షర, ద్వ్యక్షర, త్ర్యక్షర, చతురక్షర, పంచాక్షరులనియు, త్రేతాయుగమునందు ఏకముఖ, ద్విముఖ, త్రిముఖ, చతుర్ముఖ, పంచముఖులనియు, ద్వాపరమునందు రేణుక, దారుక, ఘంటాకర్ణ, ధేనుకర్ణ, విశ్వకర్ణులనియు, కలియుగమునందు రేవణారాధ్య, మరుళారాధ్య, ఏకో
26 రామారాధ్య, పండితారాధ్య, విశ్వారాధ్యులనియు పంచాచార్యుల నామములు గలవు. శంకరుడు సృష్టినిర్మాణ కాలమునందు పంచాచార్యులను

పంచవక్త్ర గణాధీశ్వరులను ని ర్మించెనని సుప్రభేదాగమమునందు విస్తారముగ వ్రాయబడినది. వీరే వీరశైవ తత్త్వములను జగత్తునందు స్థాపించి లింగధారణ, షట్స్థల, అష్టావరణ, పంచా చా ములను ప్రచారము జేసిరి.

శివుడే పశుపతి.

శివం పశుపతిం వందే పశుపాశ విలక్షణం

యస్య విజ్ఞాన మాత్రేణ పాశముక్తా హిజంతవః॥

ఏమహానుభావుని యనుగ్రహము గలిగినంతనే జంతువులు మెఘత్రాడుచుండివిడి పింప బడినటుల జీవకోటి పాశముల నుండి విడిపింపబడునో అట్టి పశుపాశ విలక్షణుడగు పశుపతిని నమస్కరించెదను.

పశువనగా జీవుడు. ఈ బ్రహ్మాండములందు జీవములను పాశముతో గట్టివేసినవాడు పశుపతి. ఆ పశుపాశ విముక్తికొఱకు తదధిపతియగు శివుని సేవించవలెను. ఆత్మను వేరుగా దలంచి పాశవిముక్తికై ప్రయత్నించి జీవుడు పతియనుగ్రహమున మోక్షము నొందు చున్నాడు. భోక్తకు, భోగ్యమునకు, ప్రేరకునికి యెంతభేదము గలదో అంతటి భేదము పతికిని, పశువునకు, పాశమున కు, గలదు. నువ్వులందు నూనె, పెరుగు నందు నెయి, అరణియందు అగ్ని యెటుల వ్యాపించి యున్నదో అటులనే యీ జగమునందు పతి వ్యాపించి యున్నాడు. కావుననే శ్రుతులయందు ఈశ్వరుని యొక్క అస్తిత్వము తేట తెల్లముగా నిరూపింప బడినది.

ఏకఏవరుద్రో నద్వితీయాయతస్థే - య ఇమాన్ లోకానీశత ఈశనీభిః - దగ్ం సర్వమసృజత - విశ్వతశ్చక్షురుత విశ్వతోముఖోవిశ్వతో హస్త ఉత విశ్వతస్పాత్ - సం బాహుభ్యాం నమతి సం పతత్రై ర్ద్యావా భూమిీ జనయన్ దేవ ఏకః॥

రుద్రుడొక్కడే గలడు. రెండవ వాడు లేడు. ఆ డే ఈసర్వ ప్రపంచమును సృష్టించెను. ఆతడే సర్వమును చూచుచు, నెల్లరికి సహాయము జేయుచు, ఊర్ధ్వాధ సప్త లోకముల సృజించి సర్వజ్ఞుడై యున్నాడు. కావున సర్వేశు డున్నాడనియే చెప్ప వలయును. ఈప్రపంచము కార్యము. దీని సృష్టికర్త ఈ శ్వరుడు. కారణమై ఈజగత్తునుబట్టి కారణమైన పరమేశ్వరుడూహింపబడు ను. జగత్కర్త యగు పశుపతియే బ్రహ్మ మొదలు పిపీలికా పర్యంతము మా

మాయాది పాశములచే కట్టివేసి స్వకార ముల జేయు చున్నాడు.

చతుర్వింశతి తత్వాని మాయాకర్మ గుణా అపి
విషయా ఇతి కథ్యంతే పాశా జీవ నిబంధనాః ॥
బ్రహ్మాది స్తంబ పర్యంతాన్ పశూన్ బధ్వా మహేశ్వరః
పాశైః పశుపతిర్దేవః కార్యం కారయతి స్వయం
మలమాయాదిభిః పాశైః సంబద్ధాంశ్చ పశూన్ పతిః
సఏవ మోచకస్తేషాం భక్త్యా సమ్యగుపాసితః ॥
బ్రహ్మాద్యాః స్థావరాంతాంశ్చ దేవదేవస్య శూలినః
పశవోహి ద్విజశ్రేష్ఠ తసా జ్ఞావశవర్తినః॥ వాయవీయ॥

మాయాకర్మ గుణములు ఇరువదినాలుగు తత్వములు విషయములని వచింప బడును. ఇవియే జీవునిబంధించు పాశములు బ్రహ్మమొదలు స్థావరములవరకు నుండు పశువులను మలమాయాది పాశములచే బంధించి యాయా పనుల జేయించుచు సర్వేశ్వరుడుండును. భక్తితో నుపాసించు పశువులను మెడత్రాడు నుండి యాతడే కరుణాళుడై విడిపించును. బ్రహ్మ మొదలుకొని సావరముల వరకును శివాజ్ఞావశము నందున్నవి. అవి పశువులని చెప్పబడు చున్నవి.

బ్రహ్మాది స్తంబ పర్యంతాః పశవః పరికీర్తితాః
తేషాం పతిత్వా ద్విశ్వేశః శివః పశుపతి స్మృతః॥

బ్రహ్మ మొదలు స్థావరములవరకు నుండునవి పశువులనియు వాటికి నధిపతి యగుటచే విశ్వేశ్వరుడు పశుపతియనియు నుడువబడునని స్కాందమునగలదు. సర్వజీవులను నియమించువాడు పశుపతియని శృతిప్రమాణముకూడ గలదు.

విశ్వస్య జగతః కర్తా పశోరస్య పరశ్శివః
తమేవ పరమం జ్ఞాతా మృత్యుపాశా ద్విముచ తే॥
యథాసమస్తం నదివా నరాతి ర్నసదప్యసత్
కేవలం శివ ఏవైకో యతః ప్రజ్ఞా పురాతనా॥
నైనమూర్ధ్వం నతిర్యచ్చ నమధ్యో పరిచాగ్రహీత్
నతస్య ప్రతిమా చాస్తి తస్యనామ మమథ గః॥
ఏకోదేవ సర్వభూతేషు గూఢ ఏవా పీ సర్వ భూతాంత రాత్మా
సర్వాధ్యక్షః సర్వభూతాధివాసః సాక్షీచతా నిర్గుణః కేవలశ్చ॥

అతశ్చ సంక్షేప మిదం శృణుధ్వం శివః పరస్తాత్ప్రకృతేశ్చ పుంసః
ససర్గ కాలేచ కరోతిసర్వం సంహారకాలే పునరాదదాతి॥

షట్త్రింశత్తత్త్వములతో గూడినవాడు పశువు. పశువునకంటె నతీతుడు పశుపతి జగత్కర్తయగు పరశివుడతడే. పరాత్పరుడగు నాతని దెలిసి కొనుట వలన ప్రాణులు మృత్యుపాశమునుండి విముక్తులగుచున్నారు. శివుడు తమస్సు కంటె నతీతుడు. సదసత్స్వరూపుడు. అతనికి దివారాత్రులు లేవు. అతనికి సదృశు డెచ్చటనులేడు ఆపరమేశ్వరు డొక్కడే సర్వభూతాంతర వాసియై నిర్గుణుడై కేవలుడై చైతన్యసాక్షియై ప్రకాశించుచున్నాడు. అతడే పతియన బడును. ఇంతయేల? సంక్షేపముగా వచింతును. ప్రకృతికంటె భిన్నుడగు నాశివుండు నీసర్వమును సృష్టికాలమున సృష్టించును. సంహారకాలమున సంహరించును అతడే పతియనబడును. ఈ యనేక ప్రమాణములు మరియు,

"పతిం విశ్వస్యాత్మేశ్వరం శాశ్వతం శివమచ్యుతం॥"
"ఈశ్వరః సర్వభూతానాం హృద్దేశేర్జునతిష్ఠతి"

ఇత్యాది వాక్యములు కూడ శివునియొక్క పతిత్వమును స్పష్టపరచుచున్నవి.

బ్రహ్మాద్యాః స్థావరాంతాశ్చ దేవదేవస్య శూలినః॥ ౬౦
పశవః పరికీర్త్యంతే సంసార పరివర్తినః
తేషాం పతిత్వాద్దేవేశి హ్యహం పశుపతిస్మృతః। ౬౧
మలమాయాదిభిః పాశైర్బధ్నాతి సపశూన్ పతిః
స వ మోచకస్తేషాం భక్త్యా సమ్య గుపాసితః॥ ౬౨
చతుర్వింశతి తత్వాని మాయాకర్మ గుణాఅపి
విషయాఇతి కథ్యంతే పాశాజీవ నిబంధనాత్॥ ౬౩
బ్రహ్మాది స్తంభ పర్యంతాన్ పశూన్బధ్వా మహేశ్వరి
పాశైరేతైః పతిశ్చాహం కార్యం కారయతి స్వకం॥ ౬౪
ఇంద్రియాణ్యాపి తస్యైవ మదాజ్ఞావశగాని తు
కారయంతి నరం కార్యం, వ ంచ స్వేచ్ఛయా పశూన్॥ ౬౫
తస్మాత్ పశుపతిం మాంతు జ్ఞాత్వాలింగార్చకః శివే
ఛిత్వాపాశా నవిచ్ఛిత్తాన్ పరం నిర్వాణముచ్యతే। ౬౬
భుక్తిముక్తి ప్రదోదేవి పశుత్వ వినివర్తకః

పూజనీయ సదాచారం యథాశ్రాద్ధం యథావిధిః। ౬౭
యః కుర్యాదాంతికీం దీక్షామాదేహాంతమనాకులః
వీరశైవం ప్రకుర్వీత సవై నైష్ఠిక ఉచ్యతే। పారమేశ్వరాగమే॥

తా॥ బ్రహ్మాదిదేవతలు, యక్షోరగాదులు, మానవులు, పశుపక్ష్యాదులు క్రిమికీటకాదులు మరి స్థావరాదులన్నియు సంసారమునందు పరివర్తన గలవి యైనందున పశువులనబడు చున్నవి. వీటికన్నిటికి దేవదేవుడైన పరమ శివుడే పతియైనందున అతడు పశుపతి యనబడుచున్నాడు. అతడు మలమాయాదులను పాశములచేత పశువులను బంధించును. మరియు భక్తిచేత పూజించు వారిని బంధమునుండి వదలించి ముక్తులజేయును. పంచభూతములు, పంచకర్మేంద్రియ ములు, పంచ జ్ఞానేంద్రియములు, పంచ తన్మాత్రలు, చతురంతః కరణములు ఇవియే చతుర్వింశతి తత్త్వములు. ఇవియే మాయాకర్మ గుణములు, లేక విష యములనబడు చున్నవి. వీటిచేతనే పశువులు బాధింప బడుచున్నవి. కనుక వీటిని పాశములనెదరు. ఈ పాశముల చేతనే అందరు బంధితు లగుదురు మరియు ఈ పాశనివృత్తియే మోక్షమైనందున ఈ అవిద్యవలన గలుగు చున్న పాశములను శివజ్ఞాన శివార్చనముల వలన ఛేదించి నిర్వాణపదమను ముక్తిని బొందవలెను. శివుడు భోగమోక్షముల నిచ్చువాడు కనుక అతనిని యథాశక్తి యథాభక్తి పూజించవలెను. ఇదియే వీరశైవులయొక్క నైకమని శివుడు పార్వతికి బోధించి తనపతిత్వమును వెల్లడి జేసియున్నాడు.

శివస్తుతి

యజుర్వేదమునందు భగవాన్ శివునియొక్క వైదిక ప్రా న.

(౧) నమః శంభవాయ చ మయోభవాయ చ నమః శంకరాయ చ
మయస్కరాయ చ నమః శివాయ చ శివతరాయ చ॥

(౨) నమః శ్వభ్యః శ్వపతిభ్యశ్చవో నమో నమో భవాయ చ రుద్రాయ చ
నమః శర్వాయ చ పశుపతయే చ నమో నీలగ్రీవాయ చ శితికంఠాయ చ।

(3) నమః కపర్దినే చ వ్యుప్తకేశాయ చ నమః సహస్రాక్షాయ చ శతధన్వనేచ
నమోగిరిశయాయ చ శిపివిష్టాయచ నమోమీఢుష్టమాయచేషుమతేచ॥

.7 (౪) త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం
ఉర్వారుకమివ బంధనాన్ మృత్యోర్ముక్షీయ మామృతాత్॥

(౫) వామదేవాయనమో జ్యేష్ఠాయనమః శ్రేష్ఠాయనమో రుద్రాయ
నమః కాలాయనమః కలవికరణాయనమో బలవికరణాయనమః॥

౬ బలాయ నమో బలప్రమథనాయ నమః సర్వ భూత దమనాయ నమో
మనోన్మనాయ నమః ॥

౭) ఈశానః సర విద్యానామీశ్వరః సర్వ భూతానామ్ ॥
బ్రహ్మాధిపతిర్బ్రహ్మణోధిపతిర్బ్రహ్మ శివో మే అస్తు సదాశివోం ॥

౧ సుఖము నుత్పన్నము జేయు వాడును, సుఖమును భావించువాడును, లౌకిక పారమార్థికములగు నుభయ సుఖముల ప్రదానించు వాడును, కళ్యాణ స్వరూపుడును, నిష్కల్మషుడు నగు శివునకు నమస్కారము.

౨ శ్వానములు మొదలుకొని శ్వానపాలకుల దనుక ప్రతిబింబింప జేసిన మూర్తి గలవాడును, దుఃఖ నాశకుడును, పాప విధ్వంసకుడును, అజ్ఞులనైన రక్షించు వాడును, కంఠమునందొకచోట నీలవర్ణము గలవాడును, శుభ్రకంఠుడు నగు శివునకు నమస్కారము: నమస్కారము:

3 కపర్దమను జటను ధరించిన వాడును, అర్ధ ముండిత శిరస్కుడును, ముండియును, వేయి కన్నుల సామియును, నూరు విల్లుల బట్టిన వాడును, కైలాస వాసియును, వామ భాగమున విష్ణుమూర్తిని ధరించిన వాడును, మేఘము వలె నభీష్టముల ననేకముగ గ్రుమ్మరించు వాడును, ధనుర్ధారియై శత్రులతాలవిత్రుడును నగు శివునకు నమస్కారము.

౪ త్రినేత్రుడును, సువాసన గలవాడును, బలవర్ధకుడును నగు శివుని భజించి, తొడిమనుండి పండువలె, మృత్యు బంధము నుండి వీడి మోక్షమును పొందుదము గాక!

౫ దేవతలలో నందరికి వెరపు బుట్టించు వాడును, సర్వ జ్యేష్ఠుడును, సర్వ శ్రేష్ఠుడును, సర్వాధారుడును, వివిధజగత్కారణములను, రాక్షసబలమును నశింపజేయు వాడును నగు శివునకు నమస్కారము

౬ బల శక్తిమంతుడును, బలము చేత వివిధ శక్తి సంహారకుడును, సకల భూత దమనుడును, సర్వజ్ఞమగు ఉత్కృష్టమైన మనస్సు గలవాడును, అగు శివునకు నమస్కారము.

౭ సర్వవిద్యల నియామకుడును, సర్వభూతముల నాయకుడును, బ్రహ్మ విద్యాపాలకుడును, బ్రహ్మకధిపతియునగు శివుడు, నిరంతరము నన్ననుగ్రహించు గాక! నేనా శివుడనుగా మారుదును గాక.

ఇక పురాణేతిహాసములందు గూడ కీర్తింప బడిన
శివస్తుతి ఉదహరింప బడును.

శ్రీకృష్ణ ఇంద్రాది దేవతలు, శంబరాది దైత్యులు, గలిసి మంధరాచలమును కవ్వముగను, వాసుకిని రజ్జువుగను, జేసి క్షీరసముద్ర మథనమును తీవ్రముగా చేయుటచే మత్స్య మకర కచ్ఛప సర్పతిమి గజ గ్రాహాది జంతువులు అత్యంత వ్యాకులములాయెను. అప్పుడు సముద్రము నుండి హాలాహలమనెడి ఉగ్రమైన విషముత్పన్నమయ్యెనంత:-

తదుగ్రవేగం దిశిదిశ్యుపర్యధో విసర్పదుత్సర్పదసహ్యమప్రతి.
భీతాః ప్రజా దుద్రువురంగ సేశ్వరా అరక్ష్యమాణా శ్శరణం సదా శివమ్॥

సమస్త దిశలందును, పైన క్రింద వ్యాపించు చున్న, అత్యుగ్ర వేగము గల అసహ్య అనుపమ హాలాహలవిషము నుండి రక్షించు వారు ఎవరును లేక భయ భీతులై దేవదానవులు తమ నాయకుల వెంబడించు కొని కైలాస వాసుడైన భగవాన్ శ్రీసదాశివుని శరణు పొందిరి. అప్పుడు దేవతలందరి పక్షమున బ్రహ్మ సదాశివుని యిట్లు ప్రార్థించెను

దేవ దేవ మహాదేవ భూతాత్మన్ భూత భావన
త్రాహి నః శరణాపన్నాం స్త్రైలోక్య దహనాద్విషాత్ ॥ ౨౧

త్వమేకః సర్వజగతః ఈశ్వరో బంధ మోక్షయోః
తం త్వామర్చంతి కుశలాః ప్రపన్నార్తి హరం గురుమ్॥ ౨౨

గుణమయ్యా స్వశక్త్యాఽస్య సర్గస్థిత్యాప్యయాన్విభో
ధత్సే యదా స్వదృగ్భూమన్ బ్రహ్మవిష్ణు శివాభిదామ్॥ ౨౩

త్వం బ్రహ్మ పరమం గుహ్యం సదసద్భావ భావనః
నానాశక్తిభిరాభాతస్త్వమాత్మా జగదీశ్వరః ॥ ౨౪

దేవదేవా! మహాదేవా! నీవు స్థావరజంగమాత్మక విశ్వమునకంతరాత్మవు. మేము నీశరణు పొందితిమి. ఈహాలాహల విషబాధ నుండి రక్షింపుము. నీవొక్కడవే ఈజగత్తునకీశ్వరుడవు. శరణాగత రక్షకుడవు. చరాచర జగమునకు గురుడవు.

ఇందు చేతనే బుద్ధిమంతులు నిన్ను విశుద్ధ ప్రేమచే పూజింతురు ఓ స్వయం ప్రకాశ వ్యాపక స్వరూప భగవంతుడా! త్రిగుణాత్మికమగు మాయా శక్తి చేత జగత్సృష్టిసంహారములను నీవుజేయు నప్పుడు బ్రహ్మ, విష్ణువు, శివుడు అను నామములను ధరింతువు. నీవే పరబ్రహ్మము యొక్క గూఢ తత్వము. సత్ అసత్ (మూర్త-అమూర్త) పదార్థముల కారణుడవు. నానా శక్తులచేత గూడి యుండు వాడవు సమస్త జగదాత్మవు: మరియు జగదీశ్వరుడవు నీవె.

త్వం శబ్దయోనిర్జగదాదిరాత్మా ప్రాణేంద్రియ ద్రవ్య గుణ స్వభావః
కాలక్రతుస్సత్యమృతం చ ధర్మః త్వయ్యక్షరం యత్త్రి విధామనంతి। ౧౭॥

శంకరా! నీవె వేదాది సకల శాస్త్ర జన్మస్థానము. జగత్తునకునీవె ఆదికారణము. చరాచర విశ్వమునకాత్మవు. ప్రాణేంద్రియద్రవ్యగుణాది పదార్థములు నీయొక్క స్వరూపములే. నీవె కాలరూపుడవు సత్య ఋత ధర్మ స్వరూపుడవు. మరియు వేదముల సారభూతమైన ఓంకారము నీవే యై యున్నావు.

అగ్నిర్ముఖం తేఽఖిల దేవతాత్మా క్షితిం విదుర్లోక భవాంఘ్రి పంకజం
కాలం గతిం తేఖిల దేవతాత్మన్ దిశశ్చ కర్ణౌ రసనాం జలేశం ॥ ౧౮

నాభిర్నభస్తే శ్వసనం నభస్వాన్ సూర్యశ్చ చక్షూంషి జలం చ రేతః
పరాపరాత్మా శ్రవణం తవాత్మా సోమోమనో ద్యౌర్భగవన్ శిరస్తే।
కుక్షిః సముద్రా గిరయోఽస్థి సంఘాః రోమాణి సర్వౌషధి వీరుధస్తే
ఛందాంసి సాక్షాత్తవసప్తధాతవః త్రయీమయాత్మన్హృదయం సర్వ ధర్మః

భగవంతుడా!సదాశివా! బ్రహ్మవిష్ణురుద్రాదిదేవతలు నీఅంశమాత్రులే. అగ్నియే నీముఖము. నివాస భూతమైన పృథివియే నీచరణ కమలము. అఖిల దేవ సేవిత ప్రసిద్ధ కాలమే నీగతియు. ఈదశదిశలే నీకర్ణములు. వర్ణ దేవతయే నీ జిహ్వ. ఆకాశమే నీనాభి. వాయువేనీశ్వాసము. సూర్యుడే నీకన్ను. జలమే నీరేతస్సు. నీనిర్గుణ నిరాకార ఆత్మయే జీవేశ్వరుల అధిష్ఠానము. చంద్రుడే నీమనస్సు. స్వర్లోకమే నీ శిరస్సు. సప్తసముద్రములే నీఉదరము. పర్వత సమూహమే నీ అస్థిపంజరము. ఓషధులే నీరోమములు. వేదత్రయరూపపరమేశ్వరా! గాయత్ర్యాది ఛందస్సులే నీసప్తధాతువులు. సంపూర్ణ ధర్మమే నీ హృదయము.

తత్పరం । పశ్యామో నపరం తే మహేశ్వర
మృడనా - - లోకస్య వ్యక్తిస్తేఽవ్యక్త కర్మణః ॥

మహేశ్వరా! నిన్ను మించిన దేవుడొక్కడైన లేడు. కేవలము జగత్కాళ్యాణమునకు వస్తుతః అవ్యక్త నిర్గుణ నిరాకారుడవైన యున్నను, వ్యక్తసగుణ సాకారుడవైన గురువువు; అని ఈ ప్రకారము శివస్తుతి జేయగా, శివుడు ప్రత్యక్షమై వారి రక్షణార్థము హాలాహలమును కంఠమందుంచుకొనియెనని మద్భాగవత అష్టమ స్కంధము నందుగూడ శివమహిమ కీర్తింప బడినది

శ్రీమహాభారతానుశాసన పర్వమునందు శ్రీకృష్ణుడు శివారాధన జేయుట.

లీలామాత్రుడైన భగవాన్ శ్రీకృష్ణునకు అష్టభార్యలు గలరు. వారిలో జాంబవతియను భార్యకు పుత్రసంతానము గలుగనందున కృష్ణుని ప్రార్థించుకొనెను. అందుకు కృష్ణుడు పుత్రసంతానము బడయుటకై గరుడ వాహనారూఢుడై హిమాలయ పర్వతమునకు వెళ్లి ఒక ఆశ్రమమునందు దిగెను. అక్కడ అనేకమంది మునులు తపస్సు జేయుచుండిరి.

శ్రీకృష్ణుడుకూడ మహాఋషి ఉపమన్యునివలన శివదీక్షను పొంది తపస్సు చేసెను. దండము మరియు మేఖలము ధరించెను. చేతియందు కుశ ధరించెను. ముండనము చేసికొనెను. మరియు శివలింగ స్థాపనము జేసుకొని దానిని షోడశోపచారములచే పూజించుచు ఘోరమైన తపస్సు చేయుచుండెను. ప్రారంభమునందు శ్రీకృష్ణుడు ఒక మాసము వరకు కేవలము ఫలములే భక్షించెను. రెండవ మాసమునందు కేవలము జలముపై యుండి, మూడవ నాలుగవ ఐదవ మాసమునందు కేవలము వాయుభక్షణముచే తపస్సు జేసెను. పైకి చేయినెత్తి - ఒక కాలుపై నిలుచుండి అయిదు నెలల వరకు "నమఃశివాయ" యను పంచాక్షరీ మంత్రమును ఏకాగ్రచిత్తముతో జపించెను. తుదకు శివుడు సాక్షాత్కరించెను శ్రీకృష్ణుడు నిమీలిత లోచనుడై ఇట్లుశివస్తుతి గావించెను.

నమోస్తుతే శాశ్వత! సర్వయోనే! బ్రహ్మాధిపం త్వామృషయో వదంతి
తపశ్చ సత్త్వంచ రజస్తమశ్చ త్వామేవ సత్యంచ వదంతి సంతః॥ ౧
త్వం వై బ్రహ్మాచ రుద్రశ్చ వరుణోగ్నిర్మనుర్భవః
ధాతా త్వష్టా విధాతాచ త్వం ప్రభుః సర్వతోముఖః॥ ౨
త్వత్తో జాతాని భూతాని స్థావరాణి చరాణిచ
28 త్వయా సృష్టమిదం కృత్స్నం త్రైలోక్యం సచరాచరం॥ 3
యానీంద్రియాణీహ మనశ్చ కృత్స్నం యే వాయవః సప్త తథైవచాగ్నయః

యే దేవసంస్థాస్తవ దేవతాశ్చ తస్మాత్ పరం త్వామృషయో వదంతి॥ ౮
వేదాశ్చయజ్ఞాః సోమశ్చ దక్షిణాపావకోహవిః
యజ్ఞోపగంచ యత్కించిత్ భగవాన్ స్తదసంశయమ్॥ ౯

ఓ శాశ్వతుడా! ఓ సర్వ కారణుడా! ఓ ప్రభో! నీకు నమస్కారము. ఋషి సత్తములు నిన్నే బ్రహ్మాది దేవతల యొక్క స్వామివందురు. నిన్నే పిదాంసులు తప, సత్య, రజ, తమ సత్వ రూపుడ వందురు, అనగా నీవే ఏకమాత్ర సర్వమయ, సర్వాభిన్న, సర్వాత్మవు. నీవు బ్రహ్మవు. రుద్రుడవు. వరుణ, అగ్ని, మను, శంకర, ధాతా, త్వష్టా విధాతా ప భువునీవే. ఏలనన నీవే సర్వగతుడవు. సర్వాధిష్ఠానుడవు. నీవలననే స్థావర జంగమ భూత ప్రాణులు ఉత్పన్నమయినవి. నీవే ఈ చరాచరతి లోకమును రచించితివి. నీవే ఇంద్రియ, మన, వాయు, అగ్ని, దేవతాది సమస్త సంసారము కన్న సరోత్కృష్టుడవు ఇట్లు ఋషులు వచింతురు. నీవే వేద, యజ్ఞ, సోమ, దక్షిణ, పావ , హవ్యాది సమస్త యజ్ఞము యొక్క ఉపకరణము యని ఇట్లు శ్రీకృష్ణుడు అనేక శ్లోకములచే స్తోత్రము జేసెను. అప్పుడు శంకరుడు ప్రసన్నుడై శ్రీ కృష్ణుకనేక వరదాన ములతో సహా సహస్ర పుత్రులనొసంగెను. ఇటులే శ్రీకృష్ణుడు రుక్మిణి కొరకు కూడ శివునారాధించి అష్టపుత్రుల వరదానము శివుని వలన బడసెనని మహా శివపురాణ జ్ఞాన సంహిత యందుకూడ ఇట్టి కథా వర్ణన గలదు. అతడు పూజిం చిన బిల్వేశ్వరలింగము సుధామ పురివద్ద బర్డాపర్వతముపై యిప్పటికి గలదు.

నాస్తి శర్వసమోదేవో నాస్తి శర్వ సమాగతిః
నాస్తిశర్వసమోదానే నాస్తిశర్వ సమోరణే॥

మహా భారతమునందు మునివరుడైన వ్యాస భగవానుడు శివుని సమానము ఏ దేవుడు లేడు అతడే సంసార జీవులకు సద్గతి నివ్వగలడు. కల్యాణము మరియు సుఖము నిచ్చుటయందు శివునికన్న మించిన దయాళుడు లేడు. మరియు యుద్ధము ందు శివసమాన పరాక్రమముగల పురుషుడు లేడు. యని చెప్పి శివాధిక్య మును చాటించెను.

ప ్రపురాణాంతర శివగీత యందు భగవాన్ శంకరుని గురించి

శ్రీరాములవారి భక్తి

శ్రీ రామచంద్రుండు తన ప్రేయసియైన సీతను లంకాధి పతియగు రావణుడు

హరించుకొనిపోవ తనప్రియురాలి విరహ దుఃఖము చేత దివారాత్రులు ఆహార విహారంబులుమాని అతిదుఃఖిత స్వాంతుడై తమ్మునితోడ ప్రాణములు విడువ సమకట్టెను. అట్టిసమయమునందు అగస్త్యమునీంద్రుడు రాముని సన్నిధికేతెంచి ఈ సంసారముకొరకై మానవులు వగవరాదని బోధించెను. ఈపాంచభౌతిక దేహమే మారుచుండును గాని సచ్చిదానంద స్వరూపమగు నాత్మకు చావు పుట్టుకలులేవు మరియు దుఃఖము గలుగదు. కనుక ఆత్మ స్వరూపుండైన పరమాత్ముని గురించి తపస్సుజేసిన తదనుగ్రహమువలన పాశుపతాస్త్రమును పొంది దుష్టరావణుని సంహరింప గలుగుదువని బోధించెను.

శ్రీ అగస్త్య మునిచంద్రుని వాక్సుధారస పానముచే తృప్తుడై రామగిరి యందు గోదావ తీరమున శివలింగమును స్థాపించుకొని యథావిధి దీక్షను గొని భూతిభూషిత సరాంగుడై రుద్రాక్షాభరణాలంకృతుడై వనపుష్పములచే శివుని పూజించుచు శివనామ సహస్రమును జపించ నారంభించెను. ఒక మాసము ఫలహారము చేతను, ఒకమాసము పర్ణాశనముచేతను, ఒకమాసము జలాహారము చేతను, మరియొక మాసము పవనాశనము చేతను, శాంతో దాంతుడై మహేశ్వరుని షోడశోప చారములచే పూజించెను. అంతట రాముడు యొకనాడు ప్రళయకాల మహార్ణవ ధ్వని బోలియు సముద్ర మథన కాలమున వెడలినతీవ్రారారావము మాడ్కియు, త్రిపుర సంహార కాలమున రుద్రబాణాగ్ని స్వనమువలె భయంకరమగు శబ్దము వినబడ సంభ్రాంతుడై ఆ మహాతేజస్సుచే కన్నులు గానరానివాడై ఒక్క క్షణకాలము మిక్కిలిమోహమునొందెను. తర్వాతను మోకాళ్లనూదుచు మేదినీ శరణుడై భయార్తుడై కనులు మూసుకొని శంకరుడే రక్షకుడని యెంచి పెద్ద యెలుంగున శివ సహస్రనామంబుల జపించెను. అంత కోటిసూర్య ప్రకాశ వంతుడయిన సచ్చిదానంద స్వరూపుడును పురుషశ్రేష్ఠుడును నగు మహాదేవుని దర్శించెను.

ప్రణమంతం తతోరామ ముత్థాప్య వృషభధ్వజః
అనినామ రథం దివ్యం ప్రహృష్టే నాంతరాత్మనా॥

బద్ధాంజలియై నమస్కరించు చున్న శ్రీరాముని శివుడు పైకిలేవనెత్తి రథము పై జేర్చుకొనియెను. మరియు అతని పసునకు మెచ్చి ఇష్టార్థపూర్తికై పాశుపతాస్త్రము నిచ్చెను.

అథ దివ్యం ధను స్తస్మైదదా తూణీరమక్షయమ్.
మహాపాశుపతం నామ దివ్య మస్త్రం దదౌతతః॥

అనంతరము శ్రీరాములు శివునియొక్క విశ్వరూపమును జూడ గోరినందున శివుడు అనుగ్రహ పూరితుడై స్థావర జంగమ రూపమగు జగమంతయు తన కుక్షిలో గలిగిన దివ్యరూపమును జూపెను.

విద్యుత్కోటి ప్రతీకాశ మతిభీమం భయావహమ్
తద్దృష్ట్వైవ భయాద్రామో జానుభ్యామవనింగతః॥

అట్టి కోటిమెఱపు లొకసారి మెఱసినటుల తళుక్కుమని భయంకరమై పాతాళ గుహనుబోలిన తననోరు తెఱచిచూపించ రాముడు నిలువలేక భయాక్రాంతుడై మోకాలిపై వ్రాలి దండ ప్రణామంబు లాచరించుచు పలుభంగుల స్తోత్రము జేయ నారంభించెను.

దేవ! ప్రపన్నార్తిహర! ప్రసీద ప్రసీద విశ్వేశ్వర! విశ్వవంద్య!
ప్రసీద గంగాధర! చంద్రమౌళే! మాంత్రాహి సంసార భయాదనాథమ్॥
త్వత్తోహిజాతం జగదేతదీశ! త్వయ్యేవ భూతాని వసంతి నిత్యమ్
త్వయ్యేవశంభో విలయంప్రయాంతిభూమౌయథా వృక్షలతాదయోఽపి॥
బ్రహ్మేంద్రరుద్రాశ్చ మరుద్గణాశ్చ గంధర్వయక్షాసురసిద్ధసంఘాః
గంగాదినద్యో వరుణాలయాశ్చ వసంతి శూలిం స్తవవక్త్ర మధ్యే॥
నమస్సచ్చిదంబోధి హంసాయ తుభ్యం
నమః కాలకంఠాయ కాలాత్మకాయ,
నమస్తే సమస్తాఘ సంహారకర్త్రే
నమస్తే మృషాచిత్త వృత్తైక భోక్త్రే॥

టుల స్తోత్రము జేసి బద్ధాంజలియై యుండ శివుడు తన నిజరూపమును దాల్చి రామునకు ఉపాసనావిధులు మోక్షయోగము, భక్తియోగము పూజా విధానము మరియు జపలక్షణము మొదలైనవన్నియు బోధించి అంతర్ధానుడాయెను.

-గ పురాణమందు వర్ణింప బడిన పరమ శైవుడైన విష్ణుమూర్తి.

ఒకానొ సమయమున దానవులతి క్రూరులై చరించుచుండ దేవతలు పీడితులై విష్ణుమూర్తిని ను బొందిరి. విష్ణుభగవానుడు వారి కరుణా ందము విని అభయప్రదుడై మ దేవునారాధించి దానవ సంహార కార్యమునకు దగిన

శస్త్రములఁ బొంద గోరి, తన సుఖ శయన స్థానమగు క్షీరసాగరము నొదిలి కైలాస పర్వత సమీపమున హరీశ్వర నామక జ్యోతిర్లింగమును స్థాపించి, మహాదేవుని పూజ మానస సరోవర కమలములతో విధిపూర్వకముగా జేయ దొడగెను. శివనామసహస్రముపఠించుచు, నామమునకొక కమలము చొప్పున ప్రతినిత్యము సహస్ర కమలములతో పూజించు చుండెను. ఇట్లు జరుగు చుండ ఒకదినమందు మహాదేవుడు పరీక్షింప దలచి కమల మొకటి తక్కువ జేసెను. విష్ణుమూర్తి పూజాసమయమున కమలము తక్కువగుటకు చాలచింతించి దివ్య దృష్టిచే యంతటగలయ జూచెను; కాని కమలమెచ్చటను గానరాలేదు. అప్పుడు వ్రతభంగమగునని తననేత్రరూప కమలమును శివచరణములందు సమర్పించెను

పుష్పదంతాచార్యులు మహిమ్నస్తోత్రమందీ విషయము నతి సుందరముగా ఇట్లు వర్ణించెను.

హరిస్తే సాహస్రం కమలబలి మాధాయ పదయో
ర్యదైకోనె తస్మిన్ నిజముదహరన్ నేత్ర కమలం
గతోభక్త్యుద్రేకః పరిణతిమసౌ చక్రవపుషా
త్రయాణాం రక్షాయై త్రిపురహర జాగర్తి జగతాం ॥

ఇట్టి భక్తి వలన శ్రీసదాశివుడు ప్రత్యక్షమై, వాంఛితార్థముల వేడుకొనుమనగా విష్ణుమూర్తి యిట్లు స్తుతించెను.

ఏకాక్షరాయ రుద్రాయ అకారాయాత్మ రూపిణే
అకారాయాది దేవాయ విద్యా దేహాయ వై నమః ॥ ౧
తృతీయాయ మకారాయ శివాయ పరమాత్మనే
సూర్యాగ్ని సోమవర్ణాయ యజమానాయవై నమః ॥ ౨
అగ్నయే రుద్రరూపాయ రుద్రాణాం పతయే నమః
శివాయ శివమంత్రాయ సద్యోజాతాయ వేధసే ॥ 3
వామాయ వామదేవాయ వరదాయామృతాయ తే
అఘోరాయాతి ఘోరాయ సద్యోజాతాయ రంహసే ౪
మోక్షాయ మోక్షరూపాయ మోక్షకర్త్రే నమో నమః
29 ఆత్మనే ఋషయే తుభ్యం స్వామినే విష్ణవే నమః ॥ లింగపు। అ. ౮

హే భగవన్! దైత్య బాధలను దేవతలోర్వలేక నన్ను శరణాగతులైరి. కావున

దానవ సంహారము కొరకు నీయనుగ్రహమును కోరుచున్నా ననగా శివు డాతని కరుణా జనక వచనములచే ప్రసన్నుడై తన తేజోమయమైన సుదర్శన చక్రము ననుగ్రహించగా విష్ణుమూర్తి శత్రుసంహారమతి సులభముగా గావించి చక్రధరు డని ప్రసిద్ధికెక్కెను.

వ్యాసుని శివస్తోత ము.

ఆదియందు వ్యాసమహర్షి విష్ణుభక్తుడై యుండి విష్ణువే సర్వ దేవోత్తముడని చాటుచు కాశీక్షేత్రమునకు బోయి, విశ్వనాథ దేవాలయమందుకూడ "నదేవః కేశవాత్పరః" యని విష్ణువు యొక్క ఆధిక్యమును ప్రశంసించగా తక్షణామే నందికేశ్వరునిచే హస్తములు స్తంభింప జేయబడి అసాధారణ దుఃఖము ననుభవించెను. అప్పుడు శ్రీమహావిష్ణువు వ్యాసునకీరీతి బోధించెను.

ఏక ఏవహి విశ్వేశో ద్వితీయో నాస్తి కశ్చన ॥ ౪౯
తత్ప్రసాదాదహం చక్రీ లక్ష్మీశస్తత్ప్రభావతః
త్రైలోక్య రక్షా సామర్థ్యం దత్తం తేనైవ శంభునా ॥ ౫౦
తద్భక్త్యా పరమైశ్వర్యం మయాలబ్ధం వరాత్తతః
ఇదానీంస్తుహితం శంభుం యది మే శుభమిచ్ఛసి ॥ కాశీఖండే. ౫౧.

ఓ వ్యాసా! సమస్త దేవతలలో విశ్వనాథుడే ముఖ్యుడు. అతని కన్న ముఖ్యులెవరును లేరు. విశ్వనాథుని ప్రసాదము చేతనే నేను చక్రపాణిని, లక్ష్మీపతిని, త్రిలోక రక్షకుడనైతిని, మరియు విశ్వనాథుని యందసాధారణ భక్తినుంచియే పరమైశ్వర్యమును పొందితిని. నీవు నాశుభమును కోరువాడవేని విశ్వనాథునే పూజించుమని యాజ్ఞాపించగా వ్యాసుడు గర్వము వీడి—

ఏకో రుద్రో నద్వితీయో యతస్త
ద్బ్రహ్మైవైకం నేహ నానాస్తి కించిత్
యద్యప్యన్యః కోఽపివా కుత్రచిద్వా
వ్యాచష్టాం తదస్య శక్తిర్మదగ్రే ॥ ౫౩
యః క్షీరాబ్ధే ర్మందరాఘాత జాతో
జ్వాలామాలీ కాలకూటోఽతి భీమః
తం సోఢుం వా కోఽపరోఽభూన్మహేశా
ద్యజ్జ్వాలాభిః కృష్ణతామాప విష్ణుః ॥ ౫

యద్బాణోఽభూచ్ఛ పతిర స్య యంతా
లోకేశో యత్స్యందనం భూః సమస్తా
వాహా వేదా యస్యవై దృష్టి పాతా
దగ్ధా గ్రామాస్తై పురాస్తత్సమః కః॥ ౫౮

యః కందర్పో వీక్ష్యమాణః సమానం
దేవైరన్యైర స్మి జాతః స్వయం హి
పాపైర్బాణైః సర్వ విశ్వై క జేతా
కోవా స్తుత ః కామ జేతుస్తతోఽన్యః॥ ౫౯

యం వై వేద ి వేద నో నైవ విష్ణు
ర్నోవా వేధా నో మనో నైవ వాణీ
తం దేవే ం మాదృశః కోఽల్ప మేధా
యాథాత్మ్యద్వై వేత్త్యహో విశ్వనాథం॥ ౬౦

యస్మిన్ సర్వం యస్తు సర్వత్ర సర్వో
యోవై కర్తా యోఽవితా యోపహర్తా
నో య. దిర ః సమస్తాధి రేకో
నో యస్యాంతో యోఽంత కృత్తం నతోఽ స్మి॥ ౬౧

యస్మై కాఖ్యా వాజిమేధేన తుల్యా
యస్యానతా చైక యాఽల్పేంద్ర లక్ష్మీః
యస్య స్తుతా లభ్యతే త లోకో
తస్యార్చాతో మోక్షలక్ష్మీరదూరా॥ ౬౨

నాన్యం దేవం వేద్మ్యహం శ్రీమహేశా
నాన్యం దేవంస్తౌమి శంభోరృతేఽహం
నాన్యం దేవం వా నమామి త్రినేత్రాత్
సత్యం సత్యం సత్యమేతన్మృషా న॥ ౬౩ కాశీఖండము అ. ౯౫

ఇ వా సుడనితర సాధారణ భక్తిచే విశ్వనాథు భజించి, బాహు బంధము ముక్తుడై, శివనింద వలన ప్రాప్తమైన దోష పరిహారము కొరకు గంగా తీరమున శోభించుచున్న ఘంటాకర్ణ వాచార్యుని పుణ్యాశ్రమము నందు ామమున వ్యా ్వరలింగమును స్థా ంచి ధన్యుడయ్యెను.

పారాశర్యస్తదారభ్య శంభు భక్తి పరోఽభవత్
లింగం వ్యాసేశ్వరం స్థాప్య ఘంటాకర్ణ హ్రదాగ్రతః ॥ ౬౦
విభూతి భూషణో నిత్యం నిత్యం రుద్రాక్ష భూషణః
రుద్రసూక్త పరో నిత్యం నిత్యం లింగార్చకోఽభవత్ ॥ ౬౧

ఈ వాక్యముల సత్యత్వము కాశియందిప్పటికి జూడ నగును. ఏమన? ఘంటాకర్ణ శివాచార్యుల శిలావిగ్రహము, వ్యాసేశ్వరలింగమిప్పటి కచ్చట నున్నవి. ఈ ప్రకారము ఋషులనేకులు వీరశైవ దీక్షనుపొంది తమతమ పేరిట కాశియందు లింగముల స్థాపించి పూజించినట్లు తెలియుచున్నది. అగస్త్యేశ్వర, గౌతమే శ్వర, కశ్యపేశ్వర, కపిలేశ్వర, మార్కండేశ్వర, వశిష్ఠేశ్వర, విశ్వామిత్రేశ్వర, యను ఋషిస్థాపిత శివలింగములనేకములు కాశియందు శివసర్వాధిక్యతను వే నోళ్ల చాటుచున్నవి.

స్రష్టా త్వం సర్వ జగతాం రక్షితా సర్వ దేహినాం
హర్తా చ సర్వ భూతానాం త్వాం వినైవాఽస్తి కోఽపరః ॥
అమరా దానవా దైత్యాః సిద్ధవిద్యాధరా నరాః
ప్రాణినః పక్షిణః శైలాః శిఖినోపి త్వమేవ హి ॥

నీవె చరాచరాత్మక జగత్తును సృష్టించువాడవు. సమస్తదేహధారులను రక్షించు వాడవు. మరియు సర్వ భూతములను సంహరించు వాడవు. నిన్ను మించిన వాడెవ్వడును లేడు. అమరులు, దానవులు, దైత్యులు, సిద్ధులు, విద్యాధరులు, నరులు, పక్షులు, పర్వతములు, మొదలైనవన్నియు నీవే యై యున్నావని శ్రీవిష్ణుమూర్తియు తన శ్రీముఖము నుండి భగవాన్ శంకరుని విభూతి వర్ణన గావించెను.

కావున దేవ దానవ మానవులకెల్లరకు పరశివుడే పూజార్హుడనియు, మోక్షప్రదాత యనియు, వేదాగమ పురాణేతిహాసములు ఘంటా ఘోషగా నిరూపించు చున్నవి.

ఓం శాంతిః శాంతిః శాంతిః
ఇతి శ్రీవీరశైవ సిద్ధాంత శిరోమణి యందు శివతత్వమను
మూడవ ప్రకరణము సమాప్తము.

ఓమ్

శ్రీశివాయ నమః

శ్రీ వీరశైవ సిద్ధాంత శిరోమణి

లింగతత్త్వము.

నాల్గవ ప్రకరణము.

జ్వాలమాలా వృతాంగాయ జ్వలన స్తంబ రూపిణే
నమశ్శివాయ శాంతాయ బ్రహ్మణే లింగ రూపిణే ॥
యదేకమవ్యక్తమనంతమీడ్యం విభుం స్వయం నిష్కలమద్వితీయం
గురుస్వరూపేణ సుఖప్రదం తన్నిరంజనం లింగమహం నమామి ॥

ఏది యొకటియైనను నేత్రములకగోచరమై సీమలేనిదై యున్నదో, ఏది స్తోత్ర యోగ్యమైనదో, ఏది సర్వదిశలందు నిండి కలాతీతమైనదియో, ఏది గురుస్వరూపముచేత సుఖము నిచ్చునదియో, అట్టినిరంజన లింగమునకు నమస్కరించెదను.

లింగ శబ్దార్థము

లీయతే యత్ర భూతాని నిర్గచ్ఛంతి యతః పునః
తేన లింగం పరం వ్యోమ నిష్కలః పరమః శివః ॥ సూత సం॥

ఉత్పత్తిస్థితిలయముల కారణ భూతమైన లింగమే పర బ్రహ్మమనియు, మరియు శివుడే లింగ స్వరూపుడనియు జెప్ప బడినది.

సర్వస్య చరాచరాత్మకస్య ప్రపంచస్య యల్లింగం ప్రభవలీనస్థానం ॥
లీయతేస్మిన్నంతకాలే జగత్సర్వం సృష్టికాలే బహిర్గచ్ఛతీతిలింగమ్ ।

"జన్మాద్యస్యయతః" అను సూత్రమునకు శ్రీపండితాచార్యుడు న భాష్యము నందు చరాచరాత్మక ప్రపంచము యొక్క ఉత్పత్తి తి లయములకు లింగమే స్థానభూతమని వ్రాసి యున్నాడు.

లీనం ప్రపంచ రూపాహి సర్వమేతచ్చరాచరం
సర్వాదాగమ్యతే భూయస్తస్మాల్లింగముదీరితం
లింగం శైవమిదం సాక్షాచ్ఛివశక్త్యుభయాత్మకం
ధ్యాతవ్యమర్చనీయం చ భుక్తిముక్తి ఫలేచ్ఛునా ॥

సకల ప్రపంచము లింగమునందు లీనమై, లింగము నందే పునఃపునః జన్మించు

చుచును మరియు శివలింగమేపూజాధ్యానములకు యోగ్యమైనది. భుక్తిముక్తి ఫలముల గోరువారు లింగమునే యర్చింప వలయునని స్పష్టపరచ బడినది.

లీనా ం గమకం చిహ్నం లింగమి ్ భిదీయతే
భం వృద్ధిం గచ్ఛతీత్యర్థాద్భగః ప్రకృతిరుచ్యతే
ముఖ్యో భగస్తు ప్రకృతిర్భగవాన్ శివ ఉచ తే॥

లీన - అవ్యక్తావ లోనున్న వస్తువును, గమక - గమనింప జేయు, చిహ్నం - చిహ్నమే, లింగ - లింగమని చెప్ప బడుచున్నది.

భం - వృద్ధిని, గ-ప్రాప్తము జేయునది భగము ఆభగమే ప్రకృతి: కనుక భగవంతుడనగా ప్రకృతికధిష్ఠాతయగు శివుడే యని జెప్ప బడెను.

లయం గచ్ఛతి యత్రైవ జగదేతచ్చరాచ్చరం
పునఃపునః సముత్పత్తిం తల్లింగం బ్రహ్మ శాశ్వితం ॥
తస్మాల్లింగమితిఖ్యాతం సత్తానంద చిదాత్మకం
బృహత్త్వా ద్బృంహ్మణత్వాచ్చ బ్రహ్మ శబ్దాభిదేయకం ॥

ఏ పరబ్రహ్మమందీచరాచర ప్రపంచము లయించునో, మరల జన్మించునో, ఆ బ్రహ్మమే లింగ స్వరూపము. సచ్చిదానందాత్మికమైన ఆమహాలింగము మహత్తరమై యున్నందున, జగత్సృష్టి కున్ముఖమై యున్నందున బ్రహ్మమను పేరు గలదైనది. ఇందుచే మహాలింగమే పరబ్రహ్మమని సిద్ధించు చున్నది.

జ్యోతిర్మయం పరం లింగం శృతిరాహ శివాత్మకం ॥

అనువేదాగమ వచనముల ప్రకారము లింగమునకు పరశివ పరమాత్మ పరమే పరంజ్యోతి ఈశ్వర సదాశివ రుద్ర ఇత్యాది అనేక నామములు గలవు.

బ్రహ్మ ప్రజననం కూటం పవిత్రమమృతం సవః
ప్రస్తరో జనిమ ప్రాణో దేవో లింగం తదైవ చ
పర్యాయ వాచకా యేతే లింగస్యపరమా ్మనః॥

పరమాత్మ యనబడు లింగమునకు బ్రహ్మము ప్రజననము కూటము పవిత్రము అమృతము వనము ప్రస్తరము జన్మము ప్రాణము దేవత లింగము అను పర్యాయ నామములు గలవు.

వశ ్ శ చిహ్నస్య మేలనం లింగముచ్యతే॥ ౧౦౮

వుడనగా బ్రహ్మము: ్తి యనగా మాయ: వీనియొక్క చిహ్నముల మేళనమే

శివలింగమని శివపురాణాంతర్గత విశ్వేశ్వర సంహిత యందు గలదు.

నాదో లింగమితి ్ యం బిందు పీఠముదాహృతమ్
నాదబిందు సమాయుక్తం లింగాకార మిహోచ్యతే॥ ౮3
లీయతే గమ్యతే యత్ర యేన సర్వం చరా చరమ్
తదేతల్లింగమిత్యుక్తం లింగ తత్త్వ విశారదైః॥ ౮౪
ఆకాశం లింగమితాహుః పృథివీ తస్యాది పీఠికా
ఆలయం సర్వ భూతానాం లయానాం లింగ ముచ్యతే॥ ౮౫

నాదమే లింగమనియు, బిందువే పీఠమనియు, ఈ రెండిటి యొక్క కూటమియే లింగాకారమని చెప్పబడినది. లింగమందే ప్రపంచమంతయు నిర్గమించి లయించు చున్నది. శివుడు జగద్రూపుడైనందున ఆతని స్వరూపము నిరూపించ వలె నన్న లింగమనియే చెప్ప వలయును. ఆకాశము లింగరూపమగును. పృథ్వీపీఠమగును ఆకాశము పృథివి పీఠితో గూడిన జగత్తే సర్వభూతముల యొక్క ఉత్పత్తి తి లయములకు స్థాన మైనందున జగత్తే లింగరూపమని జెప్పినను దోషము లేదు ఇందు చేతనే లింగ తత్త్వము దెలిసిన మహాత్ములు "సర్వమిదం లింగ మయం జగత్" యని కూడ జెప్పి యున్నారు.

శివలింగస్వరూపలక్షణము

మహాలింగమిదం దేవి మనోతీతమగోచరం
నిర్నామ నిర్గుణం నిత్యం నిరామయ నిరంజనం॥
నిర్మలం నిష్కళం జ్ఞేయం నిర్భేద్యం నిరుపాధికం
అద్వైతానందమక్షీణ మసాదృశ్యమిదం శృణు
అలక్ష్యమద్వయంశూన్యమమూర్తం పదమవ య ం
అకులానామయం శుద్ధమనాద్యం శివముచ్యతే॥
ఊర్ధ్వశూన్యమధశ్శూన్యం మధ్య శూన్య స్వరూపకం
ఆది మధ్యాంత శూన్యం చ నిష్కళం దేహవర్జితం॥

ఓ పార్వతీ! అగ ్ మైన మహాలింగము నిర్గుణమై, నాదరహితమై, నిరంజనమై, నిర్మలమై, అనుపమానమై, దేహరహితమై, ఆదిమధ్యాంతశూన్యమై ప్రకాశించు చున్నదని శి లి గ స్వరూప లక్షణము జె ్ బడెను. వాతూలాగమమందు గూడ లింగము శూన్య మనియే వ్రాయ బడినది.

లింగమాకారము గల వస్తువుల వలె గోచరము గాదు. ఎట్లనగ? "అణో రణీయాన్మహతో మహీయాన్" (ఆలింగము) పరమాణువుకన్న చిన్నదనియు, గొప్పదానికన్న గొప్ప దనియు, చెప్పబడినది. "యతోవాచో నివర్తంతే అప్రాప్య మనసాసహ" వాణి ఏ ప్రకారమామహా లింగమును పొంద లేక వెనుతిరుగు చున్నదో, ఆప్రకారమే మనస్సు కూడ వెను దిరుగును (అనగా లింగము మనోవాక్కుల కగోచర మైనదని అ ము "అత్యతిష్ఠ ద్దశాంగులం" ఆలింగము సృష్టికన్న పదిరెట్లు అధికమైనదని వేదాగమములు చాటు చున్నవి. "సూక్ష్మాత్సూక్ష్మతరం" లింగము సూక్ష్మముకన్న అత్యంతసూక్ష్మమైనది కనుక "చకిత మభిధత్తే శ్రుతిరపి" శృతులకు గూడ తెలియబడ జాలనిది.

"జ్యోతి ర్మయం పరం లింగం స్థాణువజ్జ్వలతి లింగ మదృశ్యం"

ఈ యాజ్ఞవల్క్య వచన ప్రకారము శివయోగుల హృదయమందు జ్యోతిస్స్వరూపము గలిగి పరశివలింగము ప్రకాశించు చుండును. ఆలింగము చక్షురాదీంద్రియముల కగోచర మైనది.

లింగ గర్భే జగత్సర్వం త్రై లోక్యం స చరాచరం
లింగబాహ్యాత్పరం నాస్తి తస్మాల్లింగం ప్రపూజయేత్॥ వీరాగమే॥

జగత్తంతయు లింగమందే గలదు. ఆ లింగబాహ్యమున యేమియులేదు. అట్టి విశ్వమయ లింగమును పూజించవలెనని చెప్పియున్నందున లింగమునకు విశ్వాత్మకత్వము బోధింపబడినది.

అతః సచ్చిదానంద లక్షణః పరమేశ్వరః
స్వయమేవ సదాలింగం నలింగం తస్య విద్యతే॥ సూతసం॥

సత్యజ్ఞానానంద స్వరూపుడయిన పరమేశ్వరుడు తానే లింగమాయె ననియు, లి గ స్వరూపుడయిన శివునకు వేరే లింగము లేదనియు, చెప్పబడినది. క ళ్ళ శివుడే లింగస్వరూపుడని తెలియవలెను.

అతః శివస్సర్వ జగద్విభావకః స్వయంప్రకాశః స్వయమేవ కేవలః
మయోదితో లింగమితి ద్విజర్షభా స్తదేవపూజ్యం శృతిమస్తక తం॥సూ॥

స్వప్రకాశుడై పరమశివుడే లింగరూపముచేత పూజనీయు డనియు, ఇదియే శృతులయొక్క ఉత్తమ సిద్ధాంతమనియు స్పష్టముగా జెప్పబడినది.

ఓంకారమే శివలింగము.

లీయతే గమ్యతే యత్ర లింగే విశ్వం చరాచరం
ఓంకార ఏవ లింగం స్యాత్ సర్వకారణ కారణం
ఓమితి తస్య బ్రహ్మపదం లింగాకారం మహేశ్వరం
సృష్ట్యం సర్వతత్వానాం లోకస్యోత్పత్తి కారణం॥

అని ప్రపంచమంతయు యేలింగమునందు లయించి మరల పుట్టుచుండునో అట్టి లింగమే ఓంకారము. ఆ లింగమే సర్వమునకు కారణమైనది. ఓం యను బ్రహ్మపద వాచ్యమైన లింగమే సమస్త తత్త్వములకు కారణమైనది. మరియు సమస్త లోకములను పుట్టించునదియని చెప్పబడెను. ఇట్లు లింగము, ఓంకారము బ్రహ్మము వీటికభేదము సూచింపబడినది.

ఓం ఇత్యేతదక్షరముద్గీథముపాసీత॥ ఛాందోగ్యోపనిషత్తు॥ ౧

ఓం యను ఏకాక్షరమే గానమునకు ఉపాసనమునకు యోగ్యమైనది.

ఓం ఖం బ్రహ్మ యజు ౪౦-౪౭
ఓమిత్యేకాక్షరం బ్రహ్మ గీతా. ౮-౧౩

ఓం యను ఏకాక్షరమే సాక్షాత్ సమస్త చరాచర బ్రహ్మమాయెను.

శ్రు॥ ఓమిత్యేకాక్షరం బ్రహ్మ నమశ్శివాయే త్యజాయతే
ఓమిత్యేకాక్షర మిదగ్ం సర్వతస్యోప వ్యాఖ్యానమ్"॥ మం॥ ౧

ఓం యను యేకాక్షరమే సర్వమైనది ఈ యేకాక్షర వ్యాఖ్యానమే వేదము.

సర్వే వేదాయత్ పదమామనంతి తపాంసిసర్వాణి చ యద్వదంతి
యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి తత్తేపదం సంగ్రహేణ బ్రవీమో
మిత్యేతత్॥ ౪ ౧-౧..

వేదములేపదమును వర్ణించు చున్నవో, తపస్సులు దే కొరకై చె ్బడినవో, దేనికొరకు బ్రహ్మచర్యాది వ్రతధారణము చేయబడునో అదికేవలము ఓం యను యేకాక్షరమని సంక్షేపముగ చెప్పబడిన .

తదేవలింగం ప్రథమం ప్రణవం సర్వ కా ం శివపు. విద్యే. సం॥
కోరి ల ద్ధి ప జేయునదియే ప్రణవము ఆప్రణవమే ప్రథమ లింగము.

"తత్ దూరే తదం ే" బ్ర హ్మముమల విక్షేపా వరణముల వల
దూ మై సర్వ వా ఃకత ల సమీప మై ందును.

శివలింగ పరబ్రహ్మత్వము.

బ్రహ్మ విష్ణా దయో దేవా స్సర్వేవేదాద యస్తథా
లీయంతే యత్ర గమ్యంతే తల్లింగం బ్రహ్మకేవలం
చిదానంద మయః సాక్షా చ్ఛిన ఏవ నిరంజనః
లింగమిత్యుచ్యతే నాన్యద్య : స్యాద్విశ్వ సంభవః
బహునాత్రకిముక్తేన లింగ మిత్యుచ్యతే బుధైః
శివాభిదం పరం బ్రహ్మ చిద్రూపం జగదాస్పదం॥ సి. శిఖామ ॥

బ్రహ్మవిష్ణ్వాదిదేవతలు, సమస్తవేదములు ఎందుపుట్టి మరల లయించుచున్నవో అదియే లింగము, ఆ లింగమే బ్రహ్మ మనబడు చున్నది. అట్టి బ్రహ్మస్వరూప మైన వస్తువే చిదానంద మయమైనది. నిరంజనమైన బ్రహ్మమే సాక్షాత్ శివు డనబడును. ఆ శివస్వరూపమే లింగమన బడును. అన్యముగాదు. జగత్తునకు కారణమై, చిద్రూపమైన శివనామక పరబ్రహ్మమే లింగమనబడు చున్నదని అనేక పర్యాయములు ప్రతిపాదింప బడినది.

బ్రహ్మేతి లింగమాఖ్యాతం బ్రహ్మణఃపతిరీశ్వరః
పవిత్రం తద్ధి విఖ్యాతం తత్సంపర్కాత్ తనుఃశుచిః॥

బ్రహ్మమే లింగమనియు, పతియనియు, ఈశ్వరుడనియు అతని సంపర్కము వలననే తనువు శుచి గాగలదనియు రేణుకాచార్యులవారు తమ వేదభాష్యమన దగు సిద్ధాంత శిఖామణియందు వా సియున్నారు.

బ్రహ్మణఃపతిరీశోవై బ్రహ్మేతల్లింగముచ్యతే
పవిత్రం తద్ధివిఖ్యాతం తత్ప్రభుర్విశ్వతే స్వయం॥ స్కాంద పు॥

హ్మమే పతి, ఈశ్వరుడు, లింగమనియు, ఆలింగము పవిత్రము స్వయంప్రకాశ మనియు చెప్పబడినది.

బ్రహ్మాధిపతిర్బ్రహ్మణోధిపతిర్బ్రహ్మశివోమే అస్తు.

బ్రహ్మమే శివుడు ఆ శివుడే లింగస్వరూపమని పంచ బ్రహ్మ మంత్రము లందు స్పష్టమగు చున్న .

అలింగమే మవ్యక్తం లింగం బ్రహ్మేతి నిశ్చితం
స్వయం జో తిః పరం తత్వం పరవ్యోమ్ని వ్యవ. తమ్॥

అరూపం నిష్కలం బ్రహ్మ భావాతీతం నిరంజనం
శబ్దాది విషయాతీతం మూలలింగమిహోచ్యతే॥ కూర్మ పు॥

రూపు లేనిది, నిష్కలమైనది, భావాతీతమైనది, మాయా రహితమైనది, శబ్దాది విషయములను మీరినదియే బ్రహ్మము, బ్రహ్మమే మూలలింగము, అదియే అవ్యక్తము, స్వయంజ్యోతిర్మయము పరమతత్వమని చెప్పబడినది.

శ్రు॥ సర్వం ఖల్విదం బ్రహ్మ - లింగం తద్బ్రహ్మ సం తం
తల్లింగం బ్రహ్మ శాశ్వతం- లింగం బ్రహ్మ సనాతనం

బ్రహ్మమనగా లింగము, లింగమనగా బ్రహ్మము కావున లింగ బ్రహ్మములకు భేదము కల్పితమని నమ్మవలయును.

తల్లింగం పరమం బ్రహ్మ సచ్చిదానంద లక్షణమ్
నిజరూపమితిధ్యానా త్తదవస్థా ప్రజాయతే॥ సిద్ధాంతాగమే॥

లింగమే పరబ్రహ్మము సచ్చిదానంద స్వరూపము నని గలదు.

లింగధారణ ప్రతిపాదనము

వీరశైవులు మోక్షాపేక్ష గలవారైనందున లింగాంగ సామరస్యమే వారికి పరమ పురుషార్థమైనది. మోక్షాపేక్షగల వారికి శివలింగధారణము, శివదీక్ష, శివపూజలనెడి త్రివిధ శివకర్మలు బోధింపబడినవి. నిగమాగమ పురాణేతిహాసాది సమస్త ప్రబల ప్రమాణముల వలన లింగధారణ మావశ్యక మనియు, ఇదియే మోక్షసాధకమనియు, స్థిరపడుచున్నది. పారమేశ్వరాది శివాగమములలో లింగధారణము సవిస్తరముగ ప్రతిపాదింప బడినది. ఆ లింగధారణ ప్రతిపాదకములైన ప్రమాణము లిక్కడ ఉదహరింపబడు చున్నవి.

౧. ఋగ్వేదమంత్రము అష్ట. ౭. అధ్యా. 3 వ , ర.

పవిత్రం తే వితతం బ్రహ్మణస్పతే ప్రభుర్గాత్రాణి పర్యేషి విశ్వతః
అతప్త తనూర్నతదామో అశ్నుతే శృతాస ఇద్వహన్త స్తత్సమాశత॥

బ్రహ్మణస్పతే - లింగరూప శరీరావచ్ఛేదము తోడను శరీరభావము తోడను అధిష్ఠాతృడవగు ప మశివుడా! తే - నీయొక్క , తత్ - బ్రహ్మపద వాచ్యమగు లింగరూ శ ము, పవి త ఉక్తరీత్యా ంచ శుచికాలము లందును ధరించ యోగ మైనది. వితతం - ష్ట ణ భా ములనెడు త్రివిధ భేదముచేతను ఆచార

లింగాది భేద షట్కముచేతను, బహువిధముగ ఖ్యాతమైనది.

ప్రభుః - నిగ్రహానుగ్రహ సమర్థుడవై లింగరూపమున వ్యాపకుడవగు నీవు, విశ్వతః - సమస్త ఇష్టప్రాణ భావములను, గాత్రాణి - స్థూల సూక్ష్మ కారణరూప భక్తశరీరములను, పర్యేషి - వ్యాపించుచున్నావు. అనగా ధరించబడిన వాడవై లింగరూప శరీరముచే భక్తాంగ సంగివైతివని తాత్పర్యము.

అతప్తతనూ - వేధా, మను, క్రియ, లనెడు శివదీక్షాత్రయ సంస్కారముచేత దగ్ధపాపుడు గానట్టి, ఆమః - ఆ పరిపక్వాంతః కరణుడగు బుద్ధుడు, తత్ - ఆపరశివ స్వరూపమగు నిష్టలింగమును, నాశ్నుతే - పొందజాలడు. ఇద్వహంతః - శివజ్ఞాన సంపన్నులగు, శృతాసః - శివలింగాశ్రితులు, తత్ - అ శివలింగ బ్రహ్మముయొక్క సామరస్యమును, సమాశత - సర్వత్ర పొందుచున్నారు. అనగా లింగధారణ శివదీక్షా శివపూజల ద్వారా శివక్యైక్య మోక్షములభించునని యాదివేదము పరమహితము నుద్ఘోషించుచున్నది మరియు

(౨ యజుర్వేద తైత్తిరీయారణ్యకములో షోడశాను వాకమునందు

ప పాఠక. ౧౦. అనువాక ౧౬)

నిధన పతయే నమః నిధన పతన్తికాయ నమః ౧

ఊర్ధ్వాయ నమః ఊర్ధ్వలింగాయ నమః ౨

హిరణ్యాయ నమః హిరణ్య లింగాయ నమః ౩

సువర్ణాయ నమః సువర్ణ లింగాయ నమః ౪

దివ్యాయ నమః దివ్యలింగాయ నమః ౫

భవాయ నమః భవ లింగాయనమః ౬

శర్వాయ నమః శర్వలింగాయ నమః ౭

శివాయ నమః శివలింగాయ నమః ౮

జ్వలాయ నమః జ్వల లింగాయ నమః ౯

ఆత్మాయ నమః ఆత్మలింగాయ నమః ౧౦

పరమాయ నమః పరమ లింగాయ నమః ౧౧

ఏతత్సోమస్య సూర్యస్య సర్వలింగగ్ం స్థాపయతి పాణిమంత్రం పవిత్రం॥

నిధన పతయేనమః - నిధన సృష్టి శిలమనుములకు పతయే ప్రభువైన నునికొరకు మః - నమస్కారము, అస్తు - అగుగాక.

నిధన పతాంతికాయ నమః - ప్రళయమందు పడుచున్న బ్రహ్మ మొదలగు ప్రాణులకు సమీపమందున్న పరమ శివునికొరకు నమస్కారము.

ఊర్ధ్వాయనమః - పృథివ్యాది శక్త్యంత పంచత్రింశత్తత్వముల కన్నను స్థాణ్వాది చ్ఛక్త్యంత షట్త్రింశత్తత్వముల కన్నను మీదనున్న పరశివ తత్వము కొరకు నమస్కారము.

ఊర్ధ్వ లింగాయనమః - బ్రహ్మాండము మీదనున్న, శరీరమందున్న, సంచక్రమందున్న పరశివతత్వమనే అఖండలింగము కొరకు నమస్కారము.

హిరణ్యాయనమః - సర్వమును పొందిన సర్వగతుడైన పరశివుని కొరకు నమస్కారము.

హిరణ్య లింగాయనమః - బంగారు ప్రకాశముగల మణిపూరక చక్రమందున్న బంగారపు ప్రకాశముగల ప్రాణలింగము కొరకు నమస్కారము.

సువర్ణాయనమః - మంచిదైన సద్యోజాతాది పంచముఖముల యందు పంచవర్ణ కాంతులుగల శివుని కొరకు నమస్కారము.

సువర్ణ లింగాయనమః - మంచిదైన నకార, మకార, శికార, వకార, యకార, ఓంకారములనే ఆఱు వర్ణములచే కల్పించబడిన ఇష్టలింగము కొరకు నమస్కారము.

దివ్యాయనమః - సేవించదగిన వాడగుటచే హృదయాకాశమందున్న శివుని కొరకు నమస్కారము.

దివ్యలింగాయనమః - ఆకాశమనే ఉపాంగముగల శరణాంగముచే సేవించదగిన ప్రసాద లింగముకొరకు నమస్కారము.

భవాయనమః - భవునికొరకు నమస్కారము.

భవలింగాయ నమః - జలమనే ఉపాంగముగల మాహేశ్వరాంగముచే సేవించదగిన గురులింగము కొరకు నమస్కారము.

శర్వాయనమః - శర్వునికొరకు నమస్కారము

శర్వలింగాయనమః - పృథివియనే ఉపాంగముగల భక్తాంగముచే సేవించదగిన ఆచార లింగముకొరకు నమస్కారము.

శివాయనమః - శుభప్రదుడైన శివునికొరకు నమస్కారము.

శివలింగాయనమః - కల్యాణప్రదమైన శివలింగముకొరకు నమస్కారము.

జ్వాలాయనమః - సర్వప్రకాశుడయిన శివునికొరకు నమస్కారము.

జ్వలలిఙ్గాయనమః - వాయువే ఉపాంగముగల ప్రాణలింగిచే సేవింపదగిన చరలింగము కొరకు నమస్కారము.

ఆత్మాయనమః - జీవాత్మస్వరూపమైన శివునికొరకు నమస్కారము.

ఆత్మలింగాయ నమః - జీవాత్మయనే ఉపాంగముగల ఐక్యాంగముచే సేవించదగిన మహాలింగము కొరకు నమస్కారము.

పరమాయనమః - పరమాత్మయైన శివునికొరకు నమస్కారము.

పరమలింగాయనమః - స్థూల సూక్ష్మములయిన ఇష్టలింగ ప్రాణలింగములకంటె అతిశయమైన భావలింగముకొరకు నమస్కారము.

సూర్యస్య - సూర్యమండలములోనున్న, సోమస్య - బ్రహ్మవిద్యారూపమైన చిచ్ఛక్తితో కూడిన పరమశివ సంబంధియగు, పాణిమన్త్ర - వామహస్తమందుధరించి పూజించదగిన దగుటనే, రక్షించుచున్న, పవిత్రం- దీనిచే పవిత్రము చేయబడిన భక్తునకు అశుచికాలమందున్నా, ధరించదగిన, ఏతత్ - ఈ సర్వలింగము-ఆచారలింగ, గురులింగ, శివలింగ, చరలింగ, ప్రసాదలింగ, మహాలింగ, ఇష్టలింగ, ప్రాణలింగ, భావలింగ, అఖండ లింగములనే లింగదశకమును పూర్వమందుచెప్పబడిన ఘ్రాణాది హృదయాంత జ్ఞానేంద్రియ షట్కమందు పాయ్వాది హృదయాంత కర్మేంద్రియ షట్కమందు త్యాగాంగ యోగాంగ భోగాంగములనే స్థూలసూక్ష్మ కారణ శరీరములయందు పశ్చిమచక్రమందు, స్థాపయతి - గురువు ధరింప జేయవలసినది. అనగా జ్ఞానేంద్రియ షట్కమందున్నా, కర్మేంద్రియ షట్కమందున్నా, ఆచార లింగాది లింగషట్కమును, స్థూలాది శరీరత్రయమందు ఇష్టాది లింగత్రయమును, పశ్చిమ చక్రమందు అఖండలింగమున్నా రీతిగా గురువు షడ్లింగములను శిష్యునకు ధరింపజేయ వలసినది.

"ఏతత్సోమస్య" యనుమంత్రమునకు సిద్ధాంతాగమమునందు లింగ . . . మైన అ . . ము స్పష్టముగా జెప్పబడినది—

ఏతత్సూర్యస్య మిత్రస్య మండలాంతర వర్తినః ।
సోమస్య పార్వతీశస్య లింగం భవభయాపహం ॥
సర్వేషు భక్తదేహేషు స్థాపయేద్గురుణాసదా ।
పవిత్రాణాంపవిత్రత్వా . . విత్రమితి కథ్యతే ॥

౯౦౪ తస్మాద్ధార్యం సదాలింగం ప్రాణిమంత్రేతి మంత్రతః
ప్రాణౌలింగం సమాసాద్య దీక్షాకాలే గురుశ్శివః
మనస్స్మరతి యన్మంత్ర ప్రాణిమంత్రం వదంతిహి
మననాత్పూజనాద్భక్తాన్ త్రాయతీతి నిరుక్తితః
ప్రాణిమంత్రమితి ప్రోక్తం తల్లింగం బ్రహ్మశాశ్వతం॥

ఈ సూర్య మండలాంతర్వర్తియైన పార్వతీశునియొక్క భయనివారకమైన లింగమున్ను సమస్త భక్తుల దేహములందు సద్గురువు ఎల్లప్పుడు నట్లుగా స్థాపించవలెను. అనగా భావాలింగధారణము గావించవలెను. పవిత్ర వస్తువుల కన్న పరమపవిత్రమైనందున ప్రాణిమంత్రయుక్తముగ భక్తుడు ఎల్లప్పుడు ధరించుకొనవలయును. దీక్షాకాలమునందు శివస్వరూపుడయిన గురువు లింగమును శిష్యపాణితలమునందుంచియే ఈ మంత్రము స్మరించును కనుక అది ప్రాణిమంత్ర మనబడినది. ఈ ప్రాణిమంత్రము తన్మంత్రపూరిత లింగము శాశ్వతమైనది. అది మనస్సుచే పూజించు భక్తులను సంసారమునుండి తప్పించేయునది.

ఈ పై రెండు మంత్రార్థములనే వ్యాసమహాఋషులు లింగపురాణ ఉత్తరభాగముయొక్క ౨౧ అధ్యాయమునందు

(శ) వేదశాస్త్రపురాణేషు కామికాద్యాగమేషుచ
లింగధారణ మాఖ్యాతం వీరశైవశ్చ నిశ్చయాత్॥ ౯౭
బ్రహ్మేతి లింగమాఖ్యాతం బ్రహ్మణః పతిరీశ్వరః
పవిత్రం తద్ధివిఖ్యాతం తత్సంపర్కాత్తనుశ్శుచిః॥ ౯౮
ఋగిత్యాహ పవిత్రంతే వితతం బ్రహ్మణస్పతే
తస్మాత్పవిత్రం తల్లింగం ధార్యం శైవ మనామయం॥ ౯౯
అతప్తతనుర్జ్ఞోవా ఆమ్న సంసారలక్షణః
దీక్షయా రహితః సాక్షాన్నాప్నుయాల్లింగముత్తమం॥ ౧౦౦
యః కరోతి తపఃపూర్వం సతప్తతనురుచ్యతే
నకరోతి తపఃపూర్వం సోఽతప్తతనుః రుచ్యతే॥ ౧౦౧
షడ్విధక్షోత్ర విఖ్యాతాయ సోఽశ్నుతే లింగ... ణం॥
యజు వాప్య ర్వం వై లింగం స్థాపయతీ చ ౧౦౨
తస్మాద్ధార్యం మహాలింగం ప్రాణిమంత్రేతి మంత్రతః

పాణౌ లింగం వినిక్షిప్య దీక్షాకాలే గురుః స్వయం॥ ౧౦౩
యేనస్తువతి తన్మన్త్రం పాణిమన్త్రం వదంతిహి
పవిత్రత్వాన్మహేశస్య శివస్య ప్రతిపాదనాత్॥ ౧౦౪
పవిత్రకరణాత్పుంసాం పవిత్రమితి కథ్యతే
అతః సర్వేషుకాలేషు ధారయేల్లింగ ముత్తమం॥ ౧౦౫
గచ్ఛంస్తిష్ఠన్ స్వపన్జాగ్రన్ నున్మిషన్నిమిషన్నపి
శుచిర్వాప్యశుచిర్వాపి లింగంసర్వత్ర ధారయేత్॥ ౧౦౬
లింగధారీసదాశుద్ధో నిజలింగం మనోహరం
అర్చయేద్గంధపుష్పాద్యైః కరపీఠేసమాహితః॥ ౧౦౭

౯౭ వేదశాస్త్రపురాణములందును కామికాద్యాగమములందును వీరశైవునకు లింగధారణ మగత్యమని నిశ్చయించి చెప్పబడినది,

౯౮ లింగమునకు బ్రహ్మమనె సంజ్ఞగలదు. లింగరూపమైన ఆ బ్రహ్మమునకు పరశివుడు అధిష్ఠాతృవై యుండును. ఈ లింగము పవిత్రమైనదని ప్రసిద్ధియై యున్నందున దీని సంపర్కము వలన దేహము శుద్ధమగును.

౯౯ లింగరూప బ్రహ్మమునకు అధిష్ఠాతృడవైన ఓ పరశివా! ఇష్టప్రాణాది రూపములచేత సర్వత్ర వ్యాపించియున్న, పవిత్రము, అనామయమైన, ఆ నీలింగము ముముక్షువులు ధరింపకొన వలయునని ఋగ్వేదమునందు చెప్పబడినది.

౧౦౦ పూర్వమునందెవడు శివార్థమై తపస్సు జేయనివాడో, అవిద్యామోహితుడో, పాపయోని, సంసృతికి లోబడినవాడో, దీక్షారహితుడో, అతనికి లింగధారణాధికారము లేదు.

౧౦౧ ఎవడు పూర్వమునందు తపస్సు చేసియుండునో, అతడు తప్తతనుడని పిలువబడును. తత్కారణమువలన మోక్షమున కధికారియైన అతడు లింగమును ధరించుటకు పాత్రుడౌను. తపస్సుజేయనివాడు అతప్తుడని యెన్నబడును కనుక లింగధారణ మునకు యోగ్యుడు.

౧౦౨ యజుర్వేదముకూడ "సర్వలింగం స్థాపయతి పాణిమన్త్రం పవిత్రం" యని చాటుచున్నందు వలన అట్టిపాణిమన్త్రం పవిత్రము, యను మంత్రార్థమును తెలసిన గురు, దీక్షాకాలమునందు శివలింగము నరచేతి యందుంచుకొని

తన్మంత పఠన పూర్వకముగా దానిని శిష్యుని హస్తపీఠము నందుంచును. తత్కారణమున హస్తస్థితమైన లింగము పాణిమాత్రమని చెప్పబడును.

౧౦౮ శివుడు పవిత్ర స్వరూపుడైనందున తద్రూపలింగము కూడ పవిత్రమైనదియే. తత్కారణమున లింగమును ధరించు వీరశైవుడు కూడ పవిత్రుడే యగును.

౧౦౯ గురుదత్త లింగమును సత్పురుషులెల్లకాలము ధరింపవలయును.

౧౧౦. అనగా, నడచు చున్నను, నిలచి యున్నను, కూర్చుండి యున్నను, పడుకొని యున్నను, మెలకువతోడ యున్నను, కన్నులుమూసి యున్నను, తెరచి యున్నను, శుచ్యశుచి కాలము లందును, ఇంతయేల? సర్వకాల సర్వావస్థలయందును, లింగము ధరింప దగినదనియు, కరపీఠమునందు లింగము నుంచుకొని పూజించు లింగధారియే సదా శుచిర్భూతుడని నిరూపించి యున్నారు.

మరియు ఋగ్వేదము యొక్క మంత్రము కూడ ఇదే యభిప్రాయమును జెప్పుచున్నది. ఏట్లనగా?

౯ అయంమే హస్తో భగవానయం మే భగవత్తరః
అయంమే విశ్వ భేషజో ౨ యంశివాభి మర్శనః
అయంమాతా అయంపితా అయంజీవాతు రాగమాత్
ఇదంతవప్రసర్పణం సుబన్ధవేహి నిరిహి॥ మండ. ౧౦సూ. ౬౦మం.౧౨

అయం-ఈ, భగవాన్- లింగ రూపుడైన పరశివుడు, మే- నాయొక్క హస్తః- హస్తగతుడై యుండును. హస్త పీఠమందుండును.) అయం - ఈపర శివుడు, మే- నాయొక్క, భగవత్తరః- శ్రేష్ఠమైన సకలైశ్వర్య రూపుడు, అయంమే- ఇతడే నాయొక్క, విశ్వభేషజః- సర్వ రోగ నివారక యోగ్యమైన వాడు, అయం - ఇతడు, శివాభిమర్శనః - సమస్త కళ్యాణ ప్రదుడు. అయం - ఇతడు, జీవాతుః - జీవసాధన భూతుడు, ఆగమాదిశాస్త్ర ప్రామాణ్యము వలన, హేసుబన్ధో- ఓనిరుపాధిక విశ్వబంధో, ఏహి- రమ్ము, తవ - నీకు, ప్రసర్పణం-విహారస్థానమైన, ఇదం- ఈ నాయొక్క హస్తగత లింగమును, నిరిహి- విడచి పోకుము అనగా యెల్లప్పుడు ఈలింగమందే వెలసయుండుమ చెప్ప బడెను.

3 కృష్ణయజుర్వేద శ్వేతాశ్వతరోప నిషత్ప థ మోధ్యాయ మందు.

౬ క్షర ప్రధానమమృతాక్షరగ్ హ ః
క్షరాత నావి తే దేవ

తస్యాభిధ్యానాద్యోజనా తత్వభావా
ద్భూయశ్చాంతే విశ్వ మాయా నివృత్తిః॥

ప్రధానం - సవృత్తి, క్షరం - అని మైనది. అమృతాక్షరం - మరణమున్ను, స్వరూపనాశనము లేనిది పురుష తత్వము, దేవః- జ్ఞాన ప్రకాశమైన, ఏకః - ఒక్కడైన, హరః- శివుడు, క్షరాత్మనా- ప్రకృతి పురుషులను, ఈశతే- రక్షించు చున్నాడో, తస్య- ఆ శివుని యొక్క, అభిధా నాత్ - జ్యోతిర్లింగ రూపముచే హృత్పుండరీకమందు ధ్యానించుట వల్ల, యోజనాత్ - ఇష్టలింగ రూపముచే, అంతే- దేహావసాన కాలమందు, భూయః- తిరిగిన్ని, విశ్వమాయా నివృత్తిః- సకలాజ్ఞాన నివారణ మగు చున్నది. అని యిదే యర్థము లింగసంయోగము కర్తవ్యమని లింగధారణ దీపిక, లింగధారణ చంద్రిక, శ్రీకర భాష్యము లందు కూడ వ్రాయ బడినది.

ఈప్రకారము శివలింగ ధారణ ప్రతిపాదన అనేక వేదమంత్రము లందున్నది. మరియు ఆగమ పురాణ ప్రమాణములచే కూడ యిదే యర్థము సిద్ధించు చున్నది.

సూక్ష్మాగమము - పటలము ౫.

౭. లింగే ప్రాణాన్వినిక్షిప్య ప్రాణేలింగం వినిక్షిపేత్
తల్లింగం స్థాపయేచ్ఛిష్యే సమ్యగ్ ధ్యాత్వైక భావతః॥ ౪౭
ధ్యాత్వేశిష్యాయ తల్లింగం ధారయిత్వా నిరూపయేత్
వీరమాహేశ్వరాచార నిష్ఠాయ పరదుర్లభం॥ ౪౮
దత్తం లింగమిదంవత్స మాకదాచిద్వియోగయ
ప్రాణవద్రక్షణీయం హి ప్రాణలింగం మిదంతవ.। ౪౯
ఉత్తమాంగే గళే కక్షే తథా వక్షస్థలేపివా
కుక్షిస్థలేపివా నిత్యం సావధానేన ధారయేత్॥ ౫౦
పమాదాత్పతితే లింగే భిన్నే చోరాదిభిర్హృతే
ఎతాదృశ్యమితేవాపి సహ ప్రాణాన్ పరిత్యజేత్॥ ౫౧

శ్రీగురువు శిష్యునకు దీక్షారూప సంస్కారమును జేయు సమయ మందు మంత్రోపదేశము జేసిన పిదప శిలాదోష శిల్పదోషములను యథా విధి తొలగించి శివ ను దానియందుంచి, శిష్యునకిచ్చి, శివలింగము నందు

శిష్యుని ప్రాణమును, మరియు శిష్యుని ప్రాణము నందు శివ లింగమును ప్రతి..ంచి శివుననన్యభావము చేత ధ్యానించుచు, యథా యోగ్య ముగ శిష్యుని హస్తపీఠము నందాలింగమును స్థాపించ వలయును. వీరమాహేశ్వ రాచార ని డై ధ్యానైకతత్పరుడైయున్న శిష్యునకు ఈరీతి లింగమును ధరించు విధియు ముగిసిన తర్వాత ఉపదేశించు పద్ధతి యేమనగా? ఓ పుత్రు డా ఇతర సామాన్యులకు పరమ దుర్లభమైన ఈలింగమును నేను నీకు కరుణతో ఇచ్చి యున్నాను. దీనిని నీవు దేహమునుండి దూరముచేయ వలదు. ప్రాణము వలె కాపాడుము. ఏలననగా? నిజముగా ఇది నీప్రాణలింగము. అందు వలన మస్తక, కంఠ, కక్ష, కుక్షిస్థలములలో యేదో యొకస్థలమునందు మిక్కిలి జాగ్రత్త గా ధరించికొని యుండుము. లింగముజారి పడినను, దొంగిలింపబడినను, కారణాంత రముచేత పలిగి పోయినను, కమునుండి పడిపోయి భిన్నమైనను తక్షణమే ప్రాణములను విడువుము యనిచెప్ప బడినది.

౮ ఇ ంనిర్వ్రృత్యదేవేశి దీక్షాంపూర్వాంగ సంయుతాం
సంబధ్నీత గురుల్లింగం శిష్యాయ మమశైలజే॥ పారమేశ్వరా॥

ఈప్రకారముగా పూర్వాంగదీక్ష మొదలైన వన్నియు ముగిసినతర్వాత శ్రీగురువు శిష్యునకు శివలింగధారణము చేయ వలయుననియు వాక్యముగలదు. ఇదేప్రకార ముగ స్కాందపురాణాంతర్గత శంకర సంహిత ఉ. ౮౧ అధ్యాయమందు

౯ పీఠస్థ శివలింగే తు శిష్యప్రాణం ధాయు చ
లింగం సంస్థాప్య తత్ప్రాణే ప్రాణలింగం భవేత్తతః॥ ౩౫
దత్వా శిష్యాయ తల్లింగం శ్రద్ధాభక్తియుతాయ సః
పూజయ ప్రాణలింగం త్వం యావజ్జీవం ప్రతిజ్ఞయా॥ ౩౬

శక్త్యాత్మక పీఠముపైయున్న శివాత్మక లింగము నందు శిషు ని ప్రాణమునుంచి అ శిష్యుని ప్రాణమునందు శివలింగమును ..పన జేసియుండుట వలన ప్రాణ లింగమన బడును. ఈప్రాణ లింగమును ..ద్ధా భక్తియుతుడైన శిష్యుని కిచ్చి యావజ్జీవము నీవు ఈప్రాణలింగమును నేమముతో పూజించుము యని గురువు ఉపదేశము చేయవలెను యనిచెప్ప బడెను.

౧౦ ˊ య బకం యజామహే సుగ ధిం పు వర్ధనం
ఉర్వారుకమివ బంధనాన్మృ .. ర్ముక్షీయ మామృతాత్॥

సుగంధిం- నిరతిశయ పరిమళ విశిష్టత్వముగల, సర్వజ్ఞత్వాదిముంగళ గుణములు గల, పుష్టి వర్ధనం - శమదమ భక్తి వైరాగ్య జ్ఞాన సమృద్ధి కారకమైన, త్ర్యంబకం- లింగరూపశివుని, అమృతాత్ - మరణము లేనిచే, యజామహే పూజచేయు చున్నాను: మరియు ధరించు చున్నాను. దానివలన, బంధనాత్ - బంధమునుండి, ఉర్వారుకమివ- పక్వదశయందు కర్కటీ ఫలమువలె, మృత్యోః- జనన మరణ ప్రవాహ విశిష్ట సంసారాత్మక మృత్యువునుండి, ముక్షీయం-విడువ బడును; అనగా లింగధారణచే పురుషుడు పక్వము జెందిన కర్కటీ ఫలము వలె ... రూప సంసారమునుండి విముక్తుడగును. అని వేదవచనము గలదు. దీని యొక్క లింగధారణ పరమైన అర్థము స్కాందపురాణ మందీ విధముగా నిర్వచింప బడినది

౧౧ త్రియంబకం మహాదేవం లింగరూపమనామయం
వ్యగంధ సమాయుక్తం జ్ఞానవైరాగ్య సిద్ధిదం॥
అమృతాద్దేహ పాతాంతం శ్రద్ధాభక్తి సుసంయుతః
యజామహే ధారయామ పూజాంకుర్మో యథావిధిః॥
పక్వకాలే యథావృంతా దుర్వారక ఫలంభువి
తథాహం మృత్యు సంసారాద్విముచే యం నసంశయః॥

౧౨ సంస్కృత్య గురుణాదత్తం షడధ్వానా స పూర్వకం
వామహస్త గతంలింగం సావధానేన పూజయేత్॥ వాతూలాగమే॥

౧౩ ధారయేద్యస్తు వస్త్రాగ్రా లింగాకారం శివం సదా
తస్యహస్త తం విద్ధి మత్పదం సంపదాం పదం।
శిరోదేశేథవా కంఠే హస్తే వక్షస్థలేపివా
లింగధారణ హీనో యస్తం త్యజేదంత్యజం యథా।
కుండంచ గోళకంచైవ లింగధారణ వర్జితం
తథా దేవలకంచైవ దృష్ట్వా చాంద్రాయణం చరేత్॥ వీరాగమే.

౧౪ లింగమంత్రోపదేశశ్చ కరపీఠార్చనం జపః
మల్లింగ ధారణంత్వత్ర లోకాచార ప్రవర్తనం। కిరణాగమే.

౧౫ స్థూలాంగేత్విష్టలింగంతు యేనధారయతే ద్విజః
స్పృష్ట్వా తం సహసాపుత్ర సచేలస్నానమాచరేత్॥
అలింగ ధారిణం దృష్ట్వా కుర్యాత్సూర్యావలోకనం॥మకుటాగమే

౧౬ ఏకకాలం ద్వికాలంవా త్రికాలంవాపి శాంకరి
పూజయేన్నియతం లింగం ప్రాణలింగ పరాయణః॥ ౬౧
ఏవం యః కురుతే భక్త్యా ప్రాణలింగార్చనం సదా
వీరశైవః సవిజ్ఞేయః సర్వశైవోత్తమోత్తమః॥ సూక్ష్మాగమే
౧౭ మూర్ధ్ని కంఠే భుజే హస్తే హృత్స్థలే నాభిమండలే
ఏతేషామేక దేశే తు ధారయేచ్ఛివ లింగకం ॥ ౩౨
స్వీకరోతి యదాలింగం గురుణా దీక్షయాఽణునా
తథా ప్రభృతి లింగైక్య మవినాభావ యోగతః॥ ౪౯
దేహం ప్రాణేన సంస్థాప్య ప్రాణం లింగేన నిక్షిపేత్
ప్రాణే నిక్షిపేల్లింగం పృథగ్భావం నకారయేత్॥ వాతులాగమే ౫౦
౧౮ న వీరశైవ సదృశం మతమస్తి జగత్రయే
సర్వభోగప్రదం పుణ్యం శివసాయుజ్య దాయకం ౪౨
యస్య భస్మ లలాటేఽస్తి కంఠే లింగంమదాత్మకం
రుద్రాక్ష ధారణందేహే సోఽహందేవి నసంశయః॥ వీరాగమే. ౪౮
౧౯ గురోశ్చ జంగమస్యైవ శివ లింగస్య పూజనం॥ ౨౩
ఏషాం పాదోదకం చైవ భుక్తశేషాన్న మేవ చ
భక్షయేచ్ఛివ భక్తస్తు ప్రసాదో జన్మశుద్ధిదః॥ వీరాగమే. ౨౪
౨౦ ఇ ంనిర్వృత్య దేవే దీక్షాం పూర్వాంగ సంయుతాం
సంబధ్నీత గురుర్లింగం శిష్యాయ మమశైలజే॥ పారమేశ్వర. ప॥ ౯

ఈరీతిగ పూర్వాంగ దీక్ష యంతయు ముగిసిన తర్వాత శ్రీ గురువు శిష్యునకు శివలింగ ధారణము జేయ వలయు ననియు అట్టి గురుదత్త లింగమును వామ హస్తము నందు పూజించ వలయు ననియు తర్వాత దేహము నందు ధరించ వలయు ననియు దానిని ప్రాణ సమానముగా భావించి కాపాడ వలయు ననియు దానిచె సమస్త భోగములు మరియు మోక్షముసిద్ధించుననియు, అనేకాగమ ప్రమాణములు గలవు.

౨౧ లింగధారణమాఖ్యాతం ద్విధా స- ర్థ సాధకైః
బాహ్య మాభ ంతరం చేతి మునిభిర్మోక్ష కాంక్షిభిః ॥
అథా హృదయే వా భ్రూమధ్యే వా నిరంతరం

జ్యోతిర్లింగాను సంధానంతదేవాంతర ముచ్యతే॥ సిద్ధాంతశిఖామణౌ॥ లింగధారణము బాహ్య లింగ ధారణము అంతర్లింగ ధారణ మనియు, రెండు విధముల వర్ణింప బడినది. మోక్షాపేక్ష గల మునులచేత ధరింపదగినదని లింగ ధారణ పరమైన ప్రమాణమగుచున్నది.

౨౨ బ్రహ్మ విష్ణ్వాదయో దేవా మునయో గౌతమాదయః
ధారయంతి సదా లింగం ఉత్తమాంగే విశేషతః॥
వేదేషు శాస్త్ర సంఘేషు పురాణేష్వాగమేషు చ
బ్రాహ్మణస్య సమాఖ్యాతంలింగధారణ ముత్తమం॥ లింగపు. అ.౨౧

బ్రహ్మవిష్ణుమొదలైన దేవతలు, గౌతమాది మునులు, తలపైన లింగధారణము జేసుకొనిరి. బ్రాహ్మణులు కూడ శివలింగమును ధరింప వలెనని వేదాగమ శాస్త్ర పురాణము లందు చెప్ప బడినదని నిరూపింప బడినది.

౨౩ స్వప్న కాలే కృతం పాపం బ్రహ్మహత్యాదికం చ యత్
యథా ప్రబోధ సమయే తన్మిథ్యా భవతి స్వయం॥ ౨౮
తథా కృతం మహాపాపం లింగధారణతః పురా
యదస్తి తల్లయం యాతి లింగధారణతః పరం॥ శంకర సం॥ అ. ౮౩

స్వప్నమునందు సంభవించిన బ్రహ్మ హత్యాది పాపములు జాగ్రదవస్థ యందు లేకుండ బోవునట్లు శివలింగధారణము కన్న మొదలుచేయబడిన యేమహాపాతకములు గలవో అవన్నియు లింగమును అంగముపై ధరించి నంతనే నాశనమగుచున్నవి యని శివుడు స్కందునకు లింగధారణ మహాత్మ్య ముపదేశించెను.

౨౪ సాంగోపాంగమితి ప్రోక్తం శివ లింగస్య పూజనం
ప్రవృత్తానాం నివృత్తానాం భేదతో ద్వివిధం ద్విజాః॥ ౩౨
ప్రవృత్తానాం పీఠపూజా సర్వాభీష్ట ప్రదా భువి
పాత్రేణైవ ప్రవృత్తస్తు సర్వపూజాం సమాచరేత్॥ ౩౩
నైవేద్యమభిషేకాంతే శాల్యన్నేన సమాచరేత్
పూజాంతే స్థాపయేల్లింగం సంపుటేచ పృథక్గృహే॥ ౩౪
పూజ నివృత్తానాం స్వభోజ్యం తు నివేదయేత్
-వృత్తానాం పరం సూక్ష్మం లింగమేవ విశిష్యతే॥ ౩౫
విభూత్యభ ర్చనం కుర్యాద్విభూత్యా చ నివేదయేత్

పూజాం కృత్వాఽథ తల్లింగం శిరసా ధారయేత్సదా॥ శివపు॥ ౩౬
శివలింగమును పీఠమునరిదుంచి పూజించు వారు ప్రవృత్తిమార్గులనియు, కరము నందుంచి పూజించువారు నివృత్తిమార్గులనియు ఈనివృత్తిమార్గులు పూజానంతరము లింగమును శిరస్సునందు ధరింతురనియు, చెప్పి వీరశైవులు నివృత్తిమార్గులు వారికి లింగధారణ మావశ్యకమని ప్రతిపాదింప బడినది.

౨౫ ముఖే మంత్రో హృది ధ్యానం మస్తకే లింగధారణమ్
శిఖా రుద్రాక్ష భస్మాని ఇ బ్రాహ్మణ లక్షణం॥ గౌతమస్మృతిః

౨౬ సర్వసంగే నివృత్తస్య ధ్యాన యోగరతస్య చ
న తస్య దహనం కార్యం నచ పిండోదక క్రియా॥
శివధ్యాన రతోభూత్వా శివలింగాంగ సంయుతః
శివేతర పరత్యాగీ ధ్యానయోగీ స ఉచ్యతే॥ మనుస్మృతిః॥

౨౭ అక్షపాదాదయ సర్వే శక్తయః పరయా ముదా
ధారయంత్యలికాగ్రేషు శివ లింగ మహర్నిశం॥ మనుస్మృతిః

౨౮ వామహస్త స్థితం లింగం సావధానేన పూజయేత్
మస్తకే హృదయే కంఠే ధారయేత్ సర్వదాద్విజః॥ శంఖస్మృతిః

౨౯ పూజయేద్యస్తు హస్తాదా శివలింగం శివాత్మకం
తస్య హస్త స్థితా ముక్తిః శంకరస్య ప్రసాదతః॥ పారాశ స్మృతిః

ఈ స్మృతులందు కూడ లింగ ధారణము, లింగాంగ సామరస్యము, కర పీఠార్చనము ఇత్యాదులే బోధింప బడినవి.

వేదాంత సారోపనిషత్తునందు:

౩౦ అథాశ్వలాయనోభగవంతంపరమేష్ఠినంపరిసమేత్యోవాచవిముక్తం సద్యో ముక్తి కరం బ్రూహీతి. సహోవాచ యాజ్ఞవల్క్యః. పరమేష్ఠీ శివోఽద్వైతశ్చతుః శాంతః సఏవధ్యేయః సఏవ పూజ్యః. తద్ధ్యాన పూజనాదవిముక్తా భవంత్యయం విశేషోఽ త్యాశ్రమిణః .... పరేణ శుద్ధే హృదయాబ్జ మధ్యే లింగం ధృత్వా జ్యోతిషి సంవిశంతి అతాశ్రమస్థాః పరిముచ్యంతి ధీరాః తేషాంసుఖం శా తం నేతరేషాం.................. లింగ స్వరూపం ధృత లింగ భావ మంతర్బహిః స్వస చ సామరస్యం త్వా హి దేవం శుద్ధ భావైరుపాస ం ఉపాస్య ధీరాః పరిముచ్యంతి పాశాత్ ......

సర్వే చ బృహస్పతి ముఖామరాః ప్రాప్యోపాస్య శివం సాంబం బ్రహ్మ స్వహృద యాంబుజే లింగాంగ సామరస్యాచ్ఛ శరీరే లింగ ధారణా నియమేనైవ ధృత్వా తే ముక్తాః సంసార సాగరాత్ వేదాంత సార సర్వస్వమనే నైవ వశీ కృతం.

ఆశ్వలాయన మహర్షి సద్యోముక్తి కరమైన తత్వము నుపదేశించ వలయునని పరమేష్ఠిని వేడుకొనగా "శివుడే పరము ధ్యేయమును, మోక్షస్వరూ పుడునునై యున్నాడు. అతని స్వరూపమునబడు లింగమును అంతర్బాహ్యము లందుధరించి ధ్యానపూజాదులను భక్తితో గావించువివేకులకు ముక్తిలభించును ఇదియే లింగాంగ సామరస్యము అని పరమేష్ఠి యుపదేశించెను.

భక్తి యోగోపనిషత్.

౩౧ అథపరమ శివలింగాంగ సామరస్య భక్తి యోగం వ్యాఖ్యాస్యామః. బహుజన్మాంత రేషు యోగసిద్ధానాం పరమ శివలింగాంగసామరస్యం ... ... శివః ప్రాణః శివ భక్తస్య శివప్రసంగె మతిరస్య సర్వదా శివ ప్రసాదస్య ధృతి ర్నిరంతరం. న శివాదన్యద్దైవ చింతనం. నశైవమంత్రాదపరోఽస్తి మంత్రో భస్మస్నానం నిత్యతృప్తి ర్హృదంతః రుద్రాక్షాణాం ధారణం॥

నిర్లేపోపనిషత్

౩౨ భస్మాలేపః సర్వగాత్రేషు నిత్యం రుద్రాక్షాణాం ధారణం లింగ పూజా పంచాక్షర్యా జపః చిత్త వృత్యా రుద్రాధ్యాయః పంచకృత్యాం నచా న్యత్. లింగం సత్యం నిష్కలం బ్రహ్మరూపం ధార్యం పూజ్యం హృదయే జ్యోతిరాద్యం సత్తా మాత్రం వాఙ్మనో త మేతత్పంచాత్మకం భాసతే యేన ముక్తః శివస్య తనవో జ్ఞేయా లింగం యత్సంపుటం గుణాద్దారం తథా వస్త్రం సర్వ వేదాంత నిశ్చితం.

భస్మధారణము, రుద్రాక్షధారణము, లింగపూజ, పంచాక్షరీ జపము, రుద్ర నమక చమక పారాయణములనబడు నైదును కార్యములే మానవునకు నిత్య కర్మ[illegible]లు. ఇతరము లేదు. నిష్కల, జ్యోతి, బ్రహ్మ, సత్య, జ్ఞాన, ఆనంద స్వరూపమగు లింగమును హృదయమునందు ధరించి పూజించు వాడు ప్రపంచ వికారములను దాటి శివునందైక్య మగును లింగము, లింగ కాయ, వస్త్రము, సూత్రము, ఇవి యన్నియు శివుని యొక్క శరీర స్వరూపములే నై యున్నవి ఇది సర్వ వేదాంత నిశ్చయమని చాటుచున్నాడను.

చిదంబరోప షత్తునందు:—

33 శివేభ క్తిర్జాయతే పు శేషాత్ భ క్తిర్మూలం స సంసా ముక్తేః। గురూపదేశా దితాత్మ తత్త్వాః శివస్వరూపం ప్రభజాంతి సం ః। తత్సాధకానీహ బహూనిసంతి తతా ద్యః స్యా ౨త్రరాజః పురాణః। పంచా క్షరః సర్వదేవర్షి సేవ్యః। తస్మిం శ్చైతజ్జగదాస్తే విలీనం। .... యస్యత్రిపుండ్రం లసతే లలాటే తత త్రిలోకీ లసతేచ స ం। .... అంతర్లింగం జ్యోతిషా సంవిభాతం బహిర్లింగం హృదయే సన్నివిష్టం। శంభుః సాక్షాదద్వయాత్మా సఏవ రహస్యమేతన్న విదంతి లోకాః॥

పుణ్యవిశేషముననే శివభ క్తి కలుగును. భ క్తితో నీజగ త్తంతయు మోక్షము నందగలదు. సత్పురుషులు గురూపదిష్ట మార్గమునననుసరించి తత్త్వ మును దెలిసికొని శివైక్యము నందుచున్నారు. శివతత్త్వప్రాప్తికి, సాధనములగు సర్వశ్రేష్ఠ మార్గములలో మొదటిది. పంచాక్షరీజపము, రెండవది భస్మలేప నము, మూడవది అంతర్బాహ్య లింగధారణము. ఇట్టి రూపముల తనలో నిముడ్చుకొని యద్వయుడుగా నున్న పరశివుని పామరులు కొందరు దెలియ కున్నారు. (తత్త్వజ్ఞులగు వీరశైవులు తదాచరణ వలన ముక్తులగు చున్నారు.

సిద్ధాంతోప నిషత్తునందు:—

3౪ సద్యోజాతాదా హ్మణాః స బభూవుః। వామదేవాత్ క్షత్రి యా విశశ్చా ఘోరాము ఛ్ద్రాస్త్ర్ పుషాత్। వస్య పంచాన కస్య గణా ఈశా తః స్యుః। అతా శ్రమిత్వాద్గ ంశజానాం లింగాంగ సంగినాం తతా జన్మాంత దీక్షా। యథా గంగా శివ సంగాత్తథైవ నసూతకం వా నాప్యశుచిత్వమేషాం గచ్ఛం స్తిష్ఠన్నిమిషన్నున్మిషనాః స్వపన్ జాగ్రన్ లింగధారీ శుచిః స్యాత్। భుంజన్ మూ ాద్యుత్సృజన్వా కదా చిన్నతత్తో చ్ఛిష్టం భజతే శుద్ధదేహీ శీర్షే కంఠే వక్షసి కక్షదేశే నాభౌ హస్తే సర్వదా ప్రాణలింగం ధార్యం। యథా। సంప్రదాయం పురస్తాద్గురోర్వాదిత్వా హృదయం ముఖ ముక్తం॥

సదో జాత, వామదేవ, అఘోర, త పుష, ఈశా ముఖలనెడు శి ... పంచముఖములను డి, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యశూద్రగణాధిపతులు మ ముగ నుద వించిరి. గణవంశజులతా శ్రమములు కలవారు కావున శి వై మగు పర్య తము ఎల్లప్పుడును సూతం ది బాధలులేక శివపూజనొన ్పట . ప్తులై

యుందురు. శుచ్యశుచికాలమునందును శివలింగమును వదలక ధరింతురు. తమ సంప్రదాయము ననుసరించి గురూపదేశ ప్రకారము, శిరస్సు, కంఠము, వక్షస్థలము, భుజము, నాభ్యుపరి, భాగములలో నెచటనైనను, శివలింగమును ధరించవచ్చును కాని, హృదయమే లింగధారణమునకు ప్రశస్తమైన స్థలమని శ్రుతి భగవతి బోధించుచున్నది.

లింగధారణోపనిషత్తునందు!—

౩౫ చతుర్వర్ణానాం ధారణం కుర్యాత్। పశుపక్షీ మృగకీటక లింగ ధారణముచ్యతే।.........పిండాజ్జననం తజ్జననకాలే ధారణముచ్యతే। సర్వ లింగం స్థాపయతి పాణిమత్రం అయం మేహస్తో భగవా నితి ధారయేత్... శ్రౌతశ్రౌతేషు ధారణం వేదోక్త విధినా శ్రౌతం శ్రుతిరహిత మశ్రౌతం సర్వ వర్ణేషు ధారణాం శైవ సిద్ధిర్భవతి॥

పిండ జననమునందే బ్రాహ్మణ క్షత్రియాది సమస్త వర్ణయులకును, విధ్యుక్తముగ లింగధారణము గావించ వలయును, అయితే వైదికులకు వేదోక్తముగను, తాంత్రికులకు తాంత్రికముగను వారివారి యధికారానుసారము లింగ ధారణము గావించుటయే ముక్తిప్రదము.

ప్రసాద జాబాలోపనిషత్తునందు:—

౩౬ రుద్రభుక్తం భుంజీత రుద్ర పీతం పిబేద్రుదా ఘ్రాతం జిఘ్రేత్। యద్యద్వస్తు సమర్పితం లైంగం తత్తదేవ భుంజీయాత్॥

శివలింగమునకు రూప, రుచి, తృప్తి, గలవస్తువుల నర్పించియే తాననుభవింపవలెను. లింగార్పితముగాని పదార్థమును సేవించకూడదు. (శివార్పితమను రహస్యమును దెలియజాలని కొందరు శివనిర్మాల్యమును గూర్చి కుతర్కము గావింతురు గాన నట్టివారు కేవలమూఢులనియే దీనిభావము

వీరలైంగోపనిషత్తునందు:—

౩౭ అలింగం యోధత్తే సోఽహమేవ। తదధీహిద్వివిధం లింగంఇష్టం ప్రాణంచ। యదక్షరం పరబ్రహ్మ తత్సూత్రమితి ధారయేత్। ధారణాదస్య సూత్రస్య నోచ్ఛిష్టం నాశుచిర్భవేత్............అశిష్యాయ నదాతవ్యమ లింగానా మదర్శనమలింగానామసాయుజ్యం। చతుర్వర్ణానాం లింగం మనుతే

సపాతకేభ్యః పూతోభవతి రుద్రమంత్ర జాపీభవతి। సముక్తో భవతి.........
సద్యోజాతముఖమాసీత్ రేణుకాచారా రాధ్య ఉద్భవతి। వామదేవ ముఖమాసీత్ దారుకాచార్యారాధ్య ఉద్భవతి। అఘోరముఖమాసీత్ ఘంటాకర్ణ గణేశారాధ్య ఉద్భవతి। తత్పురుష ముఖమాసీత్ ధేనుకర్ణ గణేశారాధ్య ఉద్భవతి। ఈశాన ముఖమాసీత్ విశ్వకర్ణ గణేశారాధ్య ఉద్భవతి। వేదాగమ సంప్రదాయ మహేశ్వర తత్త్వవిత్పంచా చార్యేభ్యో దీక్షితః లింగ స్పర్శనః సపవాహానం॥

శివలింగధారి శివుడే, అట్టి ఇష్టప్రాణరూపమగు లింగము నుపాసింపుము. ఇయ్యది శాశ్వతబ్రహ్మమనియే శివసూత్రమును (లింగమును) ధరించ దగును. ఈ సూత్రమును సూతకాదులయందు అశుచియని భావించకూడదు. శివార్పిత మును ఉచ్ఛిష్టమన జనదు. శిష్యభావ శూన్యునకు లింగము నీయ వలదు. అలింగులకు సాయుజ్యముక్తిలేదు లింగధారి పాపముల నెగజిమ్మి, రుద్రమంత్ర మును జపించి, ముక్తుడగుచున్నాడు. సద్యోజాత, వామదేవ అఘోర, తత్పురుష, ఈశానములనంబడు శివపంచముఖములనుండి శ్రీజగద్గురు రేణుకాచార్యారాధ్య, దారుకాచార్యారాధ్య, ఘంటాకర్ణ గణేశారాధ్య, ధేనుకర్ణ గణేశారాధ్య, విశ్వకర్ణ గణేశారాధ్యులను పంచాచార్యులు క్రమముగ నుద్భవించిరి. వేదాగమ సంప్రదాయముల నరసి పంచాచార్య పరంపరాగత గురువుల వలన దీక్షనుబొంది శివలింగమును ధరించి పూజింపవలెను. మాహేశ్వర తత్త్వకోవిదుడైన వాడే నేనని పరశివుడు బోధించెను.

౩౮ లింగాంగశోభా మోక్షమార్గైకనిష్ఠాః
లింగాంగ సామరస్యా చ్చ శరీరే లింగధారణాత్
నియమేనైవ ధృత్వా ముక్తాస్సంసార బంధనాత్॥ హంసోప ని॥

లింగధారణము వలననే సంసార బంధము వదిలి మోక్షము లభించు చున్నది. కనుక లింగాంగసామరస్యముకొరకు శరీరముపైన స్థూలలింగమునుధరించవలెను.

౩౯ అమృతస్య దేవధారణో భూయాసం
శరీరం మే విచర్షణం జిహ్వా మేమధుమత్తమా
కర్ణాభ్యాం భూరి విశ్రువం బ్రహ్మణః కోశోఽసి
మేధయాపి హితః శ్రుతం మే గోపాయేతి। తైత్తిరీయ।

మోక్షమునకై శివరూపమైన శివలింగధారణముగల వాడనగుదును. నాయొక్క

శరీరము పాపరహితమైనది. యగుగాక, నానాలుకయు అతిమధుర భాషణము గలదగుగాక, నాయొక్క చెవులచేత శివజ్ఞానమునే వినెదను. శివుడు ఉపలబ్ధాధిష్ఠానము గలవాడు. లౌకికప్రజ్ఞ చేత ఆవరింప బడినవాడను అయియున్న నాయొక్క శ్రవణపూర్వకమైయున్న భక్తి జ్ఞానాధికమును కాపాడుగాక.

ఇట్లు వేదాగమ పురాణేతిహాసోప నిషత్ప్రమాణములచే లింగధారణ మావశ్యకమనియు అదియే సంసారబాధమును ఛేదించి ముక్తి నిచ్చుననియు, యిది లేకున్న మనుష్యులు సంసారసాగరమునుండి తరించలేరనియు, బ్రాహ్మణాది సమస్త వర్ణములవారికి కూడ లింగధారణ మావశ్యకమనియు, వీరశైవులకు లింగాంగ సాయుజ్యమే జీవన రహస్యమనియు, చెప్పి లింగధారణము ప్రతిపాదింప బడినది.

లింగధారణార్చన సనాతనత్వము

బహు ప్రాచీనకాలమునుండి లింగారాధనము ప్రచారమునందు గలదు. వేదాగమోపనిషత్పురాణేతి హాసములందు గూడ వానియొక్క ప్రాశస్త్యము విస్తారముగ వర్ణింప బడి ది.

మహాభారత అనుశాసనపర్వము ౧౪ వ అధ్యాయమునందు

ఉపమన్యుమునియు శ్రీకృష్ణునకు

యస్య బ్రహ్మాచ విష్ణుశ్చ త్వం చాపి సహ దైవతైః
అర్చయేథాః సదాలింగం తస్మాచ్ఛ్రేష్ఠతమోహిసః॥ ౭౨

ఎవని (శివుని) లింగమును బ్రహ్మవిష్ణ్వాది దేవతలు మరియు నీవుకూడ ఎల్లప్పుడు పూజించుట గలదో అట్టి శివుడు సర్వోత్కృష్టుడే యగును అట్టి శివలింగ పూజయే సర్వాభీష్ట ప్రదము

యాజ్ఞవల్క్య ఇతిఖ్యాత ఋషిః పరమధార్మికః
ఆరాధ్య స మహాదేవం ప్రాప్తవా నతులం యశః॥ ౭౩
వేదవ్యాసశ్చ యోగాత్మా పరాశరసుతో మునిః
సోపిశంకర మారాధ్య ప్రాప్తవానతులం యశః ౭౪

పరమ ధార్మికుడయిన యాజ్ఞవల్క్యుడను సుప్రసిద్ధ ఋషియు మహాదేవుని -ంచియే అసదృశమైన కీర్తిని పొందెను; పరాశరుని పు[illegible]డైన వ్యాస

మునియుకూడ శంకరు నర్చించియే అనన్య సాధారణ కీర్తిని సంపాదించెను. ఈ మొదలయిన వాక్యములను ఉదాహరించినవాడై శివలింగపూజా ప్రభావమును బోధించెను. అటులే లింగపూజయే శివానుగ్రహ ప్రాప్తికి ఉత్తమోపాయమని

"సర్వభూతభావం జ్ఞాత్వా లింగమర్చయతి ప్రభోః
తస్మిన్నభ్యధికాం ప్రీతిం కరోతి వృషభధ్వజః॥

ఎవడు శివుడు సర్వభూతమయుడని భావించి, లింగరూపుడయిన ఆ పరమాత్మని భక్తిచేత న ౦ంచునో, అతనిని వృషకేతనుడయిన ఆ శివుడు అతిశయముగా ప్రీతించుచున్నాడు యని మహాభారత ద్రోణపర్వము అధ్యాయమునందు వ్యాసమునియు కంఠోక్తిగా చాటుచున్నాడు. ఇదే అభిప్రాయమును ఆ మహాఋషియే శివమహాపురాణ విద్యేశ్వర సంహితయందు

న లింగారాధనాద త్పుణ్యం వేదచతుష్టయే
విద్యతే సర్వశాస్త్రాణామేష ఏవ వినిశ్చయః॥ ౩౧

లింగపూజకు సమానమైన పుణ్యము మరొకటి లేదని నాలుగు వేదములు జెప్పుచున్నవి. ఇట్లు శాస్త్ర నిశ్చయము గలదని చెప్పి యున్నారు మరియు భాగవత దశమస్కందము ౬౮వ అధ్యాయమునందు

ఆరాధ్య దేవదేవేశం శంకరం లోకశంకరం
తపసాతోష యిత్వా తం కైలాసగిరివాసినమ్
రు ౹ణ్యాం తనయం లేభే దగ్ధకామం పునర్హరిః॥

కృష్ణుడు సకలదేవతాసార్వభౌముడును, లోకమునకు సుఖము గలుగజేయువాడు కైలాసనివాసియు నయిన శంకరుని పూజించుటచే తపస్సుచేత సంతోషింపజేసి దహింపబడిన తన కొమారుడయిన మదనుని మరల రుక్మిణిపొందెననియు చెప్పబడినందున శివపూజా సనాతనత్వము వెల్లడియగుచున్నది.

లోకవిఖ్యాతులయిన వ్యాసమహాఋషులు శివభ ని వెల్లడి జేయుటకై తను పేరుచేత "వ్యాసేశ్వర" మను శివ లింగమును స్థాపించి, తాము ఘంటాకర్ణ శివాచా ల శిష్యులై లింగధారణ మహాత్మ్య ము నానాక్షేత్రములగా బోధించిరి. భరతఖండమునందు గల ప్రాచీన దేవతల యొక్క మూర్తులను
36 శోధక దృష్టిచేత పరిశీలించిన, ప్రతిదేవతయొక్క హస్తమునందుగాని ం ము నందుగాని లింగధారణమున్నట్లు కనబడుచున్నది. భరతఖండమునందు అ త్యంత

ప్రసిద్ధములనబడు పండరు పురమునందుగల విఠోబనామకమైన విష్ణుమూర్తి యొక్క మస్తకమునందునూ, బార్శీపట్టణమునందు ప్రకాశించుచున్న భగవంత నామకుడయిన విష్ణుమూర్తియొక్క మస్తకమునందునూ బళ్లారి మండలమునందు నరసింహదేవుని గుట్టయందు శోభించుచున్న నృసింహ మూర్తియొక్క హస్తమునందును లింగధారణముండుట లోక ప్రసిద్ధమే యై యున్నది.

లక్ష్మ్యాది శక్తయస్సర్వా శ్శివ భావ విభావితాః
ధారయంత లికాగ్రేషు శివ లింగ మహర్నిశం ॥

అను సిద్ధాంత శిఖామణియొక్క ప్రమాణముచేత, లక్ష్మి మొదలయిన సమస్త శక్తి గణముకూడ లింగధారణయుక్తులై యుండిరని స్పష్టమగుచున్నది. ఈవిషయమునందు శక్తిపీఠములలో అత్యంత సుప్రసిద్ధమైన కొల్లాపురము మహాలక్ష్మియొక్క మస్తకము నందునూ, కాశ్మీరదేశము నందుగల శారదాదేవి యొక్క మస్తకమునందును, తులిజాపురము భవానియొక్క మస్తకమునందును, కంచికామాక్షియొక్క మస్తకమునందునూ, కాశీ విశాలాక్షియొక్క మస్తకము నందును, ఇప్పటికి శోభించు చున్న లింగధారణమే బలమైన సాక్షియైయున్నది. దీనివలన లింగధారణము దేవానుదేవతలకునుమాన్యమనియే తెలియును జగత్తునందు తమ తపః ప్రభావముచేతను, మహిమ ప్రభావముచేతను జ్ఞానప్రభావముచేతనూ, వైరాగ్యప్రభావముచేతనూ, అసాధారణమైన కీర్తిని సంపాదించి ఇప్పటికి కీర్తికాయులై ప్రకాశించుచున్న అగస్త్య, గౌతమ, దూర్వాస, దధీచి, సానంద, వ్యాస, కశ్యప, ఉపమన్యు, హారకంఠులను మొదలైన అసంఖ్య మహాఋషులుకూడ లింగధారణమహిమను తెలిసికొని శ్రీజగద్గురువుల నాశ్రయించి లింగధారణమును పొంది, వారివలన లింగాంగ సామరస్య రూపజ్ఞానములన్ను సంపాదించుకొని ముక్తులైన విషయము పాశుపత తంత్రము, కాశీఖండము, శ్రీశైలఖండము, మొదలైన గ్రంథములయందు విశేషముగా వర్ణింపబడియున్న . లోకప్రసిద్ధులైన ఈ మహర్షులేగాక నల, కకుత్స, పురూరవ యను చక్రవర్తులుకూడ లింగధారణ సంపన్నులై యుండిరనియు, ఆ కాలము నందు భరతఖండమంతయు శివమయమై యుండెననియు అనేక గ్రంథావలోకనమువలన గోచ మగుచున్నది.

చతుర్వేదాః లింగం ధారయంతి
ఋషయః శివలింగం ధారయంతి
అజహరయ శ్శివలింగం ధారయంతి
సురేంద్ర దైత్యాశ్శివలింగం ధారయంతి
తస్మాద్దేవా శ్శివలింగం ధారయంతి ॥ అధర్వణే.

చతుర్వేదములు, ఋషులు, బ్రహ్మ విష్ణ్వాదులు, సురులు, ఇంద్రాది దేవతలు, మరియు దైత్యులు అందరు శివలింగమును ధరించిరని అధర్వణవేదమందు గలదు.

ధారయేద్యస్తు హస్తేన లింగాకారం శివంసదా
తస్య హస్త తం సిద్ధం మత్ప్రదం సంపదాం పదం॥
బ్రహ్మవిష్ణు సురేంద్రాది దేవతాః పరమోమునిః
శిరోభిర్ధారయేత్యేతే శివలింగ మహర్నిశం॥
అక్షపాదాదయ సర్వే శక్త్యస్సర్వదాముదా
ధారయంతి శిఖాగ్రేషు శివలింగం చ సాదరం॥
వినిర్భిద్య సదా గాత్రే వివరే లోహపాత్రకే
శివలింగం వినిక్షిప్య పూజయంతి చ రాక్షసాః॥
కంఠేషు హార కంఠోపి మునయో మానవస్తదా
సర్వదా శివలింగంతు ధారయంతి యజంతి హి॥ వాతూలాగమే.

బ్రహ్మవిష్ణ్వాది దేవతలు శివలింగమును, శిరస్సునందు, ఇంద్రాదులు శిఖాగ్రము నందు, రాక్షసులు లోహపాత్రమునందు పూజించి దేహమునందును, మరియు మునులు మానవులు కంఠమునందును ధరింతురు మరియు పూజింతురు యని బ్రహ్మాది మానుష్య పర్యంతము లింగ ధారణము చెప్ప బడినది. మరియు

ఏవం సురాస్సగంధరా ప్సరసోరగ రాక్షసాః
పూజయంతి సదాకాలం ఈశానం సురనాయకం॥
సర్వం లింగమయం లోకం సర్వం లింగే పతి ష్ఠితం
తస్మాత్సంపూజ్యతేలింగం యదిచ్ఛేత్సిద్ధి మాత్మనః ॥

యీ ప్రకారముగా దేవతలు, గంధర్వులు, అప్సరసలు, ఉరగులు, రాక్షసులు, యెల్లప్పుడు సురనాయకుడయిన ఈశ్వరునినే పూజించు చుండిరి. సమస్తము లింగమయమైనది. కనుక ముముక్షువులు శివలింగమునే పూజించ వలయును.

బ్రహ్మా విష్ణు స్తదాశక్రో లోకపాలాశ్చ దేవతాః
లింగార్చన రతోఽహేతోః మానుషేషు చ కాకథా॥ లింగ పు॥

బ్రహ్మ, విష్ణు, ఇంద్ర, దిక్పాలకాది సమస్త దేవతలు లింగార్చన నిరతులై అగ్రగణ్యులయిరి. కనుక మనుష్యులు కూడ తల్లింగార్చనమే చేయవలయును.

బ్రహ్మాది స్తంభ పర్యంతం సిద్ధి యోగముదాహృతం
లింగార్చన విహీనానాం కుతోమోక్షః కుతోవిధిః॥

లింగార్చన లేక బ్రహ్మాదుల కెవరికైనను మోక్షము సిద్ధింపదు.

రౌద్రం సమభ్యర్చ్య హి లింగమాదౌ
శిలామయం చారు హరిస్తు భక్త్యా
సుదర్శనం వైష్ణవ మాప్యమగ్ర
మమా ప్తవాన్ ఏష పరం పదం యత్॥ బ్రహ్మ కైవర్తమ్.

పూర్వకాలమునందు హరియు అత్యంత భక్తిచేత రుద్రస్వరూపమైన శివలింగమును పూజించి సుదర్శనమును వైష్ణవమును, పరమ పదమును బొందెను.

రౌద్రం లింగం మహావిష్ణు భక్త్యా శుద్ధం శిలామయం
చారుచిత్రం సమభ్యర్చ్య లబ్ధవాన్ పరమం పదం॥ పరాశర పు.

అను వాక్యములచేత విష్ణువుయొక్క లింగార్చనమే బోధింపబడినది. మరియు

బ్రహ్మ సర్వజగత్కర్తా యస్య లింగార్చనే నతు
భారతీ మాప్తవానాశు సపూర్వాం సర్వచేతనైః
యస్యలింగం సమభ్యర్చ్య మరుతస్సకలా అపి
లబ్ధవంత శ్శ్రియం పూర్ణా మిత్యేషా శాశ్వతీ శ్రుతిః॥ బ్రహ్మాండ॥

జగత్కర్తయైన బ్రహ్మయు ఆ శివలింగమును పూజించి భారతిని పొందెను, సమస్త దేవతలు లింగమును పూజించి పూర్ణ శ్రేయస్సును పొందిరి

విష్ణుబ్రహ్మాదయోదేవా మునయో గౌతమాదయః
ధారయంతి సదాలింగము త్తమాంగే విశేషతః॥
క పాత్రి భరద్వాజ నారదాది మహర్షయః
ధా యంతి సదాలింగము త్తమాంగే విశేషతః లింగ పు॥

బ్రహ్మ విష్ణ్వాది దేవతలును, గౌతమ కశ్యప భరద్వాజ, నారదాది మహాఋషులును, తమ ఉత్తమాంగమునందు ఎల్లప్పుడు లింగమును ధరించుచుందురు.

బ్రహ్మవిష్ణుశ్చ రుద్రశ్చ ఈశ్వరశ్చ సదాశివః
ఇంద్రాది లోక పాలాశ్చ సాధ్యాశ్చైవ మరుద్గణాః
విశ్వామిత్రో వశిష్టశ్చ కణ్వోగౌతమ ఏవచ
అష్టావక్రో దధీచిశ్చ శైబ్యశ్శాండిల ఏవచ।
ఏవమన్యే మహాత్మానో మునయో బ్రహ్మవాదినః
లక్ష్మ్యాదా శక్తయశ్చాపి మునిపత్న్యః పతివ్రతాః।
లింగధారణ సంయుక్తాః లింగవ్రత పరాయణాః
స్థూలాంగే లింగసంయోగ విభేదే మ నోత్సుకాః ఉపరమ్యాహనే.

బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఈశ్వర, సదాశివ, ఇంద్రాది లోకపాలకులు, సాధ్యులు, దేవతలు, విశ్వామిత్ర, వశిష్ట, కణ్వ, గౌతమ, అష్టావక్ర, దధీచి, శైబ్య శాండి ల్యాది మహాత్ములు, మునులు, బ్రహ్మవాదులు, లక్ష్మ్యాది శక్తులు, ముని పత్నులు, పతివ్రతలు, లింగధారులై లింగవ్రత పరాయణులై యుండిరి. అక స్మాత్ లింగచ్యుతి గలిగిన ప్రాణత్యాగము జేయుచుండిరి. అనగా లింగమును తమ ప్రాణముగా భావించుచుండిరి.

లింగస ధారణం పుణ్యం సర పాప ప్రణాశనం
ఆదృ మునిభిస్సర్వై రాగమార్థ విశారదైః।

సర్వాగమార్థములను దెలసిన అనేక ఋషులచేత స్వీకరింపబడినదియు, సమస్త పాపములను నశింపజేయునదియు నయిన ఈ లింగధారణము నిజసుఖమును నిచ్చు నట్టి సామర్థ్యము గలది. కనుక లింగధారణము వలన మహాపుణ్యము లభించు నని స్పష్టముగాజెప్పి లింగధారణ సనాతనత్వము ప్రకటింపబడినది.

ఇంద్రనీల మయం లింగం విష్ణుః పూజయతే సదా
బ్రహ్మమణి మయం లింగం పూజయత్యనిశం శుభం ౨౦
ఇంద్రో రత్నమయం లింగం చంద్రః శుక్తి మయం తథా
భానుస్తామ్ర మయం లింగం పూజయత నిశం సుఖం ౨౨
రాజ్యం లింగం కుబేరశ్చ పాశాలక్తమేవచ
యమో నీలమయం లింగం రాజ ంనైరుతిస్తదా।
కాంస్యం పవనోలింగం అర్చ యత్యనిశం విభో।। వి.౮౦ స్కాందే ౨౩

విష్ణువు ఇంద్రనీలమయ లింగమును, బ్రహ్మమణిమయ లింగమును, ఇంద్రుడు రత్నమయలింగమును, చంద్రుడు శుక్తిమయ లింగమును, సూర్యుడు తామ్రమయ లింగమును, కుబేరుడు సువర్ణమయలింగమును, వరుణుడు లక్కమయ లింగమును, యముడు నీలమయలింగమును, నైరుతి రజితమయ లింగమును, వాయువు కుంకుమలింగమును పూజించుచుండిరి.

ఏవం తే లింగితాస్సర్వే లోకాపాలాస్సవాసవః
తథాసర్వేపి గంధర్వాః పాతాలే కిన్నరైః సహ॥

ఈ ప్రకారము సమస్త దేవతలు గంధర్వులు, యక్ష గరుడ కిన్నర కింపురుషాదులందరు లింగవంతులై యుండిరని సిద్ధమగుచున్నది. ఈ స్కాంద పురాణానుసారముగనే లింగపురాణమునందు కూడ లింగధారణ పూజాదుల వర్ణన విశేషముగ జెప్పబడినది. ఉదాహరణా ము ఈదిగువశ్లోకములు వ్రాయబడుచున్నది.

శివధ్యానరతోభూత్వా శివలింగాంగ సంయుతః
శివేతర పరిత్యాగీ ధ్యా న యోగస ఉచ్యతే॥
యథాబాహ్యే శివం ధృత్వా పూజాం కుర్వంతి మానవాః
తథాహృది ప్రసన్నశ్చేధ్యానం యోగస్స ఉచ్యతే॥ వీరాగమే
ఉరస్థలే హరిర్లింగం ధృత్వామూర్ధ్ని పితామహః
లింగస్థం మాం సమారాధ్య స్వం స్వం పదమవాపతుః॥
మల్లింగ మస్మకాద్యాగే ధృత్వా శక్రపురోగమాః
దేవా మాం లింగ మధ స్థం సంపూజ్య స్వం పదం యయుః॥
లక్ష్మీ సరస్వతీ ముఖ్యా దేవ్యో మల్లింగ మాదరాత్
ధృత్వా నిజాంగే తల్లీన భావాజగ్ముః పరం సుఖమ్॥ శంకరసం॥
అథరామగిరౌరామః పుణ్యేగోదావరీతటే
శివలింగం ప్రతిష్ఠాప్య కృత్వా పూజాం యథావిధి
భూతిభూషిత సర్వాంగో రుద్రాక్షా భరణైర్యుతః॥ శివగీత॥
దేవదేవస్య చింతాత్మా అజయోవిష్ణురవ్యయః
సర్వరూపం భవం జ్ఞాత్వా లింగేర్చయతి తం ప్రభుం॥ భారత॥ద్రో.

కారణ పురుషులైన విష్ణాదు । రామకృష్ణులకుకూడ లింగధారణ పూజావిధులు

జెప్పబడి యున్నవి. మరియు వాల్మీకి రామాయణమునందు యుద్ధకాండము సర్గము ౧౨౬ యందు రాములవారు జానకితో ఇట్లనుచున్నాడు.

అత్రపూర్వం మహాదేవః ప్రసాదమకరోద్విభుః
ఏతత్తు దృశ్యతే తీర్థం సాగరస్య మహాత్మనః ౨౧
సేతుబంధ ఇతిఖ్యాతం త్రైలోక్యేన చ పూజితం
ఏతత్పవిత్రం పరమం మహాపాతక నాశనం॥ ౨౨

ఓ సీతా! ఏ జగదీశ్వరు డగు మహాదేవుని పూజించి రావణాసురుని జయించి నిన్ను దేగలిగితినో, అట్టి రామేశ్వరక్షేత్ర మియ్యదియే! ఇది సర్వపాతక సంహార కారియైన పరమపవిత్రమైన సేతుబంధక్షేత్రము. ఇటనే శివుడు ప్రసన్నుడై వరము లొసంగి నన్నుద్ధరించెనని రాముడు వచించుచున్నాడు.

యత్రయత్ర సయాతిస్మ రావణో రాక్షసేశ్వరః
జాంబూనదమయం లింగం తత్రతత్రస్మ నీయతే॥ ౪౨
బాలుకావేది మధ్యేతు తల్లింగం స్థాప్యరావణః
అర్చయామాస గంధాద్యైః పుష్పైశ్చాగరుగంధభిః॥ వా. రా.

రాక్షసులకు రాజైన రావణుడు దిగ్విజయ యాత్రా సమయము నందు ఎక్కడెక్కడ వెళ్లుచుండెనో అక్కడక్కడ సువర్ణ నిర్మిత శివలింగమును వెంట గొని పోవుచుండెను. ఇసుక వేదిక నిర్మించి దానిపై సువర్ణలింగమును స్థాపించి గంధపుష్ప ధూపదీపాదులతో పూజించుచుండెననికలదు.

త్రిలింగ స్వరూపము.

శివలింగ స్వరూపంతే వక్ష్యామి శృణుపార్వతి
ఇష్టలింగం ప్రాణలింగం భావలింగ మితి త్రిధా॥ ౨౩
దీక్షా విధానాద్గురుణా యల్లింగం ప్రతిపాదితం
మంత్రోపదేశ సహిత మిష్టలింగ ముదాహృతం॥ ౨౪
తత్రదేహేంద్రియగుణః శివార్పిత నిజాంతరః
ఏ మనోలీనం ప్రాణలింగం తదుచ్యతే॥ ౨౫
జా దా నాసు జ్యోతిర్లింగైక్య మానసం
అజ్ఞా నివృత్తం స్మా ద్భావలింగం తదుచ్యతే॥ సూక్ష్మాగమే॥

శివుడు ఇష్ట, ప్రాణ, భావములను త్రి లింగములయొక్క స్వరూపమును పార్వతికి బోధించి యున్నాడు. దీక్షాకాలమునందు సద్గురువు మంత్రోపదేశముచేత ఏలింగ మును శిష్యునకు ప్ర దించుచున్నాడో ఆలింగమే ఇష్టలింగమన బడుచున్నది. దేహసంబంధ కర్మజ్ఞానేంద్రియములను శివార్పణబుద్ధిచే నిగ్రహించి శివునియందే మనస్సు లయించుటమే ప్రాణలింగము. మరియు జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థల యందు మనస్సు జ్యోతిర్లింగము నందు లీనమైయుండ అజ్ఞాన నివృత్తి దేనితో గలుగుచున్నదో అదియే భావలింగము. అనగా గురుదత్తమైనదే ఇష్టలింగము, జీవమే ప్రాణలింగము, ఆ యే భావలింగమని అవగతమగు చున్నది.

త్రివిధ లింగ ధారణము.

లింగధారణము నిరుపాధికము, సోపాధికమనియు రెండువిధము లైనది. దానిలో నిరుపాధిక లింగధారణము అంతర, బాహ్య మనియు రెండుభాగములై సోపాధిక లింగధారణము బాహ్యమనియు ఒకే విధమైనది.

౧. అంతర్లింగ ధారణము-

చిద్రూపం పరమం లింగం శాంకరం సర్వకారణం
యత్తస్య ధారణం చిత్తే తదాంతర ముదాహృతం॥

అను ఆగమవచన ప్ర కారము సకల విశ్వోత్పత్తికి కారణమై సచ్చిదానందాత్మక మై యున్న, శివసంబంధమైన యే మహాలింగము గలదో దానిని తన హృదయ కమలమునందు ధ్యాన రూపముచేత ధరించుటయే నిరుపాధికమైన అంతర్లింగ ధారణమని చెప్పబడినది.

౨ నిరుపాధిక బాహ్యలింగ ధారణము:- స్త్రీ మొదలగు ఏ వస్తువు లను చూచినను ఆ రూపవస్తువుల నామరూపములను తీసివేసి ... భావి ... రూపముచేత అది లింగమే మని తలిసి ఈ సకల జగత్తు ... నామ ... ను వదలి మిగిలిన పరిపూర్ణ మహాలింగము ... ధారణము యుటయే నిరుపాధిక బాహ్యలింగధారణము

3 సోపాధిక బాహ్యలింగ ధారణము:- స్ఫటికశిల శ్రీ ... పర్వతశిల - చం కాంతశిల - సూర్యకాంతశిల - వీనిచే నిర్మితమైన ... లింగమును, పరీ ంచి శిల్పిశాస్త్ర ప్రకారము పంచసూత్రములచేత సలక్షణమైన

స్నానాద్యభిషేకముల చేత పరిశుద్ధమైన శివజీవ కళలతో కూడి గురువుచే ఇష్టలింగమును ధరించుటయే సోపాధిక బాహ్య లింగధారణమనిగణింపబడి కనుక లింగధారణము స్థూల, సూక్ష్మ, కారణములని మూడు ప్రకారములు.

స్థూలలింగము.

ఇష్టపూజనం స భక్తానాం అనుయచ్ఛతి సర్వదా
ఇష్టలింగమితి ప్రాహ తస్మా దాథర్వణీ శృతిః॥

యనునట్లు ఈ స్థూలలింగము తనభక్తులకు సదా కోరినవస్తువులను భాగ్యోదయము మును గలుగజేయుననియు, అథర్వణశృతి దీనినే ఇష్టలింగమనియు చెప్పుచున్నది.

ఇష్టి - యనగా పూజా - యేవస్తువయొక్క పూజచేత తన ఇష్టమనోరథము పూర్ణము కాగలదో అదియే ఇష్ట లింగమనబడును. గురువుచే యను గ్రహింపబడిన విశేష జ్ఞాన యోగము చేత తన సమస్త క్రియలు ఇష్ట లింగము నందే అణగు చున్నవి కనుక దీనినే క్రియా లింగమని శివాగమజ్ఞులైన వీర శైవులు చెప్పుదురు. దీనిస్వరూపము:- యిది దేహలింగమై మరియు స్థూలతత్త్వమై క్రియా రూపమై ఆనందరూపమై యుండును. దీనియందు పీఠము, కటి, వృత్తము, గోముఖము, నాళము, గోళకములను ౬ కళలు గలవు.

నమః పీఠమితి ప్రోక్తం శికారం మధ్యమీరితం
వాకారం గోముఖం వృత్తం యకారం గోలకం స్మృతం॥
ఓంకారం లింగమాఖ్యాతం షడ్వర్ణం లింగముచ్యతే। సి. సారావళి.

నమకారములే పీఠము. శికారమే నడుము. వకారము గోముఖము వృత్తము. యకారము గోలకము. ఓంకారమే లింగము. ఇట్లు షడక్షరములే లింగ స్వరూపమైనవి.

ఇవి క్రమముగా- భక్త, మహేశ, ప్రసాది, ప్రాణలిం , శరణ, ఐక్యమను ఆరు అంగస్థలములను నకారాది ప్రణవాంతము షడక్షరములను, ఆచారలింగ, గురులింగ, శివలింగ, జంగమలింగ, ప్రసాదలింగ, మహాలి గములను ౬ ప్రకారముల లింగస్థలములను, చూపెట్టుచున్నది మరియు ఠమే ఇష్టలింగమై నాళమే ప్రాణలింగమై, గో కమే భావలి గమై యుండును. అటులే నాళమే శక్తిస్వరూపమై గోళ మె శివ స్వరూపమై యు డును. ఈ శివశక్తులచేత కూడిన

ఇష్టలింగమునందు శిలా (పృథ్వి) తత్వము గలిగి దానికి నీలవర్ణమైన కంథియు ఆచ్ఛాదనమై యుండును.

లింగధారణ స్థలములు.

తల్లింగం దాపయేచ్ఛిష్య ప్రాణలింగ మిదంతవ
ఏకముక్తస్తదాలింగం నకదాచిద్వియోజయేత్॥
ఉత్తమాంగే గలేవాపి కక్షేవక్షస్థలే పివా
తథాహస్తతలేవాపి ప్రాణలిగం ధరేత్సుధీః॥
నాభౌచ హృథయే మూర్ధ్ని సర్వావస్థాసు సర్వదా
శ్రీలింగధారణం కుర్యాద్దేవి నిత్యం మమప్రియః॥ వీ.మా.ఆచా.సం॥

శిరస్సు, కంఠము, బాహువు, వక్షస్థలము, హస్తము, నాభి, హృదయము, వీటియందు లింగమును ఎల్లప్పుడు ధరించవలయును. ఎన్నటికిని లింగమును వదిలి యుండగూడదు.

బాహ్యలింగార్చన క్రమము.

మునేవక్ష్యే విశేషేణ శ్రుణులింగార్చన క్రమం॥ ౧౪౨
పూజోపచార విధినా షట్త్రింశద్భేద మీరితం
పూజాద్వాదశధా ప్రోక్తా శివసిద్ధాంత తత్పరైః ౧౪౩
ఉపచారా స్తథాచైన చతుర్వింశద్విదాః స్మృతాః
విభూత్యభ్యుక్షణం లింగే కరణం స్వపనస్యచ॥ ౧౪౪
అంగార తాపనంచైవ ధూప సంజీవనం తతః
ధూపప్రసారణం చైవ తతో గంధావతంసనం॥ ౧౪
అక్షతారోపణం చైవ పుష్పోపహారణం తతః
దీపప్రకాశనం చైవ నైవేద్యాన్న సమర్పణం ౧౪౬
తాంబూల స్వప్రదానంచ వస్త్ర ప్రావరణం తతః
ఏవం ద్వాదశధా ప్రోక్తా శివలింగార్చన క్రియా। ౧౪౭
ఆవాహనాసనార్ఘ్యాణి పాద్యమాచ మనంతతః
యజ్ఞోపవీత మాల్యాను లేపనాభరణానిచ॥ ౧౪౮

ఛత్రంచ చామరం చైవ తాలవృంతంచ దర్పణం
ఘంటా శంఖంచ గీతంచ వాద్యం నృత్తం ప్రదక్షిణం॥ ౧౪౯
నమస్కారః స్తుతిర్యాచ్నా విజ్ఞప్తిస్తు విసర్జనం
ఇత్యేవముపచారాశ్చ చతుర్వింశద్విధాః స్మృతాః॥ ౧౫౦
సమర్చనోపచారాణాం షట్త్రింశద్ భేదతః
షట్త్రింశత్తత్వమయ్యేషా శైవీ శ్రుతి స్థితిః ౧౫౧
అథార్చనోపచారాణాం యోగక్రమ ఉదీర్యతే
భస్మస్నానాదిభిః శుద్ధీ కరణం విధివత్తతః॥ ౧౫౨
సంవిత్పంచాక్షరీమంత్రానుష్ఠానం తత ఆసనం
కరాబ్జ పీఠరూపేణ తత ఆవాహనం పరం॥ ౧౫౩
ఆనీయాంగ ల్లింగం ప్రవేశ స్తత్కరస్థతే
విభూతభ్యుక్షణం నిత్యం సమంత్రక మనంతరం॥ ౧౫౪
అర్ఘ్యాది శైవ సామాన్యం తతఃస్నపన కర్మచ
అంగారతాపనాదీనిదశచోక్తాని పూర్వవత్॥ ౧౫౫
తతో యజ్ఞోపవీతాది విజ్ఞప్త్యంతా యథాయథం
విసర్జనం కరస్థస్య లింగస్యాంగే నివేశనం। ౧౫౬
ఏవం లింగార్చనం యస్తు కురుతే భక్తిపూర్వకం
తస్య పుణ్యఫలం సమ్యగ కర్తు నాలం చతుర్ముఖః ౧౫౭
లింగమధ్యే మహాదేవః సాక్షాన్నిత్యం వ్యవస్థితః
అనుగ్రహాయ లోకానాంతస్మాల్లింగం ప్రపూజయేత్॥ లింగపు॥౧౫౮

ఓ మునీశ్వరా! శివార్చనము పూజా మరియు ఉపచా ములచేత ముప్పది ఆరు ప్రకారములైనది. పూజ పదిరెండు ప్రకారములైనది. ఉపచారము ౨౪ ప్రకారములైనది, లింగమునకు విభూతి ప్రోక్షణము, లింగమునకు స్నానము, అగ్ని యొక్క ఉష్ణస్పర్శ, ధూపస్పర్శ, ధూపప్రసారణం గంధలేపనము, అక్షతారోపణా, పత్రపుష్పధారణ, దీపనీరాజన, నైవేద సమర్పణ, తాంబూలార్పణ, వస్త్రధారణ యని శివపూజ ౧౨ ప్రకారములు.

ఉపచారము ఆవాహన, ఆసన, అర్ఘ్య, పాద్య, ఆచమన, యజ్ఞోపవీత, పుష్పమాలికా, అనులేపన, ఆభరణ, ఛత్ర, చామర, వ్యజన, దర్పణ,

ఘంటా, శంఖ, గాన, వాద్య, నృత్య, ప్రదక్షిణ, నమస్కార, స్తుతి, ప్రార్థనా, విజ్ఞాపనా, విసర్జన, యని ౨౪ ప్రకారములైనది. అర్చనోపచారములు కూడి మొత్తము ౩౬ తత్త్వముల స్వరూపముగలదాయెను.

ప్రాణలింగము.

సర్వతత్త్వమయః ప్రాణ స్సర్వజ్ఞాన మయశ్శివః
అనయోర్యోగమేవైతత్ప్రాణ లింగమిహోచ్యతే।

యను వీరాగమ వచన ప్రకారము స లతత్త్వ మయమైన జీవమే ప్రాణమన బడును. తత్త్వాతీత జ్ఞానమయుడే శివుడనబడును. అథవా జ్ఞానముచేత తెలియ దగిన వస్తువే చేతనమయమైన లింగము ఆలింగమును దెలియు శక్తియే జ్ఞానమే) ప్రాణమైయున్నది. అనగా శివలింగమునందు మన ంచుటమే ప్రాణ లింగము అథవా హృదయ కమలమందు యేది మనోభావముల కగోచరమై సత్స్వరూపముచేత యుండునో అది ప్రాణలింగ మనబడును. ఈ లింగము చిద్రూపమై మంత్రస్వరూపమై యుండును. ఈ చిద్రూపు యోగులకు మాత్రము కాన్పించును కనుక ఇది స్థూల లింగమనబడును. మరియు ఇది దేహము నందుండుటమువలన అంతర్లింగ మనబడును.

బిందుస్వరూపామల మూలపీఠం
నాదస్వరూపం స్ఫురదూర్ధ్వ పీఠం
కలాత్మ తిర్య త గోముఖాఢ్యం
చిద్రూపలి గం హృదయాబ్జ సంస్థం॥

హృదయ మలమునందు ీరూపముగా వెలుగుచున్న యేచిన్మాత్రము గలిగి దో అదేలింగము; ఆట్టిలింగమునకు బిందునాదములే మూలోర్ధ్వ పీ ములు, కల రూపమే తిర్యగ్గత గోముఖము యను నట్లు నిరూపింపబడినది. ఈ రీతిగా హృత్కమలము నందు విరాజించుచున్న జ్యోతి ంగమే "సఏష ప్రాణ వ ప్రజ్ఞాత్మానందో౽జరో౽మృతః" కౌ-౩-౮ ప్రాణస్య ప్రాణమ్ బృ...౪-౪-౧౮) యను ప్రమాణాను సారముగా ముఖ్యప్రాణమని ప్ర ధ మైయుండు. అయినను దేహేంద్రియాదుల సంచలనమున కాధారభూతమైన ప్రాణవాయువునకు సహా ప్రేర మైనదై ంనున ప్రాణలింగమని చెప్పబడి ది.

అంతర్జ్యోతిర్లింగము యొక్క అనుసంధానరూపమైన అంతర్లింగ ధారణము ముముక్షువులయిన జనులకు విహితమైనది.

సమస్త జగదాత్మాపి శంకరః పరమేశ్వర
భక్తానాం హృదయాంభోజే విశేషేణ విరాజతే॥

సుఖమునిచ్చు పరమేశ్వరుడు (అనగా లింగము సకల జగత్తు యొక్క ఆత్మ స్వరూపమై యున్నను తనభక్తుల హృదయమునందు అధికముగా ప్రకాశించును.

శరీరమందు మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము వీటితో గూడిన అంతఃకరణము గలదు. అదే హృదయ కమలము. దీని యందే లింగ రూప పరబ్రహ్మము ప్రకాశించు చుండును.

విశుద్ధేషు విరక్తేషు వివేకిషు మహాత్మసు
శివస్తిష్ఠతి సర్వాత్మా శివలాంఛన ధారిషు॥

అను మహావాక్యముల ప్రకారము అత్యంత పరిశుద్ధాంతఃకరణము గల విరక్తు లందు ఆత్మానాత్మ వివేకము గల వారియందు, మహాత్ముల యందు భస్మ రుద్రాక్షాది శివలాంఛన ధారుల యందు సర్వాత్ముడైన పరమ శివుడు (మహా లింగము) ప్రకాశించు చుండును. అది మలినాంతఃకరణాలందు గానరాదు.

చిద్రూపం పరమం లింగం శాంకరం సర్వ కారణం
యత్తస్య ధారణం చిత్తే తదాంతరముదాహృతం॥

అను ఆగమ వచన ప్రకారము సకల విశ్వోత్పత్తి కారణమైన శివ సంబంధమైన మహాలింగమునే హృదయ కమలమందు ధ్యాన రూపమున ధరించుటయే నిరుపాధికమైన అంతర్లింగధారణమని చెప్పబడినది.

అవ్యక్తం కారణం లింగం అక్షరం పరమం పదం
సద్గుణం శుద్ధ విజ్ఞానం హృది పశ్యంతి యోగినః॥ యోగసారమ్.

లింగమవ్యక్తమైనది. చరాచరజగమునకు కారణమైనది నాశరహితమైనది. శ్రేష్ఠమైనది. సద్గుణ యుక్తమైనది. శుద్ధ విజ్ఞానము గలది. కావున మోక్షమునిచ్చు శివలింగమును యోగీశ్వరులు హృదయమునందు యోగ దృష్టిచే చూచెదరు.

అంతర్లింగము

ఒక సమయము నందు ఇంద్రాది దేవతలు విష్ణువును గురించి, ఓలక్ష్మీకాంతుడా నీవెల్లప్పుడు హృత్పంకజమందు శివలింగమునే సముపాసించు చుందువని చెప్పుటయే గలదు; కాని హృదుపాస్య వస్తువు లింగ రూపమైన దని మేమెట్లు తెలుసు కొనగలము? యని యడుగగా,

తతోఽవ్యయాత్మా స హరిః స్వహృత్పంకజ శాయినం
దర్శయామాస దేవానాం మురారిర్లింగమైశ్వరం ॥ వామన పు॥

అనంతర మవ్యయాత్ముడైన మురధ్వంసి యైన ఆవిష్ణువు తన హృదయము నందు విరాజించుచున్న ఈశ్వర సంబంధ లింగమును దేవతలకు చూపించెను.

అపరిచ్ఛిన్నమవ్యక్తం లింగం బ్రహ్మ సనాతనం
ఉపాసనార్థమంతస్థం పరిచ్ఛిన్నం స్వమాయయా॥

అని శ్రీ రేణుక శివాచార్యులు నిరూపించినట్లు పరబ్రహ్మాభిన్నుడైన శివుడే హృదయారవిందము నందు లింగ రూపుడై వెలుగు చుండునని నిశ్చయము.

ప్రాణాపాన సమాఘాతాత్కంధమధ్యాద్యదుత్థితం
ప్రాణలింగం తదాఖ్యాతం ప్రాణాపాన నిరోధిభిః ॥

గురూపదేశ ప్రకారముగా యోగ మార్గము చేత మూలాధారమును బిగించి అపాన వాయువును ప్రాణవాయువుకు సంఘటింప జేసిన నాభి కంఠము వీటి మధ్యనుండి యేజ్యోతి ఉద్భవించునో అదే ప్రాణలింగమని శివయోగుల మతము.

ప్రాణేష్వంతర్మనసో లింగమాహుః ॥ అను అథర్వశిఖోపనిషద్వచన ప్రకారము ప్రాణములందు గల అంతస్థ మనస్సే లింగ మనియు, మరియు

ఊర్ధ్వం ప్రాణమున్నయత్యపానం ప్రత్యగస్య
మధ్యేవామన మాసీనం విశ్వదేవా ఉపాసతే ॥

అను కఠవ పనిషద్వచనము ననుసరించి ప్రాణాపాన వాయువుల మధ్య ఆశీనుడైన విశ్వదేవుడైన ప్రాణలింగమును పూజించవలెనయు,

ప్రాణో యత్ర లయం యాతి భాస్కరే తుహినం యథా
తత్ప్రాణలిగముద్దిష్టం తద్ధారీస్యాత్తదాకృతిః ॥

సూర్యుని యందు మంచు అడగి పోవునట్లు యే నమందు ప్రాణవాయువు లీన

మై యుండునో అదే ప్రాణ లింగమని చెప్ప బడినది. ఆ ప్రాణలింగాను సంధానము గల పురుషుడే ప్రాణ లింగ స్వరూపుడగును.

జ్ఞానినాం యోగయుక్తానామంతస్స్ఫురతి దీపవత్
చిదాకారం పరబ్రహ్మ లింగమజ్ఞైర్నభావ తే॥

యోగసాధన సంపన్న శివయోగులకు స్ఫురణమైన, పరబ్రహ్మమయమైన ఆ ప్రాణలింగము హృదయ కమలమునందు దీపము వలె ప్రకాశించు చుండును.

హృదయే బ్రహ్మ సోమసూర్యాగ్ని మండలే
నివాత దీపోపమస్థాయి హృద్యంతర్జ్యోతిః పురుషః॥

యను ఉపనిషద్వచన ప్రమాణాను సారము పరబ్రహ్మ స్వరూప లింగము హృదయమందు జ్యోతివలె ప్రకాశించు చుండు ననియు, మ యు అట్టి ప్రాణ లింగము గురూపదేశము వినా గోచరము గాదనియు తెలియ వలెను.

అంత స్థం పరం లింగం జ్యోతిరూపం శివాత్మకం
విహాయ బాహ్యలింగస్థా విమూఢా ఇతి కీర్తితాః॥

అంతస్థ శివాత్మక జ్యోతి రూప శివలింగమును (అనగా ప్రాణలింగమును) విడచి అన్య ప్రాకృతిక లింగములైన స్థావర లింగములందెవరు తత్పరులై పూజింతురో వారు మూఢులని పిలువ బడుదురు.

సం విల్లింగ పరామర్శీ బాహ్యవస్తు పరాఙ్ముఖః
యస్సదావర్తతే యోగీ ప్రాణ లింగీ స ఉచ్యతే॥

అందువలన బాహ్య స్థావర లింగములందు, తత్పూజా సాధనములందు, మనస్సు లేనివాడై అంతస్థిత జ్ఞాన రూపప్రాణలింగ విచారము నెల్లప్పుడు జేయు చుండు శివయోగియే ప్రాణ లింగియని పిలువ బడును.

మాయా వికల్పజం విశ్వం హేయం సంచింత్యనిత్యశః
చిదానంద మయే లింగే విలీనః ప్రాణ లింగవాన్॥

మాయా గుణ భేదము వలన జన్మించిన యీ జగత్తు పరిత్యాజ్య మైన దనియు, స్పష్టముగ భావించి యెల్లప్పుడు సచ్చిదానంద రూప ప్రాణలింగము నందు మనో లయమును జేయుచుండు శివ యో యే [illegible] ణలింగియని పిలువ బడును.

సత్తా ప్రాణమయా శక్తి స్సద్రూపం ప్రాణ లింగకం॥

తత్సామరస్య విజ్ఞానాత్ప్రాణ లింగీతి కథ్యతే ॥

చిదాత్మక లింగమునకు ప్రాణమే పీఠమైనది. ఆజ్ఞాన లింగము నాదబిందుకలాతీతమైనది. ప్రాణము కూడ నాదబిందు కలారూపము గలది. కనుక అట్టిలింగమునకు ప్రాణమెట్లు పీఠమాయె ననిన.

కూటస్థ చేతనోహం నిష్క్రియ ధామాహమపరతరోహం
ఏకోహమవికలోహం నిర్మల నిర్వాణ మూర్తిరేవాహం
నిరవయవోహమజోహం కేవల సన్మాత్ర సారభూతోహం ॥

అను ఆత్మ బోధోపనిషద్వచన ప్రకారము నేను సత్స్వరూపుడ నని గలుగు జ్ఞానమే ప్రాణశక్తి యనియు తెలియ దగినది. అట్టి జ్ఞానము లేని పక్షమున ఆశక్తికి జడత్వము ప్రాప్తించును కావున అజడము సద్రూపమైన ప్రాణ శక్తి రూపముచేత చిద్రూపలింగ సమేతమై యున్నదని తెలియ వలెను. ఇట్లుండగా ఆశివశక్తుల సామరస్యమును తెలియుట చేతనే ప్రాణ లింగియని పిలువ బడును

అంతర్గతం చిదాకారం లింగం శివమయం పరం
పూజ్యతే భావ పుష్పైర్యత్ప్రాణలింగార్చనం హి తత్ ॥

అను సిద్ధాంత శిఖామణి వచన ప్రకారము ప్రాణ లింగము హృదయ కమల మధ్యమునందు చిదాకారమై యుండును. సర్వోత్కృష్ట శివస్వరూప ప్రాణలింగమును బాహ్య ద్రవ్యములతో పూజించుటసాధ్యమై నందున అంతరంగ మానసిక ద్రవ్యముల చేతనే పూజింప వలయును. కనుక అంతఃకరణ వ్యాపారవిశేషముల చేత చేయ బడిన పూజయే ప్రాణలింగార్చనమని పొగడ బడినది.

అంతః పవన సంస్పృష్టే సుసూక్ష్మాంబర శోభితే
మూర్ధన్యచంద్ర విగళ త్సుధాసేకాతి శీతలే
బద్ధేంద్రియ నవద్వారే బోధదీపే హృదాలయే
పద్మపీఠేస మాసీనం చిల్లింగం శివవిగ్రహం॥
భావయిత్వా సదాకాలం పూజయేద్భావ వస్తుభిః
క్షమాభిషేక సలిలం వివేకో వస్త్రముచ్యతే
సత్యమాభరణం ప్రోక్తం వైరాగ్యం పుష్పమాలికా
గంధస్సమాధి సంతృప్తి రక్షతా నిరహంకృతిః॥
శ్రద్ధాధూపో మహాజ్ఞానం జగద్భాసి ప్రదీపికా

భ్రాంతి మూల ప్రపంచస్య నివేద్యంతన్నివేదనం
మౌనం ఘంటాపరిస్పందస్తాంబూలం విషయార్పణం
విషయ భ్రాంతి రాహిత్యం తత్ప్రదక్షిణ కల్పనా ॥
బుద్ధేస్తదాత్మికా శక్తిర్నమస్కార క్రియామతా
ఏవంవిధైర్భావపుష్పైరుపచారైరదూషితైః
ప్రత్యఙ్ముఖమనాభూత్వా పూజయేల్లింగమాంతరం ॥

హృదయ కమలమునందుగల బిందాకాశ మధ్యమే ప్రాణలింగస్థలము. ఆస్థలము ప్రాణవాయువుతో కూడినదై, అత్యంత సూక్ష్మాకాశముగలదై, పైనున్న బ్రహ్మ రంధ్రము లోని పూర్ణ చంద్రమండలము నుండి జారుచున్న అమృత ధారసేచన చేత మిక్కిలిచల్లనిదై, శివజ్ఞానప్రకాశము గలదై ఉన్న ఈ హృదయ కమల మనుస్థానమందు ౧౨ రేకుల కమలముగలదు. ఆ కమల మధ్య జ్యోతిర్మయమైన ప్రాణలింగము గలదు. దానిని సద్గురూపదేశముతో దెలిసి, మానసిక వస్తువుల చే పూజింప వలయును.

అనగా: శాంతియే అభిషేకము; నిత్యానిత్య వస్తు విచారమే వస్త్రము. సత్యమే ఆభరణము. ఇహపరఫలభోగ వైరాగ్యమేపుష్పమాలిక. చిత్తైకాగ్ర తయే గంధము. అహంకార నిరహంకార రాహిత్యమే అక్షతలు. విశ్వాసమే ధూపము. జగత్స్వరూప ప్రకాశమైన మహాజ్ఞానమే దీపము. అభిమాన త్యాగమే నైవేద్యము. మౌనమే ఘంటానాదము. విషయాతిక్రమణమే తాంబూలము. విషయ సౌఖ్యముల జెందకుండుటయే ప్రదక్షిణము. బుద్ధ్యాదివ్యాపారములన్ని జ్యోతిర్లింగము నందు లయింప జేయుటయే నమస్కారము. ఈప్రకారము ఆంతరిక నిరుపాధికోపచారములచేత మనస్సును బంధించి ప్రాణ లింగ పూజ సల్పుచుండుటయే ప్రాణలింగార్చనమని శిద్ధాంత శిఖామణి యందు గలదు.

ఈ పూర్వోక్త ప్రాణలింగార్చనా తి చేత అంతరంగ క్రియా తత్పరుడై యున్న ప్రాణలింగియు, లింగ రూపుడైన శివునకు, అంగ రూపుడైన జీవునకు, సమాన సామరస్యాను సంధానమును సదాజేయు చుండుటయే సమాధియగును.

4 పరబ్రహ్మ మహాలింగం ప్రాణో జీవః ప్రకీర్తితః
తదేకభావ మనసాత్సమాధిస్థః ప్ర ర్తితః ॥

కల జగదాది మూలమైన మహాలింగమే పరబ్రహ్మ నామకమైన పరతత్త్వము.

"ప్రాణారూఢో భవేజ్జీవః" అను ఆగమ వచన ప్రకారము ప్రాణమే జీవము. కావున శివ జీవులందు సమాన సమరసము గలిగించి, ఐక్యమునుజేసి, ధ్యానపరాయణుడైన వాడే సమాధిస్థుడని పిలువ బడును.

ఇట్టి ప్రాణలింగార్చనమును సల్పు సమాధిస్థుడైన శివయోగి అష్టాంగ యోగాఖ్యానముల యందు కడ తేరును. అతడే ప్రాణలింగి. ఈ పూర్వోక్త శివధ్యానము పుణ్య పాపమను వేరులు గలిగి అవిద్యాది పంచక్లేశములను ఆకులు గలిగి యున్న జనన మరణ రూప సంసార విష వృక్షమును నరకుట యందు గండ్ర గొడ్డలి వంటిది. మరియు అజ్ఞానమను రాక్షసుని కన్నుల తెర చుట యందు, సంసార రూపగాఢాంధకారమును తొలగించుట యందు ఈ శివ ధ్యానము ప్రచండ సూర్యాగ్ని వంటి దని తెలియ వలెను.

శివజ్ఞాన సంపన్నత్వముగల జీవునికే అంగమనియు, అట్టిశివజ్ఞానము చేత సాక్షాత్కరింప యోగ్యమైన వస్తువే లింగమని శివాగమజ్ఞులు దెలిపిరి. అంగ మని పిలువబడు జీవాత్మ నందు శివలింగము సామరస్యము చేత యుండును. ఆప్రకారమే శివలింగము నందు జీవము సామరస్యము చేత యుండునే కాని వేరె భిన్నాభిప్రాయము లేదు. తత్కారణము వలన బీజాంకుర న్యాయము వలె ఈ విధమైన ఉభయ జ్ఞానము యే ప్రాణలింగికి యుండునో అతడే అంగ లింగి యని పిలువ బడును. కావున ఆతని యందు ద్వైత జ్ఞానము లేదని తాత్పర్యము. ఈప్రకారముగా నెవడు ఈనిజ లింగమును పరమము స్వస్వరూ పముగా తెలుసుకొని ఆలింగ సమరసాంగుడై యుండునో అతడు దేహాయుక్తుడై యున్నప్పటికి పునః భవమును పొందని వాడై నందున ముక్తుడై అనగా జీవ న్ముక్తుడై యున్న అంగ లింగియే శివజ్ఞానియు, మహాగురువునై యుండును. ఈప్రకారముగా ఆంతరిక ద్రవ్యముల చేత ప్రాణలింగార్చనము జేయుచు శివా చా ముచే కూడుకొని శివలింగ సమరసమైన అంగ స్వరూపము గల వాడే ఈనాలుగవ లముయొక్క ప్రాణలింగితన శివజ్ఞానముచే శరణుడని పిలువబడును.

భావలింగము

త అంతర్బహిర్భాగములందు లింగమే నిండి యున్నదను మనోవ్యాపా రమే భావము ఈభావమేవస్తువునందు లీనమౌనో అదియే భావ లింగము ఇది లోన యున్నందు వలన అంతర్లింగ మనియు, లోన బైట నిండి యున్నందు వలన పరాత్పర లింగమనియు దీనికి నామము గలదు. ఇది కలారహితమైనది

కనుక భావనకే గోచరమగును. ఇది సమస్త లింగములందు ఉత్తమమై సద్రూప మైనదని జ్ఞానులు నిశ్చయించిరి. ఈలింగ మాత్మద్రై యున్నది.

ఆత్మా త్వం గిరిజా మతిః పరిజనాః ప్రాణా శ్శరీరం గృహం
పూజా తే విషయోపభోగ రచనా నిద్రా సమాధి స్థితిః
సంచారః పదయోః ప్రదక్షిణ విధిః స్తోత్రాణి సర్వాగిరో
యద్యత్కర్మ కరోమి తత్తదఖిలం శంభో తవారాధనం ॥
దేహశ్శివాలయసాక్షాత్ తత్రాస్తే పరమశ్శివ॥

అను సట్లుసప్త ధాతు నిర్మితమగు తనదేహమే శివుడుండు రాజధాని యనియు, (కైలాసమనియు) దాని యందున్న హృదయ కమలమే అంతః పురమనియు, మనస్సే శృంగార మంటపమని, బుద్ధియే పరమ పీఠమని, దాని పైన మూర్తి మంతమై ప్రకాశ మయమై యున్న తెలివియే లింగమని నమ్మి, ఆ నిరంజన వస్తువునందు మనస్సును లీనము జేయుటయే భావలింగపూజ. మరియు నడచు చున్నను, నిలచి యున్నను, నిద్రించి యున్నను, మేలుకొని యున్నను, మరి యేకార్యము జేయుచున్నను, అన్ని సమయములందు భావలింగాను సంధానుడై యుండ వలెను. అప్పుడాతడు చేయు సర్వ కార్యములు లింగ పూజను మిగిలి యుండవు. అనగా భోగసాధనమైన శరీరము శివపూజా సాధన మైనందున వాటిచే పుట్టిన సుఖాదులు సమస్తము లింగార్పిత మనియే భావించ వలెను.

కరపీఠార్చనము

వీరశైవులు వామహస్తమునందు లింగము నుంచుకొనియే పూజించ వలయును కాని ఇతరత్ర గాదు. కరపీఠస్థ లింగార్చకులే వీరశైవులన బడుదురు. కాదేని శైవులన బడుదురు. కావున ఇతరార్చనల కన్న కరపంకజ పీఠార్చనమే శ్రేష్ఠ మని ఆగమ ప్రమాణములనేకములు గలవు. గ్రంథ విస్తర భీతిచే కొన్నిమాత్ర మిటు ఉదహరింప బడుచున్నవి.

అథోచ్యతే బహిః పీఠం తతో న్యూనాధి కారిణః
లింగస్య నిత్య పూజాయాం కరపంకజమాదితః ॥
స వామ హస్తం దేవే విభావ్య కమలాకృతిం
లింగం తత్కర్ణికా మధ్యే ప్రతిష్ఠాప్యర్చయే త్సదా ॥ పార.ఆ. ౧౩

వీరశైవులు బాహ్యలింగార్చనమునకు యోగ్యమైన స్థానము కరపంకజమని నిశ్చయించి నిత్య లింగ పూజాదులను జేయుచున్నారు. హస్తము నందు కమలమును భావించి తన్మధ్య ఆయిష్ట లింగము నుంచి, ఎల్లప్పుడు పూజించు చుందురని పార్వతికి శివుడు వచించి యున్నాడు.

భూమిః సర్వార్థ నాశాయ తృణం విప్లవ కారణం
తత్ర సర్వోత్తమం దేవి పీఠార్థం కరపంకజం ॥
సర్వ దేవాత్మకం పద్మం సర్వ క్షేత్ర మయం శుభం
సర్వ సౌభాగ్య జనకం యత్పీఠం కరపంకజం ॥ ౩౦
తస్మాద్ద్విజనమాశ్రిత్య నిరాకులామనాః సదా
యథా సంభావితా భక్త్యాహ్యర్చే ల్లింగం కరాంబుజే ॥ ౬౧

అన్నిటికన్న కరపీఠమే శ్రేష్ఠమైనది. ఆకర పీఠమునందు భావింపబడిన పద్మము సర్వ దేవాత్మకమైనది. సర్వ క్షేత్ర మయమైనది. మరియు సర్వ సౌభాగ్యము గలుగ జేయునది. కావున సంస్కారితుడైన సద్గురువు నాశ్రయించి, కల్మష రహితుడై భక్తి చేత కరపీఠము నందు లింగమును పూజించ వలెను.

అనంత గుణితం పాణి పంకజే మమ పూజనం
జ్ఞాత్వా గురుముఖాత్ సమ్యక్ పాణి పద్మే సమర్చయేత్ ॥ ౬౨
యథా యోగ్యముమే లింగం యథాపంచాక్షరీ మనుః
యథైవ శ్రీగురోర్నామ తథైవ కరపంకజం ॥ ౭౦
స్వరూపం కర పద్మస్య జ్ఞాత్వాగురుముఖాత్సుధీః
అభిషేక పరో నిత్యం మహామేవ స ఈశ్వరీ ॥ ౭౧

గురుముఖము నుండి మంచిని తెలిసిన వాడై లింగమును పాణి తలమందు పూజించ వలెను. ఎట్లు లింగము, పంచాక్షరీ మంత్రము, శ్రీగురువు యొక్క నామము శ్రేష్ఠమో అటులే కరపంకజము కూడ అతి శ్రేష్ఠ మైనది. కనుక బుద్ధిమతుడైన వాడు గురుకృపవలన కరపద్మము యొక్క స్వరూపమును బాగుగ నెరిగిన వాడై లింగార్చనము జేయు వాడు సాక్షాత్ తానే యగు నని పరమ శివుడు పార్వతీ దేవి బోధించి యున్నాడు.

కరకమలమునందు లింగమునుంచి పూజించుటయే శ్రేష్ఠము. ఇట్లు ముముక్షువులైన వీరశైవులచే ఆచరింప దగినది.

లింగపూజ ఫలాఫలములు

యస్యలింగం సమభ్యర్చ్య మరుతః సకలా అపి
ప్రపేదిరే శ్రియః పూర్ణా స్తే పూజ్యాసర్వ చేతనైః శివధర్మే॥

సమస్తమైన దేవతలు ఆ శివలింగమును పూజించి పూర్ణ శ్రేయస్సునుపొందిరి. సర్వత్ర పూజనీయులయిరి. కనుక లింగము యశస్సునిచ్చు సామర్థ్యము గలది.

సంసార దుఃఖ కాంతారే నిమజ్జశ్చ మహాతపే
చక్రవద్భ్రమతే దేవి లింగార్చన వివర్జితః॥

లింగార్చన విహీనులు సంసారమను దుఃఖారణ్యమునందు చక్రమువలె పుట్టి చచ్చుచుందురు. అని శివగీతలయందుకూడ జెప్పబడినది.

శివార్చన విహీనోయం పశురేవ నసంశయః
స తు సంసార చక్రేస్మిన్నజస్రం పరివర్తతే॥ శివయోగ ప్రదీపికా.

యను వచనప్రకారము యెవడులింగమును పూజించడో అతడు పశుస్వరూపుడు. జననమరణములుగల సంసారచక్రమునందు యెల్లప్పుడు దిరుగు చుండును

"న శివార్చన సామ్యోస్తి ధర్మోన్యో భువనత్రయే"

భువనత్రయమందు శివపూజకు సమానమైన అన్యధర్మము లేదని స్పష్టమగు చున్నది. కనుక శివలింగమును యెల్లప్పుడు పూజింప వలయును.

బ్రహ్మాది స్తంభపర్యంతం సిద్ధయోగ ముదాహృతం
లింగార్చన విహీనానాం కుతో మోక్షః కుతో విధిః॥

లింగార్చనలేని వానికి మోక్షమే సిద్ధించదని తాత్పర్యము.

సర్వం లింగమయం లోకం సర్వంలింగే ప్రతిష్ఠితం
తస్మాత్సం పూజయే ల్లింగం యదిచ్ఛేత్సిద్ధి మాత్మనః॥ శివధర్మే॥

తన ఆత్మయొక్క సిద్ధికోరినవాడు జగస్వరూపుడయిన పరశివ లింగమునే పూజించవలయును. అని ఆత్మసిద్ధి లింగపూజ వలననే గలుగునని చెప్పబడినది.

లింగాంగ సంగినో వత్స పునర్జన్మ నవిద్యతే
యుగపత్ జ్ఞానసిద్ధిస్స్యాత్ తతో మోక్ష మవాప్నుయాత్॥ శం. సం॥

లి ధా పున స్మములేదు. జ్ఞానసిద్ధి అతితీవ్రముగా గలుగును. మరియ
మ ః మోక్షము ప్రాప్తించును.

స్వప్న లే కృతపాపం బ్రహ్మహత్యాదికం చయత్

యథా ప్రబోధ సమయే తన్మిథ్యా భవతి స్వయం॥ ౭౮
తథాకృతం మహాపాపం లింగధారణతః పరా
యదస్తి తల్లయం యాతి లింగధారణతః పరం॥ ౭౯ శంకరసం॥ ౮౩

స్వప్నమునందు సంభవించినట్టి బ్రహ్మహత్యాది పాపము జాగ్రదవస్థయందు ఎట్లు లేకుండ పోవునో నట్లే శివలింగధారణముకన్న మొదలు చేయబడిన ఏ మహాపాపము గలదో అదంతయూ లింగము నంగమందు ధరించిన తోడనే నాశనమగునని శంకరుడు కుమారస్వామికి ఉపదేశించెను. కనుక లింగపూజ వలన మహత్తరమైన పాపములు నివారింప బడుచున్నవి. మరియు

జన్మాంతర సహస్రేషు యజ్ఞదానాదిభిర్ద్విజాః
నరాణాం క్షీణపాపానాం శ్రద్ధాలింగార్చనే భవేత్॥
యజ్ఞాస్తపాంసి దానాని తీ సేవా వ్రతం జపః
సర్వం లింగార్చనా హీనం పలాయనం భవేద్ద్విజాః॥
సర్వేషా మేవధర్మాణాం మల్లింగారాధనం వరం
మల్లింగం శక్తి సహితం పూజయేత్సర దా శుచిః॥

అనేక జన్మములందు యజ దానాదులు జేసినందున పాపములు నశించినతర్వాత లింగార్చనమునందు శ్రద్ధ లుగును. మరియు లింగార్చన విహీనమైన యజ్ఞములు, తపములు, దానములు, తీ ములు, వ్రతములు మరియు జపము లన్నియు నిష్ఫలము లగుచున్నవి. కనుక సమస్త కర్మములకన్న లింగారాధనమే శ్రేష్టమైనది. కనుక నాయొక్క శక్తి సహితమైన లింగమును ఎల్లప్పుడు భక్తులు, పూజించవలయునని శివుడు చెప్పుచున్నాడు.

లింగార్చనము వలన సమస్తపాపములు నశించును, మోక్షములభించును, లోకప్రాప్తి గలుగును. సమస్తదానముల, తీర్థముల, యాగముల ఫలములు లుగును. ఘోరబంధనమునుండి ముక్తి గలుగును. పరమపదము సిద్ధించును, జ ము అనగా పునర్జన్మములు గలుగకుండునని స్కాంద పురాణము ందు అనే ప్రమాణవాక్యములు గలవు

చాంద్రాయణి సహస్రాణి తప్తకృచ్ఛ్ర శతానిచ
సర (తాని చీర్ణాని లింగస్యాభ ర్చనే కృతే॥
(౨) గవాం కోటి హస్రస్య యజ్ఞం టి శతస్యచ

దానే యత్ఫలమాప్నోతి సకృదభ్యర్చితే శివే॥

(3) యేర్చయంతి మహాదేవం తేయాంతి పరమం పదం
సకృదభ్యర్చితేలింగే గర్భజన్మ నవిద్యతే
సదా సమర్చయేద్యస్తు సయాతి పరమాంగతిః॥

(4) స్వర్గే యజ్ఞ ఫలం భుక్త్వా దానానాం చ ఫలంతథా
తేవిశంతీహ గర్భేషు లింగార్చన వివర్జితాః॥
లింగార్చనరతానాం చ గరే జన్మ నవిద్యతే
గర్భవాస భయాద్భీతో లింగార్చన పరోభవేత్॥
గర్భవాసే మహాదుఃఖం యస్త్విదం ఛేత్తుమిచ్ఛతి
సోభ్యర్చయేత్సదాలింగం భక్తిభావేన శాంకరం॥

(5) దేవత్వం లోకపాలత్వం ఋషిత్వం దానవే శతాం
లోకేశ్వరత్వ మీశత ం లింగస్యాభ్యర్చ నాద్భవేత్॥

(6) లింగార్చనాత్పరోధం ర్మ నాస్తినాస్తి జగత్రయే
లింగార్చనాత్పరం శ్రేష్ఠం నభూతం నభవిష్యతి॥

ఈ లింగపూజ సర్వత్రులు జేయదగును. లింగపూజయందు జాతికులభేదముల నెంచవలదు. అందరికి పూజాధికారము మరియు ఫలము సమానమే గలదు.

యస్సర్వదార్చ యేల్లింగం సరుద్ర ఇవ భూతలే
పాపీహా సర్వ మర్త్యానాం దర్శనాత్స్పర్శనాదపి॥
విధవాశ్చ సువాసిన్యో బ్రాహ్మణాః క్షతి యాశ్శివం
శూద్రాశ్చేతర జాతీయాః కుర్యుర్లింగార్చనం సదా
న జాతిభేదో లింగార్చే సర్వేరుద్ర సమాస్స్మృతాః
యశ్శివం పూజయేన్నిత్యం మహాపాతక సంభవైః
దోషైః కృతైర్నలిప్యేత పద్మపత్రమివాంభసా॥ స్కాందే॥

బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులే కాక మరియే జాతివాడయినను, స్త్రీలలో, విధవరైనను, సువాసిని యైనను శివలింగమును పూజింప వచ్చును. ఇట్టి శివ లింగార్చనమునందు జాతిభేదముల నెంచకూడదు. కనుక ఎట్టి వాడయినను లి గము నర్చించి తన మహాపాతకములను బోనాడదగునని శివలింగ పూజ ఫలము సర్వత్రులకు సమానమని చెప్పబడినది. ఇంతియేకాక,

కిం వేదైః కిం తతశ్శాస్త్రైః కిం తపోభిరథవ్రతైః
శివం సంపూజ్యయే న్నిత్య ముపదేశోయముత్తమః॥

శివలింగ పూజనమే ముఖ్యోపదేశము శివలింగార్చకునకు వేదములు, శాస్త్రములు, తపములు, వ్రతములు, నిష్ప్రయోజనములని తెలియవలయును.

లింగమధ్యే మహాదేవః సాక్షాద్దేవో వ వ తే
అనుగ్రహాయ లోకానాం తస్మాల్లింగం ప్రపూజయేత్॥ వీ॥శై॥ప్రదీ.క

శివలింగ పూజవలన శివునియొక్క అనుగ్రహమును పొందగలుగుదుము. ఏల ననగా సాక్షాత్ పరశివుడే లోకులకు అనుగ్రహించుటమునకే లింగమధ్యము నందు నివసించి యుండును. కనుక లింగపూజ అవశ్యముగ జేయ వలయును.

ఇదమఖిల రహస్యం లింగపూజా విధానం
సుజన సురమునీంద్రైరాదృతం భక్తిమద్భిః
భవభయ పరిహారం వేదవేదాంత సారం
తమపి కథయసర్వం లింగపూజా రతాయ॥ శంకర సం॥

ఈ లింగపూజా విధానము అత్యంత రహస్యమైనది. భక్తివంతులయిన సుజనులు దేవతలు, మునులు దీనిని ఎల్లప్పుడు సలుపుచుందురు దీనిచే భవము మరియు భయము రెండును పరిహారమగుచున్నవి. ఇది వేదవేదాంత సారమైనది. కనుక నీవుకూడ లింగపూజా రతులయిన వారలకు లింగపూజా విధాన మంతయు చెప్పుముయని శివుడు స్కందునకు బోధించెను.

ఇట్లు వేదాగమ పురాణేతిహాసాది నిమత్తప్రమాణములచేత లింగధారణము లింగ పూజా విధానము, కరపీఠలింగ పూజాధిక్యత, త్రి విధలింగార్చన ఇత్యాది విషయములు ప్రతిపాదింప బడినవి. శివుడు లింగరూపముచేతనే పూజనీయుడని సి ంచ బడినది. కనుక ప్రతి వీరశైవుడు తన ఇష్టప్రాణ భావలింగములను దెలి త్రి విధలింగ పూజలను సల్పుచు లింగాంగ సామరస్యమును ముక్తిని ందగలరని కోరుచున్నాను.

ఓం శాంతిః శాంతిః శాంతిః

శ్రీవీరశైవసిద్ధాంత శిరోమణి యందు లింగతత్వమను
నాలుగవ ప్రకరణము సమాప్తము.

ఓం
శివాయనమః

శ్రీ వీరశైవ సిద్ధాంత శిరోమణి

శివయోగము.

ఐదవ ప్రకరణము.

యస్యజ్ఞాన క్రియారూపా శక్తిర్భువి విముక్తిదా
సర్వజ్ఞాన విధాతారం తం వందే పరమేశ్వరం॥

శివయోగమనగ శివార్చనము. దీనికి శివజ్ఞాన, శివభక్తి, శివధ్యాన, శివవ్రతము లని నాలుగు అంగములు గలవు. "తచ్చజ్ఞానం బ్రహ్మాత్మైక్య గోచరం" అనగా తత్వమస్యాది వాక్యముచే గలుగు జీవబ్రహ్మల అభేదవిషయకమునే జ్ఞానమని చెప్పుదురు. మరియు తనస్వరూప ప్రకాశమే ముక్తి. ఈ స్థూల సూక్ష్మ కారణ శరీర సంబంధపాశ, రోగ, రాగాదులు మరియు వాసనాదులు కేవలజ్ఞానము వలననే లయము గానేరవు. మరియు స్వస్వరూపమైన శివునిశక్తియు కూడా వికాసమును పొందనేరదు. తన స్వరూపమును తెలిసికొని ఆ స్వరూప చింతనము చేయుచుండగా తనస్వరూపము ప్రకాశమగును. తన సర్వ త్వాది శక్తులు వికసించెదవు. స్వరూపచింతనకు మనస్సుయొక్క స్వ త అవ శ్యకము ఆ మనోశాంతికి శరీరారోగ్య మావశ్యకము. అందువలననే "శరీరమాద్యం ఖలు ధర్మ సాధనం" యని పెద్దలు చెప్పియున్నారు. కనుక సాధకుడు మొదలు తన శరీరమును ఆరోగ్య స్థితియందుంచుకొన వలెను. ఈ స్థూల శరీరముయొక్క ఆరోగ్యమునకై హఠయోగము, సూక్ష్మశరీరము యొక్క కామ క్రోధ రూపమైన రోగనాశనమునకై సవికల్ప శివయోగము, కారణ శరీరముయొక్క అజ్ఞాన నాశనమునకై నిర్వికల్ప శివయోగము అత్యావశ్యకము. దీనినే పతంజలి ఋషులు సమాధి యనియెదరు. దీనినే మన వీరశైవాచార్యులు లింగాంగ సామరస్యమనుచున్నారు. ఏలననగా

"పంచాచార పురస్కృతాష్టావరణాంతర్గత పంచాక్షర మంత్రార్థానుసంధానరూప లింగాంగ సామరస్యం మనోవృత్తి విశేష స్సాధనం"

అనగా భృత్యాచార, శివాచార, గణాచార, లింగాచార, సదాచారములను పంచాచారములచే కూడిన

భస్మరుద్రాక్ష లింగాని గురుర్మంత్రం తథాచరః
పాదోదక ప్రసాదాచ శైవాష్టావరణానిహి॥

యని చెప్పబడిన అష్టావరణములందు గల పంచాక్షర మంత్రార్థ రూపుడయిన సర్వాత్మక శివుడే తానను శివజీవుల ఐక్యమను అను సంధాన రూపమైన లింగాంగ సామరస్యమే మనోవృత్తి విశేషము. ఇదియే మోక్షమునకు సాధనము మరియు "సమ్యగ్యో గోహిసంయోగః" యని లింగాంగైక రూప ముక్తిఫల ములు యోగమని చెప్పియున్నారు. "మానవశ్శివయోగేన శివోభవతి సర్వదా" సాధన రూపమైన శివయోగముచేత శివత్వ ప్రాప్తియగు చున్నందున మను ష్యుడు శివయోగముచేత శివుడే యగుచున్నాడు. ఇక యోగమనగా నేమి?

యోగోనామ హి సంబంధో జీవాత్మ పరమాత్మనోః
ధ్యాన యోగేతి వాక్యేన యోగనిష్ఠా ఉదాహృతా॥
అంగం జీవః పరం లింగం సామరస్యం తయోః శుభం
యోగ ఇత్యుచ్యతే సద్భిః శివతత్వ వేదిభిః॥

అనగా లింగాంగరూప శివజీవుల సంబంధరూప సామరస్యమే యోగము. ఈ యోగనిష్ఠులైన వీరశైవులే యోగులు.

తే ధ్యానయోగాను గతా అపశ్యన్
దేవాత్మ శక్తిం స్వగుణైర్ని గూఢాం॥

వీరశైవీయ లింగధారణాది రూపమైన శివయోగమునకు "అమృతస్య దేవ ధారణో భూయాసం॥" యను శృతిప్రమాణములే చాలును. యిది పూర్వ కాండమునందుగల అగ్నిష్టోమాది కర్మములను విరోధించు చున్నది.

"నకర్మణా నప్రజయా న ధనేన త్యాగే నైకే అమృతత్వ మానసుః" నాస్తి కృతః కృతేన" ఇత్యాది శృతివాక్యములచేత పశుకర్మ ప్రతిపాదితమైన [illegible]కాండము యొక్క కర్మములకు దార్బల్యము కలుగుచున్నందున బ్రహ్మ ఖాండమో వీరశైవ ధర్మములు రమైన ముక్తిసుఖమును గలుగజేయుచున్నవై నందు బలములని చెప్పబడినవి. మరియు ఆ వీరశైవధర్మములు ఉత్తమ రత్నములవలె గ్రహించ యోగ్యమైనవి. నశ్వరములైన సాతిశయము లైన స్వర్గాది ఫలములను స్వీకరించిన వారైనందున అగ్నిష్టోమాది ధర్మములను

వీరశైవులు ఆచరింతురు. అయినను కేవల మోక్షోపయుక్తమైన పతికర్మము లనే ఆచరింతురు. అందువలన వీరశైవీయ లింగార్చన, లింగధారణ, లింగధ్యాన, లింగార్పణ, లింగార్పిత గ్రహణములే మొదలయిన శివయోగ ప్రతిపాదికము లైన శ్రౌతధర్మములే ఆచరణీయము.

జ్ఞానం శివమయం భక్తి శైవధ్యానం శివాత్మకం
శైవవ్రతం శివార్చేతి శివయోగో హి పంచధా॥

అనగా శివార్చనమే ముఖ్యమనబడు శివయోగమునకు, శివజ్ఞానము, శివధ్యానము, శివవ్రతము, ఇవియే అంగములైనవి. కనుక జ్ఞానము, శివయోగము యొక్క ఒక్క లింగమై యున్నది. అందువలన సాంగమైన శివయోగమే ముక్తికి కారణమగును. కాని ఒక లింగరూపమైన జ్ఞానము మాత్రము కారణము కాజాలదు. కనుక ముముక్షువులు సాంగశివ యోగమునే సంపాదించవలెను. సారాంశమేమన శివార్చనమే శివయోగము, దీనికి శివజ్ఞాన, శివభక్తి, శివధ్యాన, శివవ్రతములే నాలుగు అంగములు - ఈ యోగమువలననే మలత్రయ నాశనమై మోక్షము లభించును.

శివయోగాంగములు.

సర్వార్పణము జేయుట. శరణుడగుట. ఆత్మనివేదనము జేయుట. యను శైవ సాధనము ఇతరసాధనములకన్న శిఖాగ్రస్థానమునందు గలదని చెప్పిననే ఉచితము. ఈసాధనము నాలుగు తెరగులయి యున్నది. జ్ఞాన, భక్తి, కర్మ, మరియు ధ్యానయోగము. సాధకుడు సర్వార్పణము గావించి తన సాధనమును ప్రారంభించినను ప్రత్యేక వ్యక్తిగతమైన బుద్ధ్యాదిశక్తులు హెచ్చుతచ్చు ప్రమాణముచేత వికాసము పొందియున్నందున ఆయాసాధకుడు తనయందు ప్రగల్భస్థితిని పొందినశక్తినే తన సాధనమునందు మిక్కిలి ఉపయోగించుట స్వాభావికము. ఈ రీతి పైనుదహరించిన నాలుగు మార్గములకు కావలసియున్న శకులేవనిన అనుక్రమముగ జ్ఞానమార్గమునకు బుద్ధి, భక్తిమార్గమునకు భావనాశక్తి, కర్మమార్గమునకు క్రియాసామర్థ్యము, మరియు ధ్యానమార్గమునకు చిత్తముయొక్క ఏకాగ్రత. సాధకుడు ప్రాధాన్యముగ ఒకశక్తి నుపయోగించుటము వలన సహజముగ సర్వార్పణము జేసిన శరణులయందు ఒకడు జ్ఞాన

మార్గి మరియొకడు భక్తిమార్గి, ఇంకొకడు కర్మమార్గి, మరియింకొకడు ధ్యానమార్గి యనబడును. కనుక ఈ నాలుగు మార్గముల ప్రత్యేక వివేచనము జేయుట అవశ్యమై యుండును.

౧ జ్ఞానమార్గము.

జ్ఞానమార్గమందు ముఖ్యముగ కావలసినది. ఆత్మానాత్మవివేకము. నిశ్చితనిస్సంశయజ్ఞానము. ఇదితీవ్ర అథవా కుశాగ్రబుద్ధి గలవారికే త్వరలో సాధ్యమగును. ఇట్టి జ్ఞానమును స్థిరముజేసుకొని దానియందు తన చిత్తము నుంచుటమే రెండవమెట్టు. ఈ జ్ఞానము కాకమొదలే తత్సాధనమైన బుద్ధిని నిర్మలము జేయవలెను అహంకారము - కుకల్పన, మిథ్యాతర్కము, కామము మొదలయిన వాటిని త్యజించి బుద్ధిని శుద్ధీకరించి, సాధకుడు కేవల సత్యోపాసకు డవుటమే అవశ్యము. లేకున్న ఆత్మనిశ్చయముకాక, కైవల్యము చేచిక్కనేరదు.

తనయందు తానే ప్రత్యక్షానుభవముచేత జ్ఞానమును తెలుసుకొన్న, ఆజ్ఞానము తానేయని నిశ్చయించి, దానియందే యుండు సామర్థ్యము గలిగిన అదే ఆత్మజ్ఞానము వాచాతీత, మనోతీత, వర్ణాతీత, అక్షతీరాత పరమాత్మ తత్త్వమే తాను యనునది బుద్ధిచేత తెలిసి అందు స్థిరమైయుండుటమే స్వరూప జ్ఞానము. ఈ జ్ఞాన నిశ్చయమైనంతనే భవబంధత్వము కృంగిపోవును. తర్వాత సాధకునకు యేభయము లేకుండును. దేహభావముపోయి, జీవభావమునష్టమై భక్తియుప్పొంగి, మాయతగ్గును. మాయతగ్గిన కైవల్యము జిక్కును. అజ్ఞానము జ్యోతివంటిది. వెలుగులో మహావెలుగు అది తెలిసిన నదే ఆత్మవస్తువు. అఖండమైన వెలుగులో యుండుటమే ముక్తి.

౨ భక్తిమార్గము.

జ్ఞానమార్గియైన శరణుడు ముఖ్యముగా తన శుద్ధబుద్ధి నవలంబించుకున్నను సర్వార్పణము జేసిన భక్తుడుతన శుద్ధభావశక్తినే ప్రధానముగ నమ్మి ముక్తిపదమునందు సాగును. వేరువేరు వస్తువులయందు మరియు విషయముల యందు పంచిపెట్టబడిన తన ప్రేమభావమును ఒకేఒక పరమాత్ముని యందు అనన్య భావముచేతను, నిష్కామబుద్ధిచేతను ఏకీ రించుటమే పరమభక్తియొక్క

లక్షణము. ముక్తికి ఆత్మజ్ఞానము ఎప్పటికైనను ఆవశ్యకము. జ్ఞానమార్గీయు దానిని తన శుద్ధ విమర్శన శక్తిచేత పొందినను, భక్తుడు నిర్హేతుక ప్రేమభావము చేత దానిని పొందును. భక్తిభావనము మత్తేభమునకు అంకుశము వంటిది. భక్తుడు పూజపురస్కారాదులను చేయుచుండగ ఏదో ప్రతీకము నుపయోగించు వాడుక కలదు. అయినను అది ప్రతీకమని మాత్రము ఎప్పటికి మరువకూడదు. ఏలననగా దేవుడు ఆప్రతీకమునందు లేక దానిని చూచులోని భావమునందుగలడు. అతడు నిరాళ, నిశ్శూన్య, నిరాకారుడని తెలిసి, అతని చిహ్నమని ఆ వస్తువును పూజించిననే అది యుపయుక్తమగును లేకున్న శిలతరు నీరాదులను దేవతలని భావించి పూజించిన భక్తుడు తత్సాధన వస్తుగుణములనే పొందును యని యిట్టి అంధవిశ్వాసులను ఆగమకారులు హేళన జేసిరి.

తిథివార ముహూర్తాముల నెదిరిచూడక రాత్రింబవలు పరమాత్మని స్మరించుటయే నిజభక్తి యనబడును. వచనమునందు నామామృతమును నయనమునందు ఇష్టదేవతను చెవియందు దేవకీర్తనమును, నునిచి భక్తుడు శ్రీ చరణాకమలము నందు భ్రమరూపుడైన సదైవసుఖియై యుండును. దేవుడే తల్లి, తండ్రి, బాధువు, మిత్ర, సర్వస్వమని నమ్మిసేవించు చుండును. తనుమన ప్రాణములయందు నీరూపైయున్నపిదప తెలివియే తానైనాంక, నేనెవరిని ఎదురు పెట్టి పూజించవలెను? నీవే నేనైనట్లు ఉపచారము లన్నియు అణగి పోవును. యని భక్తుడు దేవుని గురించి సంబోధించును ఈ తియందు ఆత్మజ్ఞానమై భక్తి నిష్ట జ్ఞాననిష్ట రెండు ఒకటే యయినందున భక్తునకు ముక్తిపదము ప్రాప్తమగును.

3 కర్మమార్గము.

పరమ భక్తుడు తన నిర్హేతుక ప్రేమాతిశయముచేత లభించు ఆ జ్ఞానమునే కర్మయోగియు నిరహంకారియై, ఫలాశారహితుడయి నిష్కామ కర్తవ్య కర్మములు సతతము జేయుచున్నందున పొందును. ఇక్కడ కర్మమైనను, సర్వార్పము జేసి యున్నందున స్వసంకల్ప మనునది ఏమియు అతనియందు మిగిలియుండదు. పరమాత్మ సంకల్పములనే అతడు కేవల నిమిత్తమాత్రుడై చేయు
3 చుండును. జ్ఞాన మార్గీకి శుద్ధబుద్ధి, నిశ్చితజ్ఞానము, ఆ జ్ఞానమునందు స్థిరమైన ఉనికి, ఇవి ఆవశ్యకమైయున్నట్లు భక్తునకు నిర్మల కోమల అంతఃకరణము, శుద్ధ

భావము, అనన్య నిర్హేతుక ప్రేమ, ఇవి ఆవశ్యకమై యున్నట్లు, కర్మయోగికి కూడ కార్యాకార్య నిర్ణయశక్తి నిర్ణీతకార్యమును జేసితీరవలయునను దృఢ సంకల్పశక్తి, పరమ ఉత్సాహము, నిరహంకారము, పూర్ణ నిష్కామత్వము, లోకహిత దృష్టి ఇవి ఆవశ్యకములయి యున్నవి. కర్మయోగమును జేయకున్న నిర్మల శుచిత్వమును తెలియుటసాధ్యము. సత్కర్మోపచారములు జేయుట చేతనే జ్ఞానము గలుగును. జ్ఞానముచేతనే ముందు ఐక్యతి ప్రాప్తమగును.

ధ్యానమార్గము.

సాధన మార్గము లందు ధ్యానమనునది మిగిలి యున్నది. పాతంజల యోగముయొక్క ముఖ్యతత్వము లన్నిటిని స్వీకరించి వీరశైవులు వాటిని చిత్త శుద్ధికై మరియు చిత్తరీకరణమునకై ఉపయోగించి యున్నారు. ఏసాధనము నైన చేబూనినను దానికేకాగ్రత, అథవా చిత్తస్థైర్యము అత్యావశ్యకము. చిత్తై కాగ్రత లేకున్న సామాన్య వ్యవహారము కూడ సులక్షణముగ సాగదు. అందు వలన మనశ్శక్తి సర్వస్వములను ఒకేఒక పరమాత్మునియందు అర్పించు మహా సాధనము చంచల చిత్తులకు సాధ్యమగునెట్లు? సర్వథా సాధ్యముగాదు. వీర శైవులు తమపద్ధతి ప్రకారము ధ్యానయోగమునకే మహత్వమివ్వక భక్తియుక్త క్రియాసహిత ధ్యానమును ప్రతిపాదించి యున్నారు. అందువలననే వారు "లింగ" రహిత మరియు "శివాచార" రహిత ధ్యానయోగమును హేయముగ జూచు చున్నారు. సాకారము గల పాత్రమునందు నిరాకారామృతమును భుజించ గోరుట గొడ్డు ఆవునందు క్షీరము లపేక్షించునటులే నిరర్థకము. చంచల మైన మనస్సును మరియు ప్రాణవాయువును ఈరెంటిని ఒకటి జేసిననే మనస్సు రమవును. అప్పుడు దానిని సగుణమునందు నిశ్చలముజేసి ముందు నిర్గుణమునకు పోవలయును. అక్కడ చిత్తము నిజమందు లీనమయి నట్లయిన అదే రాజయోగము యొక్క పరమసాధనము. ఆనిజము పరమజ్యోతి స్వరూప మైనది. అది మనస్సుయొక్క విశ్రామస్థానము. యేబదినాలుగు ఆసనములలో సిద్ధాసన మన్నిటికన్న శ్రేష్టమైనది. ఆ ఆసనమునందు గూర్చుండి షణ్ముఖీముద్ర చేత, యన్ని ద్వారములమూసి, మూలాధారమునందు నిద్రించియున్న కుండలి శక్తిని జాగ్రత్తపరచి ఏని అనంత కోటి సూర్యప్రభగల ఆ జ్యోతి యందు

లయము జేయవలెను. అదే నిజసుఖదాయకమైన చిత్తలయము. రాజయోగసిద్ధికి ఆవశ్యకమైన యమనియమములకు వీరశైవులు మహాత్వము నిచ్చినది స్వాభావికము, ఏలనన అవి చిత్తశుద్ధికి మూలాధారమైయున్నవి. ఆశారోష హాస్యాదుల నువదలి, అనృత, హింస, పరధన, పరస్త్రీ పరనిందలను సమూలముగ దూరము చేసి బ్రహ్మచర్య, నిష్కామత, జపతప మొదలైన వాటియందు రతుడైనవానికి ధ్యానసిద్ధియు సులభము క్రియారహిత ధ్యానమువ్యర్థమై యుండును. ఇటులే అష్టాంగ పాతంజలయోగముయొక్క యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహారములను పూర్వయోగము మరియు ధ్యాన ధారణ సమాధియను ఉత్తరయోగము యీ రెంటిని తమసాధనమందు వీరశైవులుత్తమముగ యుండ యత్నించిరి.

సంసారాన్ముచ్యతేజంతు శ్శివతాదాత్మ్య భావనాత్
తథాదానం తపో వేదాధ్యయనం చాన్యకర్మవా.
సహస్రాంశం తునార్హంతి సర్వదా ధ్యానకర్మణః॥ శివగీత॥

శివతాదాత్మ్య భావనచే నరుడు సంసారము నుండి ముక్తుడగును కావున ధ్యానముకంటె దాన తపోవేదాధ్యయనములు వేలమడుంగులు తక్కువ.

జాతి మాశ్ర మమంగాని దేశం కాల మథాపివా
ఆసనాదీని కర్మాణి ధ్యానం నాపేక్షతే క చిత్. శివగీత.

జాతియాశ్రమము యమనియమాద్యష్టాంగములు దేశము కాలము ఆసనకర్మలుమున్నగు వానిని ధ్యానమపేక్షింపదు. వానితో ధ్యానము చేయు వానికవసరములేదు.

గచ్ఛం స్తిష్ఠం శ్చరన్వాపి శయానోవాఽన్య కర్మణి
పాతకే నా యుక్తోవా ధ్యానాదేవ విముచ్యతే॥ శివగీతా॥

నడచుచు నిలచుచు పోవుచు, శయనించుచు వేఱుపని యందుండియు పాపముతో (మైలతో) కూడిన వాడయినను ధ్యానము చేయుటవలన సంసార బంధమునుండి ముక్తుడగును.

శివధ్యానరతో భూత్వా శివలింగాంగ సంయుతః
శివేతర పరిత్యాగీ ధ్యానయోగీ చ ఉచ్యతే॥ మనుస్మృతౌ॥

శివధ్యానమునందు మగ్నుడై శివలింగమునందు జీవమును ఐక్యముజేసి శివేతర దేవపూజాదులను పరిత్యజించిన వాడే ధ్యానయోగియగును.

శివజ్ఞానము

త్వక్చక్షు జిహ్వా ఘ్రాణేంద్రియములను పంచజ్ఞానేంద్రియములకు గోచరమగు, ప్రతిక్షణము పరివర్తనము జెందు ఈ సృష్టిలోని అఖిల పదార్థముల పైకి ఎప్పటికి పరివర్తనములేని ఏకరూపమైన నిత్యానిత్య వస్తువొకటి గలదు. అదే పరాత్పర సత్యమని వేదాంతుల సిద్ధాంతమైయున్నది. ఆవస్తువు శబ్దములచేత అవర్ణనీయమైనది. ఏలనన అది వాఙ్మనముల కగోచరము. అయినను దానిని వర్ణించుటావశ్యకమై యున్నందున ఉపనిషత్కారులు వర్ణించి యున్నారు. ఈ వర్ణన యథార్థము గాదు. ఐనను నిర్దేశము మాత్రమని తెలియ దగినది. ఆ వస్తువు కార్య కరణ ఇహపర ఆది నాది పుణ్యపాప సుఖ దుఃఖములు లో బయట మీదక్రింద యను మొదలైన ద్వంద్వముల మీరినదై యున్నది. ఈ ప్రపంచము కాక మునుపే అది యున్నది. అది అఖండ అద్వయ స్వయంభూ స్వతంత్ర నిరాలంబ మరియు నామ రూప క్రియాతీతము. అది ఏకమైనది. బయలు వలెనే నిర్గోచరమై అంతటను వ్యాపించి యుండును. వేదాదులు గూడ ఆ వస్తువును వర్ణించుటకు సమర్థములు గాలేదు. ఆవస్తువు యొక్క ఉనికి అనుభవము చేత తెలియవలెను కాని తెలివి చేత గ్రహించి దానిని ముందు చూచుటశక్యము. ఇట్టి అతీత చిద్ఘన వస్తువును సత్ చిత్ ఆనంద నిత్య పరిపూర్ణ మని శైవాగమజ్ఞులు చెప్పెదరు. సత్ మరియు నిత్యమనగ ఎల్లప్పుడుండు నది. చిత్ అనగా జ్ఞాన స్వరూపము. ఆనందమనగా ఆనందమయము. సుఖ దుఃఖాతీత సతత । సన్న భావము గలది. పరిపూర్ణ మన అప్రమేయము అనుపమమైన అనంత గుణ అనంత శక్తి సమేతమైనది. ఈపరాత్పర సత్యమును వేదాంతులు బుద్ధి చేత గ్రహించి కేవలము నిరవయ శూన్య మని యొక వస్తు రూపముగా సంబోధించిరి. అదే సత్యమును భావముచేత అనుభవించి దానిని ప మాత్మ లేక పరశివ యను పురుష వాచకముగా సంభోధించిరి. అత్యంత స వస్తువు బట్ట బయలు నిష్కళ నిరవయవ శూన్యమను నది అనుభవమైన మాట. తురీయాతీత అవస్థ యందు అనగా నిర్వికల్ప సమాధి స్థి మ యు నిశ మైనప్పుడు ఈఅనుభవము కాగలదని అనుభవ చున్నారు. సత్ చిత్ ఆనంద నిత్య పరిపూర్ణమను గుణములు వికల్ప

సమాధి తి యందు గోచరమగు చున్నవి. ఇక ఈ అఖండ అ య నిష్కళ నిర్గుణ అనాద్యనంత ద్వంద్వాతీత అద్వైత ఏక వస్తువు నుండి ఈ సా సాంత సకల సగుణ ద్వంద్వ పూర్ణమైన అనేక విధ వస్తువులచేత కూడి యున్న విశ్వము ఎట్లు నిర్మాణమాయె నను నదియే విచారణీయము. వేదాంత శాస్త్రము నందు ఇది మహత్తర ప్రశ్నమై యున్నది. సృష్టియు కార్యమని గమనించిన దీని కారణము మరియు కర్త రెండును అవశ ముళై యుండును. ఇ కార్యము గాదని యన్న తత్వతః సృష్టి యను నది లేక యుండును. సృష్టియు కార్య మనియే శైవాగమానుయాయుల మతము. మహాకర్త యనగా పరశివుడు. తన శక్తి యొక్క వినోదమునకై జగమును నిర్మించెను. కర్తయు కార్యము చేయ వలయు నన్న ఏదో యొక ఉద్దేశముండ వలయును. ఇక అకాముడైన శివుని యందు ఉద్దేశమెట్లు సంభవించును? అందు చేతనే వినోద, లీల, ఆట, ఈమూలమువనే ఆతడు సృష్టి రచించె నని నిర్ధారణ చేయ బడినది. పర శివుడు తన శక్తి వలన ఈవిశ్వమును నిర్మించెననిన ఈవిశ్వము లోని చరాచర జడ చేతనవస్తువులన్నిటి నిర్మించె ననియే అ ము. జీవరాసుల నతడే నిర్మించెను. తా నొక్కడే యుండి యుండ ఈవివిధ సృష్టిని దేనిచేత మరియు యెట్లు ని ంచెను? నిర్గుణ పరశివుని సంకల్పము చేత మొదలాతని చిచ్ఛక్తి గాన్పించెను. అది తన శక్తి యొక్క చలన మాత్రము చేతనే ప్రవృత్తి నివృత్తి లేక శక్తి భక్తి యను రె డు కారము లాయెను. ఆశక్తియు క్రియాశక్తి యను అంశము చేత మాయాశక్తి యాయె . దాని నుండి పురుష ప్రకృ బుద్ధి అహంకార మనసు పంచజ్ఞానేంద్రియ పంచ కర్మేంద్రియ పంచతన్మాత్రలు మరియు పంచ భూతములు ఇట్లు ౨౫ తత్వములు పుట్టినవి.

ఈ ప్రకారము సృష్టి పరశివుడను కర్త యొ క వినోదమే హేతువు ఆతని శక్తియే ఉపాదాన కారణము. పరశివుడు ఆ స్వేచ్ఛా విలాసము చేత అన తకోటి ఆత్మలను అనంతకోటి బ్రహ్మాండములను తనయందే పుట్టించి ఆ ఆత్మలకు ౩ త త్వములను ంబంధించి దానియందు ఆ ఆత్మలు "దేహోఽ హం" యని తమ నిజ స్వరూపమును మరచి కామ్య ధాములకు వశులై బాధ మునకు లోబడి యుందురు. ఈ సృష్టి యందుత్పన్నమైన జీవులన్నియు మాయా మూలముగా తమ ఆత్మ భావమును మరచి దేహభావములకు

లోబడి యుండును. విషయములకువశమై యుండును. ఇట్లు ఈసృష్టి మరియు సృష్టి రచన యొక్క క్రమమై యున్నది.

తత్త్వవివేచనము

పురాణ వేదాంత శివాగమేషు విచారయేత్తత్త్వమనంత రూపం
సదాశివాఖ్యాం విమలం చిదంశం పరాత్పరం సత్యసుఖాత్మ భూతం ॥

వీర శైవ సిద్ధాంతమందు ౩౬ తత్త్వములంగీకరింప బడినవి. సచ్చిదానంద స్వరూపమైన పరబ్రహ్మమును అవినాభావ సంబంధము చేత యున్న విమర్శ శక్తి యొక్క స్ఫురణమే "శివ - శక్తి - సదాశివ - ఈశ్వర - శుద్ధవిద్యా - మాయా కలా - విద్యా - రాగ - కాల - నియతి - పురుష - ప్రకృతి - బుద్ధి - అహంకార - మన - శ్రోత్ర - త్వక్ - నేత్ర - జిహ్వా - ఘ్రాణ - వాక్ - పాణి - పాద - పాయు - ఉపస్థ - శబ్ద - స్పర్శ - రూప - రస - గంధ - ఆకాశ - వాయు - అగ్ని - జల - పృథ్వీ -" యను నవియే ౩౬ తత్త్వ రూపములై పరిణమించెను.

శక్తి విశిష్ట పరబ్రహ్మము "బహుస్యాం ప్రజాయేయ" యను ఛాందోగ్య శృతి వాక్యాభిప్రాయాను సారముగా సృష్టి జేయ ఉన్ముఖమై యుండగా తన్నిష్టమైన విమర్శ శక్తియే ఇచ్ఛాశక్తి రూపమై పరిణమించును.

అనాది నిధనాచ్ఛాంతాచ్ఛివాత్ పరమ కారణాత్
ఇచ్ఛాశక్తిహి ర్వ్యాప్తాంతా తతో జ్ఞానం తతః క్రియా
తత్రోత్పన్నాని భూతాని భువనానిశ్చతుర్దశ ॥

అను శివాగమ ప్రమాణాను సారముగా ఉత్పత్తి నాశ రహితము, పరమ కారణము, శాంతము నైన పర శివ బ్రహ్మము చేత మొదలు ఇచ్ఛా శక్తియు, దాని వలన జ్ఞాన శక్తియు, క్రియా శక్తియు ఆవిర్భవించినవి ఆ ఇచ్ఛా శక్తికి జ్ఞానశక్తియు అంతరంగముననూ, క్రియాశక్తి బహిరంగముననూ యుడునవి. ప శివ బ్రహ్మము ..న శక్తి యందు ప్రబలి "నేను సర్వజ్ఞుడను" అను అభిమానము పొందగ వతత్త్వమున బడును. ఈశివతత్త్వాత్మకమైన పరశివ బ్రహ్మమే జ్ఞాన విశిష్టత్వ కార ంము చేత భావి ప్రపంచమునకు కారణమగు చున్నది.

పరశివ బ్రహ్మ ము । యా క్తి యందు పెంపొంది "నేను సర కర్తృవు"

నను అభిమానమును పొందగ "శ క్తి తత్వ" మన బడును. ఈశ క్తి తత్వాత్మక మైన పరశివ బ్రహ్మమే క్రియా విశిష్టత్వాకారము చేత భావి ప్రపంచమున కుపాదాన కారణమగును.

ఈ శ క్తి తత్వము ఇచ్ఛా శ క్తికంతరంగమైన జ్ఞాన శ క్తియందు ప్రవే శించి "అహం ఇదం" "నేను ఈప్రపంచమును" అని అభిమానమును పొందగ ఈశ్వర తత్వమన బడును.

ఈశ క్తి తత్వము సాగర తరంగ న్యాయము వలె "అహమిదం" నేనను అహంకారమునకు "ఇది" యను ప్రపంచమునకు అభేద జ్ఞానమును పొందగా "శుద్ధవిద్యాతత్వమన బడును.

శుద్ధ విద్యాతత్వ రూపమై పరిణమించుచున్న ఈశ క్తి తత్వము మయూ రాండ న్యాయము వలె తన యందేకమై యున్న భావిప్రపంచ నిర్మాణ కారణీ భూత సూక్ష్మ పదార్థములందు అన్యోన్యాభావ రూప భేదబుద్ధి ప్రాధాన్యము చేత "మాయా తత్వమన బడును.

కలా విద్యా రాగ కాల నియతి యను పంచ తత్వములు పురుషునకు కంచుక రూపమై యున్నందున మొదలు కంచుకి యైన పురుషత త్వమును నిరూ పించి తర్వాత కలాది పంచ తత్వములను నిరూపింపనగును.

కాష్ట యోగము చేత అగ్నికణములావిర్భవించు నట్లు పరశివుని ఇచ్ఛా శ క్తి యోగము చేత ఆవిర్భవించుచున్న వా శమే మాయాశ క్తియందు ప్రవే శించి "పురుష తత్వ మనబడుచున్నది. ఈపురుష త ్వమునకు మాయామల సంబంధము గలిగి యున్నందున ఆత్మయందనాత్మ జ్ఞానము అనా ్ వస్తువు లందు ఆత్మత్వ జ్ఞానము "నేను సుఖిని" "నేనుదుఃఖిని" యను బుద్ధియు ఉత్పన్నమగుచున్నది. పురుషుడీ తిగ ఆణవాది మలములచేత యుక్తుడైనందున స సారి యనబడును.

పురుషుడుమాయామలావృతుడై తనసర్వక ర్తృత్వ సర జ్ఞత్వ పూర్ణత్వ నిత్యత్వ వ్యాపకత రూపశక్తులను పోగొట్టుకొని కించిత్క ర్తృత్వాది శక్తులచేత యుక్తుడగును. పురుషుని ఈకించిత్క ర్తృత్వ శ క్తియే "కలా" తత్వమన బడు చున్నది అపూ త్వ శ క్తి యే స్రక్చందన వనితాది విషయిక ! తి రూప మై "రాగతత్వ" మనబడుచున్నది. అనిత్యత్వ రూపశ క్తియే భూత భవిష ద్వర్తమాన

కాలముల వ్యవహారమున కసాధారణ కారణమైన "కాలతత్త్వ"మనబడు చున్నది అవ్యాపకత్వ రూపశక్తియే ఈకారణమువలన ఈకార్యమే గలుగును, మరొకటి గలుగదను నియమమునకసాధారణ కారణమైన "నియతి తత్త్వ"మనబడినది.

కార్యోన్ముఖ్య గర్భితమైన ఇచ్ఛా శక్తియు స్వగతమైన జ్ఞాన శక్తియు క్రియా శక్తి యందు గల "జ్ఞానం క్రియా నభవతి, క్రియా జ్ఞానం నభవతి" అన్యోన్యాభావరూప భేదబుద్ధి ప్రధానమైన మాయాతత్త్వము నందు ప్రతిస్ఫురింపగా ప్రకృతితత్త్వ" మన బడును. ఈప్రకృతి తత్త్వము సుఖదుఃఖ మోహాము లకు కారణములైన సత్త్వరజస్తమో గుణముల సామ్యావస్థా రూపమై యుండి మహత్తత్త్వమే మొదలైన పృథివ్యంతమై యున్న ౨౩ తత్త్వములకు మూల కారణమై యున్నది.

ప్రకృతి తత్త్వరూపమై యున్న ఈశక్తి తత్త్వమే "ఇదమిత్థం" ఇది యిట్టులే సరి యను నిశ్చయమునకు కారణమైయుండి బుద్ధి తత్త్వమన బడుచున్నది. దీనికే మహత్తత్త్వ మని నామాంతరము గలదు.

బుద్ధితత్త్వ రూపమైన శక్తి తత్త్వమే "నేను-నాది" యను అహంకార మమకారములకు కారణమై "అహంకార తత్త్వమన బడుచున్నది. అహంకార రూపమైన శక్తితత్త్వమే "స్థాణుర్వా పురుషోవా" యను సంకల్ప వికల్పములకు కారణమైనదై "మనస్తత్త్వ" మనబడుచున్నది. బుద్ధ్యహంకార మనస్తత్త్వములు శరీరమందున్నందున ఈమూడు "అంతఃకరణ"ములన బడును. ఈ అంతఃకరణ ములు ఇచ్ఛా శక్తిప్రధానమై యున్నవి.

అంతఃకరణ రూపమై పరిణమించిన ఈశక్తి తత్త్వమే బాహ్యశరీరము నవ లంబించి శబ్ద జ్ఞానమునకు సాధనమైనది. "శ్రోత్రతత్త్వ" మనియు, స్పర్శ జ్ఞానము న సాధనమైన "త్వక్తత్త్వ"మనియు, రూపజ్ఞానములకు సాధనమైన 'నేత్ర తత్త్వ' మనియు, రసజ్ఞానమునకు సాధనమైన 'జిహ్వాతత్త్వమనియు, గంధ జ్ఞాన మునకు సాధనమైన 'ఘ్రాణతత్త్వ"మనియు, పిలువబడు చున్నది. ఈ ఐదు ఇంద్రియములు జ్ఞానశక్తి ప్రధానమైనందున జ్ఞానేంద్రియములు లనబడు చున్నవి.

జ్ఞానేంద్రియరూపమై పరిణమించు ఈశక్తి తత్త్వమే ఉచ్చారణ క్రియకు సాధనమై "వాక్తత్త్వ" మనియు దానాదానాది క్రియలకు సాధనమైన "పాణి

తత్త్వ"మనియు, గమనాగమనాది సత్క్రియలకుసాధనమైన "పాదతత్త్వ"మనియు మలత్యాగమునకు సాధనమైన "పాయుతత్త్వ"మనియు, రేతోమూత్ర పరిత్యాగమునకు సాధనమైన "ఉపస్థతత్త్వ" మనియు, పిలువ బడును. ఈ ఐదు ఇంద్రియములు క్రియాశక్తి ప్రధానమైనందున కర్మేంద్రియము లని పిలువబడు చున్నవి. ఈ పైనుదహరించిన త్రయోదశ తత్త్వములు ఇచ్ఛాశక్తి జ్ఞానశక్తి క్రియాశక్తి ప్రధానములై యున్నవి.

ఈశక్తి తత్త్వమే కేవల శ్రోత్రేంద్రియ గ్రాహ్యమైన శబ్దతత్త్వ రూపమై కేవల త్వగింద్రియ గ్రాహ్యమైన 'స్పర్శతత్త్వ" రూపమై కేవల నేత్రేంద్రియ గ్రాహ్యమైన "రూపతత్త్వ" రూపమై కేవల జిహ్వేంద్రియగ్రాహ్యమైన "రసతత్త్వ" రూపమై, కేవలఘ్రాణేంద్రియ గ్రాహ్యమైన "గంధతత్త్వ" రూపమై పరిణమించు చున్నది. శబ్దము నందు ధ్వన్యాత్మక వర్ణాత్మక శబ్దమనియు, స్పర్శ యందు శీతోష్ణ స్పర్శ యనియు, రూపమందు నీలపీతాది రూపమనియు, రసమందు మధురామ్లాది రసమనియు, గంధమందు సుగంధ దుర్గంధ మనియు, విభాగము వ్యక్తముగాక సామాన్య రూపముతో యున్నందువలన శబ్దాదులు "తన్మాత్ర" లని పిలువ బడుచున్నవి.

పూర్వోక్తమైన ఈ శక్తితత్త్వమే శబ్దైక గుణము గల "ఆకాశతత్త్వ" రూపమై, స్పర్శమను ప్రధాన గుణము గల వాయుతత్త్వ రూపమై, రూపమను ప్రధాన గుణము గల తేజస్తత్త్వ రూపమై, రసమను ప్రధాన గుణము గల జల తత్త్వ రూపమై, గంధమను ప్రధాన గుణము గల పృథివీ తత్త్వ రూపమై, పరిణమించును. ఈ పంచభూతములలో ఉత్తరోత్తర భూతములందు పూర్వపూర్వ గుణములు అనువర్తించు చున్నవి. నిగమాగమాది ప్రసిద్ధములైన ఈముప్పది యారుతత్త్వములు సచ్చిదానంద రూపమైన శక్తి విశిష్ట పరమ బ్రహ్మము యొక్క పరిణామ రూపమైనందున వీరశైవ మతము పరిణామ వాదమును జగత్సత్య వాదమును బోధించు చున్నది.

జీవస్వరూపము

45 పరశివుడు చిదానంద స్వరూపుడు, సర్వవ్యాపకుడు, భేదరహితుడు, నీల తాద్యాకార రహితుడు, మాయిక సత్త్వ రజస్తమో గుణ శూన్యుడు, మాయి పపంచ దూరుడు, "ఏకఏవ రుద్రో నద్వితీయాయ తస్థే" "ఏ మేవా ద్వితీయం

బ్రహ్మ" ఇత్యాది శ్రుతి ప్రమాణాను సారముగా ఒక్కడే నై యుండును తన యందు నిత్య సంబంధము చేత విమర్శ శక్తిలో యడగి యున్న అనాది మాయ యొక్క సంబంధము వలన ఆపరశివు నంశము జీవుడన బడు చుండును. ఆజీవుడు దేవ మనుష్య పశు పక్షి మృగ జలచర ఇత్యాద్యనంతానంత భేదముల చే కూడిన ప్రాణి వర్గము నందు వసించును.

మాయాం తు ప్రకృతిం విద్ధి మాయినం తు మహేశ్వరమ్ ॥

అను శ్రుతి ప్రమాణాను సారముగ ఆ పర శివుడు మాయా శక్తితో గూడి ప్రేరకుడై సమస్త హృదయము లందు వసించును. జీవుడు శివాంశ రూపుడైన అభిప్రాయమును బ్రహ్మసూత్రములందు, "అంశో నానా ~ పదేశాత్" అను దానిచే సమర్థింప బడినది

యథాసుదీప్తాత్పావకాత్ విస్ఫులింగాః సహస్రశః ప్రభవంతే సరూపాః
తథాక్షరా ద్వివిధాః సోమ్య భావాః ప్రజాయంతే తత్ర చైవాపి యాంతి।

అగ్ని వలన అగ్న్యంశ రూపములైన అనంతానంతాగ్ని కణములెట్లు ఆవిర్భవించు చున్నవో అటులే పరబ్రహ్మ వలన తదంశ భూతములైన అనంతానంత జీవులా విర్భవించి అందే లయించు చుండు నని ముండకశ్రుతి యందు గలదు.

జీవుడు స్థూల చిదచిదాత్మక శక్తి విశిష్టుడు. జీవుని స్థూల చిచ్ఛక్తియు, కించిదజ్ఞతా రూపమై యున్నది. స్థూలాచిచ్ఛక్తియు కించిత్కర్తృతా రూపమై యున్నది. జీవుడీ రెండు విధముల శక్తుల కాశ్రయుడై ఇచ్ఛా శక్తిచే గూడి యున్న వాడు. అనగా ఇచ్ఛా శక్తి విశిష్టుడని తెలియ వలెను. శివాంశ భూతుడైన జీవుడు, కించిదజ్ఞుడు, కించిత్కర్తృవు కించిచ్ఛక్తి యుతుడు, అవిద్యా మోహితుడు, బ్రహ్మైక్య జ్ఞాన వర్జితుడు, ఘోరా పార నిస్సార సంసార తాపత్రయానల దందహ్యమానుడు, బద్ధుడు అగును. పరశివుడు సచ్చిదానంద స్వరూపుడు, సర్వజ్ఞుడు, సర్వ కర్త, సర్వ శక్తి సమన్వితుడు, ఉపమా తుడు, జనన మరణ హితుడు, చరాచర ప్రపంచ వ్యాపకుడు, నిత్యుడై యున్నాడు.

వీరశైవ సిద్ధాంతమందు శివ జీవులకు పారమార్థిక భేదాభేదము నంగీకృతమై యున్నది. అగ్ని నుండి ఉత్పన్నములైన అగ్నికణములకు అగ్నికి అత్యంత భేదము గాని అథవా అత్యంతర భేదము గాని చూపింప రానట్లు శివుని వలన

అవిర్భవించి శివాంశులన బహుజీవులకు అ౦తా భేదము గాని అథవా అత్యం తాభేదము గాని చూపించుటకు సాధ్యము గాదు. అగ్ని కణములు కూడ దూది యందుజ్వాలాగ్నిగా మారును. కనుకఅగ్ని మరియు అగ్నికణములందు అ౦త భేదాభేదములు జూపుటసాధ ము. అందు వలననే వీరశైవ శివాచార్యులు శివ జీవులకు పారమా క భేదాభేదమునొప్పి యున్నారు. ఈ వీరశైవ మతమునకు ద్వైతాద్వైత మతమనియు నామాంతరము గలదు. శృతులందు ద్వైతమును అద్వైతమును ప్రతిపాదించు ఉభయ పక్ష వాక్యములు గలవు, కనుక వీరశైవ శివాచార్యులు ఈఉభయపక్ష సామరస్య మా ్గమనుసరించు చున్నందున వీర శైవ సిద్ధాంతము సర్వ శృతి సమ్మతమై యున్నది.

ఇదే విషయమును వీరశైవ మతభాష్యకారులైన శ్రీపతి పండితులు తమ శ్రీకరభాష్యమందు విస్తారముగా వ్రాశి యున్నారు.

పరశివుడు తన లీలావినోదము చేత తన శక్తి ముఖాంతరము చేసిన విశ్వమందు జీవమనునది యొక ఘటనము. అదొక చైతన్య సాగరము యొక్క బిందువు. చిత్సూర్యుని కిరణము, జ్ఞాన ఘనాగ్ని యొక్క లింగము. తత్వతః పరమాత్ముడు ఈవిశ్వమందెల్లెడల వా ప్తుడై యున్నాడు. జడమున కంటె చలనమునందు. చలనమునకన్న చేతనము ందు, చేతనము న్న జీవమందు సామాన్య జీవమునకన్న బుద్ధి యుక్త జీవమ దు, బు యుక్త జీవము కన్న మనుష్య ందు, మను ల న్న త్వ భక్తుని య ు, లే జ్ఞాని యందు, ఆతని ఆవిర్భావము హెచ్చు కన్పట్టు చున్నది. అందు చేతనే పరమాత్ముని స్వరూపము భక్తునకు లేక జ్ఞానికి తెలియుట శక్యమైనట్లు అ లకు తెలియు టసాధ్యము. మిగిలిన వారు మాయామోహముచే కప్పబడి, అజ్ఞానమునకు లోబడి ద్వంద్వములందు జిక్కువడి కర్మ చక్రమందు తిరుగు చుందురు. అహం కార, అభిమాన, ధన, స్త్రీ, రాజ్య లోభము, కామ క్రోధాది యరి షడ్వర్గ ము లివియే మాయ యొక్క వివిధ రూపములు. వీటి మూలముననే మను ష్యుడు కర్మ బంధములకు గురి యగును.

ఇదియే అవిద్య అజ్ఞానము. తానీ దేహము చేత మరా దితుడు వ గుణ విశిష్టుడు, ఇట్టి కుల లము గలవాడు అను మొదలగు ఉపాధులకు మను ష్యుని యందు గల చైత ము చిక్కినదైనను, అజ్ఞాన మూలము నే తెలి

చూడ ఈ దేహము పాంచభౌతిక సంబంధము. ధనము కుబేరునిది మనము. వాయువుచే కూడినది. కర్మము జేయు శక్తి ఆదిశక్తి నుండివచ్చినది. జ్ఞానము చిద్ఘనము నుండి దొరకినది. ఐనను ఇన్నిటికి జీవుడు నేను నావి యని కొట్టుకొను చుండును. ఈ అజ్ఞానము యొక్క ఆవరణము మాయ మగునంత వరకు జీవుడాత్మ స్వరూపమును దెలియడు. ఈ రీతి బద్ధాత్ముడే జీవుడన బడును పరమాత్మ నుండి అధోముఖ మైన అర్థాత్ అతని నుండి పరాఙ్ముఖుడైన చైతన్య విశిష్టమే జీవుడు. విషయోన్ముఖ జీవుడే బద్ధుడన బడును అతడు విషయముల ప్రేమించక ఇంద్రియములకు వశుడు ,, అంతర్ముఖుడై తన నిజ స్వరూపమును తెలియ గోరిన ఆతనిఉదయ కాలము సమీపించినదని తెలియదగినది, బద్ధ జీవులన్నియు పశువృత్తినవలంబించి నందున పశువులన బడుదురు. అజ్ఞాన రూపమైన మాయా సమస్తమును కట్టుచున్నందున పాశమన బడును. పరశివుడు జీవరాసులకు పతియైనందున, జీవములను పాశము నుండి ముక్తి జేయ సమర్థత గలవాడైనందున పశుపతి యన బడును. దుఃఖానుభవము చేత ఒక తీరు ఉపరతిగలిగి, విషయసుఖము నిజసుఖముగాదను భావము స్థిరమైనట్లయిన విషయ విరాగము గలిగి నిజ సుఖము యొక్క ఆకలిపుట్టును అదియే సత్య నిత్య ఆత్మసుఖము యొక్క అభిలాష యన బడును.

జీవుడు తత్వతః పరమాత్ముని అంశమై యున్నను సృష్టియొక్క ఉత్పత్తికి ముఖ్య సహాయమైన మాయా శక్తి మూలకమున తన నిజ స్వరూపమును మరచి అతడు దుఃఖమందు మునిగి తేలు చుండును. మూల స్వరూపమును మరపించు నట్టి సామ ర్థ్యము గల ఈమాయా విషయ వివేచనము చేయుట అత్యావశ్యకము. విశ్వోత్పత్తి యనగా సంసారము. సంసారము నుండి మరుపు గలిగెను మరుపు యను మాయయే ఈవిశ్వమును కప్పినందున జీవులు తామసమునకు లో బడిరి. అహంకారమను నదే మాయ యొక్క గొప్ప ఆయుధము. అహంకారము తలకెక్కిననే కుటిల కుహాక కల్పనలను, సుడిగాలి వీచి జ్ఞాన జ్యోతి తగ్గి మనుష్యుడు చెడిపోవును. కామ క్రోధ లోభ మోహ మదమ రములను మనుష్యుని శత్రువులందు సర్వమును మీరినదే కామము, ఆశ, ష్ణ, ఇట్టిది కావలయు నను ఇచ్ఛ అదే దుఃఖ పరంపరలకు మూలము. మనుష్యుని భావి తృష్ణయే మూలమాయ యని చెప్పిన ఉచితమనిపించును.

దేహమనగా తాను, తనదేహము శాశ్వతము, ధనకనకాదుల రములు, విషయ సుఖమే ముఖ్య సుఖము. పంచేంద్రియములే సుఖ సా నములు, అని తెలిసి వర్తించు వానికి ఎప్పటికి సుఖము లభించదు. ఏలనన? నిజసుఖము పరావలంబి గాదు. అది జయాపజయములు, నిందా స్తుతులు, మొదలగు ద్వంద్వముల నవలంబించి యుండదు. అది అంతఃకరణమందాత్మను, అంతరా మిని యవలంబించి యుండును. నిజ సుఖము పరమాత్ముని జ్ఞానము వలెనే లభింప గలదు. ఈతెలివిచే మనుష్యుడు మలము నుండి బయలు బడును. ఇందు తాత్పర్యమేమనగా సృష్టి యందు ప్రతి జీవము ఒకవ్యక్తియై వేరువేరుగ యున్నట్లు కన్పట్టు చున్నను, సకల జీవములతోడ నికట సంబంధము గలిగియే యున్నది. అదృశ్యమై యున్నను బలమైన బంధనముల చేత సంబ మైనది ఆ జీవము యొక్క పుట్టుక పెరుగుట జీవన క్రమము చావు ఇవిఅనంత విశ్వ వ్యాపారము నందొక అంగరూపమైన వ్యాపారము. దీని లెస్సగ గ్రహించి తన పరిమాణమును తెలుసు కొనకనే అహంభావము చేత అభిమానము చేత గర్వము చేత నేను నాది యని తాను తనంతటనే వృథా దొడ్డతనము యొక్క కల్పనల పెంచుకొని చేతగాని మరియు ఎన్నటికి పూర్తిగాని విషయ కామముల వెన్నంటి ఆశ యను దయ్యమునకు మనస్సు నోడి జనా ౦ రముల వరకు కర్మబంధముల వడు చున్నాడు. ఇది మాయకు మో పోయిన వారి గతి. ఇట్లు గాక వ్యక్తియు తన యదా స్వరూపమును దె కొ తనవైయ్య క్తిక జీవనావశ క విషయము సేవించుచు, త శక్తిసామ ముల నన్నిటిని లోక హితము కొరకు వెచ్చించి సమాధానమును పొందువాడు మాయాతీతుడు. అతడే ముక్తిపదము పొందుటకర్హుడు.

ఈవిశాల విశ్వమందు చైతన గుణమైన జీవుడు సదసద్వివేక బుద్ధిగలిగిన తర్వాత విషయ సుఖము, ఆత్మ సుఖము వీటి లోని తార మ్యమును గుర్తించును. అప్పుడు నేనెవరు? ఎక్కడి నుండి వచ్చితిని? ఎక్కడికి పోవుదును అను విషయములపై తీవ్రజిజ్ఞాస ఉత్పన్నమగును. జిజ్ఞాస గలిగిననేత జ్ఞాన కడకు జీవుని దృష్టి తిరుగును. ఈఆ జ్ఞానమే ము యొక్క ముఖ్య సోపా నము. సుఖమే సర్వ జీవముల యొక్క యమనుటలోయె రికిని మతభేదము లేదు. అనుకూల వేదనయే సుఖము, ప్రతికూల వేదనయే దుఃఖ మనుటలో

అందరు సమ్మతింతురు. సకలేంద్రియములయందు వికారముగలుగు మనస్సును త్రిప్పినవాడే సుఖి, పంచేంద్రియముల ఇచ్ఛ యందు చెడిన మనస్సు నుంచు వాడే దుఃఖి. మనస్సు బహిర్ముఖమయిననే అతడు మాయా ప్రపంచి, అంతర్ముఖమైననే అవిరళ జ్ఞానియు, మనస్సు మహాత్తుయందు నిలచిననే అతడు ముక్తుడు. ఈ ఆత్మసుఖి బాహ్యసుఖములనుండి వక్రృతుడుకాక ఆంతరికసుఖము చేత సుఖించును. విషయసుఖము పరావలంబనము, పరతంత్రము. సదోషము, అతృప్తికరము, క్షణికము. ఆత్మసుఖము స్వావలంబనము, స్వతంత్రము, నిదోషము, పూర్ణ తృప్తిదాయకము, మరియు నిత్యము. ఈ నిత్యసుఖమును పొందు వాడే ముక్తుడు. విషయసుఖముల కోరువాడే బద్ధుడనబడును.

ఈబద్ధత్వము మాయమైననే చంద్రుని క లు చంద్రుని యందే అడగి నట్లు సూర్యుని కిరణములు సూర్యునియందే చేరునట్లు, దీపముయొక్క వెలుగు దీపమునందే కూడునట్లు, అగ్నియొక్క కాంతి అగ్నియందే లీనమైనట్లు సము ద్రమునీరు మేఘములై, నీరై, నదులై మరల సముద్రజలమైనట్లు, వ్యక్తినను కొనుచున్న చిత్కణము మరల చిద్ఘనమునందు లీనమైననే అది పరిపూర్ణ విదేహముక్తి పొందినటులగును. ఇదియే ఐక్యసుఖము.

ఈ సుఖస్థితియందు మనుష్యుడు ఆత్మైశ్వర్యమును తెలిసినాదున ముందుకు మోహమునకు లోబడకుండును. మరియు కర్మములచేత బద్ధుడు కాడు. ఇట్టి జీవన్ముక్తుడు కర్మముయొక్క కఠోర బంధనములచే కట్టుబడకుండును. ఏలననగ బంధనము కర్మమునందుండక కర్మఫలాశ యందుండును. కర్తయందుండక అతని ఆసక్తియందుండును. జీవన్ముక్తుడు సర్వకామములను దూరిన వాడయి నందున, ఫలాశను విడచిన వాడయినందున, ఆసక్తిని త్యజించిన వాడయినందున నిర్లేపుడయి యుండును. అతడు ఏక్రియచేసినను ఏ కర్మము నాచరించినను ఉపచారార్థమే ఆచరించునుకాని ఫలప్రదమును పొందవలెనని కాదు. అతడు ఉండియు బద్ధుడుకాడు, చచ్చి సూతకి గాడు, పొంది పాత గాడు ఏసంఘము లేని ౧ ౕ డు. చచ్చి తర్వాతనే ముక్తి దొరుకునని కొందరిమతము. కాని యిది శైవులకు సమ్మతముకాదు. బ్రతికి యుండగనే జీవన్ముక్తుడు కానేర కున్న మ త మున ముక్తుడగుట అసాధ్యము. కాయబలిసి పండయినట్లు జీవన్ము యు పదహ క్తియందు పూర్తియవుచున్నది. కనుక జీవన్ముక్తుడగు టయే ము ము.

చిత్కణమైన జీవుడు చిద్ఘనమైన పరమాత్మునకు ఒక్కసారే తనసమస్త శక్తియుక్తి, భక్తులను, తనుమ భావములను, ప్రాణ కరణ, కర్తృత్వములను, అర్పించి, అతనికి పూర్ణశరణాగతు డవుటయే సర్వార్పణ మనబడును. పరమాత్మునికి కాయము నర్పించిన కర్మము లేదు. జీవమునర్పించిన జననము లేదు. భావమునర్పించిన భ్రమ లేదు, ఎరుక నర్పించిన అజ్ఞానము లేదు. ఇట్లు సరార్పణము జేసిన సాధకుడే అతీతుడు గానోపును. తన ఇంద్రియములకు ఎదురైన సమస్త సుఖములను పరమాత్మని కర్పించి కేవల ప్రసాదభావముచేత అనుభవించు పరమాత్మ భోగోపభోగియైన సాధకాగ్రణియే ఏసుఖములయందుకూడ ఆసక్తుడు కాకయుండును. పూర్ణార్పణ చేసినవారికి తనదొకటైన మిగిలియుండదు. దేహము ఆత్మయందు, మనస్సు జ్ఞానమునందు, భావము నిర్భావమునందు, సమతత్వము శాంతియందు లీనముగాజేసిన సర్వార్పణ భావయుక్తుడు నిత ముక్తుడవును.

ఆత్మానాత్మ వివేకము

ఈ శాస్త్రము నందు తత్వ వివేచనము, మరియు సాధన మార్గము యని రెండు భాగములు జేయవచ్చును. మొదటిభాగము సత్యమును స్పష్టముగ వివరించును. రెండవది అసత మును సాక్షాత్కరించు దారి జూపును. మొదలు వీరశైవ తత్వవివరణమును విమర్శింప వలయును. మనకు గోచరమవు చున్న విశ్వము వివిధమైనది. పరివర్తన లముగలది. వ్యక్తులచేత కూడినది. జడచేతన రూపముగలది. సగుణమైనది. ఇదియంత ఒకేఒక నిత్యనిర్గుణ శుద్ధ చైతన్య రూప అనాది అనంత పరతత్వముచేతనే గలిగెను. ఆ నిర్గుణ పరతత్వము స్వలీలచేత అథవా స్వభావముచేత సత్ చిత్ ఆనంద నిత్యపరిపూర్ణమై నిష్కలతత మనబడును. ఆ నిష్కల తత్వము తద్గతమైన శక్తిచలన మాత్రము చేత ప్రవృత్తి నివృత్తిరూపమై రెండువిధములాయెను. విశ్వనిర్మాణకార్యము ప్రవృత్తి ముఖముచే గలిగినది. విశ్వనివృత్తికార్యము నివృత్తిముఖముచేగలిగినది. ప్రవృత్తి యొక్క క్రియాశక్తిద్వారా మరియు మాయాశక్తియొక్క సహాయముచేత ఒకదిక్కు పురుషుడు, యింకొకదిక్కు ప్రకృతి ఇవి ఉత్పన్నమవుచున్నవి. పురుషుడు చైతన్యరూపుడు ప్రకృతియు జడరూపము, త్రిగుణాత్మక ప్రకృతిచేత

ముందు మహాత్ అథవా బుద్ధి, అహంకారము, మనస్సు, ఐదు జ్ఞానేంద్రియములు, ఐదు కర్మేంద్రియములు, ఐదు తన్మాత్రలు, మరియు ఐదు మహాభూతములు, ఇటులే యిరువది ఐదు తత్వములు నిర్మాణమైనవి. పురుషుని నుండి మొదలుకొని పంచభూతములతో అంతమగువరకు గల యిరువదిఐదు తత్వముల పరస్పర సంయోగముచేత ఈ వివిధసృష్టి మరియు దానిలోని అనేక పదార్థములు పుట్టినవి. ౨౫ తత్వములందు శివ, శక్తి, సాదాఖ్య అథవా సదాశివ, ఈశ్వర, సద్విద్యా, మాయా, కాల, నియతి, కలా, విద్యా, రాగయను ఈపదనొకండు తత్వముల కూడి మొత్తము ముప్పదిఆరు తత్వములని చెప్పుట వాడుక గలదు.

లోకాది లోకములు అనంతవస్తువులు, మరియు అనంత జీవరాసులు ఈ రీతి నిర్మాణమైనవి.

ఈవిశ్వమునందు కేవల జడవస్తువు అథవా కేవల చేతనవస్తువు యనునది లేదు. దీని అర్థమేమనగ వాటిప్రమాణము ఎంత ఎక్కువతక్కువ యుండియున్నను పురుష మరియు ప్రకృతి ఈ రెండిటి యోగము లేక యేవస్తువు నిర్మితము కానేరదు. పురుషాంశము హెచ్చినట్లు జీవకోటియు నిర్మాణమై దానియందు మరియు బుద్ధిహెచ్చి ప్రాణులు పుట్టుచున్నవి. ప్రకృతి అంశము హెచ్చినయట్లు శిలా, మన్ను నీరు మొదలైన జడపదార్థములు పుట్టుచున్నవి. అదేరీతి కేవలము ప్రవృత్తి అథవా కేవల నివృత్తి ఇది ప్రత్యేకముగ విశ్వమునందుండుట అశక్యము. ప్రవృత్తియు అధోముఖము, సంసృతి కారణము, బంధన కారకము. నివృత్తియు ఊర్ధ్వముఖము, ఐక్యకారణము, ముక్తిదాయకము అనేక జన్మానుభవానంతరము జీవాత్మని జడావరణము తగ్గి అతనియందుగల చేతనాంశము హెచ్చుచు అతనికి యింద్రియములచేత గలుగు అనిత్య సుఖము ౯ లేకుండును. మరియు నిత్యసుఖమే కావలసియున్నట్లు తోచును. ఇదియే ముక్తియొ ౯ కోరిక. అతడు ఇంద్రియ సుఖములకు మోహించి విషయములను పెంపొందజే పునఃపునః జననమరణములకు లోనైకర్మచక్రమునందు తిరుగాడుచుండును. ౨త్య సదోషమైన ఇంద్రియ సుఖములను హేయముగా జూచి నిత్య నిర్దోష ఆనందమును పొందనారంభించిన అతడు మెల్లమెల్లగ మోక్షమార్గమును పొందును. చివరకుదవ్వంద హితుడై ని సుఖము నుభవించును. జీవన్ముక్తుడై

అతడు జనన మరణ రహిత మోక్షమును పొందును. అతడు దేహధారియైనను అతని దేహమునకు శీతోష్ణాదులు తగులుచున్నను అవన్నిటిని అతడు శాంత రీతిచేత సైరించుకొనును. అతని మనస్సు సామ్యమును అనగ సమావస్థను పొందియున్నందున మరియు ఎల్లెడల పరమాత్మని చూచుచున్నందున అతడు సతతశాంతిని అనుభవించును. ఆప్తకాముడయి నందున అతడు కేవలము లోక హితార్థము సత్కార్యమునే జేయుచు కర్మబంధనము లేక జీవనమును నిత్యానందముచేత సాగించును.

ఇది యంతయు తత్త్వవిచారమాయెను. ఇక యిటువంటి ముక్తిని యెట్లుపొందవలయునని వివరించునదే సాధనమార్గము. జీవాత్ము తానొక ప్రత్యేక వ్యక్తిననియు, తాను దుఃఖిననియు, పాపిననియు, అల్పబుద్ధి గలవాననియు, అల్పశక్తుడననియు, యనునదే అనుభవించుచుండును. అదేకాలమునకు తనచుట్టుగల విశాలవిశ్వము సుబద్ధము, సుసూత్రము, నియమాంకితము అయి నడచుచున్నదని ప్రత్యక్షముగా జూచును. ఈపరి, విశ్వము ఏశక్తివలన నడచుచున్నదో దానికి అనన్యశరణాగతుడై తానొక్క ప్రత్యేక వేరేవ్యక్తిగాను, తానొక ప్రచండ విశ్వశక్తియొక్క అంశమాత్రుడనని తెలుసుకొనవలయును. అనగ అతని అహంకారాభిమానములు అణగి పోవుచున్నవి. విషయసుఖములు భంగురములయినందున, సదోషములయినందున, వాటిని విడచి నిత్యసుఖముకడకు హెచ్చుగ ప్రవృత్తుడగుట కాతడు యత్నించును. అనగ అతనియందు వైరాగ్యముద్భవించి ముముక్షువృత్తియు రమప్రుచున్నది. నేను ఈ దేహముగాను - దేహగతమైన మనస్సునుగాను, మనోగతమైన బుద్ధినిగాను, అయినను దాను పరమాత్మని అంశమైన చైతన్యమయాత్మను యనుభావనమును దృఢము జేసుకొని పోవుట అవశ్యము. ఇదే ఆత్మవిచారమనబడును. అథవా ఆత్మానాత్మ వివేకమనబడును. ఇట్లు అయినంతనే తాను మరియు విశ్వనియామకశక్తి ఇవిరెండును తత్త్వతః ఒక్కటియే యనుభావము ఉద్భవించి భయ శోక మోహాదులు మాయమగును. విషయసుఖములను విడచి ఆత్మను
7 మననుసరించి పోవుచు మనస్సు అధికముగ నిష్కామ మరియు శా మగునట్లు నడుచుట నిష్కామత ను మూలము మనస్సు నిర్మలము, ఉ హ పూర్ణము, అరిషడ్వర్గములనుండి ముక్తమగును. సాధకుడు అటుతరా త న

భావసర్వస్వమునంత పరమాత్మని యందు అర్పణము జేయ సమర్థుడవును. అటులే అతని విచారము. ఉచ్చారణ, ఆచారము, ఇవియన్నియు పరమాత్మని ప్రీత్యర్థమని అథవా అతని కార్యసిద్ధ్యర్థ మనియు అవుచుండును. సాధకుడు పరమాత్మ ధ్యానమునందే సతతరతుడౌటకు యత్నము జేయవలెను. అయిననే ఈ అతని భావము స్థిరమవును. ఈ స్థితిని పొందినవాడు స్వాభావికముగ సత్య, అహింస, అస్తేయ, పరధన పరస్త్రీ నిరపేక్ష, బ్రహ్మచర్యము, ఈ మొదలయిన నైతికగుణములచేత యుక్తుడవును, తనదను కర్తవ్య మేమియు అతనికి మిగిలియుండనందున అతడు తనచిత్తమును పరమాత్మని యందుంచి సర్వలోకహిత దక్షుడవును, సర్వార్పణ అథవా స్వాత్మార్పణముచేత ప్రారంభించిన తనసాధనమును సాధకుడు నిశ్చిత నిస్సంశయ ఆత్మజ్ఞాన, అనన నిర్హేతుక పరమాత్మ భక్తి, నిష్కామ ఫలాశారహిత స్వకర్మము, పరమాత్మధ్యానము, వీటిచేత పరిపూర్ణము జేయవలయును. అనగ అతడు జీవన్ముక్తుడై, పరమాత్మనితోడ సమరసుడయి, పరమానంద పదవియందు ఆరూఢుడైయుండును ఇదియే వీరశైవుల శాస్త్రము యొక్క సారమైయున్నది.

శివభక్తి

> అనేక జ (సిద్ధానాం శ్రౌతస్మార్తాను వర్తినాం
> నరాణాం క్షీణపాపానాం శివేభక్తిః ప్రజాయతే॥

యను శివాగమోక్తిప్రకారము నానాజన్మములందు అనేకవిధములైన శ్రుత్యుక్త ర్మమును, స్మృత్యుక్త కర్మమును, జేసిజేసి పాపపుంజమును బోగొట్టుకున్నటు ంటి నరులకు శివునియందు భక్తిపుట్టుచున్నది. ఈ శివభక్తి దినేదినే వృద్ధిమైన పాతమనబడును. ఈ శివభక్తి శక్తిపాతుడైనవాడు సద్గురువు నాశ్రయించును. ఆగురువు శిష్యుని వీక్షించి వేధా, క్రియ, మంత్రయను త్రివిధమైన వీరమాహేశ్వరదీక్ష గావించును. అట్టిదీక్షవలన స్థూల, సూక్ష్మ, కారణములను మూడుశరీరముల నాశ్రయించియున్న ఆణవ, మాయా, కార్మికములను మలత్రయములు నాశమగును. తర్వాత ఇష్ట ప్రాణ భావ లింగములను లింగత్రయ ధారణము, గావించి ఆలి గముల ఉపాసనాక్రమమును, బోధించును. దీనిచేశిష్యుని యొక్క హృదయ క్షేత్రమునందు నాటబడిన శివభక్తియను బీజాంకురము

లింగాంగ సామరస్యమను తంతువులను విడచి, మంచిగా బలిసి, సత్య, క్షమా, దయా, శౌచ, నియమ, మార్దవ, తపస్సు, త్యాగ, బ్రహ్మచర్య, సంతుష్టి ఆర్జవములను పరిశుద్ధమైన జలసేచనముచేత క్రమక్రమముగా, సకాలము నందు మోక్షరూపమైన ఫలము సిద్ధించును. కనుక ఇట్టిమోక్షమునకు శివభక్తియే మూలకారణమగును. ఇందుకు పారమేశ్వరాగమమునందు:

అత్రవక్ష్యే విశేషంతే లింగధారణ వైభవాత్

భక్తిమాత్రేణ కల్యాణి సుఖం దుఃఖాంబుధిం తరేత్॥ ౧-౬౯

శివభక్తి వలననే శాశ్వతసుఖము లభించును మరియు దుఃఖ సాగరము తరింప బడును యని చెప్పియున్నది కనుక మోక్షసిద్ధికై భక్తియే ప్రాముఖ్య మైనది.

శివుని పూజించ వలెనన్న తత్వరహస్యమును తెలియకున్న పూజ సిద్ధించదు. రుద్రుడై రుద్రుని పూజించవలెనని ప్రమాణము గలదు. రుద్రు డగుట ఎట్లనగా (ప్రాణలింగాంగ సంబంధీ సరుద్రో నాత్రసంశయః) యను ప్రమాణప్రకారము శరీరేంద్రియాదు లందు అధిదేవతలై యున్నవారిని నివారించి ఆయా ఇంద్రియములందు లింగములను స్థాపనజేసి భక్తిచేత శివుని పూజించ వలెను. భక్తియు ప్రౌఢభక్తి మూఢభక్తియని రెండువిధములు. దేవుడు వేరు, నేనువేరు; నేను నాదేహములో యున్నాను. దేవుడు గుడియందు గలడుయని తెలిసి, దేవునిప్రతిమను పూజించి దేవునకు అరటిపండ్లు టెంకాయలు, అన్నము మొదలైన వస్తువలు నివేదించి, ఆపధార్థములను ప్రసాదమని భావించి సేవించునదే మూఢభక్తి మరియు పరశివుని పూజ్య పూజక లీలచేత లింగ అంగ ములనురెండు రూపములు ధరించి యున్నాడు. లింగమేశివుడు, అంగమేజీవుడు; లింగము సామాన్యముగ ఇష్టలింగము, ప్రాణలింగము, భావ లింగమని మూడువిధములై, విశేషముగా ఆచారలింగ, గురులింగ, శివలింగ, జంగమ లింగ, ప్రసాద లింగ, మహా లింగమని ఆరువిధములై ఇదే లింగము సామాన్యముగ త్యాగాంగ, భోగాంగ, యోగాంగ, మని మూడు విధములై విశేషముగ భక్త, మహేశ, ప్రసాది, ప్రాణ లింగి, శరణ, ఐక్యయను ఆరు విధములైన, అంగములకు లింగమునకు నిత్య సంబంధము అనగా అంగమునువిడ- లింగములేదు, లింగమునువిడచి అంగములేదని తెలసి, త్యాగాంగము నందు ష్టలింగమును, భోగాంగమునందు ప్రాణలింగమును,

యోగాంగమునందు భావలింగమును ధరించి, శివుడు ఘ్రాణేంద్రియము నందు ఆచారలింగరూపుడై, జిహ్వేంద్రియమునందు గురులింగ రూపుడై, నేత్రేంద్రియమునందు శివలింగరూపుడై, త్వగింద్రియమునందు జంగమలింగ రూపుడై శ్రోత్రేంద్రియమునందు ప్రసాదలింగరూపుడై, మనస్సునందు మహాలింగరూపుడై, యుండియున్నాడని అను సంధానముచేత తెలిసి, యేపదార్థమును భుజింపవలసియున్నను శివార్చనసల్పి, సామాన్యముగ ఇష్టలింగమునకు రూపమును, ప్రాణలింగమునకు రుచిని, భావలింగమునకు తృప్తిని, విశేషముగ తాను భక్తనామముచేత ఘ్రాణేంద్రియమునందు ఆచారలింగరూపుడై యున్నశివునికి గంధపదార్థమును, మహేశనామముచేత జిహ్వేంద్రియమునందు గురులింగరూపుడై యున్న శివునకు రసపదా మును, ప్రసాదనామముచేత నేత్రేంద్రియమునందు గల శివలింగరూపుడై యున్నశివునకు రూపపదార్థమును, ప్రాణలింగనామముచేత త్వగంద్రియమునందు జంగమలింగరూపుడై యున్నశివునకు స్పర్శపదార్థమును, శరణ నామముచేత శ్రోత్రేంద్రియమునందు ప్రసాదరూపుడై యున్న శివునకు శబ్దపదార్థమును, ఐక్యనామముచేత మనస్సునందు మహాలింగరూపుడై యున్నశివునకు ఆనందమును సమర్పించి, ఆయా ప్రసాదమును సావధానత్వముచేత స్వీకరించుటయే ప్రౌఢభక్తి, ఈ విధమైన అర్పణానుసంధాన క్రమమును గురుముఖముచే తెలిసికొని లింగభోగోపభోగియై యుండుటయే లింగాంగ సామరస్యము. సర్వావస్థలయందు లింగము నందు మనస్సులయించి లింగోపాసనా విశేషముచేత తుదకు లింగరూపుడై శివునియందు లీనమై శివుడే తానను భావయుక్తుడై యుండుస్థితియే శివ జీవైక్యము. ఇటులే దేహముండునపుడే లింగాంగ సామరస్యమును, దేహాంతరమునందు శివజీవైక్యరూప శివ సాయుజ్యమును పొందువాడే వీరశైవుడు వీరశైవుని యొక్క భక్తియే ప్రౌఢభక్తి.

భూతి రుద్రాక్ష సంయుక్తో లింగధారీ సదా శుచిః
పంచాక్షర జపోద్యోగీ శివభక్త ఇతి స్మృతః ॥ సిద్ధాంత శి।

భస్మరుద్రాక్ష సంపన్నుడు, ఎల్లప్పుడు శుచియైన వాడు, పంచాక్షరీ మంత్ర జపాసక్తుడు, ఐన లింగధారి శివభక్తుడన బడును.

శ్రవణం కీర్తనం శంభోః స్మరణం పాదసేవనం
అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మ నివేదనం ॥

ఏవం నవవిధా భక్తిః ప్రోక్తా దేవేన శం. నా
దుర్లభః పాపినాం లోకే సులభః పుణ్యకర్మిణామ్॥ సి. శి.

శివకథాశ్రవణము, శివస్తోత్రము శివస్మరణ, శివపాదసేవ, శివపూజ, నమస్కారము శివునియందు భక్తిభావము శివునియందు ప్రీతి, శివునియందాత్మార్పణము ఈ రీతి నవవిధభక్తి శివునిచే జెప్పబడినది. లోకములో యీ నవవిధభక్తి పాపులకు దుర్లభమై పుణ్యాత్ములకు సులభమై యున్నది. ఏ సేవ నవవిధాంగములచే కూడియున్నదో అది పూర్ణభక్తి యనబడుచున్నది. ఈ నవవిధాంగభక్తి మనోవాక్కాయముల మూలముగ మూడుప్రకారములైనది. సేవయందు శివలింగస్వరూపదిచింత గలదో అది మానసికభక్తి యనబడును. శివమంత్రజపరూపమైన సేవ వాచిభక్తి యనబడును. శరీరాదులచే ఆచరింపబడి శివలింగపూజ కాయిభక్తి యనబడుచున్నది.

పంచధా కథ్యతే సైవ పునస్తద్దేవ భజనం పునః
తపః కర్మ జపో ధ్యానం జ్ఞానం చేత్యనుపూర్వ మ్॥ . శి.

ఆ సేవ పునః తపస్సు కర్మ, జప, ధ్యాన, జ్ఞాన మని ఐదు విధములు.

యో భక్తి హీనో మర్త్యః మస్తా నిష్ఫలాః యాః
న తస్య ప లోకోస్తి ... తశ్వానో భవిష్యతి ॥ రగి
భక్తిహీనస్య కర్మాణి ... పూజాజపాదికం
... తమంగల ... ఽపి ... ధవా న సువాసినీ॥ ర౩ పార. ప. ౬

శివభక్తి లేనివానియొక్క సకలక్రియలు నిష్ప్రయోజనములు. అట్టి భక్తిహీనుని శివపూజాది కర్మలన్ని వృథా యగుచున్నవి. విధవ మాంగల్యసూత్రమును ధరించుకొనియున్నను సువాసిని ముత్తైదువు గాకుండునట్లు శివలింగమును తన పతియందు భక్తిలేని మానవుడు తన మెడలో లింగమును ధరించుచున్నను తద్ధారణపూజాఫలముల బొందడు. ఆ భక్తిహీనునికి పరలోకము లభింపదు. మరణానంతరము నీచయోనులయందు పుట్టును. అని చెప్పి శివభక్తియొక్క అత్యావశ్యకత ము చాటబడినది.

48 అస్పృష్టవిషయస్నేహా యో మోహ ... ద్ధసాత్వికః
మయీశ్వరే మహాదేవి ... క్తి రభిధీయతే॥
భక్తిర్మాతా తా దేవి కామధేను ... ర గుమః

కర మమృతగ్రాసం విద్ధి భక్తం కులేశ్వరి॥ ౮౩ పార. ప. ౬
విషయ లోలుపత్వము లేక పరమాత్మునియందు శుద్ధసాత్వికమోహామే భక్తి యనబడును. భక్తునకు భక్తియే తల్లి దండ్రి, కల్పతరువు, కామధేనువు, భక్తియే భక్తునిచేతి అమృతకబళము. కనుకనే ఈ శివపథగమనము పుణ్యవంతులకే లభ్యమగును.

శివకర్మ

విశుద్ధాః ప్రాకృతాశ్చేతి ద్వివిధా మానుషాః స్మృతాః
శివ సంస్కారిణః శుద్ధాః ప్రాకృతా ఇతరే మతాః ॥

మానవులు శుద్ధులు అప్రాకృతులు) ప్రాకృతులని రెండు భాగములైరి. శివ సంస్కార సంపన్నులే శుద్ధులు. శివ సంస్కార శూన్యులే ప్రాకృతులు.

శివోక్త ధర్మ నిష్ఠా తు శివాశ్రమ నిషేవిణాం
శివ సంస్కార హీనానాం ధర్మః పైతామహః స్మృతః ॥

శివోక్త ధర్మములు శివాశ్రమియుల కొరకై చెప్ప బడినవి. శివ సంస్కార హీనులైన ప్రాకృతులకు బ్రహ్మోక్త ధర్మాచరణము విధింప బడినది. కావున అప్రాకృతులు శివ కర్మలను, ప్రాకృతులు యజ్ఞాది కర్మల జేయుచుందురు.

వీరశైవులు వైదికులైనను వేదోక్త యజ్ఞాది కర్మముల నాచరించరు. "యాన్యస్మాకం సుచరితాని తాని సేవితవ్యాని నో ఇతరాణి" యను వేద వచనాను సారము వీరశైవులు తమకే కర్మములుత్తమములో వాటిని మాత్రమే యాచరింతురు. వేదోక్త కర్మము లందు నిత్య నైమిత్తికములను గ్రాహ్యమని కామ్యములైన జ్యోతిష్టోమాదియజ్ఞకాండము నంగీకరింపరు. కారణ మేమనగా? "జ్యోతిష్టోమేన స్వర్గ కామో యజేత" ఇత్యాది వచనములు యజ్ఞముల చేయుటను గురించి విధించు చున్నను, ఇంద్రాది దేవతలను గురించి ఏదో యొక ఫలాపేక్ష చేతనే ఈ యజ్ఞముల చేయ వలసి వచ్చును. "క్షీణే పుణ్యే మర్త్య లోకం విశంతి" యని చెప్ప బడినట్లు స్వర్గాది లోక భోగము నశ్వరమైనది. పరిమిత కాలము గతించిన పిదప ఆసుఖము విడచి పునః భూలోకమందు పుట్టవలసి యుండును. అందు వలన అదిపునరావృత్తి హితమైన ముక్తి సుఖము గాదు; అల్ప సుఖమైనది.

వీర శైవోక్త ధర్మాస్తు బ్రహ్మవిద్యోప యోగినః ॥

అను అభియుక్తోక్తి ప్రకారము బ్రహ్మవిద్యకుపయోగములైన గురుసేవ, హర పూజ, జంగమాతిథ్యాది అపావరణములను ఆచరించుచు, "దహ్రాం విపాపం పరమేశ్మ భూతమ్" (తైత్తి యే) ఇత్యాద్యుపనిషద్వచనాను సారము దహరా న్యుపాసన (అభ్యంతర జ్యోతిర్లింగానుసంధానముల చేత బ్రహ్మ స్వరూపమును తెలిసి కృతార్థులగుటయే ఉత్తమాధికారులైన వీరశైవుల ముఖ్యధ్యేయమైనది.

ఈ రీతిగా వీర శైవులు బహిర జ్ఞముల నంగీకరింపకున్నను, ఆ ద్రవ్య మయ యజ్ఞముల కన్నను మించిన యోగ్యత గల హింసాది దోష రహితమైన రాగాది గుణ వర్జితములైన జ్ఞాన కర్మ జప తప ధ్యానములను మాత్రమెల్లప్పుడు ఆచరించు చుందురు. ఇవియే పంచ శివ యజ్ఞము లనబడును.

శివ దీక్షాపూర్వక ఉపనయనము, శివలింగ రూప యజ్ఞోపవీత ధారణ, పంచ శివ యజ్ఞములు, గర్భాధానాది కర్మలు అప్రాకృతు లాచరింతురు.

౧ ప్రాకృతుల వేదాధికార సూచకమైన ఉపనయనమునకు బదులుగా అప్రాకృతులు వేదాధికార సూచకమైన శివదీక్షను పొందుదురు. శివ దీక్షను గురువుచే పొందుటయే ఉపనయన సంస్కారమన బడును.

౨ ప్రాకృతులకు తంతుమయ యజ్ఞోపవీతము అనుష్ఠితమైనట్లు వీరశైవులకు (అప్రాకృతులకు) వేదోక్తలింగ రూప యజ్ఞోపవీతము అనుష్ఠితమైనది. లింగధారణమె వీ శైవులకు యజ్ఞోపవీతధారణము.

"యజ్ఞో వై విష్ణుః" అనగా విష్ణువే యజ్ఞము. "విష్ణుర్యోనిమకల్పయత్" అను శృతిచేత విష్ణువు శక్తి స్వరూపముచేత లింగ పీఠమై యుండు నని య మ ఉప-సమీపమునందు, వీతం-చుట్ట బడిన వాడు, అనగా విష్ణురూపమైన పీఠము చేత ఆవరింప బడిన లింగమే యజ్ఞోపవీతము.

3 ప్రాకృతులచే సంధ్యా వందనము అనుష్ఠింప బడినట్లు అప్రాకృత వీర శైవులచే శివార్చనమే అనుష్ఠేయమైనది. శౌచాది ని నైమిత్తిక కర్మలు స్వాభావికము లైనందున సర్వ సమ్మతములు.

౪ ప్రాకృతులు దేవయజ్ఞ ఋషియజ్ఞ పితృయజ్ఞ భూతయజ్ఞ మనుష్య యజ్ఞములను పంచయజ్ఞములు జేయుదురు. కాని యవి కర్మమునుండి వద ించి మోక్షమియ్య లేకున్నందున అప్రాకృతులైన వీరశైవులు పునర్జన్మరాహి

తమైనమోక్షప్రదమైన తపస్సు, కర్మ, జప, ధ్యాన, జ్ఞాన మను వేదోక్త పంచ
— జ్ఞములననుష్ఠింతురు.

తపః కర్మ జపో ధ్యానం జ్ఞానం చేతి ను పూర్వకం
శివార్థే దేహసంశోష స్తపః కృచ్ఛ్రాదినో మతం ॥
శివార్చా కర్మ వి యం బాహ్యం యాగాది నోచ్యతే
జపః పంచాక్షరాభ్యాసః ప్రణవాభ్యాస ఏవవా ॥
రు ధ్యాయాదికాభ్యాసో నాధీతి శ్చేతర శ్రుతేః ॥
ధ్యానం శివస్వరూపాది చింతానాత్మాది చింతనం ॥
శివాగమార్థ విజ్ఞానం జ్ఞానం నాన్యార్థ వేదనం ॥
అనేన పంచయజ్ఞేన యః పూజయతి ంకరం
భక్త్యా పరమయా యుక్త స్సవై భక్త ఇతిస్మృతః ॥

ముక్తికి జ్ఞాన కర్మములు రెండును ఆవశ్యకములు. కావున ముముక్షువులు జ్ఞాన క ములు రెండిటి ననుసరింప వలయును. కర్మముచే జనన మరణాత్మక విష వృక్షమును నిర్మూలము గావించి, జ్ఞానము చేత నిత్యానంద స్వరూపుడైన పరశివుని పొందును. కర్మములందు పశుకర్మ, పతికర్మ యని రెండు విధములు. పశుహింసాది సాధనములైన కర్మములే పశుకర్మములు. ఈపశు కర్మము వలన స్వర్గాది ఫలములు ప్రాప్త మగుచున్నవి. పతికర్మము పైనుదహరించి నట్లు ఐదు విధములైనది. శివసేవ కొరకు దేహమును శుష్కింప జేయుటయే తపస్సు; కాని చాంద్రాయణాదులు చేయుట గాదు. శివార్చనమే కర్మము; యజ్ఞాదులు కర్మలుగావు. పంచాక్షరీమంత్రము, ప్రణవము, శ్రీరుద్రమనువాని యొక్క అధ్యయనమే జపము; కాని శ్రుతుల పాఠము జపము గాదు. శివచింత నమే ధ్యానము గాని ఆత్మచింతనము ధ్యానము గాదు. శివాగమార్థములను తెలియుటయే జ్ఞానము గాని ఇతరార్థముల తెలియుట జ్ఞానము గాదు. ఈపంచ శివయజ్ఞముల చే శివుని యెవడు పరమ భక్తితో పూజించునో వాడే భక్తుడు.

అప్రాకృత ధర్మాచారులైన వీరశైవులు ఇ మోక్షదాయక పంచయజ్ఞ ములనే జేయుచుందురు. ఈపంచ య ములే పతికర్మలు. ఇట్టి పవిత్ర క ల విడచి హి సాత్మక యజ్ఞయాగాదుల జేసిన రౌరవాది నరకమును పొందుదురు. ప్రాకృతుల వలె శివేతర దేవతల పూజించుట, శివపంచాక్షరీ మంత్రము గాక

ఇతర మంత్రముల పఠించుట శివార్చన వదలి అగ్నిష్టోమాదుల జేయుట, శివేతర దేవతా ధ్యానము జేయుట, కామికాద్యాగమముల పఠనమును గాక ఇతరశృతుల పఠించుట మొదలైనవి పశుకర్మములు. వీటివలన శివ సాయుజ్యము, శివైక్యము ప్రాప్తించదు. అనగా వీరశైవులకు శివాగమార్థ జ్ఞానమే ముఖ్యముగాని వేదప్రామాణ్యము ప్రాముఖ్యముగాదు. ఆగమోక్తమైన భక్త, మహేశ, ప్రసాది, ప్రాణలింగి, శరణ, ఐక మను షట్స్థలముల సత్యా మును తెలియుటే శివజ్ఞానము. దానిని ప్రతిదినము అభ్యసించుటయే శివపూజయగును.

ఈ రీతిగ పంచ మహా య ము లందు నిరతుడై తన హృదయాకాశమునందు ప్రజ్వలించుచున్న జ్యోతిర్లింగ మను సూ ని చూచుచు మనస్సునందు అనుసంధానమును పొందుటయే వీరశైవునికి సంధ్యావందన మగును. ఈ రూపమైన జ్యోతిర్లింగమను అగ్నియందు మనోరూపమైన హస్తముచేత శబ్ద - స్పర్శాది విషయములను హవిస్సును నిరంతరము వేయుటయే వీరశైవునకు యజ్ఞమనబడును. ఈ ప్రకారమైన సంధ్యావందన, హోమములను ప్రతిదినము జేయు లింగాంగి యందు సత్యము, క్షమా, దయా, శౌచము, నియమ, మా వ, తపస్సు, త్యాగ, బ్రహ్మచర్య, సంతుష్టి, ఆర్జవములను ఏకాదశ శుద్ధ ధర్మములు ఉదయించుచుండును ఈ శుద్ధ ధర్మములు గలిగిన ప్రాపంచిక స్రక్చందనాది భోగ్య వస్తువులయందు కోరికపుట్టకుండును. మరియు అరిషడ్వర్గములు ఇతనిచే భయపడుచుండును.

ఈ మహానుభావుడైన లింగాంగియు దాసత్వ, వీరదాసత్వమే మొదలైన షడ్విధసజ్జనత్వము, గురువునందు శివాభిన్నమైనజ్ఞానము, త ఇష్టలింగమున మనోలీనము, జంగముని యందు ఆనందానుభవము, ఏకాదశ విధ ప్రసాదములందలి పరిజ్ఞానము, భక్తినిర్వాహము, యను షడ్విధ వ్ర మును జేయుచున్నవాడై, లింగాచార, సదాచా , భృత్యాచార, శివాచా , గణాచార, సమయాచారమను షడ్విధాచారము గలవాడై, అక్రోధ, సత్యవచ , క్షమా, భవిభక్త విభేద, అనుగ్ర , సత్పాత్ర ద్రవార్పణమను షడ్విధ లను గలవా శివుని సదా పూజించుచుండును. ఇవియే ప కర్మములు. ఇతరములు పశుక
49 ములైనందున వీరశైవులచే త్యాజ్యములు.

౫. షట్ కర్మములు- యజన, యాజన, అధ్యయన, అ ప , దాన,

పరిగ్రహము లనునవే షట్కర్మములు.

(1) శివార్చనము జేయుటయే యజనము.

(2) శివార్చనము ఇతరులచే చేయించుటే యాజనము.

(3 నిగమాగమముల అభ్యసించుటయే అధ్యయనము.

(4) నిగమాగమములను ఇతరులకు బోధించుటయే అధ్యాపనము.

(5) పాత్రాపాత్రములను దెలిసి ధనమును ఇచ్చుటయే దానము.

(6) యోగ్యులనుండి ధనము తీసుకొనుటయే ప్రతిగ్రహము.

ఈ షట్కర్మములందు యజన, అధ్యయన, దానములు మూడు మోక్ష సాధనములైనవి. యాజన, అధ్యాపన, ప్రతిగ్రహములు మూడు జీవనసాధనములైనవి. అగుట వీరశైవుడు ఈ షట్కర్మలవలన ఇహ పరముల రెంటిని సాధించును. ఇహమునందు సుఖము పరమునందు మోక్షము రెండును సిద్ధించును. కనుక ఈ శివాగమోక్త అప్రాకృత కర్మములను వీరశైవులు జేయవలెను.

౬. దశకర్మములు. సంస్కారా దశ సంప్రోక్తా సర్వతంత్రేషు గోపితాః
యాన్ కృత్వా సంప్రదాయేన ప్రియవాంఛిత మశ్నుతే॥ సి.శి.

గర్భాధాన, పుంసవన, సీమంత, జాతకర్మ, నామకరణ, అన్నప్రాశన, చౌల, దీక్షా, వివాహ, అంత్యేష్టి యనునవే దశకర్మలు. మిగిలిన స్మార్తాగ్నిహోత్రాది అనుకర్మలుగాండి ఔపాసన కర్మ లనబడును. ఈ కర్మలను వీరశైవులు ఆచరించును.

జ్యోతిష్టోమాదులవిచారము: కేవల పుణ్యప్రదములైన జ్యోతిష్టోమ అగ్నిష్టోమ కృచ్ఛ్ర, చాంద్రాయణ, పౌండరీక కర్మములు వేదోక్తములైనను వీనిని వీరశైవులు పరిత్యజింతురు వీరశైవులు తమ మతమునకు విరుద్ధము గాని కర్మములను మాత్రము అంగీకరించి అన్యప్రాణి వధాత్మకమైన క్రతువులను తమకు విరుద్ధాచారమైనందున దూషించిరి.

బ్రహ్మాండ భాండోదరమధ్య గాని ఉత్సర్గహోమక్రియను పూర్వకాని
ఉపార్జితాన్యాని సురార్చనాని మహేశ్వరా స్తైత్తు దహంతి పాపం॥

బలి, తర్పణ, హోమ, హవ్య, కవ్య కర్మలు వీరశైవులచే విడువదగినవి.

వీరమాహేశ్వరా స్సర్వే ధ్వంసీ కుర్వంతి సర్వదా
పౌరాణికాని స్మార్తాని వైదికాని క్రియాన్యపి॥

పౌరాణ స్మార్తసంబంధమయు వైదిక సంబంధ సమస్త కర్మలను వీరమాహే

శ్వరు లైనవారు విడువవలయును అనగా వారు కర్మలను జేయగూడదు.

శివపూజాపరో భూత్వా పూర్వకర్మాణి వర్జయేత్
అథవా పూర్వకర్మ స్యాత్ సా పూజా నిష్ఫలం భవేత్ ॥

లింగార్చన పరుడైనవాడు శ్రాద్ధాది పూర్వకర్మల విడువవలయును. లేకున్న ఆ లింగపూజ నిష్ఫలమవును.

శివాశ్రితానాం జంతూనాం కర్మణా నాస్తి సంగమః
వాజినాం దిననాథస్య కథం తిమిరజం భయం॥ సి. శి॥

శివుని ఆశ్రయించిన ప్రాణులకు కర్మసంబంధమే గలుగదు. సూర్యుని కిరణములకు అంధకార భయములేనట్లు కర్మమునకు శివభక్తుల నాశ్రయించు సమత లేదు.

యే ప్రపన్నా మహాదేవం మనోవాక్కాయకర్మభిః
తేషాం కర్మ జాతేన కింవా దేవాది తర్పణైః॥ సి. శి.

వరు మనోవాక్కాయ కర్మములచే శివుని ఆశ్రయించెదరో, వారికి యజ్ఞాది కర్మసమూహముచేతను దేవతా తర్పణములచేతను ఏమి ప్రయోజనము లేకుండును. అనగా శివభక్తుడు యజ్ఞ తర్పణాది కర్మలను జేయకూడదని భావము.

సర్వేషామపి యజ్ఞానాం క్షయే స్వర్గః ఫలాయతే
అక్షయం ఫలమాప్నోతి ప్రపన్నః పరమేశ్వరం॥

జ్యోతిష్టోమాది సమస్త యజ్ఞములకు క్షయరూప స్వర్గమే ఫలమై యున్నది. నుక శివభక్తుడు శివుని ఆశ్రయించి అక్షయ రూప మోక్షమునే పొందును.

తస్మాత్సర్వ ప్రయత్నేన శివారాధన తత్పరః
నిత్యం నైమిత్తికం కృత్వా కామ్య కర్మ సదాత్యజేత్ ॥ లింగ పు.

శివారాధన తత్పరుడైన వీరశైవుడు నిత్య నైమిత్తిక కర్మములను అనగా శివ పూజాదులను శివార్పణ భావముచే ఆచరించవలెనే కాని కామ్యకర్మములను నాచరించ కూడదు.

స్మార్త ధర్మగ్రంథోక్తమైన ఉపనయన, సంధ్యావందన, దేవయజ్ఞ, పితృయజ్ఞ, ఋషియజ్ఞ, భూతయజ్ఞ మనుష్యయజ్ఞము మొదలైన సకలక్రియలు కేవల స్వర్గ ఫలమునే యిచ్చుచున్నవి. వీరశైవ ధర్మ గ్రంథములందు క్తమైయు ప్రత్యేక క్రియయు మోక్షమునే యిచ్చునదియై యున్నది. లనగ దీక్షా సంస్కార పూర్వముగా పరిశుద్ధుడైన వీర శైవుడు

తన పవిత్రశరీరము నందు శివలింగమును ధరించి, శివార్చన, జప, తప, ధ్యాన, జ్ఞానములను నియమముచే అను..ంచినవాడై కేవలము అష్టావరణ, పంచాచార నిష్ఠాగరిష్ఠుడై, షట్థ్సల, లింగాంగసామరస్య, శివయోగాదితపస్సు నాచరించుచు రంజించు చుండును. ఇట్టివీరశైవునకు మోక్షము కరతలామలకమువలె సులభ సాధ్యము. ఇటులే ఏ శైవ ధర్మము కేవల మోక్షప్రద మనిపించి నందుననే, కశ్యప, అత్రి, భరద్వాజ, జమదగ్ని, వశిష్ఠ, దూర్వాస, అగస్త్య, దధీచి, భృగు ఉపమన్యుడు మొదలైన అసంఖ్యా తమహర్షులు మొదలు తమ సంబంధ ప్రాకృత ధర్మముల నాచరించి, అనంతరము అప్రాకృత వీరశైవమతధర్మ ములను అనుసరించి, వీరశైవ పద్ధతి ప్రకారము దీక్షా సంస్కార పూర్వక లింగ యజ్ఞోప వీతమును ధరించి, శివార్చనాది ది ్ వ్రతప్రభావముచేత మోక్ష సామ్రాజ్య మునందు సా ్ర్భౌము లనబడి రనియు, విష్ణు బ్రహ్మాది దేవతలు కూడ లింగధారులై, ఆ లింగధారణ ప్రభావముచేత పరమ పదమును పొంది రనియు వ్యాసాది మహాఋషులు తమ గ్రంథరాజములందు వివరించియున్నారు. వా స మహర్షులు సహా ఘంటాకర్ణ శివాచార్యుల వ్యాలై దీక్షా ంస్కార పూర్వకలి గ ధారణమును పొందిన విషయము కాశీఖండమునందు వ్యాస కాశి యందు గల శిలా విగ్రహములచేత స్పష్టమగుచున్నది. శంకరాచార్యులు కూడ అద్వైత మత మును స్థాపించి, "అహంబ్రహ్మాస్మి" "త్వంబ్రహ్మాసి" "తత్త్వమసి" యనితమశిష్య బృందమునకు బోధించి తమకు అ త్యము నందు నిజానందము ప్రా ంచనందున శ్రీజగద్గురు రేణుకాచార్యులను సమీపించి, వారిచే చం దమౌళీశ్వర లింగమును బొంది, హిమాచలమున ది నిశ్చలమనస్కుడై వార్చనమును జేసి శివసాయు జ్యమును బొందెను. నాదచింతామణి, శంకర విజయము యను గ్రంథములే దుకుసాక్షి కనుక వీరశైవ ధర్మప్రతిపాదిత అప్రాకృత ర్మములే ఆచరణీయ ములని సర్వసమ్మతమైన విషయము.

ఓం శాంతిః శాంతిః శాంతిః.

ఇతి ్ర వీరశైవ సిద్ధాంత శిరోమణి యందు శివయోగ మను

ఐద ్ ప్రకరణము సమాప్తము.

ఓం
శ్రీ శివాయనమః

శ్రీ వీరశైవ సిద్ధాంత శిరోమణి.

శివదీక్ష.

ఆరవ ప్రకరణము.

ఈ ఉత్కృష్ట వీరశైవమందు గల వికల్పరహిత శివజ్ఞానప్రబోధకమైన, వేదాంతజన్యజ్ఞానానుసారిణియైన, శివజీవైక్య బోధకమైన, లింగాంగ సామరస్యాత్మక విజ్ఞాన ప్రదాతయైన, మరియు ఓంకార ప్రణవాత్మకమైన, సచ్చిదానందమును బొందజేయునదియైన, సిద్ధాంతములు సమస్తజనాచరణీయములనియు, అనింద్యములనియు, అద్వితీయములనియు, బోధపడుచున్నవి. అట్టి అత్యంతాతుల్యవిజ్ఞానామృత పానము జేయని మనుజుడు పామరుడేయని సిద్ధించును. ఇట్టి నిత్యానిత్య వివేకమును సదసత్తారతమ్యమును, మరియు పరబ్రహ్మ జ్ఞానమును గోచరింపజేయు సద్విద్యను సద్గురుమూలకముగ ప్రతిమనుష్యుడు శివసంస్కార సంపన్నుడైననే బొందగలడు. అట్టిశివసంస్కారమే దీక్షయని వీరశైవసిద్ధాన్తము.

దీయతేయేన విజ్ఞానం క్షీయతే పాశబంధనం
తయోస్తు సంఘటీకార స్సాచ దీక్షేతి కథ్యతే।
దీయతే పరమజ్ఞానం క్షీయతే పాశబంధనం
దీయతే క్షీయతే యేన దీక్షేతి పరిగీయతే॥ దీక్షానిర్ణయే॥
దీయతే యేన వైజ్ఞానం క్షీయతే పాశబంధనం
తస్మాత్సంస్కార ఏవాయం దీక్షేత్యపి చ కథ్యతే। దీక్షాసిద్ధాంతము॥

ఈ శ్లోకములతో వివిధగ్రంథములందు లింగాంగ సామరస్యాత్మకమైన విశేష జ్ఞానము నిచ్చునదియు, మరియు మలత్రయాది మాయాగుణాత్మకమైన జీవపాశబంధమును క్షీణింపజేయునదియు దీక్షయని (దీ) మరియు క్షీ) రెండక్షరములచే ఈసంస్కారము ప్రసిద్ధిగాంచినది.

సంసారరోగ దుఃఖస్య భేషజం ముక్తిసాధనం
స్థానశ్చైత్తై హే గౌరి శివదీక్షాతు కారయేత్। వీరశైవసుధానిధౌ॥

మాయాబద్ధుడైన జీవుడు సంసార కూపస్థుడై రోగదుఃఖాది క్లేశపీడితుడై యున్నను ఈదీక్షాసంస్కారము ఆమాయాత్మకమైన రోగమునకు వైద్యుడై

పాశబంధములచే విడిపించి ముక్తుని బొందజేయుననియు తత్కారణముననే అట్టి దీక్షాసంస్కారము అత్యావశ్యకముగా ప్రతిమనుష్యుడు బొందవలయు ననియు పరమేశ్వరుండు గౌరీదేవికి బోధించినట్లు ప్రతిపాదింపబడినది.

దీక్షయా ముచ్యతే దేహీ వివిధాద్భవబంధనాత్
శివత్వంయాతి సతథా నపునః పశుతాం వ్రజేత్॥

జీవుడు దీక్షవలననే దేహసంబంధ బహువిధ భవపాశబంధముల నుండి ముక్తుడౌ ననియు, శివసంబంధజ్ఞానసంప్రాప్తిచే శివైక్యమును బొందగలడనియు, అట్టి జీవునికి మరల మలమాయాత్మకమైన పశుత్వము లేదనియు బోధింపబడినది.

సమస్త పదార్థములు జడములనియు అజడములనియు రెండు విధములు. జడసంబంధ జ్ఞానము మాయాపూరితమైనదనియు, చైతన్యమును బోధించు జ్ఞానము పరమజ్ఞానమనియు,. ఈ మాయసంబంధ జ్ఞానమును బేధించు పరమ జ్ఞానమే మోక్షదాయకమైనదనియు, జడజ్ఞానము తాత్కాలికాత్యల్పసుఖముల నిచ్చునదనియు, తత్సుఖము శాశ్వతము కాదనియు, ప్రతిమనుష్యుడు శాశ్వత సుఖసంపాదన మాత్రమే చేయవలెననియు, అనేక వీరశైవ గ్రంథకర్తల ముఖ్యాభిప్రాయముగా తెలియుచున్నది. మాయాసంబంధ అజ్ఞానము వలన విషయవాంఛ లెక్కువౌచుండును ఆవృద్ధిజెందు విషయ వాంఛలచేతనే కర్మలు జేయబడును. తత్కర్మలే పునర్జన్మమునకు కారణములై పునఃపునః జననమరణము లను కాలచక్రము నడుపుచుండును. కనుక జీవుడు పాశబంధములను విడనాడ లేక ఘోరదుఃఖార్ణవమునందు సదా మునిగితేలుచుండును. కాని ముక్తుడు కానేరడు. కనుక ఇట్టి దుఃఖకారణమైన మాయాపాశములను తెంచి సన్మార్గ మును జూపించి శాశ్వతసుఖము నిచ్చు జ్ఞానమును సంపాదించ వలయును. అట్టి మలత్రయములను బోనాడి యింద్రియములను జయించు విజ్ఞానమును సద్గురువుల అనుగ్రహముతో సంప్రాప్తమవును. ఆసద్గురువరుల సద్బోధయే దీక్షయని , అసంఖ్యాకులయిన దీక్షాపరిజ్ఞానులు తెలిపియున్నారు. కనుక ఆ ద్గురువుల సద్బోధరూపాత్మకమైన దీక్షయు సర్వత్రులకు అవశ్యమైనది.

ప్ర పండితారాధ్యులవారు తమ శ్రీకరభాష్యమునందు పాశుపత దీక్ష అనగా దీక్షా విషయమునందు ఈ ప్రకారముగా వ్రాయుచున్నాడు

నిగమాగమ ఉభయవేదాంత ప్రతిపాదిత, భక్తిక్రియా జ్ఞాన కాండత్రయ విహిత స్థూల సూక్ష్మ చిదాచిత్ ప్రపంచ ప్రకాశక, షట్ ల పరశివ సాక్షాత్కారణ బహు జన్మ కృత శివార్పిత యజన యాజన తపః ధ్యానా ద్యనేక పుణ్య పూర్వఫలక శరీరత్రయ ఘటమలత్రయ ధ్వంసక కారుణ్య కల్యాణ కైవల్య విభూతిత్రయప్రదాయక అష్టావరణపంచాచార సద్గురుకరుణాకటాక్షలబ్ధ శక్తిపాతాద్యావాచ్ఛిన్న పరశివేష్టలింగధారణాత్మక పాశుపతదీక్షానంతర్యం ఇతి.

అనగా ఈ పాశుపతదీక్ష వేదాగమములందు ఉభయవేదాంత శాస్త్రము లందు ప్రతిపాదింప బడినది. దీనివలన భక్తి క్రియా జ్ఞానములు లభించును. షట్స్థలుడయిన పరశివుని సాక్షాత్కారమగును. పూర్వజన్మములందు జేయ బడిన యజ్ఞయాగాది తపోధ్యానాదులచే చేయబడిన పుణ్యములు శివార్పితము చేయబడును, కనుక శరీరత్రయముల యందు గల మలత్రయములు నశించును కారుణ్యము, కల్యాణము, కైవల్యములను విభూతిత్రయములు గలుగును. అష్టావరణ పంచాచార సద్గురుదత్త లింగధారణములచే గూడుకొన్న పాశుపతదీక్షానంతరము శిష్యుడు జిజ్ఞాసుడగునని చెప్పబడినది. కనుక ఇట్టి మోక్షప్రదాయకమైన దీక్షను పొందుట ప్రతివీరశైవున కత్యావశ్యకము.

రసం విద్ధం యథా తామ్రం తామ్ర భావాద్విముచ్యతే
సువర్ణేన సహైకత్వం గతం తద్యాతి హేమతాం॥
నవనీతం యథాతప్తం తత్స్వభావం పరిత్యజేత్
ఘృతస భావమాపన్నే సపునర్నవ నీతతాం॥
యథా శుక్తి గతం తోయం మౌక్తికత్వం నముంచతి
ఏవం శివతాం ప్రాప్తో నపునః పశుతాం వ్రజేత్॥
సర్పదంష్ట్రే న యద్దేహం తద్దేహం విషదేహకం
లింగదంష్ట్రే న యద్దేహం తద్దేహం లింగదేహకం॥ శివాగమే॥

తామ్రము సువర్ణ సంయోగమువలన సువర్ణమైనట్లు, నవనీతము అగ్నిసంస్కారమువలన ఘృతమైనట్లు, వర్షబిందువులు స్వాతినక్షత్రమునందు ముత్యపు చిప్ప యందుబడి ముత్యములైనట్లు, సర్పదంష్ట్రముచేత దేహము విషదేహమైనట్లు లింగసంపర్క శివసంస్కారములచే లింగదేహమే యగుచు, పూర్వపు తామ్రత్వము, నవనీతత్వము, మౌక్తికత్వము, దేహత్వము, ఆమూలాగ్రము నశించును.

దీక్షైవ మోక్షదాపుంసాం చిదచిచ్ఛక్తి కారణం
నాస్తి దీక్షా సమం తీర్థం నాస్తి దీక్షా సమం తపః॥
నాస్తిదీక్షా సమం శీలం నాస్తిదీక్షా సమం ధనం
నాస్తి దీక్షా సమోధర్మో నాస్తి దీక్షా సమోగుణః॥
నాస్తి దీక్షా సమం జ్ఞానం నాస్తి దీక్షా సమం కులం
సాదీక్షా గురుణాకార్యా త్తస్యా భేద ఇహోచ్యతే॥

దీక్ష మనుష్యులకు జ్ఞానకారణమైనది. దాని సమానమైనది యేదియు లేదు. తీర్థము, తపస్సు, శీలము, ధనము, ధర్మము, గుణము, జ్ఞానము మరియు కులము ఇవియన్నియు, దీక్షాసమానము కానేరవు. కనుక యిట్టి పూర్వరూపమును మార్చి జ్ఞానరూపమును గలిగించు ఉత్కృష్టమైనదీక్షను పొందవలయును. వాటిభేదములను వివరింతును.

త్రివిధ దీక్ష.

తనుత్రయ గతానాది మలత్రయ మసౌగురుః
దీక్షాత్రయేణ నిర్దగ్ధ్వా లింగత్ర యముపాదిశేత్॥

త్యాగ భోగ యోగ తనుత్రయముల బొందబడిన ఆణవ మాయా కార్మిక మలత్రయమును గురుమూర్తి వేధా, క్రియా, మాంత్రికదీక్షాత్రయము చేత దహించి, ఇష్టప్రాణ భావలింగత్రయమును, ఉపదేశించ వలయును. అనగా శరీర, ప్రాణమానస, ములయందు మూడువిధములయిన దీక్షలు గావలయును.

౧ శరీర దీక్ష:- ఆజ్ఞా, ఉపమా, కలశాభిషేక, స్వస్తికారోహణ, భూతిపట్ట, లింగాయత, లింగస్వాయత మని యేడు ప్రకారములు

౨ మనోదీక్ష:- దృఢవ్రత, అహింసా, పంచేంద్రియార్పణ ఏకాగ్రచిత్తవృత్తి, పరతత్వము, లింగనిజమనోలీనము, సద్యోముక్తి యని యేడు విధములు.

3 ప్రాణదీక్ష:- సమయ, అసంచార, తత్వజ్ఞాన, అనుగ్రహ, అధ్యాత్మ శుద్ధవిద్యా, నిర్వాణమని యేడు విధములు.

౧ గురువుయొక్క ఆజ్ఞను పాలించుటయే ఆజ్ఞాదీక్ష

౨ పురాతనుల సమయాచారమునకు సదృశమైనదే ఉపమా దీక్ష.

స్వస్తికమండలముపై శిష్యుని కూర్చుండబెట్టి మంత్రనాసపూర్వ

కముగా మంత్రపిండమును జేయునదే స్వస్తికారోహణ దీక్ష.

౪ ఆగమోక్త స్థానములందు ఆయా మంత్రములచే విభూతిధారణము గావించుటయే విభూతిపట్టదీక్ష.

౫ పంచకలశములందు తీర్థోదకమునింపి, శివకలలను సాపించి, ఆ కలశోదకముచేత శిష్యుని స్నానము చేయించుటయే కలశాభిషేక దీక్ష.

౬ ఆచార్యుడు శిష్యునకు ఉపదేశింప దగిన లింగమును అర్చించి శిష్యునకు చూపించుటయే లింగాయత్తదీక్ష.

౭ ఆ గురునాథునిచే ఉపదేశింపబడిన ప్రాణలింగమును శిష్యుడు భక్తి చేత స్వీకరించి తన ఉత్తమాంగాది స్థానములందు ధరించుటయే లింగ స్వాయత్త దీక్ష.

ఆ లింగస్వాయత్త దీక్షయు వేధాదీక్ష, క్రియాదీక్ష, మనుదీక్ష యని మూడు విధము లయినది.

౧ గురువు శిష్యుని మస్తకమును ఆగమోక్త విధానముచేత శివాసన మును చేయునదే వేధాదీక్ష యనబడును.

౨ దీక్షోత్తర క్రియతోగూడి, ప్రాణలింగోప దేశమును జేయునదే క్రియాదీక్ష యనబడును.

3 దేవత, బీజ, కీలక మొదలయిన వాటితో మంత్రోప దేశమును జేయునదే మనుదీక్ష యనబడును.

ఇట్టి దీక్షచేత దేహియు త్రివిధపాశ బాధమువలన ముక్తుడై శివత్వమును పొందును. మరియు అతడు ఎప్పటికైనను పశుత్వమును పొందడు.

దేనిచేత విజ్ఞానముగలిగి పాశబంధము నాశనమైపోవుచున్నదో అదియే దీక్షాసంస్కారమని పూర్వముజెప్పబడినది. కనుక గురువు శిష్యునియొక్క తను త్రయములయందు గల మలత్రయములను వేద, మంత్ర మరియు క్రియా యను దీక్షాత్రయములచే కాల్చి, స్థూల-సూక్ష్మ-కారణములను దేహత్రయముల యందు క్రమేణ ఇష్టప్రాణ భావములను లింగత్రయమును స్థాపనముగావించును.
51 శివజ్ఞానుడై గురువు సర్వత్ర శివాకార వృత్తిగల వాడైనందున, తన
మంగళకరమైన హస్తమును శిష్యుని మస్తకముపై సంయోగము చేసి శివ స్వరూపదృష్టిచేత శిష్యుని వీక్షించి "నీవు శివుడవు" యని బోధించును.

ఆ గురువాక్యమును నమ్మినందున ఆ శిష్యునికి అజ్ఞాన నివృత్తియై శివస్వరూపము వ్యక్తమగును. కనుక యిదియే వేదదీక్ష. యీదీక్షవలన గురువు శిష్యుని కారణతనువునందు భావలింగమును స్థాపించును. దీనిచేత అజ్ఞానమూలకమైన శుభాశుభ కర్మఫలవాసన దూరమగును.

శిష్యునియొక్క కర్ణమునందు శివమంత్రము నుపదేశించునదియే "మంత్రదీక్ష యనబడును. మంత్రోపదేశమును బొందిన తర్వాత మంత్రార్థమును చింతించు శిష్యుని యింద్రియములు బాహ్యశబ్దాది విషయముల నుండి పరాఙ్ముఖము గలవైనందున, ధ్యానమునకు వేద్యమైన "ప్రాణేష్వంతర్మనసో లింగమాహుః" (అథర్వ) యను ప్రకారము ప్రాణమునకు అనుష్ఠాన భూతమైన మనో బుద్ధ్యాదులకు సాక్షిరూపమై ప్రకాశించుచున్న చిన్మయ లింగము నందు మనోవృత్తియు జేరి, ఆ మనోవృత్తియు మంత్ర సంస్కారోత్తరమందు లింగరూపమగును. అనగా ప్రాణలింగాకారమై పరిణమించును. "మనసైవాను ద్రష్టవ్యః" యను ఉపనిషద్వచన ప్రకారము పరిశుద్ధమై అంతఃకరణముచేత సాక్షాత్కరింప బడిన చైతన్యమే ప్రాణలింగమని అ ము. ఈ ప్రకారముగా సూక్ష్మ శరీరము (అంతః రణము) ప్రాణలింగ సంబంధము గలదైనప్పటికి దానిని (మనో బుద్ధ్యాదిరూప అంతఃకరణమును) ఆవరించియున్న మాయారూప మలము క్షీణించును. తదుపరి అంతఃకరణము మొదటివలె విషయవ్యామోహముచేత భ్రమించదు.

శ్రౌతాగమముల యందుకూడ చెప్పబడిన ప్రకారము దీక్షా మంటపము ను స్థాపించి పూజింపబడు ఈశానాది పంచబ్రహ్మ మయమైన పంచకలశముల తీర్థముచేత, జగత్ప్రసిద్ధులైన శ్రీమదేణుకాచార్యుల సంప్రదాయాగతులయిన ఋత్విజులతోగూడి తదాచార్య సంప్రదాయ గతుడై పట్టాభిషిక్తుడైయున్న గురువు శిష్యుని మూడుసారులు అభిషేకించి, మిగిలినక్రియలను వి క్త ప్రకారము గావించి, అధ్వ శోధన, కలా న్యాసాదులచే సంస్కృతమైన పంచసూత్రములుగల, శిష్యుని నిరతిశయ ప్రీతి కాస్పదమైన, ఇష్టలింగమును ఆ శిష్యుని హస్తమునందు ంచుటయే "క్రియాదీక్ష" యనబడును. దీనిచే ఆత్మయొక్క సంకుచితభావము నివృత్తియగును.

గర్భాష్టమే కృతా దీక్షా ముఖ్యా సా షోడశావధి

గౌణా తదూర్ధ్వ మధమా వీరశైవాన్వయాయినాం॥

యను ఆగమ వచనప్రకారము వీరశైవబాలురకు ౮ సంవత్సరముల వయస్సు నందే దీక్షాసంస్కారము గావించుట ఉత్తమము, పదహారు సంవత్సరములకు చేయించిన మధ్యమము, పదహారుసంవత్సరములకు తర్వాత అధమము. కాని యేసంవత్సరము నందైనను దీక్షయై తీరవలయును.

దీక్షాహీనత్వము.

శ్లో॥ శివసంస్కారహీన స్తు ద్విజో పి శ్వపచాధమః॥

శివ సంస్కారహీనుడు యనగా దీక్షారహితుడు ద్విజగర్భజనితుడైనను అధము డనియే పరిగణింపబడును, యని ముండకోపనిషత్తునందు జెప్పబడినది.

శ్లో॥ అదీక్షిత శ్చతుర్వేదీ శివలింగం యది స్పృశేత్

కల్పకోటి సహస్రాణి భవతి బ్రహ్మరాక్షసః॥

దీక్షా రహితుడైన చతుర్వేది బ్రాహ్మణుడు కూడ శివలింగమును ముట్టుకున్నను అనేక సంవత్సరములు బ్రహ్మరాక్షసియై యుండుననియు చెప్పియున్నది.

అదీక్షయా చ యో విప్రః కుర్యా ల్లింగస్య పూజనం

అరణ్యే నిర్జనే దేవి భవతి బ్రహ్మరాక్షసః ॥

అదీక్షితుడయిన విప్రుడు లింగపూజ సలిపిన నిర్జన ప్రదేశమైన అరణ్యము నందు బ్రహ్మరాక్షసియై యుండును. అదీక్షితః శివం నస్పృశేత్ దీక్ష గాని వాడు శివుని ముట్టకూడదు యని బోధాయనప్రమాణముకూడ గలదు.

శ్లో॥ దీక్షావిహీనా విప్రా శ్చ మహాలింగస్య తస్య తు

అర్హాణాయా మనర్హా శ్చ క్షత్రియాద్యా శ్చ దీక్షితాః ॥

తే సర్వే కారయామాసు రన్యై రన్యై స్తు భూసురైః

స్వేష్టే లింగేఽథవా బాహ్యే పూజయేత్ సోమసుందరం॥

చాతుర్వర్ణ్యులు యెవరైనను దీక్షితులయిననే మహాలింగమును పూజించు యోగ్యులగుదురనియు స్పష్టముగా చెప్పబడినది.

వీరత్వం శైవే వర్తతీతి వీరశైవః- అనగా శివభక్తియందు వీరత్వముగల వాడే వీరశైవుడనియులము. అట్టివీరశైవునకు యీ దీక్ష యావశ్యక మనియు,

శ్లో॥ క్రియతే వీ శైవానాం సాంప్రదాయాను సారతః

ఆగమార్థానుసారేణ న్యాయమార్గానుసారతః
దీక్షితానాం దైవయోగా దంతరాయే సమాగతే॥

యని లింగప్రమాదాది విషయమందు ౨౩ వ ఉపదేశంబున వీరశైవునకు యాగమ సాంప్రదాయానుసారముగ దీక్షయగును యని మరియు

శ్లో॥ పంచవింశోపదేశే స్మిన్ శైవదీక్షావిధిక్రమః
వర్ణ్యతే వీరశైవానా మాగమోక్తానుసారతః

యని పంచవింశోపదేశమునందు వీరశైవదీక్ష వీరశైవులకొరకై ఆగమోక్తానుసారముగ వర్ణింపబడినది యని చెప్పబడినందున ప్రతివీరశైవుడు దీక్షాప్రాప్తుడు గావలయుననియు సిద్ధించెను. మరియు "గురుహస్తా జ్జాత ఇతి గురుహస్తః" యనియు "శిష్యః పుత్ర ఇతి ప్రోక్తః" మరియు "శిష్య శ్శిక్షాత్వ యోగతః" గురువుయొక్క శిక్షాయోగము వలననే శిష్యుడయినందున నతడు గురుహస్తుడనియు శిష్యుడనియు పిలువబడును. కనుక అతనికి గురూపదేశమను దీక్షా సంస్కారము సిద్ధించును.

హంత తే కథయిష్యామి సర్వపాప విశోధనం
సంస్కారం పరమం పుణ్యం శివేన పరిభాషితం॥ 3
సమ్యక్కృతాధికారః స్యాత్ పూజాదిషు నరో యతః
సంస్కారః కథ్యతే తేన షడధ్వపరిశోధనం ర
దీయతే యేన విజ్ఞానం క్షీయతే పాశబంధనం
తస్మాత్సంస్కార ఏవాయం దీక్షేత్యపి చ కథ్యతే॥ శి వా సం॥ ౧౩

ఉపమన్యుఋషియు శ్రీకృష్ణుని గురించి సర్వపాపనాశకమైన, శివునిచే బోధింపబడిన సంస్కారమును జెప్పెదను యని ప్రారంభించి మనుష్యుడు పూజాదులయందు అధికారియైన తర్వాత అతని షడధ్వశుద్ధి సంస్కారమును జేయవలయును. ఏది జ్ఞానము ననుగ్రహించునో ఏది పాశబంధమును లయింపజేయునో ఆ సంస్కారమే దీక్షాసంస్కార మనబడునని శివదీక్షయొక్క మాహాత్మ్యమును బోధించెను.

యథా పురోక్తమార్గేణ శివత్వం యేన జాయతే
నాఽశివ శ్శివ మభ్యస్యే న్నాఽశివ శ్శివ మర్చయేత్
నాఽశివ స్సుశివం ధ్యాయే న్నాఽశివ శ్శివ మాప్నుయాత్। 3

ఏ సంస్కారముచేత శివుడగునో అట్టి సంస్కారమును పొందవలయును. అట్టి సంస్కారము చేత శివుడు గాకుండు వాడు శివుని ధ్యానించ గూడదు. శివుని పూజించగూడదు. శివుని ముట్టగూడదు.

తస్మాత్ శైవీం తనూం త్యక్త్వా త్యక్త్వా చ పశుభావనాం
శివోహమితి సంచింత్య శైవం కర్మ సమాచరేత్॥

అందువలన శివదీక్షచేత శరీరమును శివరూపమును జేసి పశుభావమును వదలి, నేనే శివుడనను దృఢమైన భక్తిచే కూడిన శివభక్తుడే శివపూజాది శైవ కర్మలకు అధికారియగును. అని చెప్పిన తర్వాత కృష్ణుడు ఉపమన్యుఋషి చే శివదీక్షను పొంది శివుని పూజించుటకు అధికారి యాయెను.

రుద్రో భూత్వాయజేసు దం నారుద్రో రుద మర్చయేత్॥
పాశబద్ధో భవే జ్జీవః పాశముక్త స్సదాశివః॥

తాను దీక్షాది సంస్కారమువలన పాశముక్తుడై అనగా రుద్రుడై రుద్రుని పూజింప వలయును. రుద్రుడుగాక అనగా దీక్షను పొందక రుద్రుని పూజింప గూడదు. దీక్షాసంస్కారము వలన పాశము తెగును. అందువలన జీవుడు బద్ధత్వమునువదలి సదాశివుడగును కనుక శివపూజాదికర్మలకు యోగ్యుడగును

జాతిభేద రాహిత్యము

ఇక శివభక్తులందు అనగ వీరశైవులందు జాతిభేదము గలదో లేదోయను విచారము జేయవలయును. సద్గురువు జీవునకు లింగధారణ దీక్షజేసి అతని పూర్వాశ్రయ నిరసనము గావించును. మరియు అతనియందు సదాచారమునకు శిఖరప్రాయమైన ఇష్టలింగపూజ గురుపూజ, జంగమపూజ, మొదలైన అష్టావరణములందు నిష్ఠకల్పించి, శ్రీపంచాక్షరమంత్రోపదేశముచేత అంతఃకరణమునందు నిర్మలత్వమును గలుగజేసి, ఇటులే తనుమనములనుండి మాయావికారములను దూరముజేసి, ప్రకృతిజన్య దోషములను బోనాడి కేవలము గురుకరజాతుని జేయును ఇటులే గురువు శివభక్తుడై యున్నవాని మాంసపిండమును
52 దీసి మంత్ర పిండముగ జేయుచున్నందున అతడు అప్రాకృత శరీరుడనబడును. అందువలన వీరశైవ శాస్త్రమునందు భక్తునకు జంగమునకు నిర్దేహమును విశేషణ ముపయోగింప బడినది. (అనాది వీరశైవ సారసంగ్రహము) పు.3-౧

విదేహి యనగ దేహము లేనివాడు యను అ ము కాదు. ఏలనన వీరశైవు లయిన భక్తజంగములందు మనము సప్తధాతువులచే గలిగియున్న శరీరమును ప్రతిదినము చూచుచున్నాము. అనగ ప్రకృతి సంబంధమైన సర్వ గుణములు నశించి అప్రాకృత గుణయుక్తుడై వర్తించు చున్నందున విదేహి అథవా అప్రాకృత శరీరియని చెప్పియున్నది. లింగధారణ దీక్షచేత సద్గురువు శిష్యుని పావనము జేసియున్నందున అతడు గురుపుత్రు (గురుకర జాతు) డాయెను. సద్వంశము నందు పుట్టిన తండ్రి పుత్రులకు వేరేవేరే జాతి కులములను చెప్పకుండునో అటులే లింగధారులకు జాతిభేదము చెప్పుట అనావశ్యకము.

౧ స్త్రీ ర్వా థ పురుష ష్షండ శ్చండాలో ద్విజవంశజః
న జాతిభేదో లింగార్చ్యే సర్వే రుద్రగణా స్స్మృతాః॥ లింగసారే॥

౨ బ్రాహ్మణాః క్షత్రియాః వైశ్యాః శూద్రా యే చాన్యజాతయః
లింగధారణమాత్రేణ శివ ఏవ న సంశయః॥ ౨ పార॥ ప॥ ౧

3 యస్యైవ శాంభవీదీక్షా జాతా గురుకృపావశాత్
పూర్వజాత్యాదికం తస్య న స్మరేత్ ప్రాకృతం హితత్ ౬3
అప్రాకృతస్య భక్తస్య గురుహస్తామలాంబుజాత్
పునర్జాతస్యా త్మజన్మ జాత్యాది న చ కల్పయేత్॥ ౬౦
పాషాణాదికృతం లింగం యద్వ త్పూజ్యం ప్రతిష్ఠితం
నీచవంశోద్భవ శ్చాపి భక్తశ్చే దీశ్వ రే తథా॥ ౬౫
భక్తస్య ప్రాక్తనం జన్మ నామజాత్యాదికం చ యత్
పృచ్ఛేద్వా కథయే ద్వాపి స వై పాతకినాం వరః॥ ౬౬
తస్మాత్ సర్వప్రయత్నేన మమలింగాంగ సంగినాం
మామేవ మనుతే యస్తు సో పి ము ' త బంధనాత్॥ ౬౭ సూ ప.౫

౪ శివసంస్కారయుక్తేషు జాతిభేదో న విద్యతే
కాష్ఠేషు వహ్నిదగ్ధేషు యథా రూపం న విద్యతే॥ ౩౭
తస్మాత్ సర ప్రయత్నేన శివసంస్కారసంయుతః
జాతిభేదం న కుర్వీత శివభక్తే కదాచన॥ ౩౮ సి. శిఖామణౌ॥

౫ శివసంస్కారయుక్తేషు జాతిభేదం న కారయేత్
శివలింగే శిలాబుద్ధిం కుర్వాణ ఇవ పాతకః॥ వరహాస్యే॥

౬ నజాతి భేద స్తత్రాస్తి లింగినాం శివయోగినాం

న దృష్టిస్పృష్టో దోషోవా సర్వ ఏవ శివాశివే॥ పార. ౭-గీతె

ఇట్లు లింగవంతులైన శివయోగులకు జాతిభేదము, దృష్టి స్పృష్టి దోషము లంటకుండుననియు అనేక ప్రమాణములు గలవు.

౭ నగరీనిర్ఝరాద్యంబు గంగాం ప్రాప్య యథైకతాం

దీక్షా యోగాత్తథేశస్య శూద్రాదిః శివతాం వ్రజేత్॥

శ్వపచోఽపి మునిశ్రేష్ఠః శివసంస్కార సంయుతః

శివసంస్కార హీనస్తు ద్విజోపి శ్వపచాధమః॥

జన్మనా జాయతే శూద్రః సంస్కారా ద్ద్విజ ఉచ్యతే

శివసంస్కారసంపన్నే జాతిభేదం న కారయేత్

దార్వశ్మలోహ మృద్రత్న జాత లింగ ప్రతిష్ఠితమ్

యథాపూజ్యం తథైవ స్యాద్భక్తశ్చాండాలవంశజః॥ శివరహస్యే॥

ఏరులు కాలువలు గంగానదిని చేరి ఒకే ప్రవాహమగునట్లు, శివదీక్షా బలముచేత శూద్రాది వర్ణములవారు శివత్వమును పొందెదరు. శివసంస్కార బలముచే యుక్తుడైన శ్వపచుడైనను మునిశ్రేష్ఠుడనబడును, శివసంస్కార హీనుడైన బ్రాహ్మణుడుకూడ శ్వపచునికన్న తక్కువవాడు (అధముడు). జన్మమునుండి శూద్రుడనబడి సంస్కారబలముచేత ద్విజుడనబడు చున్నాడు. శివసంస్కార సంపన్నులందు జాతిభేదమును జేయకూడదు. దారు, శిలా, లోహ, మృత్, రత్నాదులచేత చేయబడిన లింగము విధ్యుక్తముగ ప్రతిష్ఠింపబడిన ఎట్లు అది పూజ్యమగు చున్నదో అటులే ఛాండాల వంశమునందు పుట్టినట్టివాడు కూడ శివభక్తుడైనంతనే పూజ్యుడని గణింపబడును.

౮ యథా పంకే సరోజం స్యాద్యథా కాష్ఠే హుతాశనః

యథా సువర్ణం పాషాణే భక్తశ్చాండాలవంశజః॥

ప్రాగ్దేశజాతినామాని యః పఠేత్కథయేచ్చ సః

ప్రాయశ్చిత్త క్రియానర్హః పతేత్స మయశాసనే॥

మాతా గిరిసుతా దేవీ పితా దేవో మహేశ్వరః

బాంధవా శ్శివభక్తాశ్చ స్వదేశం భువనం యథా॥ లైంగే॥

బురదయందు కమలము, కట్టెయందు అగ్నియు, మన్నునందు బంగారము పుట్టు

చున్నట్లు చాండాలవంశమునందు కూడ శివభక్తులు ఉదయించుచున్నారు. ఎవడిట్టి శివభక్తుని పూర్వదేశ, జాతినామముల చదివి చెప్పునో, అథవా వినునో, అట్టివాడు ప్రాయశ్చిత్త క్రియలను గూడా అయోగ్యుడనబడి శివధర్మశాస్త్ర వచనప్రకారము పతితుడగును. శివభక్తులకు పార్వతీదేవియే తల్లి, పరమేశ్వరుడే తండ్రి, శివభక్తులే బంధువులు, తనుదేశమే తాముండదగిన గృహము.

౯ గురో రాలోకమాత్రేణ స్పర్శా త్సంభాషణాదపి
శివతత్వం సమాయాతి న పునర్భవతాం వ్రజేత్॥
యథా మౌక్తిగతం తోయం మౌక్తికం జాయతే ధృవం
న పున స్తోయతాం యాతి మౌక్తికత్వం న మునంచతి॥
ఏవం స శివతాం యాతి నపునః పశుతాం వ్రజేత్ వీ. శై. ప్రదీపికా॥

సద్గురుకృపాదృష్టిచేత, అతని స్పర్శచేత, అతని సంభాషణముచేత, భక్తుడు శివతత్వమును పొందును. అతడు పునర్భవమును జెందడు. కప్పుచిప్పయందు చేరిన నీరు నిజముగా ముత్యమగుచున్నది. ముత్యమయిన పునః నీరు కానేరదు. ముత్య భావమును విడువకుండును. అటులే భక్తుడు శివతత్వమును పొంది పశుత్వమున కాశ్రయుడు కానేరడు. కనుక అతనికి జన్మాంతరములు గలుగకుండును.

౧౦ యే సంతి జాతిభేదై స్తా నేకవ చ్ఛివయోగినః
పశ్యే దఖిలజాతిస్థా నేక మాతృసహోదరాః॥ ౪౦
న స్త్రీభేదో న పుంభేదో జాతివర్ణాశ్ర మాదికమ్
సర్వాతీత మిదం విద్ధి వీరశైవ మిదం మమ॥ ౪౧
యదనాయాసతో దేవి భోగమోక్షౌ కరస్థితౌ
ధారణాన్మమ లింగస్య పూజనాచ్చ నిరంతరమ్॥ ౪౨
నాన్య త్కర్మ నవై కార్యం వ్రత మేత న్మహాత్ శివే। పార ప గి.

జా భేదములు ఏవి గలవో అవియన్నియు (వీరశైవదీక్షగల వారియందు) ఒక్కే జాతియనియు శివయోగి తెలియవలెను. (దీక్షాపూర్వము నందు) భిన్న భిన్న జా వారైనను (శివదీక్షయను శివానుగ్రహమైన పిదప) వారు తోడబుట్టిన సహోదరులని తెలియవలెను. ౪౦

(ప్రాకృతస్మార్త శాస్త్రములందువలె) స్త్రీపురుష భేదము లేదు. స్త్రీలు ఉపనయనమునకు అర్హులు కారు పురుషులే అర్హులు యని అనున

గాదు. సర్వులు దీక్ష ధికారులు) జాతి వర్ణాశ్రమాదులు లేవు. ఏవర్ణమువాడైనను, యే ఆశ్రమము వాడైనను, వీరశైవ దీక్షను పొందిన షట్ ల సంపత్తిని పొందును. ఈ నా వీరశైవమతము స్త్రీపురుషులను, శూద్ర బ్రాహ్మణులను, బ్రహ్మచారి సన్యాసి యను నామ మను మీరినదని తెలియుము. సర్వులు సమాన హక్కుదారులనియే అ ము.

ఏలననగా లింగమును అంగమునుండి విడదీయక సామరస్యభావముచేత ధరించి పూజించుటచేత ఈ ఒకే ధర్మముచేత అనాయాసముగ భోగమోక్షములు సర్వులకు సమానములు.

పార్వతీ! ఈ వీరశైవులకు ఎప్పటికైనను వేసటలేదు. శివలింగమును ధరించుట మరియు పూజించుట యనునది ఒక్కటియే క్రియయై యున్నది. దానిని మించి మరియొక కర ము లేదు, కార్యము లేదు. ఈ వ్రతము వ్యాపకమైనది. మహత్తర మైనది

ప్రాకృత ధర్మమునందు వ్యాపక క్రియ లేదు. దానియందు కర్మములు దేశకాలముల చేతను స్త్రీ పురుష భేదముచేతను, బ్రాహ్మణశూద్రత్వాది వర్ణములచేతను భిన్నభిన్నమై కర్మమువలన జాతియు, జాతివలన కర్మము అన్యోన్యముగ సంభవించుచు, ఆ ధర్మమునందు జాతిభేదములు గలుగ జేయును. ఈ అప్రాకృ ధర్మమునందు ఒకేఒ ధర్మము గలిగియున్నం న ఇక్కడ జా ద మునకు ఆశ్రయము లేదనియే తాత్పర్యము. అందువలన 'వ్రతమే న్మమహాత్" ఈ వ్రతము మహత్తర మైనది యనినందున మహత్తను విశేషణము వీర వుల యందు జాతిభేదము లేదనుటకు హేతు సూచకమై యున్నది. ఇట్టి విశేషణమును హేతుగర్భవిశేషణ మనియెదరు.

౧౧ అంగలింగ సమాయుక్తే భక్తే జాతివికల్పనాం
నైవ కుర్యామితి ప్రజ్ఞా శివాచారః సమీరితః॥ క్రియాసారము.

లింగాంగ సమానసక్తులందు జాతిభేదమును కల్పించనని ని యించుటయే వాచారమని చెప్పబడినది.

53 ౧౨ మునీ శ్రేషు మర్త్యేషు బ్రాహ్మణేషు నృపేష్వపి
ఊరుజేష్వపి శూ షు సంకరేష్వ సర్వశః॥ ౧౭
వర్ణాశ్రమవ్యవస్థా శ్చ నైషాం సంతి మునీశ్వరాః

కేవలం శివరూపా స్తే సర్వే మాహేశ్వరాః స్మృతాః॥ ౧౭
అతివర్ణాశ్రమాః ప్రోక్తాః సర్వే వేదేషు సత్తమాః॥ క్రియాసారే॥

మునీశ్వరులందును, బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర సంకర జాతులందును శివసంస్కారమును పొంది మహాత్ములైన శివభక్తులు కలరు. వారియందు వర్ణాశ్రమవ్యవస్థయు లేదు సమస్తులు అతివర్ణాశ్రమీయులే యనబడెదరు. పూర్వమునందు బ్రాహ్మణాది సంకరాంతమైన ఏ జాతియందున్నను అష్టావరణ పంచాచారయుక్తమైన వీరశైవదీక్షవలన పునీతులయిన తర్వాత జాత్యాదులు మిగిలియుండవు. అతివర్ణాశ్రమము ప్రాప్తించును. వీరశైవదీక్షా విషయము నందును,

౧౩ యేషు యేషు మహాదేవి భక్తి రవ్యభిచారిణీ
యోగ్యా స్త ఏవ మంత్రస్య భక్తి రేవాత్ర కారణం॥ ౨౪
విశేషం యత్ర దీక్షాసు పూర్వికా భక్తి రస్తిహి
న తత జాతిభేదో స్తి సర్వే రుద్రస్వరూపిణః॥
యత్ర స్యా ద్భాతి సామాన్యం తత జాత్యాదికల్పనా
తస్మా దయోగ్యో యోగ్య శ్చే తేవం శంకా న తత్ర హి॥

శివదీక్షయైన తర్వాత జాతిభేదము జేయకూడదని భక్తియే ముఖ్య కారణమని సర్వత్రులు యీ వీరశైవావలంబనమునకు యోగ్యులని అధికారులని దీనియందు ఏమియు శంకజేయకూడదని క్రియాసార కర్తలైన శ్రీ నీలకంఠశివాచార్యులునుడివి యున్నారు.

వీరశైవులకు శివకుల శివగోత్రముగాక వేరే కులగోత్రములు లేవు. శివశక్తులే వారికి తల్లిదండ్రులు, శివభక్తులే బంధువులు. ఇటులుండగ భక్తుల దొకజాతి, జంగముల దొకజాతి యనియెంచుట కేవలదురభిమానమైన సంగ. యజ్ఞయాగాదులను చేయు కర్మకాండీయులు దేహమునందు తాదాత్మ్యబుద్ధిచేత సరకారములను చేయుచున్నందున వారియందు జాతిక న్రపచారము నందున్నది. అయినను మోక్షమార్గ సాధ్యమైన వీరశైవధర్మము ందు శివసంస్కార (శివదీక్షా) ప్రభావముచేత శివభక్తులందు ఒకసారి నష్టమైన తర్వాత పునః అది యేరీతిచేతను కలుగనేరదు. జాతివిచారము తలకెక్కినంతనే శివభక్తియు కుంగిపోవును. శివభక్తియు నష్టమైన నతడు భక్తుడుకాడు. జంగముడు కాడు. వారిద్దరు భవులే. దీక్షాబలముచేత శివభక్తుని దేహము మంత్రపిండమై నేంది

యములు లింగేంద్రియములయి యుండ దానియందు జాతికల్పన కవకాశ మెట్లుండును. జాతిని యుంచిన ప్రాకృతజీవు లనబడుదురు. అట్టివారు అప్రాకృతులు ఎన్నటికి కానేరరు. మరియు భక్త, జంగమ, ఈ రెండు శబ్దముల నిరుక్త్యర్థమును పరిశీలించిన వాటినుండి జాతియు అథవా ఏదో ఒక వ్యవహార ద్యోతకమైన అర్థము వెడలదు.

ధార్వాడ జిల్లా న్యాయాధిపతియు ఉభయపక్ష శాస్త్ర శోధనమును జేసి తన అభిప్రాయమును ఈ దిగువ ప్రకారము వ్రాసియున్నాడు.

వాది ప్రతివాదులు జెప్పుచున్న జాతిభేదము లింగాయత ధర్మ మూలాభూతమైన తత్వములకు బయటిది. ఈ ధర్మస్థాపనాచార్యులు బ్రాహ్మణాది చాతుర్వర్ణముల మరియు తత్సంబంధ కర్మములకు విరోధముగ తమ మతమును ప్రచారము జేసిరి. ఏ వర్ణము వారైనను ఈ ధర్మమును అంగీకరించ వచ్చును. ఈ ధర్మము శివభక్తుల కందరికి శివకులమేకాక వేరే కులము లేదు, సమస్త శివభక్తులు సహోదరులు యని భోధించును. శైవరత్నాకరము ౧౧౯ పుట ౫౬ శ్లోకమునందు శివసంస్కారమును పొందిన వారియందు జాతిభేదము నెంచకూడదు యని చెప్పబడినది. శివసంస్కారమనగ శైవధర్మమును అంగీకరించువారలకు చేయబడు నొక విశిష్టదీక్ష. పునః ఈ శైవరత్నాకరమునందే శివభక్తుడు పార్వతిని తల్లి యని, శివుడు తండ్రి యని, మిగిలిన శివభక్తులు అన్నదమ్ములని, జగత్తంతయు తనదేశమని, తెలియవలెనని చెప్పబడినది. దీని వలననే అనాది వీరశైవ సారసంగ్రహము నందు, సిద్ధాంత శిఖామణి గ్రంథమునందు, లింగాయతుల యందు జాతిభేదములు లేవని చెప్పబడినది. ఏ జాతి వాడయినను శివభక్తుడయిన అతనిని శివునిగా భావించ వలెను. శివభక్తుని జాతిపరీక్ష జేయు కారణము లేదని సిద్ధాంత శిఖామణి యొక్క అభిప్రాయమును నిచ్చియున్నారు. శివభక్తులయందు జాతులు లేవని న్యాయాధీశులు ఇంక అనేక శాస్త్రవచనములను తమ నిర్ణయమునందు ఉదహరించిరి.

వీరశైవ ధర్మ పనా చార్యులు బ్రాహ్మణాది నాలుగు వర్ణములను పివేసియు డ పు తమ శివధర్మమునందు అదే జాతిభేదములను గలుగ జేయు చున్నారనుట గొప్ప అసంభవమైన మాట. మరియు బ్రాహ్మణులందు కూడ లేని పద్ధతిని వారు ప్రచారము జేసిరనునది మరింత అసంభవము. పురో

హితుల కొడుకులే పురోహితులు కావలయునని బ్రాహ్మణ ధర్మమునందు కూడ చెప్పియుండలేదు. పురోహితులగు నధికారము సర్వబ్రాహ్మణులకు గలదు. భక్తులు జంగమ పదవిని అధికారములను పొందుచున్నట్లు అనేకాధారములు గలవు మరియు ఈ ఆచారము రూఢియందుకూడ గలదు.

అయినను రానురాను మొదలు వీరశైవమత ప్రవిష్టులందు పూర్వజాతి సంబంధమైన వికల్పనలు తలకెక్కినందున, ధర్మస్థాపనా చార్యుల ఉదార మరియు ఉదాత్త తత్వములు మాసి వాటికి బదులు జాతివిషయ సంకుచిత విచారములు కన్పడసాగెను శివభక్తుడు శివస్వరూపుడయి యున్నందున అతని తృప్తివలననే శివుడు సంతుష్టుడవుచున్నాడు యని ప్రమాణము గలదు భక్తుడు జంగముడు ఒకటేయనునది వీరశైవులు ఆచరించదగిన కరణప్రసాద సేవన యందు దాని ఘటనమునందు స్పష్టముగా కన్పట్టుచున్నది.

మనము సూక్ష్మరీతిగా విచారించిన, వీరశైవులందు జాతిభేదము లున్నట్లుగ మన వర్తనమునందు కన్పట్టదు. అష్టావరణ యుక్తులైన సర్వ భక్త జంగములు ఒకటే పంక్తియందు కూరుచుని భోజనము జేయుచుందురు జాతిభేదము వీరశైవులందు గలిగిన ఈ కార్యములు ఎన్నటికి నడువకుండెను. బ్రాహ్మణుని పంక్తికి బ్రాహ్మణుడే కూరుచుండును గాని ఇతర క్షత్రియాదులు కూరుచునుట ఎట్లు?

ఈ సాంప్రదాయమునకు విరోధమైయున్న వీరశైవ వర్తనము నడుచుచు వచ్చుచున్నందున వారియందు జాతులుండుటెట్లు? భక్తజంగములు తాత్వికముగ ఏకరూపమై యున్నదానినే ఆచరణమునందు కూడ స్థిరముగ నిలచి యుండవలెనని, వీరశైవులందు జరుగుచున్న కరణప్రసాద స్వీకార తా ర్యమై యున్నది. కరణ ప్రసాద స్వీకారము, గురుశిష్య భక్తజంగములు అభిన్నులని తెలియజేయు బహిరంగ గురుతై యున్నది. ఇటులుండ మనము శివభక్తుల ఉచ్చనీచత్వములను వివరించుట గొప్పపాపకరమై కార్యము

శివధర్మ శాస్త్రములు, శివాగమములు, సమస్తులను ఒకేదేవుని భక్తునిగ చేసినందున వారందరు సమాన తెగలవారని గణించి, పరస్పర వైషమ్యమును మరచి ఒకేమనస్సుచేత సమ కార్యములను జేయుచుందురని శివుని పూజించువారలు అనగ ప్రస్తుతము మన వీరశైవులందరు ఒకే ధర్మాను

యాయులు, వీరియందు జాతిభేదములు లేవని యుగ యుగాంతర పూర్వము నుండి చాటింపబడి యున్నది.

అత్యాశ్రమత్వము

లింగాంగసంగినః చైవ పునర్జన్మ న విద్యతే
యేషు పాశుపతో యోగః పశుపాశ నివృత్తయే
సర్వవేదాంతసారో యం అత్యాశ్రమ ఇతి శృతిః॥ శంకర సం॥

లింగాంగ సామరస్యాత్మకమైన వీరశైవులకు పునర్జన్మము లేదు. ఈ లింగధారణమే పాశుపతయోగము. దీని వలననే జీవులయొక్క మాయా పాశ బంధ నివృత్తి యగును. ఈ లింగధారణమే సమస్త వేదాంతముల యొక్క సారమైనది. ఇది అత్యాశ్రమ మని శృతులు జెప్పుచున్నవి.

లింగం శివో భవేత్ క్షేత్రం అంగం సంయోగ మాశ్రయః
తస్మా ల్లింగాంగసంయుక్తో యోపిసోత్యాశ్రమీ భవేత్॥ విజయాగ॥

లింగాంగ సామరస్యము గలవాడే అత్యాశ్రమీయు డనబడును.

ఆదిత్య లైంగ్య స్కాందపురాణము లందు కూడ అత్యాశ్రమ వ్రతమే వీరశైవులకు నిరూపింప బడినది.

బ్రహ్మచారీ గృహ · వా వానప్రస్థో యతి స్తు వా
య స్తు లింగాంగసంయుక్తః స ఏవా త్యాశ్రమీ భవేత్॥

అతడు బ్రహ్మచారియైనను, గృహస్థుడైనను, వానప్రస్థుడైనను, భిక్షుకుడైనను, సనాసియైనను సరే, లింగాంగి యైనంతనే అత్యాశ్రమీయు డగును. అనగా అతనియొక్క పూర్వాశ్రమములు వదలి అత్యాశ్రమమే మిగులునని అభిప్రాయము కనుక వీరశైవులు ఏ ఆశ్రమమందు నుండని అత్యాశ్రము లనియే పిలువబడుదురు.

అత్యాశ్రమిత్వాత్ గణవంశజానాం లింగాంగసంగినాం తత్రా జన్మాంత దీక్షా యథా గంగాశివసంగా త్తథైవ న సూతకంవా నాప్యశుచిత్వ మేషాం.౧ ౨సి.శి॥ఉ.

లింగాంగ సామరస్యజ్ఞులైన వీర నంది భృంగి వృషభ స్కంద యనుప్రమథ గణముల యొక్క వంశజులయిన వీరశైవులకు అత్యాశ్రమత్వము గలిగి యున్నందున అనగా: బ్రాహ్మణాది చాతుర్వర్ణ్యాశ్రమాతీతను గలిగియుండుట,

ఆజన్మాంత శివదీక్ష గలిగినందున పంచసూతకములులేవు మరియు అశుచిత్వము గూడలేదు. శివసాంగత్యమున గంగాప్రవాహము శుచిఖ్యాతమైనట్లని తెలియవలెను. వివేకులు వర్ణాశ్రమములను వీరశైవుల తిక్రమించిరనియే తెలిసికొందురు.

హృదబ్జమధ్యే య ల్లింగం ధృత్వా జ్యోతిషం విశంతి అత్యాశ్రమస్థాః పరిముచ్యంతే సర్వేలింగాంగశోభా మోక్షమార్గైకనిష్ఠాః తే బ్రహ్మలోకేషు పరాంతకాలే శివప్రసాదా త్పరిముచ్యంతి సర్వే లింగాంగసామరస్యాచ్చ శరీరే లింగధారణాత్ నియమేనైవ ధృత్వాశేషముక్తాసంసారబంధనాత్॥ వీ. శై. ప్రదీపిక

ఈ సూత్రమందుకూడ అత్యాశ్రమస్థులైనవారికని చెప్పబడినది.

అత ఏవాఽశ్రమాచార రాహిత్యం వీరశైవకే
అత్యాశ్రమియధర్మా శ్చ బహవో భాంతి చాఽగమే॥

వీరశైవమందు క్రమక్రమ సోపానాధిరూఢ ములై కాలవిలంబ మును జేయు ఆశ్రమాచారములు రహితమైనవి. అత్యాశ్రమధర్మములు అనేకాగమములందు చెప్పబడినవి.

అభివందే త్తదాఽన్యోన్యం న భేదో లింగధారిణాం
న బ్రహ్మచర్యనియమో న వానప్రస్థలక్షణం॥ ౭౯
న సన్యాసో నవైరాగ్యం యది లింగార్చనే రతిః
న ముండనం నాపి శిఖా న శుక్లో నాఽరుణః పటః॥ ౮౦

లింగధారులైన వీరశైవులకు బ్రహ్మచర్య వానప్రస్థ సన్యాసాది ఆశ్రమములు లేవు. ముండనముగాని శిఖగాని, కాషాయవస్త్రధారణగాని ఉండవలె నను నియమములేదు. ఇందుచే వీరశైవులు అత్యాశ్రమియులనియే తెలియుచున్నది.

నస్త్రీభేదో న పుంభేదో జాతి వర్ణక్రమాదికం
సర్వాతీత మిదం విద్ధి వీరశైవమతం మమ॥ ౮౮

వి శైవులకు వర్ణాశ్రమక్రమములేదు. స్త్రీపురుషభేదములేదు. కావున శివపూజాదికార్యము లందందరికిని సమానాధికారము గలిగినది.

సప్తధాతుసమం పిండం సమయోని సముద్భవం
ఆత్మజీవస ముత్పన్నం వర్ణానాం కిం ప్రయోజనం॥
పుణ్యాపాప వినిర్ముక్తా స్సర్వదా పరమాత్మః
అహం చ సర్వదా విప్ర వర్ణాశ్రమ వివర్జితః॥ స్కాందే.

నేను వర్ణాశ్రమములు లేనివాడనని శివుడు స్వయముగా జెప్పెను.

అజ్ఞానాంబునిధౌ విప్రా నిమగ్నానాం శరీరిణాం
వర్ణత్వ మాశ్రమత్వం చ స్వభావా దనువర్తతే॥

అజ్ఞాన సముద్రమందు మునిగిన దేహధారులకు వర్ణాశ్రమ ధర్మములుస్వభావతః గలుగుచున్నవి. కావున శివభక్తులు అజ్ఞానాశ్రయ మురైన వర్ణాశ్రమ ధర్మముల నాచరింపరాదని స్పష్టముగా తెలియుచున్నది.

పంచ సూతక రాహిత్యము.

పంచసూతకములనగా:— జననసూతకము రజస్సూతకము ఉచ్ఛిష్ట సూతకము జాతిసూతకము మరియు ప్రేతసూతక మనునవి. ఈ పంచసూతక ములను అలింగాంగులు మన్నింతురు కాని లింగాంగులు మన్నింపరు వీర శైవు లయిన స్త్రీబాల వృద్ధాదులందరు ఆజన్మలింగ ధారులైనందున ప్రతిదినము అష్టా వరణ యుక్త శివవ్రతమును సలుపుచుందురు కావున సూతకములు వారినంటకుండును.

యతి ర్వ్రతీ బ్రహ్మచారీ నృపకారుక దీక్షిణః
నాఽశౌచభాజః కథితా రాజాజ్ఞాకారిణశ్చ యే॥ శంఖ స్మృ॥౧౫॥

వ్రతస్థుడు॥ యతి బ్రహ్మచారి దీక్షితుడు వీరికెట్టి సూతకమును లేదు. కావున ఆజన్మదీక్షితులైన వీరశైవులను పంచసూతకములంటవు. సూతకముల పాటించు వీరశైవుని అదీక్షితుడనియే తెలియదగును.

స్వతః తేజోరహితమైనను లోహ మగ్ని సంసర్గముచే అగ్ని రూపముగల దైనట్లు నిర్గుణ నిర్మాయా నిర్లేపుడైన పరశివసా ... ముచే మానవుడు ప్రకృతితత్వమును వదలి అప్రాకృతుడగును. తైలయుక్తమైన వత్తి తేజస్సంబంధముచే తేజోమయమై దాహజనక మైనట్లే నిత్య శుద్ధ బుద్ధ ముక్త సచ్చిదానంద రూప పరశివ చిత్కళాధిష్ఠిత శివలింగ సంబంధము చేత శరీరము శివలింగ మయమే యగుచున్నది. అను శివరహస్యప్రమాణాను సారము లింగధారులగు వీరశైవుల కశుచిత్వము లేదు కావున పంచసూతకముల నెంతమాత్రము పాటింపరాదు.

గృహే యస్మిన్ ప్రసూతా స్త్రీ సూతకం నాఽత్ర విద్యతే
లింగార్చనరతాయా శ్చ ఋతౌ నార్యా న సూతకమ్॥
తథా ప్రసూతికాయా శ్చ సూతకం నైవ విద్యతే॥ వీరాగమే.

శివపూజాధు ఇురా ( )లకు రజోదోషము ప్రసూతి సూతకములు లేవు.

న స్పృష్టి ర్న రజోదోషో న స్త్రీబాలాదికల్పనా
న జన్మమరణాశౌచం న స్నానాదివిధి ర తః॥ పార ౧-౫౭

శ్రాద్ధ పిండ ప్రదానాది సూతకం చ వివర్జయేత్
మాతాపిత్రో శ్చ మరణే పుత్ర మిత్ర మృతౌ తథా॥
నాఽశౌచం న చ సంతాపం లింగదేహీ ప్రకల్పయేత్॥ వీరాగమే॥

లింగధారులకు మరణసూతకము రహితమనియు మాతాపితలకు శ్రాద్ధకర్మలనావశ్యకములనియు విశ్వసించి సంతాపసూతకములను వీరశైవుడు త్యజింప వలెను.

గృహే యస్మిన్ ప్రసూతా స్త్రీ సూతకం నైవ విద్యతే
శివపాదాంబు సంస్పర్శా త్సర్వపాపం ప్రణశ్యతి॥
సూతకం నైవ విద్యేత జాతకం మృతకం తథా
తేషాంప్రసాదజా శుద్ః ప్రసన్నం చ ప్రకల్పయేత్॥ బ్రహ్మా పు॥
తస్మా త్సూతక మాద్యంతం హిత్వా భోగం సమాచరేత్॥ శం.సం.

ప్రాణలింగాంగులకు అంగసూతకము లన్నియు వర్జితములు.

యథా విశ్వేశనికటా ద్గంగా సూతక వర్జితా
తథా లింగాంకితా భక్తాః పంచసూతక వర్జితాః॥ లింగసారే॥

లింగార్చనాపరురాలైన స్త్రీకి రజోదోషము లేదని నొక్కి వక్కాణించుచు, ఈశ్వరసాన్నిధ్యముచే గంగకు రజోదోషము లేనట్లు లింగాంగులకు లింగము సర్వత్రదేహ మందుండి యున్నందున, పంచసూతకములను పాటింపరాదు.

న తస్య సూతకం వత్స ప్రాణలింగాంగ సంగినః
జననోత్థం మృత్యోత్థంచ విద్యతే పరమార్థతః॥
లింగార్చనరతా నారీ రజస్సూతక సంయుతా
రవి రగ్నిః యథా వాయు స్తద్వ త్కోటిశుచి ర్భవేత్॥

శివదీక్షానంతరము ప్రాణలింగాంగులయిన వీరశైవులకు జననమరణ సూతకము లేదు. మరియు లింగార్చనాపరురాలైన స్త్రీకి రజస్సూతకముకూడ అంటదు. సూర్యాగ్ని వాయువులకన్న కోటిగుణము లధికము శుచి గలుగునని శంకరసంహిత యందు జెప్పబడినది. మరియు సిద్ధాంతశిఖామణి యందు కూడ,

స్త్రియో జాతా స్తథా వృద్ధాః ఖంజాః కుబ్జాంధపంగవః
మల్లింగధారణా దేవ మద్రూపా ఏవ తే శివే॥

శైవం దైవార్చనం యస్య యస్య చాగ్నిపరిగ్రహః
బ్రహ్మచారియతీనాంచ శరీరే నాస్తి సూతకమ్॥ పారాశరీయే॥

బ్రహ్మచారులకు యతులకు అగ్నిపరిగ్రహులకు శివపూజకులకు తమ శరీరములందు సూతకములు లేవనియు మరియు లింగనిష్ఠాపరురాలైన స్త్రీ రత్నము సూతకము నందుగాని రజస్వలాకాలమునందు గాని సూర్యాగ్ని వాయువులకన్న కోటిగుణము లధికముగా శుచిర్భూతురాలై యుండుననియు మరియు జనన కాలమునందు సూతక సమయమునందు శివపూజను విడువకూడదనియు సదా లింగధారియై యుండవలయు ననియు చెప్పబడెను.

సర్వేపి వందనీయాహి విధవా పుష్పిణీ ముఖాః
యస్యాస్తి భక్తిరీశాని వీరశైవమతాశ్చ యే
భక్తిమాత్రపవిత్రా హి సర్వ ఏవాధికారిణః॥ పారమేశ్వరా॥

సమస్తులకు సమస్త కాలములందు లింగధారణ, లింగపూజాధికారము గలదనియు పురుషులు స్త్రీలు విధవలైనను, సుమంగలులైనను, వీరశైవ మతస్థులైనవారు ఈశ్వరభక్తిచే పవిత్రులయిరి. కనుక వందనీయులు వారికి సర్వాధికారములు గలవని జెప్పబడినది. కనుక వీరశైవులు పరమాత్మునివలె నిత్యశుద్ధ ముక్త స్వభావులై వర్తింతురు.

విశ్వాసయుక్తః పూర్ణాత్మా వర్జయేత్పంచసూతకాన్
సూతకం జన్మమృత్యుశ్చ రజస్సూతక మేవ చ
అన్న సూతక ముచ్ఛిష్టం సూతకం పంచధా భవేత్॥

విశ్వాసయుక్త పూర్ణాత్ముడయిన భక్తుడు జనన మరణ రజ అన్న ఉచ్ఛిష్ట సూతకములను వర్జింప వలయును.

పంచసూతకరాహిత్యం మత్వా నిశ్చిత్య మానసే
యో వీరో తద్వినిర్ముక్త స్తచ్ఛీలం తు చతుర్దశ॥

అని లప్రకరణములో పంచసూతకములు జీవ సంబంధ వర్తనము లైనందున
55 "అహం శివో హం" యను శివతత్త్వజ్ఞానులైన వీరశైవుల నంటనేరవు.

శివైక్య భావనాపన్న వైక్యో దేహవానపి
దేశికో హి న లిప్యేత స్వాచారైః సూతకాదిభిః॥

శివైక్యము వలన శివత్వము పొందిన శివలింగైక్యునకు దేహమును పొంది యున్నను, సూతకము మొదలైన స్వమతాచారములచేత సంబంధము గలవాడు గాడు. శివైక్యదశయందు శివభక్తుడు సూతకాదుల కట్టడికి లోబడడు.

పునర్జన్మ రాహిత్యము

లింగాంగ సామరస్యరూప శివాద్వైత జ్ఞానము ద్వైతజ్ఞాన రూపములైన సుఖ దుఃఖమోహాది బంధములకు నివర్తకమైనందున ప్రతిబోధయని శ్రుతి చెప్పు చున్నది. (కేనో-౧౨ ఈ జ్ఞానము గలవా డమృతత్వమును (ముక్తిని) పొందు చున్నాడు. ఈ విషయమునందు శివాద్వైతవిధి దృఢమైన జనన మరణములు నాశమగుచున్న వని "విద్యావినాశే జన్మవినాశః" శివసూత్రము చెప్పుచున్నది.

శివ ఏవ జగత్సర్వం శివ ఏవా హ మిత్యపి
భావయన్ పరమో యోగీ భవదోషై ర్న లిప్యతే॥ సిద్ధాంత శి॥

సమస్తజగత్తు శివరూపమైనది. ఆ శివుడే నే నని భావించు పరమశివయోగికి జననమరణరూపములయిన భవదోషము లంటకుండును అనగా అతడు పునః పుట్టడు చావడు నిత్యుడై యుండును.

సప్రపంచం పరిత్యజ్య హేయోపాదేయ లక్షణం
తృణాదికం తథా పర్ణం పాషాణం సచరాచరం॥
శివాద్యవనిపర్యంతం భావాభావోపబృంహితం
సర్వం శివమయం ధ్యాత్వా భూయో జన్మ నవా ప్నుయాత్॥

హేయ ఉపాదేయ వస్తువులచేత కూడిన సమస్త ప్రపంచమును పరిత్యజించి తృణ, కాష్ఠ, పర్ణ, పాషాణ, చరాచర ప్రపంచము, శివాది భూమ్యంత తత్త్వ ములు, భావాభావములు శివరూపములే అగుచున్నవి. ఆ శివుడ నేనే నను ధ్యానతత్పరుడయిన వానికి పునర్జన్మము గలుగకుండును. జనన మరణముల బాధయే తప్పిపోవుచున్నది. అని శ్రీకంఠియను గ్రంథము ప్రమాణమై యున్నది.

ధ్యేయవస్తువునందు చిత్తము లీనమైనంతనే ధ్యాన మనబడుచున్నది. ఆ ధ్యానము వలన ధ్యేయవస్తువు యొక్క సాక్షాత్కార మగును. ఆ పైన ధ్యాత ధ్యేయస్వరూపుడే యగునని విశ్వేశ్వరసంహితయందు గలదు ఎట్లై పర

శివా! నీయొక్క స్వరూపుడ నే నేనని యెవడు భావనాభ్యాసమును జేసి అహంకార మమకారములను గ్రంథులను లయింపజేయునో అతడు శివస్వరూప మును ప్రత్యక్షముగా చూచియే తీరునని షాడ్గుణ్య వివేకమను గ్రంథమునందు వ్రాయబడినది. కనుక శివజీవైక్యమే లింగాంగసామరస్యము. ఇట్టి సామరస్య విద్యారసికులైన వీరశైవులు నదులు సముద్రమునందుకూడి తాదాత్మ్య మును పొందుచున్నట్లు పరశివ లింగమునందభిన్నత్వమును పొందుదురు. అటుపైన ఇతనికి పశుత్వము (జీవభావము) తప్పి శివభావము గలుగును. కనుక శివ యోగము వలన జీవునకు ప్రాప్తమైన శివభావము తప్పిపోయి పునః వ భావము ఎన్నటికి రానేరదు.

పశురూపుడయిన జీవుడను యంగమునకు శివలింగముయొక్క సంయో గమైన తర్వాత, ఆ యోగాభ్యాసముచేత సమనాంతమైన పాశజాల మంతయు నష్టమై పోవుటయే గాక శివత్వప్రాప్తియుకూడ యగుచున్నది. కనుక జీవునకు పశుత్వము మిగిలియుండదు. ఈ విషయమునందు,-

పాశయుక్తో భవేజ్జీవః పాశముక్తో భవేచ్ఛివః॥

పాశములచే కూడినవాడే జీవుడు, పాశములనుండి విడువబడినవాడే శివుడని ఆగమవాక్యము గలదు. కనుక దివ్యమైన యోగమార్గమను శివాద్వైత దృష్టి చేత ధ్యాతృ ధ్యాన ధ్యేయములను త్రిపుటిని యడగించి శాశ్వతమైన శివపద మునుపొంది పునః పుట్టకుండును.

సారాంశమేమనగా గురుకృపాకటాక్షమువలన శిష్యుడు త్రివిధ దీక్షల పొంది మలత్రయముల నశింపజేసి లింగత్రయముల ధరించుకొన్న వాడయి, ఆ లింగస్వరూపుడ నేనే నను దృఢజ్ఞానము గలవాడై, షట్థ్సలయోగాభ్యాసము నందు ప్రవర్తించును. ఆ అభ్యాసము దృఢమైనంతనే అతనికి చిచ్ఛక్తి రూప మైన శివుడే నేనను జ్ఞానము సిద్ధించును. ఈ చిచ్ఛక్తియొక్క వికాసరూప అప రోక్షజ్ఞానము గలవాడయిన తుర్యారావ యనబడును. ఆ అవ గలవాడే స్వతంత్రుడు అతడే అమృతత్వమును పొందును. అతనికి పునర్జన్మ పున ర్మర ణాములు సుఖదుఃఖములు లేకుండును.

దహన, శ్రాద్ధ, తర్పణాదుల నిరసనము

గురుదీక్షా పరిప్రాప్తా శివలింగాంగ యోగతః
ద్విరేఫ కీటన్యాయేన శివైక్యం ప్రాప్తవాన్ ద్విజః
లింగాంగసంగిని మృతే సంప్రాప్త ద్వాదశే హని
సాపిండ్యం నైవ కర్తవ్యం ప్రేతత్వాభావతో మునే॥

గురుదీక్షాసంస్కారమైన లింగాంగ సామరస్యము గల భ్రమర కీటక న్యాయమున శివైక్యమొందిన లింగాంగిమరణమందు ప్రేతభావము నెంచక ద్వాదశ దివసము, పిండక్రియలు చేయవలసి లేదు. యని మకుటాగమము చాటించుచున్నందున వీరశైవునకు దహన శ్రాద్ధ తర్పణాదులు చేయకూడదు.

గురువుచేత త్రివిధదీక్షబొంది ఐక్యమయిన భక్తునికి పిండప్రయోజనమెందుకని వీరాగమము ఘోషించుచున్నది.

తద్దినం దినదోషేణ తద్దినం దుర్దినం తథా
తదన్నం మాంసతుల్యం తద్గృహం శ్వపచాంగణం॥

తద్దిన మనగా మరణమైన దినము:- దినదోషముచే యాదినము దుర్దినము. (అనగా దుష్టదినము) యా అన్నముమాంస తుల్యము. ఆ తద్దినముచే యున్న యిల్లు శ్వపచాంగణ మని కూడ వీర శైవాచార ప్రదీపిక యందు చెప్పబడి యున్నందున వీరశైవులు శ్రాద్ధ తర్పణాదులు చేయకూడదు.

దగ్ధస్య దహనం నాస్తి పక్వస్య పచనం నహి
జ్ఞానాగ్ని దగ్ధ దేహానాం నచదాహో నచ క్రియా॥

కాల్చబడి మరల కాలదు. పక్వమై మరల పక్వముగాదు. అట్లే జ్ఞానాగ్నిదగ్ధ దేహము గాల్చుట, అంత్యేష్టిక్రియలు జ్ఞానసంపన్నులైన వీరశైవులకు లేవు.

శివజ్ఞానముచే అత్యంతశాంతియు, మోక్షము సిద్ధించుచున్నందున, శివజ్ఞాన నిరతులకు అగ్నిసంస్కారమువలన యెట్టి ప్రయోజనముగలుగదు. కనుక దహన తర్పణాది క్రియలు త్యాజ్యములని సిద్ధించును.

ఓం శాంతిః శాంతిః శాంతిః.

ఇతి శ్రీ వీరశైవ సిద్ధాంత శిరోమణి యందు శివదీక్షయను
ఆఱవ ప్రకరణము సమాప్తము.

ఓం

శ్రీ శివాయ నమః

శ్రీ వీరశైవ సిద్ధాంత శిరోమణి

అష్టావరణములు

ఏడవ ప్రకరణము.

వీరశైవు డనేకజన్మసంచిత సద్ధర్మాచరణముల వలన మనోవాక్కాయకృత పాపసంచయము లెల్లను నాశనము గావించి నిర్మలాంతః కరణుడయిన తర్వాత "సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ" యను శృతివచన ప్రకారము సత్తుచిత్తు ఆనందమే స్వరూపముగాగల సర్వ వ్యాపకుడయిన సత్వాదిగుణ రహితుడయిన అనంతకల్యాణగుణ పరిపూర్ణుడయిన ఆ పరశివుడు ఒక్కడే "ఏకమేవా ద్వితీయం బ్రహ్మ" యను శృతివచనప్రకారము ఆ శివాతిరిక్తమైన వేరే పదార్థము లేదని దృఢ సంకల్పుడయి తత్పరశివవిషయకమైన సద్భక్తి గలవాడయి ఈ దేహేంద్రియ బుద్ధులకు భిన్నుడయి అచ్యుతుడయి యున్న ఆతనే తానని జ్ఞానము గలవాడయి తచ్ఛివైక్య జ్ఞాన సంప్రాప్తికొరకు కొన్నిసాధనభూతము లైన ఆచారములను మరియు సాధనములను జేయ నుద్యుక్తుడగును. ముముక్షువు అష్టావరణములు, పంచాచారములు మరియు షట్స్థలములతో తమ నిజాత్మ తత్వమును గ్రహించి ఆత్మైకత్వము ననుభవించునని వీరశైవ మత ప్రతిపాదితములైన శివాగమోక్త సిద్ధాంతముల వలన దెలిసినవాడై తజ్ఞాన సంప్రాప్తికొరకు సచ్చిదానంద పరిపూర్ణుడై ఆత్మతత్వ విచారజ్ఞుడై, శాంతుడై యున్న సద్గురువును పొంది శివదీక్షా సంస్కారముచేత విగత ప్రాకృత పాపాచారుడై అష్టావరణములను స్వీకరించును.

అష్టవిధ ఆధ్యాత్మికాచరణములకు ఆవరణములని పేరు. తోటమాలియు తన తోటయందు పశ్వాదులచే తొందరగలుగ గూడదని తోటచుట్టు కంప వేయునట్లు, రాజు తనకు శత్రువులచే అపజయము గాగూడదని తనపట్టణము నకు కోటనిర్మాణము జేసుకొనునట్లు, యోధుడు రణరంగమున తన దేహము నందు శస్త్రముల గాయము దగులకుండ అభేద్య కవచముచే ఆచ్ఛాదితుడై నట్లు, వీరశైవుడు కూడ సంసృతిబంధమునకు హేతుభూతములైన మల, కర్మ,

మాయాదిరూప శత్రువులచేత పీడ గలుగగూడదని తన బాహ్యాభ్యంతరరూప తనుత్రమును, సర్వాద్యష్ట విధాచరణ మను ఆవరణముచేత ఆచ్ఛాదింప బడుచున్నందున, ఆ యెనిమిది విధములైన ఉత్తమాచరణములు ఆవరణములను సంజ్ఞగలవై యున్నవి. గురు, లింగ, జంగమ, తీర్థ, ప్రసాద, విభూతి, రుద్రాక్ష, మంత్రములననవే అష్టావరణములు. ఈ అష్టావరణానుష్ఠానమే ముముక్షువు నకు అత్యావశ్యకమై యున్నది. దీనివలననే లింగాంగ సామరస్యము సిద్ధించు చున్నది. కనుక అష్టావరణములు సంక్షేపముగ వివరింపబడు చున్నవి.

౧. గురువు.

నిత్యానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం
విశ్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాది లక్ష్యం
ఏకం నిత్యం విమల మచలం సర్వధీసాక్షి భూతం
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తం నమామి॥

యను శుక రహస్యోప నిషద్వచన ప్రకారము శ్రీ గురువు సాక్షాత్ బ్రహ్మ స్వరూపుడనియు, జ్ఞానమూర్తి యనియు, తత్త్వమస్యాది అర్థాత్ లింగాంగ సామరస్య జ్ఞానము గలవాడనియు, నిత్యుడనియు, అమలుడనియు, గుణరహితు డనియు, అనేక విధముల కొనియాడబడెను. అట్టి సద్గుణ సంపన్నుడైన గురు వునే ఆశ్రయించి భక్తుడు ముక్తి సామ్రాజ్యమును పొంది ఆత్మసుఖము నను భవించ వలయును.

పాశమోక్షః పశూనాం హి పత్యా క్రియత ఇత్యతః
పాశమోక్షకర శ్శ్రీమాన్ స గురుశ్శివ ఇష్యతే॥ స్కాందే॥

జనన మరణాదులకు కారణములైన కర్మబంధములే పాశములు; తత్పాశములచే పీడితులౌచున్న మానవులే పశువులు. అట్టిపశువుల పాశములనుండి దొలగించి శివైక్యమును బోధించు బోధకుడే గురువు.

గుకారోంధతమః ప్రోక్తం రుకారో భాస్కరోదయః
మోహాంధకార హరణా ద్గురు రిత్యభిధీయతే॥ పార. ౧౮-౯౩
గుకార స్త్వంధకార స్స్యా ద్రుకార స్తన్నిరోధకః
అంధకారనిరోధత్వా ద్గురు రిత్యభిధీయతే॥ అద్వయ తారకోప ని॥
గుకారంచ గుణాతీతం రుకారం రూపవర్జితం

గుణాతీతం మహారూపం యో దద్యాత్స గురుస్స్మృతః॥

శిష్యునియొక్క హృదయమును వ్యాపించియున్న అజ్ఞానరూపాంధకారమును నాశముగావించు సమర్థతగల యేజ్ఞానముగలదో అట్టిజ్ఞానముగలవాడే గురువు.

నిష్కలోహి మహాదేవో నిత్యజ్ఞాన మహోదధిః
సకలో గురురూపేణ సర్వానుగ్రాహకో భవేత్॥ సి. శి. ౧౧-౨౦
అప్రత్యక్షో మహాదేవః సర్వేషా మాత్మమాయయా
ప్రత్యక్షో గురురూపేణ వర్తతే భక్తిసిద్ధయే॥ శివరహస్యే.

సచ్చిదానంద రూపుడు, నిష్కలుడు, అవ్యక్తుడు, యను నామములచే సుప్రసిద్ధుడయిన పరశివుడు తనమాయచేత భక్తోద్ధారమునకై, భక్తిసిద్ధికై, కర్మక్షయమునకై అప్రత్యక్షుడయినను గురురూపముచేత ప్రత్యక్షుడగును. జనులకు మోక్షమార్గము నుపదేశించుచుండును.

హరరూపం సమాదాయ పూజాం గృహ్ణాతి సర్వదా
గురురూపం సమాదాయ భవపాశం నికృంతతి॥ శైవరత్నాకరే॥

హరరూపముచేత పరమశివుడు సర్వత్ర పూజనీయుడైనట్లు, గురురూపముచేత భక్తులయొక్క జననమరణములను భవపాశమును త్రెంపుచుండునని శైవరత్నాకరము అ. ౯ శ్లో. ౧౮ నందు వాక్రుచ్చ బడినది. పుట్టంధునకు వస్తువులయొక్క స్వరూపజ్ఞానమెట్లు గాకయుండునో అటులే గురూపదేశము లేనివానికి కల్పకల్పాంతరము నందు కూడ తత్వజ్ఞానము కానేరదు. కనుక గురుశుశ్రూష మోక్షసాధనకొరకు అత్యావశ్యకము.

యశ్శివస్సగురుః జ్ఞేయో యోగురుస్సశివస్స్మృతః సి. శిఖామణౌ॥
న గురోరధికం న గురోరధికం న గురోరధికం
శివశాసనత శ్శివశాసనత శ్శివశాసనతః॥

యను వచనములచే గురువు శివుడేయని సిద్ధించుచున్నందున అట్టి శివస్వరూపుడైన సద్గురువునే సేవింప వలయును.

గురుస్వరూపము.

సత్సంప్రదాయస్థం శ్రద్ధావంతం సత్కులభవం శ్రోత్రియం
శాస్త్రవాత్సల్యం గుణవంత మకుటిలం సద్గురు మాసాద్య॥ ౧ నా.ఉ.

ఉపైతి లోకవిఖ్యాతం లోభమోహా వివర్జితం
ఆత్మ తత్త్వవిచారజ్ఞం విముక్త విషయభ్రమం॥ ౨
శివసిద్ధాంత తత్త్వజ్ఞం ఛిన్న సందేహా విభ్రమం
సర్వతంత్ర ప్రయోగజ్ఞం ధార్మికం సత వాదినం॥ ౩
కులక్రమా గతాచారం కుమార్గాచార వర్జితం
శివధ్యానపరం శాంతం శివతత్త్వవివేకినం॥ ౪
లింగధారణ సంయుక్తం లింగపూజా పరాయణం
లింగాంగ యోగతత్త్వజ్ఞం నిరూఢాద్వైత వాసనం ౫
లింగాంగస్థలభేదజ్ఞం గురుం శివవాదినం

సేవేత ప మాచార్యం శిష్యో భక్తిభ మాన్వితః॥ ఇ సి శిఖామణి ప...
పరశివతత్త్వమును కరబిల్వ ఫలము వలె సంపూర్ణముగా తెలిసిన వాడును, సత్కులమునందు జన్మించిన వాడును. ఆగమాగములు ... సుగ ... వాడును. సకల విషయ భ్రమరహితుడును, స... సం...ను, పరధర్మ సహిష్ణువు, స్వధర్మ నిష్ఠుడును, ... వర్తియైన వాడును, మంత్రతంత్రజ్ఞుడును, శివతత్త్వ వివేకియై శివ...డును, లింగధారణ యుక్తుడును, లింగాంగ ... స్వరూపుడు ... శిష్యుడు భయభక్తిచేత సేవించవలెను. ... వీరశైవులు సాధ్యమైన ... సద్గురువుల సేవించి దీక్షితులు కావలయును.

స్కాందపురాణాంతర్గత సనత్కుమార సంహిత నుంచి ... :

బ్రహ్మని ... మ తత్త్వ ... మోక్షానుగ్రహ ...
ప్రశాంతచిత్త సంతుష్ట స్స ... తత్పరః॥
డాంబికం క్రోధనం మూర్ఖం తథా హంకారదూషితం
త్యక్తధర్మాం చ విప్రేంద్ర ... ప్రాజ్ఞ న కల్పయేత్।

సద్గురువు బ్రహ్మనిష్ఠుడు గావలెను. శివతత్త్వము ... శిష్యులను మోక్షానుగ్రహమునందు తత్పరుడై ... సదా ... శిష్యులకు హితము గోరువాడును ... గాక ... కోపము ... క్రోధపూరితుడయినను, మూర్ఖుడైనను, ... కారము ... ధర్మములవిడిచి నడచు వాడయినను ప్రాజ్ఞుడైన శిష్యుడు ... విడిచిపెట్టవలయును.

లేకున్న తానే చెడునదిగాక శిష్యమండలినంతను దురాచారమునందే ప్రవర్తింప జేసి ఇహమునందు సౌఖ్యము, పరమునందు మోక్షము, గలుగకుండ జేయును.

తస్మా దద్వైతతత్వజ్ఞం కామ క్రోధాద్య దూషితం
అడాంబికం శాంతచిత్తం గురుం ప్రాజ్ఞః ప్రకల్పయేత్॥

శిష్యుడు తాను గురువుగా జేసుకోదలంచి నపుడు ఆ గురువుయొక్క సల్లక్షణ ములనే పరీక్షించి చూడవలెను. గురువు శివాద్వైత తత్వముల దెలిసిన వాడును, కామక్రోధాది అరిషడ్వర్గములను జయించిన వాడును, బాహ్యా డంబరములచే లోకమును మోసము జేయని వాడును, చిత్తమునందు శాంతము గలవాడును, అయిన సద్గురువునే తెలివిగల శిష్యుడు ఆశ్రయించ వలెను.

సర్వలక్షణ సంపన్నం సర్వజ్ఞం సర్వసమ్మతం
సదాచార రతం శుద్ధం శివభక్తం అలోలుపం॥ ౬౩
యథా వాదినా శాంతం ద్వేషాసూయా వివర్జితం
విదితాఖిల శాస్త్రా శివతత్వ వేదినం॥ ౬౪
అకాంక్షా విరహితం అకాముకం అవంచకం
వాగ్మినం షట్ ల జ్ఞానసహితం హృష్టమానసం॥ ౬౫
గురుం శుశ్రూష మాణః (శిష్యః) సుఖేన వశేత్॥ పార. ౨

గురువు నిత్యానిత్య విచారము గలవాడు, ఇహపరలోక సుఖమునందు ఉదా సీనుడు అంతర్బహిరింద్రియ నిగ్రహుడు, సద తఃనుడు, సదాచార సంపన్నుడు, మోక్షాభిలాషి, ఇట్లు సాధనచతుష్టయ సంపన్నుడయి యుండవలెను. ఇదిగాక అతడు తన ఆత్మానందమునందే లీనమనస్కుడయి శాంతస్వభావము గలవాడై ప్రియభాషణము గలవాడై గంభీరుడై సత్యవాదియై ఎల్లప్పుడు సంతుష్టుడై, మరియు కరుణామూర్తియై యుండవలెను. ఇంతేకాక అతడు నిరహంకారుడు, శుచిర్భూతుడు, ధర్మిష్ఠుడు, మత్సరభావము లేనివాడు, గుణగ్రాహియు, వేదా గమ పురాణ సకలశాస్త్ర అభ్యాసి, మంత్రార్థ ప్రతిపాది, శైవసిద్ధాంత తత్వజ్ఞుడు, సంప్రదాయాగత జ్ఞానము గలవాడు, లోభదాంభికాది దుష్టగుణ దూరుడై యుండవలెను. ఇట్టి గురువుకే ఆరాధ్యుడనియు ఆచార్యుడనియు
57 ప.. ను నామములు గలవు. అనగ శివాగమార్థానుసంధానముగలవాడు, రాగద్వేషరహితుడు, శివధ్యాన వ్యాఖ్యాన సంపన్నుడై యున్నవాడే ఆరా

ధ్యుడు. శాస్త్రార్థములను తనశిష్యులకు విస్తరించి చెప్పువాడు, వారికి సదాచారముతో వర్తించుట కుపదేశించి తాను సదాచారమార్గముచే నడచువాడు ఎవడో వాడే ఆచార్యుడనియు వీరశైవ శాస్త్రకారులు గురువు యొక్క లక్షణములను జెప్పియున్నారు.

అందువలన శిష్యుడు, మోక్షార్థియై సంగున, నయవినయాది సంపన్నుడై, సద్గురుసేవా లబ్ధ శివజ్ఞాన, శివభక్తి శివాచారములచే సంపూర్ణజ్ఞానియై బ్రహ్మచారియై, వైరాగ్యము గలిగి మోక్షాభిలాషియై, యున్న సద్గుణమండిత గురువర్యునే ఆశ్రయించవలెను. గురుల నలంకరించువారు నిర్దోషులు, సదాచార సంపన్నులు, ధర్మనిష్ఠులై యుండవలెను. అనాచారులు అజ్ఞానులు, కపటాచార యుక్తులు గురువులగుటకు యోగ్యులు కారు. వీరు అనాచారము గలవారు, మలినాత్ములునైన శివకళ స్ఫూర్తి కానేరదు.

గురవో బహవః సంతి శిష్యవిత్తాపహారకాః
దుర్లభోఽయం గురు దేవి శిష్యహృత్తాపహారకాః॥

శిష్యవిత్తమార్జించు గురువులే హెచ్చుగాని అతనిచిత్తము నాకర్షించి అతని సంసార బంధమునుండి ముక్తునిజేయు గురువులు దుర్లభము. ఇట్టి దాంభిక గురువులకు ముముక్షువులైన శిష్యుడు లోబడక సద్గురువులనే ఆశ్రయించవలెను.

కించిజ్ఞా దాంభికా భ్రష్టా గురు రిత్యభిమానినః
వీరశైవం న జానంతి శిష్యాః పండితమానినః
అన్యాసై బోధయంతి స్మ సర్వజ్ఞత్వా పరం ఖలాః
నాచరం స్వయం కించి దధస్తే నిపతంతి హా॥ పార మేశ్వరాగమము.

కొంతెరుకు తామే తెలిసినవారమనుకొను వారు, పెద్దరికమును గైకొనినవారు, అవివేకులు, దాంభికులు, అల్పులు, నిజముగ గురుత్వము యొక్క యోగ్యత లేకనే అభిమానము పడువారు, న్యులకు బోధించి తాముమాత్రము అల్పమైనను నడువునట్లు నడువనివారు అధోగతిని పొందుదురు. కనుక వీరశైవులు ఇట్టి దాంభిక గురువులకు లోబడరు.

యః శాస్త్రవిధి ముత్సృజ్య వర్తతే కామకారతః
న స సిద్ధి మవాప్నోతి న సుఖం న పరాం గతిం॥ పార. వ. శ్లో. ౧౦౪

గురు శుశ్రూషజేయు శిష్యుడు శాస్త్రానుసారము నడుచువాడై యుండ

వలెనని యు, ఆ శాస్త్రవిధిని విడిచి కామాతురుడై వర్తించువాడు మోక్ష సి ది అక్షయ సుఖమును సతిని పొందనేరడనియు, కూడ బోధించుచున్నది. నుక వైదిక వీరశైవ మతాచారముల ననుసరించి సదాచార సంప న్నుడు కావలయును.

"యస్య దేవే పరా భక్తిర్ యథా దేవే తథా గురౌ॥ తాశ్వతర॥ గురుశివులందు ఒక విధమైన భక్తియుం వలెనని గలదు. కనుక గురువు దేవతా పమానుడు. అట్టి దేవతా స్వరూపుడయిన గురువునే భజింపవలెను.

త్రివిధ గురు లక్షణము

౧. దీక్షా గురుస్థలము.

దీయతే చ శివజ్ఞానం క్షీయతే చ మలత్రయం
సా దీక్షా సం తా తస్యాం గురుర్దీక్షాగురుర్మతః॥ వాతుల॥

శివలింగైక్యుడే దీక్షాగురు వనబడును. ఏ సంస్కార విశేషము వలన ఉత్కృష్ట మైన శివజ్ఞానము గలుగునో, మలమాయాది పాశబంధము క్షయించునో, ఆ సంస్కారమే దీక్షయనబడును. అట్టి జ్ఞానక్రియా లక్షణ లక్షితమైన దీక్షయందు శివతత్త్వోప దేశమును జేయగల శివలింగైక్యుడే దీక్షాగురు వనబడును.

గుణాతీతం గుకారంచ రూపాతీతం రుకారకం
గుణాతీత మరూపంచ యోదద్యాత్స గురుస్స్మృతః॥

(ప్రా...) గుణత్రయాతీతమైన అరూప మాయా రూపాతీతమైన చిన్మయ వస్తువును ... ఉపదేశింప సమర్థుడు. ఈ గురువే వీరశైవశాస్త్ర రహస్యములను విప్పి బోధింపవాడును, తన శిష్యులను సదాచారానుష్ఠాన సంపన్నులుగా జేయు ...ను, "...నాస్మృక్తిరి ది తి యస్స దేశిక ఇతిస్మృతః" యను కామికాగమ వచన రీత్యా ఎవడు వర్ణాధ్వాది షడధ్వములను మీరిన శివయోగము చేత సంపన్నుడై యుండునో, ఆ శివలింగైక్యుడై యున్న దేశికుడే మహా మాయను సముద్రమును దాటింపతగిన ఉపాయమును చూపింపశక్యుడైన జగద్గురువై యుండును. ఈ దేశికుని కన్నులకు కాన్పించు జగద్వస్తువు లన్నిటి యందును అతని శివతాదాత్మ్యయోగ భావముచేత అఖండ సచ్చిదానంద ...తేజమే కన్పట్టుచున్నందున ఇట్టి దర్శనము గలిగిన మహాగురువే జగత్ప్రకా

శకుడై యుండును.

౨. శిక్షా గురువు:- ఈ దీక్షాగురువే శిష్యుడు చేసిన ప్రశ్నలకు ఉత్తరమును చెప్పి ఉపదేశముద్వారా సంశయ నివృత్తిజేసి అతనిని శిక్షించు చున్నందున శిక్షాగురుస్థల సంపన్నుడగును.

అతడు శిష్యునియొక్క భవమను చీకటిని నశింపజేయుచు ప్రాపంచిక భేదభ్రాంతిని నివారించును. "పతిం విశ్వస్యాత్మేశ్వరం శాశ్వతం శివమచ్యుతం" యను నారాయణోప నిషద్వచనమునందు ప్రసిద్ధమైయున్న స్వాత్మాభిన్న శివ జ్ఞానమును ఆశ్రితులయిన శిష్యులకు అనుగ్రహించును. ప్రాపంచిక భేదమును జెప్పు ద్వైతమతమును ఖండించి శివాద్వైత సిద్ధాంతమును ప్రతిపాదించును. తన శిష్యుల హృదయ కమలమునందుగల నిజరూపచిత్రమును శివ[illegible] దీపముతో చూపించునో ఆశిక్షాగురువే మానవుల సంసారరోగమును [illegible] ఉత్కృష్ట శివాద్వైత జ్ఞానమను పరమౌషధము నిచ్చి జనన మరణాది దుఃఖ నివృత్తి యును.

3. జ్ఞాన గురువు:- ఈ శాస్త్ర స్థితమైన రహస్యార్థములను బోధించి శిష్యుని సంశయములను నివారించు దీక్షాగురువే అతనికి సాక్షాచ్ఛివ జ్ఞాన మనుగ్రహించు వాడై జ్ఞానగురువన బడును. ఈ గురువుచేతనే శివ జ్ఞానమును పొంది శిష్యుడు జీవన్ముక్తుడౌను.

శివరూపాను సంధానాద్యై జ్ఞానం యేనోప దిశ్యతే
ముముక్షో ర్మోక్షసిద్ధ్యర్థం స జ్ఞాన గురు రుచ్యతే॥ [illegible]

శాస్త్రరహస్యములను బోధించి సంశయ నివారణము జేయు ఆ శిక్షాగురువే సాక్షాచ్ఛివజ్ఞానము ననుగ్రహించి శివజీవైక్యము ననుభవింప జేయును. కనుక అతడే జ్ఞానగురువని పిలువబడును. సారాంశమేమనగా ఒక్కడే గురుడు శివ జీవైక్యోపదేశము జేయునప్పుడు దీక్షాగురువనియు, అందలి సంశయములను శాస్త్రోక్తరీత్యా నివారించు నప్పుడు శిక్షాగురువనియు, కడకు శివ[illegible] జ్ఞానము ననుగ్రహించి ముక్తుని జేయునప్పుడు జ్ఞాన గురువనియు పిలువబడు చున్నాడు. అనేక గురువుల నాశ్రయించవలెనని తాత్పర్యము గాదు. అట్టి త్రిగురుస్వరూప ప్రకాశితుడయిన సద్గురువును శిష్యుడు ప్రతిదినము ధ్యానించును.

శ్రీగురు స్తోత్రము

౧ అంతస్తిమిర నిచ్ఛేద భానవే కామధేనవే
సదంతే వాసినాం కల్ప తరవే గురవే నమః॥ శైవరత్నాకరే.

౨ అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయా
చక్షురున్మీలితం యేన తస్మై శ్రీగురవే నమః॥ వీరశైవాచారప్రదీ॥

3 అఖండమండలాకారం వ్యాప్తం యేన చరాచరం
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవే నమః॥

౪ భవారణ్య ప్రవిష్టస్య దిఙ్మోహ భ్రాంతచేతసః
యేన మే దర్శితః పంథాః తస్మై శ్రీగురవే నమః॥

౫ అనంతజన్మ సంప్రాప్త కర్మేంధన విదాహినే
జ్ఞానానల ప్రభావేనత స్మై శ్రీగురవే నమః॥

౬ యోగురుః స శివః ప్రోక్తోయ వస్సగురుః స్మృతః
భుక్తిము ప్రదాతే/చ తస్మై గురవే నమః॥

౭ గురుదేవ మహాదేవో గురుదే ః సదాశివః
గురుదైవా త్పరం నాస్తి తస్మై శ్రీగురవే నమః

౮ బ్రహ్మో విష్ణు శ్చ రుద్ర శ్చ ఈ శ్వర శ్చ సదాశివః
ఏతే గర్భగతా జ్ఞేయా స్తస్మై శ్రీగురవే నమః॥

౯ చైతన్యం శాశ్వతం శాంతం వ్యో మాతీతం నిరంజనం
నాదబిందు కలాతీతం తస్మై గురవేనమః శివరహస్యే॥

౧౦ నగురోరధికం తత్వం నగు ధికం తపః
తస్మాత్పరతరం నాస్తి తస్మై శ్రీగురవేనమః గురుగీతా॥

౨ లింగము

ఏపరబ్రహ్మమునందు చరాచర ప్రపంచమంతయు లయించి మరల మరల ఉద్భ
వించు చుండునో ఆ బ్రహ్మమే లింగమనియు, ఆ లింగమే సాక్షాచ్ఛి
వస్వరూపమనియు, ఆ రశిష్య హృదయాకాశమునందు ంగరూపుడై వెలయు
చుం యు, ఆ హృదయ త జ్యోతిర్లి గము సర్వులచే పూజనీయ మనియు,
ఆ ౧ ంగమే సద్గురు చే ఇష్టలిం ముగా స్థూలపూజకై అనుగ్రహించు

58

విభూతి, భసిత, భస్మ, క్షార, రక్షాయను పంచసార్థక నామములతో ప్రసిద్ధి జెందెను.

౧ విభూతి - అణిమాద్య విభూతి ప్రదాయకమైనది.

౨ భసిత - శివతత్వ ప్రకాశకరమైనది.

3 భస్మ-మనోవాక్కాయక పాపభయోత్పాత భంగము గలిగించునది.

౪ క్షార - అధ్యాత్మికాది తాపత్రయాత్మక దుఃఖ వివన్నాశకర మైనది.

౫ రక్ష - గ్రహాది భూతములనుండి రక్షించునది.

ఇ పవిత్ర భస్మమును స ంగము లందు నమశ్శివాయ యను పంచాక్ష మంత్రమును ... సారులు జ ంచి భస్మస్నానము (లేపనము) జేయవలయు...

శిరస్సు, లలాటము, కర్ణములు, కంఠము, భుజములు, హృదయము, నాభి, వీపు, బాహువులు, పిరుదులు, మరియు మణిబంధములను నీ పదిహేను స్థలములయందు పంచాక్షర మూలమంత్ర పూరితమైన పుండ్ర ధారణము య వలయును. ఏ పురుషుడు త్రికాలములందు భస్మ పుండ్ర ధారణము యునో అతడు వాచా సంప ైై వేదత్రయీ స్వరూపుడయి నిస్సంశయ ముగ శివస్వరూపుడే అ నని న వలయును,

విభూతి ధారణము అత్యం పవిత్రమైనది. అది అంతరంగ జ్యోతి ప్రకా శముయొక్క బాహ్యచిహ్నము. గురువు దీక్షాకాలమునందు ఆణవా మలత్ర యంబుల నశింపజేసి సంసారబంధము నుండి ముక్తుని గావించి, శివతత్వజ్ఞాన తిని హృదయ కమలమునందు గలుగజేయును. యీ జ్యోతి ప్రకాశము నే జీవుడు పాశము నుండి ముక్తుడై మోక్షమును గలుగజేయు శివ సాయు జ్యము పొంద ప్రయత్నించు చుండును. కనుక భస్మము జ్యోతిర్లింగమనిని సం యము గలుగకూడదు. ఇదియే నిరుపాధిక భస్మము, తద్బాహ్యచిహ్న దే సోపాధిక భస్మమనబడును. అది గోమయమునుండి మంత్రాగ్నుల సం ంపబ నందున భస్మమని పిలువబడును. గోమయము నందుగల పూర్వ రూ లు త్రాగ్నులచే నశించు చున్నవి. గోమయము మలసంబంధమైనది. దానియందు ని మమునకు సమానమగు ముగలదు వాసన మరియు ముకీటకాద యమైనది. వికారము న ందునది, కాని మంత్రాగ్నులచే దు మే తన నిజస్వరూపమును మారి భస్మమాయెను. ఈ

భస్మము మలసంబంధ నానారూపములు లేక ర్మలమై ది శుభ్రమై . తెలుపురంగు గలిగి . వా మరియు క్రిమి టకాదులు న ,, , మరియు పు ః శ్రేయః ని . స ము ల్పబ నది. ను కారమును బో రదు. ఇ స్మమును సర్వాం ములయందు రిం ందున చర్మగత మి టకాదులు చు శీతోష్ణాదు బా గు. యురారో . ము ప్రా ంచును. ం ంకా చూచువార గ ందు ల జ్యోతి కాశ మును సూచించు చుండును భస్మము . . రి తురు. అనగ సత్వ రజో తామసములను ము ను తన ము చేసుకున్న వా యు ఆణవ మాయాకార్మిక మ ణచి వాడ యు అజ్ఞానాంధ కా మును నశింప జేసి చిత్ కాశము గలవాడ యు, అం ఙ క్షు దృ ల వాడనియు, దా మణ ధ క్షేమణ ను ఈమణ యము న ం డనియు, కర్మ జ్ఞా ంద్రియా త శుద్ధి గ వాడనియు, జన్మజరా ,, , వికారములను పొందకుండు వాడ యు, కామ ధలోభమదమోహా ర్య రా ద్వేష ములు లేక పరిశుద్ధాత్మ గలవా నియు, విషయ సుఖము ను తు ముగా జూచువాడనియు, సద్గురు హ స్తమస్తక సంయోగము చేత క్షితుడై, సచ్చి దానంద లక్షణుడైన వాడనియు, ఈ సాధక భస్మము ని పాధిక భస్మమును ప్రకటన జేయుచున్నది. అందు చేతనే భస్మమునకు పై నుదహరించిన పంచ నామములు కమైనవి. అంతరంగమందు జ్ఞాన జ్యోతి ప్రకాశ మైనంతనే జీవునకు నేనను హంకారము నశించి సోహమను భావముత్పన్నమగును. కాన తత్వజ్ఞాన స్వరూపుడైన పరమా న్టష్టై . ర్యములనే తనవని తెలియును. అష్టైశ్వర్యములనగా విభూతి య అమరక శమునందు చెప్ప బడినది.

విభూతిర్భూతిరైశ్వర్య మణిమాదిక మష్టధా
అణిమా మహిమాచైవ గరిమా లఘిమా తథా॥

ప్రాప్తిః ప్రాకామ్య మీశత్వం వశిత్వం చాష్టభూతయః॥

అణిమా - సూక్ష్మముకన్న సూక్ష్మమైనది, మహిమా - గొప్పదానికన్న గొప్పది గరిమా సర్వా లను దెలిసి ఉపదేశించునది, లఘిమా - అతి శీఘ్రముగా తెలియు ది, - ఇ ప్రాప్తి గలు జేయునది, ఈశత్వం - అం కన్న గొప్పది. వశిత్వం - స్వాధీనేంద్రియత్వము గలదియని అష్టైశ్వర్యములు భూతి

మరియు భూతియనియు చెప్పబడినవి.

శివతత్త్వము ప్రకాశమగును కనుక భసితమనియు, పాపాదులు నశించుచున్నందున భస్మమనియు, దుఃఖములునశించి ఆనందమే ప్రాప్తమగుచున్నందున క్షారమనియు, భూతప్రేతాదుల సంశయము నివారించి తద్భీతి లేకున్నందున రక్షయనియు వివిధనామములు గలిగినవి. త్రిపుండ్రముల మాత్రము బహిర్గతముగా పూసుకొని అంతర్జ్యోతియొక్క ప్రకాశమును గురుదీక్షచే బొందకున్న అది దాంభికమనియే తెలియదగినది.

విభూతిర్భూతిరైశ్వర్య విధికర్మ వినాశనీ
యమలోక భయం నాస్తి శివలోకేమహీయతే
ఆపాద మస్తకాంతశ్చ రోగదోష నివారణమ్
లోకవశ కరం పుణ్యాం భస్మాం త్రైలోక్యపావనం॥
భూతిర్భూతి రీ పవిత్రజననీ పాపౌఘవిధ్వంసనీ
సర్వోపద్రవనాశనీ శుభకరీ సర్వార్థ సంపత్కరీ
తేజః రాజి విశేషమోక్షణకరీకుష్ఠారి సంహారిణీ
భూతప్రేత పిశాచరాక్షసహరీ భూతిః స్సదాధార్యతాం॥

యని పు త్మలయిన వీరశైవులు భస్మస్నానముజేయునప్పుడు భస్మ ఫలాఫలముల బోధి చు ఇట్టి మంత్రగర్భిత శ్లోకముల నుచ్చరించు చుందురు.

బ్రహ్మవిష్ణు రుద్రశ్చ దేవాశ్శక్ర పురోగమాః
త్రిపుండ్రం ధా యంత్యేవ భస్మనా పరికల్పితం॥
వసిష్ఠాదా మహాభాగా [illegible]స్మృతి కోవిదాః
ధారయం సదాకాలం త్రిపుండ్రం భస్మనాకృతం॥
శైవాగమేషు దేషు పురాణేష్వఖిలేషుచ
స్మృతీతిహాసక ్పషు విహిత భస్మపుండ్రకం॥
ధారణీయం సమస్తానాం శై నాంచ వి తః॥ సిద్ధాంతశిఖామణి.
దివా వా యదివా రాత్రౌ నారీవాஉథనరో వా
పూజార్థం సజలం భస్మ త్రిపుం నైవధారయేత్॥ ౭౯
త్రిపుండ్రం సజలం భస్మ ధృత్వా [illegible]జాం క[illegible]
శివపూజాఫలం సాంగం తస్యైవ హి సునిశ్చితం॥ ౭౦

భస్మనైవ శివమంత్రేణ ధృత్వాహ్యత్యాశ్రమీ భవేత్
శివాశ్రమీతి సంప్రోక్తః శివైకపరమో యతః॥ ౮౨ శి॥పు॥వి.సం౧౬

స్త్రీపురుషులుభయులు పగలురాత్రి కాలంబును శివపూజకాలమందును జలమిశ్రిత భస్మమును త్రిపుండ్రములుగా ధరించ వలెను. జలమిశ్రిత భస్మధారునకే సాంగమైన శివపూజాఫలము లభించును. శివమంత్రోచ్చారణ పూర్వకమైన భస్మమును ధరించుకొను వాడే అత్యాశ్రమియగును. ఇతనినే శివాశ్రమియని యనెదరు. భస్మధారణము త్రిపుండ్రముగానే ధరించవలయును,

మానస్తోకేతి మంత్రేణ మంత్రితం భస్మధారయేత్
ఊర్ధ్వపుండ్రం భవేత్సామ మధ్య పుండ్రం యజూంషిచ
అధః పుండ్ర చస్నాథాత్త త్ప్రుండ్రం త్రియాయుషం॥ భీమాగ

మరియు ఈవిభూతిధారణ విషయమున అనే ప్రమాణములు గలవు.

"భూత్యైన ప్రమదితవ మ్" యజుర్వేదవచనము.

ఈ మంత్రముయొక్క అర్థమునే మానవపురాణము నందిట్లు చెప్పబడినది.

అగ్నేస్సము యాభూతి తయాదేహావకుంఠ నం
లలాటే హృదిదోర్ద్వన్ద్వే త్రిపుండ్రస్యచ ధారణం॥
ఉద్ధూళనం త్రిపుండ్రం చ యైస్సమాచరితం ముదా
త ఏవ శిష్టావి జ్ఞేయా నేతరే మునిపుంగవాః
న ప్రమది తవ్యం వైభ్రమాదపి కదాచన॥ మానవపురాణే॥

ఈ వచనము కూడ విభూతియొక్క త్రిపుండ్రధారణము సిద్ధమగు చున్నది.

సర్వ తీర్థేషు య త్పుణ్యం సర్వయజ్ఞేషు యత్ఫలం
తత్ఫలం కోటి గుణితం భస్మస్నానాన్న సంశయః॥ జాబాలోప ని॥

సమస్త తీర్థములందు గలుగు ఫలములకన్నను, సమస్త యజ్ఞములు జేయుట వలన గలుగు ఫలములకన్నను భస్మస్నానము అత్యధిక ఫలమునిచ్చునది యని వర్ణింప బడినది.

త్రిపుండ్ర ధారణ మాహాత్మ్యము

60 పంచాక్షర జపం భస్మస్నానం లింగార్చనం త్రయం
కదాచిదపి నత్యాజ్యం యథాశక్తి సమాచరేత్॥

ఉ ాళనం త్రి ం(డంచ మాయాపాశ నివృత్తయే
నంతి మున్ సా అథర్వశి సి తాః॥
న విష్ణునా చై బ్రహ్మణా వ ణామరైః
ధృతం యద్ధారయేద్భస్మ పుం ద్ధూళనాత్మనా॥
ఉద్ధూళనం పుండ్ర చ ద్ధయా నాచరంతియే
తేషాం నా శివజ్ఞా ం కల్పకోటి శతైరపి॥
సత్యం శౌచం తపో యజ్ఞం తీర్థం దేవాగ్ని పూజనం
సర మే తద్భ వేద్వ్యర్థం యస్త్రిపుండ్రం నధారయేత్॥
శి యా శ్శివేభక్తా శ్శివపాదార్చ రతాః
ండ్ర ధారిణో యేచ తేవై భాగవతోత్తమాః
తేన భస్మనాకురా త్రి సంధ్యం యస్త్రిపుండ్రక,
సర్వపాప వినిర్ము శ్శివలోకే మహీయతే ॥సనత్కుమార సం॥

సాధ్యమైనంత వరకు పంచాక్షర జపము సర్వాంగ భస్మలేపనము లింగార్చనము ఈ మూటిని శివభక్తుడెడతెగక ధరించుచుండవలెను. పుండ్రధారణముచే మాయాపాశములు తొలగునని మునులు వచించుచున్నారు. అథర్వశిఖోపనిషత్తుగూడ ఈ యభిప్రాయమునే వెల్లడించుచున్నది బ్రహ్మవిష్ణు సదాశివ ఇంద్రాది అమరులుగూడ భస్మమును త్రిపుండ్రము ధరిం రి. కావున నెల్లప్పుడు త్రిపుండ్రమును ధరింపవ ను. ఇట్లు ధరించనివానికి అనంత జన్మము లెత్తినను శివజ్ఞానము లభింపదు. సత్యశౌచములు తపోయజ్ఞ తీర్థములు అగ్నిదేవాదిపూజలు త్రిపుండ్రధారణము లేనివానికి వ్యర్థములగుచున్నవి. కావున శివునియందు ప్రీతిగల శివపాదార్చనము నందనురాగముగల భక్తులు త్రిపుండ్రమును త్రికాలములందు జలమిశ్రితముగా ధరి ప వలయును ఇట్లు ధరించు భాగవతోత్తములు సర పాపములనుండి ముక్తులగుదురు. స ంగభస్మలేపనముచే పైనుదహరించినట్లనేక ఫలములు గలుగుచున్నవని ధాగమ పురా తి ముల న్నిటియందు ఘంటాఘోషముగా ప్రబ యున్నది.

స్మృతయ శ్శ్రుతయ స్స పురాణా న్యఖిలాన్యపి
వదంతి భూతిమాహాత్మ్యం తస్మాం ధా యే ద్బుధః॥ గరుడ పు.

సమస్త స్మృతి శ్రుతిపురాణములందు విభూతిమాహాత్మ్యము చెప్పబడినందున బుద్ధిమంతులు భస్మమును ధరింప వలయును.

త్రిపుండ్ర లేపనం నిత్యం యః కరోతి సదా ముదా

స ఏవ ధన్యో విద్వాంశ్చ నేతరో మునిపుంగవాః॥ మానవ పు.

త్రిపుండ్రము నెల్లప్పుడు ధరించువాడు ధన్యుడు విద్వాంసుడు; ఇతరుడు కాడు.

భస్మస్నానాత్పరం స్నానం పవిత్రం నైవ విద్యతే

ఇత్యుక్తం మునిభిర్వేదైః స్నాతో యస్సశివస్స్వయం॥ స్కాందే

మునీశ్వరులు, దేవలు, భస్మస్నానమును మించిన స్నానము లేదనియు అట్టి భస్మస్నానముచేత శుచిర్భూతుడై భక్తుడు సాక్షాత్ శివుడన్ని వచించియున్నారు.

భస్మస్నానా ద్విశుగాత్మా జితక్రోధో జితేంద్రియః

మత్సమీపమువాగత్య న భూయో వినివర్తతే॥ లింగపురాణె.

భస్మస్నానముచే ఆత్మశుద్ధియు క్రోధాదులు జయింపబడు. ఇంద్రియ నిగ్రహము గలుగును. సాయుజ్యము గలుగును. ఇట్టి భస్మము పొందినవారికి పునర్జన్మము లేదని శివుడు వక్కాణించెను.

తద్ధ్యానం న తద్దానం నతద్జ్ఞానం నతత్తపః

నాతిర్యక్త్రిపుండ్రాంకం విప్రేణ యదనుష్ఠితమ్॥

త్రిపుండ్రధారణం త్యక్త్వా ముక్తిమిచ్ఛంతి యేనరాః

విషపానేన నిత్యత్వం వాంఛమానా ఇవాప్యమీ॥ కూర్మపు.

త్రిపుండ్ర ధారణములేని విప్రుడు చేయునట్టి ధ్యానదానజ్ఞాన తపస్సులన్నియు వ్యర్థము. త్రిపుండ్రధారణరహితుడైనవాడు మోక్షమును గోరుట విషపానము జేసి అమృతత్వముగోరినట్లు నిష్ఫలమగును.

కిమత్ర బహునోక్తేన భాషణేన పునః పునః

కృత్వా త్రిపుండ్రంధృత్వా మోక్షమాప్నోత్యసంశయః॥ బ్రహ్మాండే॥

త్రిపుండ్ర ధారణముచే మోక్షము సిద్ధించుచున్నది. ఇందులకు సందేహము లేదు.

దానం ధర్మశ్చ యజ్ఞశ్చ శృతిశ్చాఽపి వ్రతాని వై

ఏతే సర్వే పి ఫలదాః కృతంచేద్భస్మధారణమ్॥

బహునోక్తేన భస్మధారణం మోక్షసాధనం

భస్మనా దృశం పుణ్యం నాస్తి లోకత్రయేపిచ॥ క్రియాసారే.

భస్మధారణముచే దానధర్మ యజ్ఞములు శ్రుతివ్రతములు సఫలములు ఫలించుచున్నవి. కప్రసక్తముతో నిమి ప్రయోజనము భస్మధారణమే మోక్షసా

ధనము. భస ధారణకు సమానమైన పు ము ముల్లోకములందు లభింపదు.

స్మా త్సర ప్రయత్నేన యు_ః మద్భస్మనా బుధః
స్వాంగే పుండ్రం సంధార్యం సర్వదా శివ మర్చయేత్॥
విభూతి మా మాహాత్మ్యం వక్తుం బ్రహ్మా న శక్నుయాత్
కఃపుమా౯ ంసర్వ తాంగ్ను క్తాం భూతిం వక్తుం సముత్స హేత్॥

కావున ఎ ప్రయత్నము నైన త్రిపుండ్రమును ధరించియే స నులు శివుని పూజింపవల ను. ఈ విభూతి మాహాత్మ్యము బ్రహ్మకైన వ ంప నలవి గానిదై యుండ మానవులకు వర్ణింప శక్యమగునా?

శివమంత్రాత్పరో మంత్ర స్తత్వం చాపి శివా త్పరం
శివార్చనా త్పరం పుణ్యం నహి తీర్థం చభస్మనః॥ శైవసం॥
వృథావేదా వృథా యజ్ఞా వృథా దానం వృథా తపః
వృథా వ్రతోపవాసాని పుండ్రం యోన ధారయేత్॥ బోధాయనే.

ఇట్లనేక శాస్త్రములందు త్రిపుండ్రధారణ మాహాత్మ్యము వర్ణింప బడినది. కావున భస్మధారణ మత్యావశ్యకమని సిద్ధాంతమగు చున్నది.

బ్రహ్మాదిదేవతలు నారదాదిరుషులు సనకాదియోగులు బాణాది దానవులుగూడ భస్మస్నాన సంపన్నులై శివభక్తి తత్పరులై సకల దోషవిముక్తులై శుద్ధులైరని యనేక ప్రమాణములు గలవు. మరియు భస్మజాబాలోపనిషత్తునందు భస్మధారణోత్కృష్ట మహిమాభి వర్ణనము విస్తారముగ నున్నది.

"నమశ్శివాయ" యను పంచాక్షరీ మంత్రమును ఏడు సారులు జపించి సర్వాంగభస్మస్నానము (అనగా: లేపనము) జేయవలయును. త్రిపుండ్ర ధారణముకూడ జేయ వలయును. ఈ త్రిపుండ్ర ధారణ మునకు పదునైదు ముఖ్య నములు—

ఉత్తమాంగే లలాటే చ శ్రవణ ద్వితయే థా
గళే భుజద్వయే చైవ హృది నాభౌచ పృ కే॥
బాహుయుగ్మే కకుద్దేశే మణిబంధద్వయే థా
త్రిపుండ్రం భస్మనా ధార్యం మూలమంత్రేణ సాధకైః॥

శిరస్సు, లలాటము, క ములు, కంఠము, భుజములు, దయము, నాభి, వీపు, బాహువులు, పిరుదులు మణిబంధములు, అను ఈ ౧౫ లముల దు పంచాక్ష

రీమంత్రపూరితమైన త్రిపుండ్ర ధారణము చేయ వలెను. ఇదే యర్థమును శృతి వచనమందు జూడుడు.

శిరో లలాట కంఠ స్కంధ వక్షః లేష్వత్రి యాయుష
త్రియంబకై స్త్రిస్రో రేఖాః కుర్వీ వ్రతమేత చ్ఛాంభవం॥

మరియు భస్మము నెడమచేతిలో బట్టుకొని ఆ చేతిని కుడితొడ యందుంచి భస్మముపై కుడిచెయ్యి నుంచి,

అగ్నిరితి భస్మ వాయురితి భస్మ జలమితి భస్మ లమితిభస్మ వ్యోమేతి భస్మసర్వగ్ంహావా ఇదం భస మన ఇత్యేతాని చక్షూం భ ని॥

అను అథర్వశిరోపనిషన్మం ముచేత భస్మమును ముట్టుకొని, డుసా లు- మూల మంత్రముచేత అ మ త్రించి, తర్వాత ఆభస్మమును జలము త మి మ ముజేసి, పూర్వో క్త స్థానములందు మూడురేఖలుగా ధరింప వలయును. ధరించిన పుణ్యపురుషుడు రా ద్వేషాది రహితుడై మంగళప్రదుడైన పరశివుని పొందును.

య ఇదం త్రిపుండ్రం ధరతే సవేదత్రయధారీ భవతి, స సంతతం త్రేతాగ్నిర్భవతి, సపుష్కర యస్నాతో భవతి, య స్త్రిపుండ్ర ధారీ పురుష స్స రుద్ర స్స పరమే , య ఇ ం త్రిపుండ్రం ధృతవంతం పురుషం పశ్ తి, ససర్వపాపే భ్యో వినిర్ముక్త భవతి, స సర్వవేదా ధ యన భస్మఫలవాన్ తి॥

యను వృద్ధ జాబాలశృతి చ ం రము పురుషుడు త్రికాలము లందు భస్మ త్రిపుండ్రధార ము గావించు నునో, అతడు శివాచార సంపన్నుడై వేదత్రయ స్వరూపు స్సంశయముగ శివస్వరూపుడే యగును.

౫ రుద్రాక్ష ధారణము

లింగభూతి యుతస్యాంగే ముద్రారుద్రస్య యోభవేత్
రుద్రాక్షధారణా దేవ రుద్రై క్యపథగామినీ॥

శివలింగ భస్మధారణ సంప డైన వీ శైవునిదేహమందు రుద్రచి ప్రకట నా మై యేశివలా ఛనము ధ ంపబడునో అదియే రుద్రాక్షయని తె యు వల యును. అదియె శి క మా మును పొందించునని శివాగమవచనము కలదు. కావున రుద్రాక్షధ ము అ వశ్యకము. ఈ రుద్రాక్ష ధారణచే జీవభావము వదలి శివైక్యభావము సి ంచు నియు, అట్టిరుద్రాక్షధారి అనంతకోటి జీవులందు

శివభావమునే గమనించుననియు, చేతనాచేతన వస్తువులందు భేదబుద్ధి లేనివాడనియు తెలియు చున్నది. మరియు పంచాచారములను అరువది నాలుగు శీలములను తనకు యోగ్యాచారములని నడచువాడనియు, షట్స్థలజ్ఞాన మార్గగామియనియు బోధయగుచున్నది

రు ని మూడవదైన జ్ఞాననేత్రమునుండి రుద్రాక్షపు నందున అది ధరించినయ షు రుద్రసంబంధజ్ఞానము తెలిసినవాడనియు, సర్వ రుద్రభావము గలవాడనియు, సగుణబ్రహ్మము యొక్క గుణములనే పొందినవాడనియు అవగతమగుచున్నది. కావున యీరు క్ష ధారణచే దుష్టులు, దురాచా లు, అజ్ఞానులు, తమపూర్వ పాపాచా ములను విడచినకాని తద్ధారణఫలముగలు దు.

బ్రాహ్మణో వాంత్యజో వాపి మూర్ఖోవా పండితోపివా
రుద్రాక్షధారణా దేవ ముచ్యతే స పాత కైః॥ సి. శిఖా.

ఉత్తముడైనను అధముడైనను రుద్రాక్ష ధా ణచే సర్వపాతక రహితుడై ముక్తిబొందును. "యో రుద్రాక్షం ధత్తే స సత్యం పరమ శ్శివః స సత్యం పరమ శ్శివః"

రుద్రాక్షధారణచే ప్రతిమనుష్యుడు సాక్షాత్పర శివుడేయగునని ఉపనిషద్వచనము చాటుచున్నందున ప్రతిమనుష్యుడు రుద్రాక్షమును ధరింప వలయు ననియే అవగతమగు చున్నది. బ్రా ణాది వర్ణములందు బ్రహ్మచ ది ఆ మము లందు ఉత్తముడైయుండు వా కన్న భూతిరుద్రాక్ష ధారియైనవా శా ములచేతపొగడ బడుచున్నాడు.

యస్యాంగే నాపి రుద్రాక్ష ఏకోపి బహుపుణ్యాతః
తస్య జన్మ నిరర్థం త్రి పుండ్ర రహితం యతః॥

భస్మధరించని వానిజన్మము నిర మగు టు, పుణ్యప్రదమైన రుద్రాక్ష ధరించని వాని జన్మము వ్యర్థమగు చున్న ని అనే ప్ర మాణములు గలవు.

౬ మంత్రము.

విద్యాసు శ్రుతిరుత్కృష్టా రు కాద సీ శ్రుతౌ
తత్ర పంచాక్షరీ తస్యాం శివఇత్య క్ష ద్వయం॥

అను పురాణవచన ప్రకారము చతుర్దశవిద్యలందు వేదమే మైనది. ందు

శ్రీరుద్ర ఏకా శానువాకము శ్రేష్ఠము. ఆ పంచాక్షరీ మంత్రము నందు "శివ" యనురెండ రములే శ్రే ములనియు, వేదసమ్మత ములనియు సిద్ధించుచున్నది

"నమ శ్శివాయ శివతరాయచ" "తస్మాత్స ర్వగత శ్శివః" "శివ ఏకో ధ్యేయ స్సర్వ మన్య త్పరిత్యజ్య" "అపి వాయ శ్చండాల శ్శివ ఇతి వాచం వదే త్తేనసహ సంవదే త్తేనసహ సంవసే త్తేనసహ భుంజీత"

అను వేదవచనాను సారము శివశ ము సకల నిష ల బ్రహ్మ ప్రతిపా దకమై స తిశాయియై సర వేదాను సా యైనది. అ వశబ్దమే పంచాక్షరీ మహామం మందు అడగియున్న దున యీ మంత్రమే రోత్కృష్ట మైనది.

సప్తకోటిషు మంత్రే ౹ మంత్రః పంచాక్షరో మహాణ్
బ విష్ణ్వాదిదేవేషు యథాశంభు ర్మహా త్తరః॥
అశే జగతాం హేతుః పరమాత్మా మహేశ్వరః
తస్య వాచకమంత్రోఽయం సర్వమంత్రైక కారణమ్॥

పరశివుడు సర్వజగత్తునకు మూల భూతుడై నందున, మహేశ్వరుడు, పరబ్రహ్మ యని పిలువబడి సర్వోత్తము డైనందున యీమంత్రము సర్వోత్కృష్టమైనది.

సప్తకోటి మహామంత్రై రుపమంత్రై రనేకశః
పంచాక్షరే ప్రలీయం పున స్తత్ర వినిర్గతాః॥
అస్మిణ్ వేదా శ్చ శాసా స ర్వే ంచాక్షరే తా

సర్వమంత్రోపమం ములు వేద ము లు ంచాక్షరీమ త్రమునందు గలవు.

వాచకో ర్ణరూ ద్వాచ్య స్తు పరమేశ్వరః

౧ అరిషడ్వ మను ఆరు కుక్కలు మొరుగు చున్న భూ ( )ద్ర- దు .. నక్కలు ... ---- చున్నవి. క్షుధ తృ నిద్ర ఆలస్యములను పందులు యున్నవి. సప్త వ్యసనములను పిల్లులు వీల్చు చున్నవి. పంచేంద్రియ ను వ చవ ములు గల పులి తనను మ్రింగు చున్నది. రక్తమాంసా సప్త -తు ... మాంగులు ముట్టి యున్నారు. ఇట్టి తనుమనములకు చెంది అవ -ణ లను భవిని విడువక బహిర్భవుల విడచిన ఎవరు మెత్తురయ్యా సిద్ధేశ్వరా!

౨ అంతరంగ విచారమును తెలియకయే పాడు సంకల్పముల చేత బహిరంగ భవులను విడచి ముక్తి పొందుదు మను యుక్తివాదులకు బంధనములు వదుల లేదు. జననమరణములు వదలలేదు. మాయా మోహాము త లేదు. వీరి యుక్తి పు లోని పామును చంపెదనని పుట్టపై కొట్టు ఘుని వలె ఆయె. చూడు అ ండేశ్వరా!

బహిరంగ భ ను కూడ వదలుటశక ము. ఏలనన భూమి యందు పు న సర్వ ఉద్భిజములు భవులు. అరణ్యముల దు గల సింహ శార్దూలాది మృ జాతులు, పశుపక్ష్యాది క్రిమికీటకాదులు, భవులు. మనుష్యులు తిను సర్వపదా ములు భవులు. అందు వలన ఎన్నటికైనను భవుల సంగము తప్పదు. పృథివ్యప్ తేజో వాయురాకాశములు కూడ భవులు. ఏలన వీటియందు ప్రత్యేకముగా ౨౧ లక్ష జీవరాసులు జన్మించి లయించు చున్న . ఈపంచ మహాభూతముల విడువక పోయిన భవిసంగము తప్పదు. వీటిని వదలుట యెవరికిని సాధ్యము గాదు. అనంతకోటి ప్రజలుగల పరమ పవిత్రుడైన పరశివుని యందు భవులు గలుగరు

"సర్వమి ం లింగమయం" అనునట్లు వీరశైవునిదృ యందు సర ము లి గ స్వరూపము గానే తోచును. కా అన్యథా తోచ . "సర్వత్రె ర దాత్మ్యం వీర శైవ ్య ల ణం॥" ను ఆగమ వచనాను సారము ర శైవుడు సర్వమును ఈ స్వరూపమ యే తలచును. విరక్తి యనగా సర్వ వస్తువులందు గల మమ ను విడచు . వస్తువులందు గల భవితనమును విడచుట కాని వస్తువులనే చు అసా ు.

సారాంశ మన : మ పానులు, మాం క్షకులు, అన్యదేవతార్చకులు, అలింగులు, దురాచారులు, అనృత వాదు--- మోసగాండ్రు, నిర్దయులు తా దుల వులు. ఇ దుష్టుల సహవాసముచేత సద్భక్తులు తమ ద్గు ముల డ దుర్గు ముల సం దించు కొందురని, భవులసహవాసము, ఒం-భో నము వర్జింప వలయునని ఉపదేశింప బడినది. కావున దురాచారులనే కాక దురాచారములను కూడ త్యజించ వలెను. దుస ంగత్యముచే దు ణములవశ్యముగా చేకూరు నను ఆర్యోక్తి సుప్రసిద్ధమైనది. వున భవులను వి చుటయే న్యాయమని సిద్ధాంతమగుచున్నది

అర్ధశిఖా (జుట్టు) ధారణ నిషేధము.

వీరశైవులు సామాన్యముగా పూర్ణశిఖా (జటా) ధారణమైనను లేకున్న పూర్ణముగా ముండనమైనను, జేసుకొందురు. కాని అ శిఖా ధారణము (జుట్టు మాత్రము నిషేధింతురు. ఈ అర్ధశిఖా (గోపుపా మంత వెంట్రుకలుంచుట ప్రాకృత బ్రాహ్మణ లక్షణమైనందున మరియు కర్మజేయువారల చిహ్నమై నందున శివదీక్షా సంస్కారులయినవీరశైవులు దానిని అంగీకరించరు. మోక్షార్థి యైన ప్రాకృత యతికూడ ఈ శిఖాసూత్రములను ఆచరించడు. కనుక వీర శైవమార్గ నిరతులైన ముముక్షువులంగు శిఖాసూత్రము లుండకూడదు.

వీరశైవస్య భక్తానాం శిరోముండన ముత్తమం
శిరః కేశ సమాపూర్ణాన్ మథవర్తన మాచరేత్॥ వీ. శై. ప్ర॥
అర్ధముండీ భవేద్యస్య పూర పుణ్యం వినశ్యతి
ఇహాం నాస్తి పరం నాస్తి నా నాస్తి వరాననే॥

వీరశైవునకు శిరోముండనమే ఉత్తమము. లేకున్న పూ ముగా వెంట్రుక లుండుటమంచిది. సగము శిరము కొరగబడిన పూర్వార్జిత ణ్యమునశించును.

వీరశైవ మహాదీక్షాం ప్రపన్నః శ్రుతి కోవిదః
నోధారయేత్కుత్రచిద్భీసన్ శిఖాం ప్రాకృత విప్రవత్॥ వీరాగమే॥
శిఖా సూత్ర విహీనార్చ పంచసూతక వర్జితాః
జటినో ముండినో భూత్వా వర్తంతే మహిమాన్వితాః
జ్ఞానమేవ శిఖాతేషాం శివసూత్రం చ పావనం
సూత్రం మదాత్మకం ప్రాణ మిష్టలింగం మహేశ్వరి॥ వాతులాగమే॥

జుట్టు జనివారము మరియు పంచసూతకము లేనివారు జటాధారులై లేక పూర్ణముండనము గలవారై భూమిపై సంచరింతురు. వారికి జ్ఞానమే శిఖా మరియు శివసూత్రమే పావనకరమైనది. వారు ఇష్ట ణలింగాత్మక సూత్ర ధారులైయుండవలెను. కనుక జుట్టు నిషేధింప బడుచున్నది.

ఓం శాంతిః శాంతిః శాంతిః

ఇతి శ్రీవీర శైవ సిద్ధాంత శిరోమణి యందు పంచా చారములను

ఎనిమిదవ ప్రకరణము సమాప్తము.

ఓం
శ్రీశివాయనమః

శ్రీ వీరశైవ సిద్ధాంత శిరోమణి

లింగాంగ సామరస్యము.

తొమ్మిదవ ప్రకరణము.

నేనెవరు? (అహం ఆత్మా)

నిరాకారం నిరాలంబం నిర్మలం నిర్వికల్పకమ్
నిర్గుణం నిశ్చలం నిత్యం పరాత్పరపదం గురుః॥

నేనని తెలుసుకొనియున్న ఈ స్థూలదేహము యొక్క స్వరూపమును మొదలు తెలుసుకొన వలయును. తల్లిదండ్రులు భుజించిన అన్నముచేత క్రమక్రమముగా అయిన తండ్రి వీర ము మరియు త రక్తము వీరుభయుల సంపర్క కాలము నందు కూడి, త గర్భము నందు ండి తల్లిరక్తమునుండి రక్తమాంస చర్మములు, తండ్రి తస్సు నుండి అస్థి మజ్జాదులు అయి దినక్రమేణ పెరిగి నవ మాసములు నిండిన తరువాత తల్లిగర్భమునుండి వెడలివచ్చి, పాలు మొదలైన అన్నముచేత రక్షణమై, ధర్మ అర్థ కామ మోక్షములను చతుర్విధపురుషార్థములను సంపాదించుటకు తనకు సాధనము గలదియై మరణాంతరము అన్నరూపమైన భూమియందు లయమగు దేహము స్థూలదేహమనబడును. ఇది కేవలము అన్నము వలననే యుండునది కనుక దీనిని అన్నమయ కోశమనియెదరు. ఈ స్థూల దేహము నాకు అన్యమైనది. కనుక యీ స్థూలదేహము నేనుకాను.

దేహము పంచభూతములచేత గలిగినది కనుక ఇది జడపదార్థము. నిద్ర మరణాద వస్థలయందు అన్యపదా ములను తెలియ జాలరు. నేను తెలియువాడను నుక చేతనుడను ఈ డమైన దేహము నాకు భిన్నమైనది. కనుక ఈ జడదేహము నేనుకాను.

దేహము స్వతః జడమైనను ప్రాణాది వాయువుల శక్తిచేత గమనాది
70 వ్యవహారము గలి న దాయెను. ప్రాణముండు వరకు సమస్త వ్యవహారములు నడచును. తర్వా దేహము కట్టెవలె పడియుండును యేవస్తువునందు నాడియను అభిమానము గలదో ఆవస్తువుయొక్క సుఖదుఃఖములు కూడ తనకు యున్నట్లే

ట్లోచును దేహముయొక్క సుఖదుఃఖములు తనకున్నను నిద్రయందు దేహము యొక్క సుఖదుఃఖము తనకు కావలసియుండును. కాని నిద్రయందు ఈ స్థూల దేహము తనకు తెలియదు. అప్పుడు ఈ దేహమే నేను నాదియను అభిమానము తనకు యుండదు. అందువలన దేహము యొక్క దుఃఖము నిద్రయందు తనకు కాదు. కావున అభిమానమే దుఃఖము నిరభిమానమే సుఖమని తెలియవలెను. ఈ దేహమునందు నేను నాదియను అభిమానము కలిగి యున్నంతవరకు కోటి జన్మములలో నైనను తనస్వనలన తన నిజస్వరూపము తెలియదు. మరియు విజ్ఞానందము ప్రాప్తించదు. అనేక దోషములు ఉత్పన్నమగుచుండును.

పుట్టుట పెరుగుట క్షీణించుట చచ్చుట ఇవే దేహాధారములు ఈ స్థూల దేహము విషది గానహమ బాహ్యమగు మరిణామములు లేనవికా . ఇవేకాక ౧ జాతి (మనుష్య, పశు, పక్ష్యాదులు) ౨ వర్ణ (బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర), 3 ఆశ్రమ (బ్రహ్మచారి గృహస్థ వానప్రస్థ, సన్యాసి) ౪ కుల (కుంబి, నొలవ్రాలి) ౫ గోత్ర (సిరి, న మొలవ్రాలవి) ౬. నామ (రామర నామము, ఇత్యాది) మొదలగు షట్కములు ఈ దేహమునకు సంబంధించి యున్నవి. అందువలన ఈ జాతి మొదలగు ప్రభేదములు దేహమునకు కలుగును. ౧ సాంద్ర, తల్లి, కొడుకు, అన్న, భార్య, సావిత్రి, సహోదర, బాధుబలగము మున్నగునవి దేహమునకే యున్నది. కనుక ఇట్టి సంబంధము నాకులేదు. ఇది దేహసంబంధము ప్రథానమని తెలిసి.

నేతి నేతీతి నేతీతి విశ్వాంతర పదం
నిరాత్మా మహా త్మాత్మవస్మీతి సునిధవేత్ ॥

నిను వాతులాగమ ప్రకారము స్థూల దేహమును చెప్పిన ప్రకారము ఇది నేను కాను ఇది నేనుకాను యని ప్రపంచస్వరూపము విచారించుచు అంతము యేది శ్రేష్ఠ పదమున నిలుచునో దానిని నిరాకరించుటకు అశక్యమో ఆవస్తువే నేనని తెలిసి సుఖముగావలయును.

ఏదియో ఒకరిని ప్రసంగ కాలమునందు చేయి, కాలు, కన్ను, చెవి మొదలయిన వాటిలో యేదియో వకటి పోయినను చింతలేదు. కాని ప్రాణము మాత్రము పోగూడదనెదరు. ఇంద్రియముల కన్న అధిక ప్రేమ ప్రాణమునందు కలదు. ఇవి నన్ను సంబంధించినవి. ఈ యింద్రియములు నా వైనను నేను

అటులే నిలచి యున్నందున ఈ ఇంద్రియములు నేనుకాను వాటికి అన్యుడను కారణ జడమైన ఇంద్రియము నేనుకాను.

౫ కర్మేంద్రియములు, వాక్కు, పాణి, పాద, పాయు (గుద) ఉపస్థ, (గుహ్య) ౫ జ్ఞానేంద్రియములు త్వక్చక్షు శ్రోత్ర జిహ్వ ఘ్రాణేంద్రియములు ఈ కర్మజ్ఞానేంద్రియముల కార్యములు ఆయా ఇంద్రియము చేయు చుండును. ఆ కార్యములు నావికావు.

రాత్రి నిద్రావస్థయందు ప్రాణవాయు జాగ్రత్తగా యున్ననూ పైని ఆభరణములను చోరుడు తస్కరించు చుండ నేను అతనిని నిర్బంధించను. మరియు ఏ స్నేహితుడు వచ్చినను సన్మానించను మరియు నానిని తెలుసు కొనను కావున ప్రాణము జడమైనది. నేను చేతనుడనై నందున ఆ ప్రాణము నేనుకాను.

సంకల్ప వికల్పములు మనస్సుయొక్క ధర్మములు, కామ, క్రోధ, లోభ మోహ, మద, మత్సరములు మనస్సుయొక్క వికారములు, సుఖ దుఃఖములు మనస్సునకు గలవు. జాగరణ స్వప్నములయందు మనస్సు సంచరించు చున్నందున [illegible] సుఖదుఃఖము తోచుచున్నది. నిద్రయందు మనస్సు లేనందున [illegible] సుఖదుఃఖము కలుగదు. దుఃఖము [illegible] మొదలగు వికారములచే [illegible]. మరియు నిద్రయందు నాకు దుఃఖము లేనందున ఆ దుఃఖము మనో ధర్మముగాని అది నా ధర్మము కాదు.

ఇది అదియను తెలియునదియే బుద్ధి. అది మందత్వమును చురుకు తన మును గలిగినది. నా బుద్ధిమందమైనది. చురుకైనది యనిన - బుద్ధియొక్క మంద చురుకు ధర్మములను స్వరూపములను నేను తెలియు చున్నాను. కనుక బుద్ధియు నేనుకాను.

కర్మేంద్రియములు ౫, జ్ఞానేంద్రియములు ౫, ప్రాణములు ౫ (ప్రాణా పానోదాన సమాన వ్యాన) మనో బుద్ధులను రెండు అంతఃకరణములు లిగిన ఈ ౧౭ తత్వములతో కూడినదే సూక్ష్మ శరీరము. ఇదియే లింగదేహము భోగాంగము. దీనియందే ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయమను 3 కోశ ములు గలవు. కనుక ఈ సూక్ష్మ శరీరమున్ను ఈ సూక్ష్మశరీర ధర్మములున్నూ నేనుకాను.

ఈ సూక్ష్మ శరీరము, మరణ, మూర్ఛా, నిద్ర, ప్రళయ. అజ్ఞాన, ములను ఈగి అవ లయందు తనకు కారణమైన అవిద్యయందు (కారణ శరీర మునందు) అడగియుండును మరియు పూర్వసంస్కారము వలన కర్మాను సార ముగ స్వర్గనరకాది లోకములయందు సుఖదుఃఖములను అనుభవించి ఉచ్చ నీచయోనుల యందు జన్మించును. అనగా ఇహ లోక పర లోకముల యందు గమనాగమనములు గలది శుభాశుభకర్మలు చేయునది. ఆకర్మ ఫలమైన సుఖ దుఃఖములను అనుభవించునది, రాగద్వేషాదులు సంస్కారము (వాసన) నేను నాదియను భావనయు, భేదబుద్ధియు, ఇవియన్నియు సూక్ష్మ శరీరము యొక్క ధర్మములు కనుక ఈ సూక్ష్మశరీరము మరియు సూక్ష్మ శరీరము నేనుకాను.

ఈదేహము నందు స్థూలసూక్ష్మ శరీరాదులు నుకాన తీసి వేసననూ ఏమియు మిగిలిలేదు యని అనుచున్న నేను యుండి మరియు ఏమియు తోచదను అవస్థను నేను తెలియుచున్నాను కనుక యేమి తోచదను నది నేనుకాను.

కోడియు సంచార వేళ యందు తన పిల్లలను బైలుకువిడిచి రాత్రియు తన పిల్లలను దాచుకొని ఒకస్థానము నందు నిద్రించునట్లు [illegible] సవా అవిద్యయు, మనోబుద్ధీంద్రియములను తన పిల్లలను జాగరణము నందు, స్వప్నము నందును, విషయ సుఖము ననుభవించుటకు బయటికి విడచి యుండును. విశ్రాంతి కాలమునందు వాటినన్నిటిని తన యందు అడకము చేసుకొని ఆత్మ యొక్క ఆశ్రయమునందు స్వస్థముగా యుండును. అందువలన యేమి తోప కుండు అవ యే నిద్ర. ఈ కారణ శరీరము (మరుపే - అవిద్య) దీనినే [illegible] ల సూక్ష్మ శరీరోభయముల కారణమైనదై యున్న కారణశరీర మనియు [illegible] లింగము [illegible] ఐక్యాను సంధాన లక్షణముగలదై యుండున యోగాంగ మనియు శివయోగులకు సుఖము దొరుకుట వలన ఆనందయ కోశమనెదరు.

ఎంత సుఖముగా నిద్రించితిని నిద్ర నుండి మేల్కొంచితిని యను నేను నిద్రావస్థ యందు లేకున్న నిద్రసుఖమును అనుభవించ లేను నిద్ర యందు నేనుయున్నాను కనుక యిట్టినిద్ర (మరుపు అవిద్యా) కూడ నన్ను సంబంధించి నది కనుక ఆ నిద్ర నేనుకాను.

సర్వత్యాగాంతరే నాస్తి [illegible]మాత్ర ప్రదర్శకః॥

యను ఆగమవచన ప్రకారము సర్వ వస్తువులను (శరీరాదులను) నేను గానని

వాటినన్నిటిని త్యాగము చేసిన తరువాత ఏమియు మిగుల లేదు కాని యేమియు లేదు యనునదొక జ్ఞానము మాత్రము కలదు. ఆ జ్ఞానమే నన్ను చూపున ది. అనగా ఈ స్థూలశరీరము మొదలు అజ్ఞానాంతమువరకు సమస్తము నా లప తెలియుసుకొన బడినవి తుదకు సమస్తమును తెలుసుకొను యే తెలివిగలదో ఆ తెలివియే (జ్ఞానమే) నేనని సి మవుచున్నది.

లింగ శ ము గమ్ ధాతువువలన పు నది. గమ్ ధాతువు జ్ఞానా ము గలది. కారణలి గము చిద్రూపమైనది తెలి నేనైనందున చిద్రూపమైన ంగ మే నేనని సి మవుచున్నది. నాకే ఆత్మయని నామము గలదు. ఆ తెలివినే ఆత్మ జీవ, లింగ, ర బ్రహ్మ, పరశివ, పరమాత్మ, పరమేశ పరంజ్యోతి యనిపిలుతురు.

౧ అన్నమయకోశము. స్థూలశరీరము (స్థూలాంగము)
౨ ప్రాణమయకో ము.
౩ మనోమయకో ము. సూక్ష్మశరీరము. (భోగాంగము)
౪ విజ్ఞానమయకోశము.
౫ ఆనందమయకోశము. కారణశరీరము. (యోగాంగము)

ఈ పంచకోశములు నశించునవి కనుక దీనివలె నశింపులేక సమస్తమును ప్రకాశింపజేయు శివ (లింగ) స్వరూపమే నా స్వరూపమని తెలియవలెను. ఇదియే లింగాంగ సామరస్యము యొక్క రహస్యము.

నిర్వాణ షట్కమ్.

మనోబుద్ధ్యహంకారచిత్తాని నాహం న చ శ్రోత్రజిహ్వే న చ ఘ్రాణనేత్రే
నచవ్యోమభూమిర్న తేజో నవాయు శ్చిదాన దరూపః శివోహంశివోహం। ౧
న చ ప్రాణసం న వై పంచవాయు ర్న వా సప్తధాతు ర్న వా పంచకోశః
న వాక్పాణిపా ం నచోప వాయూ చిదానందరూపః శివోహం శివోహం॥
నమే ద్వేషరాగౌ నమే లో మోహౌ మదో నైవ మే నైవ మాత్సర్యభావః
న ధర్మో న చార్థో న కామో నమోక్ష శ్చిదానందరూపః శివోహంశివోహం।
71 నపు ం నపాపం నసౌఖ్యం నదుఃఖం నమంత్రో నతీర్థం నవేదా నయజ్ఞః
అహం భోజనం నైవ భోజ్యం న భోక్తా చిదానందరూపః శివోహం శివోహం॥
న మృత్యు ర్న శంకా నమే జాతిభేదః పితా నైవ మే నైవ మాతా చ జన్మ

నబంధుర్నమిత్రం గురుర్నైవశిష శ్చిదానందరూపః శివోహం శివోహం॥ ౫
అహం నిర్వికల్పో నిరాకారరూపో విభుత్వాచ్చ సర్వత్ర సర్వేంద్రియాణాం
నచాసంగతం నైవ ముక్తిర్నమేయ శ్చిదానందరూపః శివోహం శివోహం॥ ౬

లింగాంగ సామరస్యము

అంగం శక్తిరితి ప్రోక్తం శక్తిమాన్ లింగముచ్యతే
అనయోరైక్య విజ్ఞానం సంబంధ ఇతి ఉచ్యతే.

౧ అంగమే శక్తి, లింగమే శక్తిమంతుడయిన శివుడు, ఆశివశక్తుల కూడిక యొక్క జ్ఞానమే లింగాంగ సామరస్యము.

౨ లింగమే శివుడు, అంగమే చరాచర జగత్తు, ప్రళయకాలమున సాంబ శివుని యందీజగత్తు లీనమయిపోవును. తల్లీనమే లింగాంగ సామరస్యము.

3 భక్తియే జీవుని అంగము, శివుడే లింగము, భక్తిచేత జీవుడు శివుని తోడ ఐక్యమగుటయే లింగాంగ సామరస్యము.

౪ లింగమే శివుడు, అంగమే జీవుడు, వీరుభయులు ఉక్తము ప్రకారముగ కూడికయే లింగాంగ సామరస్యము.

గురుశిష్యుల సంవాదము.

శి - మహాలింగముతోడ ఐక్యమగుటకు సాధనమేమి?

గు - పాలయందు పాలు చక్కెరయందు చక్కెర కూర్చిన యేకత్వము కలుగును. తద్వత్తే యీ శరీరమునందు గల జీవాత్మయు సర్వవ్యాపియై యున్న శివుడు ఒకటియే యని తెలియుటయు, శివుడే నేనని దృఢమైన నిష్ఠయే జ్ఞానమనబడును. ఈ జ్ఞానము చేతనే జీవుడు శివునితోడ ఐక్యమగును.

శి - శివుడు ఒక్కడు. జీవులు అనేకులు అయిన శివజీవులొక్కరెట్లు?

గు - వాయువు ఒక్కటైనను ప్రాణరూపమును పొంది సకల ప్రాణుల దేహమునందు నెట్లు వ్యాపించుచున్నదో పరిపూర్ణమైన ఒక ఆకాశమే కుండల యందు యిండ్లయందు నిండి యున్నను ఒకదానికొకటి భిన్నము గాక యెట్లు ఒక్కటేయై యున్నదో మరియు నది సరోవర తటాకము మొదలయిన జలా

శయములయందు సూర్యుడు ప్రతిబింబ రూపముచేత అనేకమయి కనబడినను యెట్లు ఒక్కడయి యుండునో అట్లే.

"ఏకో దేవ స్సర్వభూతేషు గూఢ స్సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా" యను ఉపనిషద్వచన ప్రకారము ఒక్కటే మహాలింగము దేవమానవాది సర్వ ప్రాణుల శరీరమునందు ఆత్మరూపము చేతను, బ్ర ండమునందు శివస్వ రూపము చేతను నిండియున్నది. మేఘమునందుగల నీ ఒక్కటి యైనను భూమియందు పడినమాత్రమున లభేదము వలన అనంత ప్రకారములై అనగా నానారూప వర్ణరుచులు గలదై ది. యేరులను పేరుచేత ప్రవహించి పునః సముద్ర రూపముచేత ఒకటే యగునట్లు మూల లింగము ఒక్కటేయై యుండి మాయావశముచేత ఆ లింగాంశమే జీవ తిని పొంది పునః మాయయొక్క నిజ స్వరూపమును తెలిసిన తరువాత ఆ జీ స్వరూపమును విడచి లింగము నందు గలిసిపోవును. కనుక శివునకు జీవునకు భేదములేదు.

శి - జీవునకు జనన మరణములు తాపత్రయములు గలవు, శివునకు యివిలేవు. అందువలన జీవుడు శివుడె గును?

గు- న జాయతే మ్రియతే వా కదా న్నాయం భూత్వా భవితావా నభూయః

అజో నిత్యః శాశ్వతోఽయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే॥

యను ఆగమ వచన ప్రకారము జీవుడు యెన్నడు జావడు. ఇప్పుడు పు లేదు. ముందెన్నడు పు లేదు. యికముందు పుట్టబోడు. అందువలన ప్ర , అజు డనియు, నిత నియు, పిలువబడు చున్నాడు. మరియు అత్యంత పురాతనుడు శరీరము నా మైనను జీవుడు స్వల్పమైన నాశనము కాడు.

శివుడు యిట్లే నిర్లేపుడు, సంగరహితుడు, వాసనలేనివాడు, తద్వతే జీవుడు కూడ యుండును. ప్రాణాంత సమయము నందు జీవుడు పోయె ననెదరు. కా జీవుడు చచ్చెనని యనరు. జీ డు ఒక శరీరగృహమును విడిచి మరియొక శరీ గృహమును పొందును కనుక వునకు మరణము లేదు పుట్టుకలేదు.

శోకహర్ష భయ ధ లోభ మోహా స్పృహాదయః

అహంకారస్య దృ శ్యంతే జన్మ మృత్యు శ్చ నాత్మనః॥

యను ఆగమ వచనప్రకారము తాపత్రయములు, ఆనంద, భయ, క్రోధాదులు జననమునుండి మరణము వరకు గలుగు సమస్త వికారములు అహంకారమునకే

అవుచున్నవి. జీవునకు సంసారమే లేదు.

శి - శివుడు జీవుడు ఒక్కటియైనను శివునియందు గల సర్వజ్ఞత్వాది గుణములు జీవునియందు యెందుకు గలుగవు?

గు - శివుడు పూర్ణజగత్తును పుట్టించు చున్నను, జీవుడు కూడ అంశ మాత్రమున పుట్టించు చుండును. శివుడు సమస్తమును తెలియు చున్నను, జీవుడు అల్పుడు నయినను తెలియు చుండును. బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఈశ్వర, సదాశివ వీరల సృష్టి (పుట్టించుట) స్థితి (రక్షించుట) సంహార (లయించుట) నియమ, అనుగ్రహ (అంతఃకరణ పూర్వకముగ ఉపదేశించుట) ములను పంచ శక్తులుకూడ అంశమాత్రము చేత జీవునకు కనిపించుచునే యున్నవి. ఈ పంచ కృత్యములు కలవాడే పరశివుడు. అందువలన ఆ శివుని కెట్టి యేయే గుణములు గలవో ఆయా గుణములు అంశమాత్రముగా జీవునకు కూడ గలిగియే యున్నవి. దీనిచేతను కూడ జీవుడు శివుడని సిద్ధమగుచున్నది.

శి - శివుడు పూర్ణుడు, ఆనందమయుడు, పరోక్షుడు, స్వతంత్రుడు, జీవుడు ఖండితుడు, దుఃఖియు, అపరోక్షుడు, పరతంత్రుడు, జీవుడు భ్రాంతి సహితుడు, కనుక శివజీవులు ఐక్యమగు టెట్లు?

గు - బయలు పూర్ణమై యున్నను కుండలో యున్నందున ఖండితమైనట్లు కనిపించినను అదియెట్లు నిజముకాదో అట్లే జీవుడు పూర్ణుడైనను జీవు యందు కన్పడు ఖండితత్వము మొదలైన గుణములు అవిద్యవలన గలిగిన వే కాని నిజమైన కావు. భ్రాంతివలన అవి సత్యముగా తోచుచున్నవి. కను ఇట్టి అవిద్యా జనిత భ్రాంతియు లింగాంగ సంబంధము వలన నాశన మగును.

శి - ఏ వుని అంగమనెదరు?

గు - మలత్రయముల వలన ఆవరింపబడిన జీవుని సంసారి జీవుడనెదరు. ఈ జీవుడు శివునికంటె ఐక ముగాలేడు. జీవుడు తనను ఆవరించియున్న మల త్రయములను నాశము గావించి ప్రాణ భావలింగ స్వరూపుడైనో అతడు శుద్ధజీవుడనబడును. శివుడు ఈ శు ద్ధజీవుని అంగీకరించి సమరసము చేసుకొను టము వలన ఈ శుద్ధజీవాత్ముని అంగమనియెదరు.

అమితి బ్రహ్మ సన్మాత్రం గచ తీతి గముచ్యతే
రూప్యతేఽ మితి ప్రా రం తత్వ విదింతకై॥

యను ఆగమ వచనప్రకారము సద్రూపుడయిన శివుని యందు చేరిన వానికి మరియు సదాశివుని ధ్యానమునందు మునిగియున్న ఆత్మకు అంగమనియు లింగ తత్వ చింతన చేయుచుండు జ్ఞానులచేత చెప్పబడి యున్నది అనగా జనన మరణములేని మహాలింగము దిక్కు భక్తిచేత ఎవడు పోవుచున్నడో ఆజీవునినే అంగ మనియెదరు. ఇతరులు కారు.

శి - మలత్రయముల స్వరూప మేమి? వాటిని వదలుటెట్లు?

గు- ఆణవ, మాయా, కార్మిక మలములే మలత్రయము. శివునియందు ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులు సంకోచమై త్రిమల స్వరూపమును పొందును. యీ త్రిమలములచేత ఆవరింప బడిన శివచైతన్యమే పశువనబడును.

౧ పరశివుని సంకల్పము అథవా అంతఃకరణ రూపమైన యే చిచ్ఛ గలదో, అనగా నేను సర్వాత్ముడను సర్వత్ర పరిపూర్ణుడను యను వ్యక్తి కారణమైన యే ఇచ్ఛాశక్తి గలదో, అది కా యోగము వలన అగ్నికణము లుత్పన్నమైనట్లు వికాస తిని పొందుట వల చిత్త నబడును. ఈ చిత్తు అరివర్గ మరియు పంచ శ (అవిద్యా, అస్మిత, రాగ, ద్వేష, అభినివేశ) ముల చేత కూడియుండుట వల ను, ఆత్మయొక్క సంసారమునకు కారణమైనందు నను దీనికి అ న గ్రంథి యనియు, అవిద్య యనియు పేరు గలదు. దీనిచేత కూడిన శివ తనమే జీవమనబడును. ఈ అవిద యు తనయందు గల చేతనము పరిపూర్ణ శివుడైయున్నను, ఆ చేతనమున నేను శివుడను గాను యను బుద్ధిని, తాను గాని అణురూపమైన దేహాదులయందు తాను యను బుద్ధినిన్ని పుటించెను. అనగా ఆ శివచేతనమును అణురూపమాన బ చేసెను. అందు వల దీనిని ఆణవమల మనియెదరు దీనియందు అ ద్యాతత్వ మొక్కటే లదు.

౨ జ్ఞానశక్తి సంకుచితమై (వికారమును పొంది) సర్వ త మునకు బదులుగా ంచిజ్ఞత్వమును పొందుట వలన నేను అజ్ఞుడను శి జ్ఞానము లేనివాడను యను కార్య వ్యవహారమే మాయామల మనబడును. ఇదే సూక్ష్మ శ రరూపముచేత జీవునకు రెండవ ఆవరణమై యున్నది. శివుడుతప్ప
72 అన్యవస్తువులే లేకున్ననూ ఈ మలము జడజడములయందు భేదము, జీవ శివుల యందు భేదము, జీవజడములందు భేదము, జడ (జగత్) శివులయందు భేదము

శివజీవులయందు భేదము, ఇట్లు పంచభేద జ్ఞానమును పుట్టించి తనను పొంది యున్న జీవుని కించిజ్జని కల్పించి నందున దీనిని మాయామల మందురు. దీని యందు ఆరు మిశ్ర తత్వములు గలవు.

3 క్రియాశక్తియు సంకుచితమై సర్వకర్తృత్వమునకు బదులుగా కించి త్కర్తృత్వమునుపొంది శుభాశుభవాసనచేత కార్మికమల స్వరూపమాయెను. ఇది జీవునకు శుభాశుభకర్మములను చేయువాడును, కర్మ ఫలములను భోగించు వాడునూ తానే యను అభిమానము కలుగజేసెను. దీనివలన జీవుడు పుణ్య పాప కర్మములచేత నేను సుఖదుఃఖ యను వ్యవహారము గలవాడాయెను. దీని యందు ౧౮ అశు తత్వములు గలవు. ఈ మలత్రయముల వలన ముక్తియు లింగాంగ సామరస్యము చేత కలుగును.

శి - లింగాంగ సామరస్యము ఏనిచేత గలుగును?

గు - మహావాక్యమైన పంచాక్షరమంత్ర జ్ఞానమువలననూ, మహాత్ముల బ్రహ్మానుభవము వలనను, కలుగును.

- మహావాక్యమును పంచాక్షరమంత్రములు ఏమి బోధించు చున్నవి?

గు - నాలుగు వేదముల మహావాక్యములు శివజీవులు ఒక్కటే యని బోధించు చున్నవి. వాటియందలి సామవేదము యొక్క ఛాందోగ్యోపనిషత్తు యొక్క "తత్వమసి" (తత్ - ఆ లింగరూప శివుడే, త్వం - నీవు, అసి - అయి యున్నావు) యను మహావాక్యము, సకలవేద శిరోంతర్గతమై యున్న "నమ శ్శివాయ" యను పంచాక్షరీమంత్రము లింగాంగ సంయోగమును చెప్పుచున్నది.

"లింగం తత్పదమాఖ్యాత మంగం త్వం పదమీరితం
సంయోగోఽసి పదం ప్రోక్త మనయోరంగ లింగయోః॥"

యను ఆగమ వాక్యానుసారము తత్వమసి యను ఈ మహావాక్యమునందు తత్ - త్వమ్ - అసి ఇట్లు మూడు పదములు గలవు. వాటియందు తత్పదార్థము లింగము, త్వం పదార్థము అంగము, అసి పదార్థము లింగ, అంగముల సంయో గము అయి యున్నది, అందువలన ఈ మహావాక్యము లింగాంగ సంయో గమును చెప్పుచున్నది.

పంచాక్షరి మంత్రమునందు నమః, శివ, అయ, యను మూడుపదములు గలిగి నమః పదము అంగమును, (నమస్కరించు చున్న జీవుని) శివ పదము

లింగమును, అయ పదము అంగలింగముల సంబంధమును బోధించు చున్నది. లింగ, అంగ మరియు వాటి సంబంధమును ఈ మూడు పదములను సూచించు చున్నందుననే ఈ మంత్రమైనది. దీనికి వేదాంతము మరియు ఆగమములందు మంత్రరాజమని పేరు గలిగినది. అందువలననే శివజీవుల అభేదమే లింగాంగ సమరసమనబడును. కనుక శివునకు జీవునకు (అనగా నీకు) భేదము లేదు.

శి - ఉపాధి యనగా నేమి? శివజీవులకు యే ఉపాధులు గలవు?

గు - ఉపాధి, తనయందుగల ధర్మములను యితర వస్తువునందు గలిగి యున్నట్లు కాన్పించుట ఉపాధి యనబడును. ఉదాహరణము యె పుష్పము నందు గల ఎర్రని వర్ణము తనపై పెట్టియున్న స్ఫటికమునందు లుగునట్లు తోచును. స్ఫటికము స్వతః స్వ[illegible]ము వర్ణరహితము గలదైనను ఎఱుపు పుష్పము యొక్క సంబంధము లన చూపరులకు ఎఱుపు స్ఫటికమువలె కాన్పించును. ఇట్లే శివునకు మాయయూ జీవునకు అవిద్యయు ఉపాధులై మాయ[illegible]గల సర్వజ్ఞత్వాది గుణములు శివునందునూ, అవిద్యయందు గల [illegible]త్వాది గుణములు జీవునియందునూ, ఉన్నటులే కన్పట్టు చున్నవి. అయి నను స్ఫటికము నందు క[illegible]చున్న యెఱ్ఱవర్ణము ఉపాధియైన పుష్పమునందే [illegible] స్ఫటికమునందెట్లు కాదో, అట్లే సర్వజ్ఞత్వ అల్ప త్వాది గుణములు ఉపాధు లైన మాయా మరియు అవిద్యలవే కాని శివ[illegible] వి కానేరవు. కారణ శివ [illegible]లు ఒక్కటే.

శి - మాయా, అవిద్యా ఉపాధులు ఎక్కడినుండి, యెట్లు రాబడినవి.

గు - స్వగతాది భేదములు లేని మహాలింగము నందు సచ్చిదానంద లక్షణమును గల పరా (చిత్ శక్తియు అభిన్నమయి యు[illegible]ది. అనగా మహా లింగమును విడిచి శక్తియు [illegible]ను. పుష్పమునకు సువాసన , అగ్నికి ఉ[illegible]తకు, నీరు నీయందుగల శక్తికి, నిత్యసంబంధము గలిగినట్లు లింగమునకు శక్తి నిత్య సంబంధము గలదు.

"ధర్మరూపా పరాశక్తిః ధర్మరూపః పరశివః"

అనునట్లు పరశివుడు ధర్మియై యుండి శక్తిధర్మమై యున్నది. ధర్మియైన అగ్నికి ధర్మమైన ఉష్ణతకు యెట్లు భేదము లేదో నట్లే పరశివునకు పరాశక్తికి భేదము గలుగదు. తెరుచుట. మూయుట నేత్రముయొక్క స్వభావమైనట్లు జగత్తును

పుట్టించుట లయించుట శక్తియొక్క ధర్మమైయున్నది. ఈశక్తి సమస్తజగత్తును పుట్టించు కాలమునందు మన్నే కుండయగునట్లు తానే ఉపాదాన కారణము వలన జగత్తయి తోచుచున్నది. మరియు ప్రళయకాలము నందు శివేచ్ఛ వలన జగత్తెల్లను ప్రళయించి తనయందు తనను దాచికొని శివునకు అభేదముగల దాను. అనగా శక్తి శివునియందు లీనమగును.

సత్వ, రజ, తమములను మూడు గుణములను తన గర్భము నందుంచుకొనియున్న శక్తియు జగత్తును పుట్టించు కాలమునందు క్రమముగా, మాయ, ప్రకృతి, మహాతత్వములై పరిణమించి కడకు ఉత్కృష్టమైన శుద్ధ సత్వగుణము గలమాయ (విద్యా) రజోగుణ మధికమైయున్న అవిద్యా, తమోగుణ మధికమై యున్న ప్రకృతి ఇట్లు మూడు మూలభాగములాయెను. యెట్లనగా బీజము నందు గల మొలకయే బీజశక్తి, దానిని బయటకు తీయుచుండగా పుట్టుటకు కారణమైనదే మాయ. బీజమునందు గల కఠిన అవయవ లోపించి మృదు అవస్థ గలుగుటయే ప్రకృతి అది ఉబ్బుటయే మహత్తత్వము. అనంతరము అది మొలకెత్తుట, తద్రూపమును పొందుట మరియు క్షీణించుట యనునదే విద్యా, అవిద్యా, విద్యావిద్య మరియు మరు మూడు భాగములనియు తెలియ గలిగినది. పరమాత్మ నేన స్వజ్ఞానయే చిచ్ఛక్తియు నిశ్శక్తియందు జగత్తును భావన గలుగుటయే మాయ, జగద్రచన యొక్క సూక్ష్మ భావమే ప్రకృతి. ఆ భావము విస్తారమగుటయే మహత్తత్వము అదే భావము మంచి, చెడ్డ, మంచిచెడ్డ యను మూడు గుణములు గల జగత్తగునదని తెలియ దగినది. మాయా, ఉపాధి ఒక్కటే యయినను, దీనిచేత పరమాత్ముడు శివుడాయెను. కాచిన యినుపకడ్డినుండి అగణిత మిణుగురులు బైలు వెడలునట్లు అవిద్యయు అనేక విధములాయెను. ఆ పరశివుడే ఈ అవిద్యయొక్క నానా ఉపాధులచేత నానా ప్రకారమైన (౮౪ లక్ష) జీవులై తోపుచుండును. మూడవ ప్రకృతియే పంచమహా భూతములై అవి ఒక్కటితో ఒక్కటికూడి జీవునకు పిండాండము (స్థూలదేహములు) శివునకు బ్రహ్మాండము అయినట్లు తోచును. అనగా ఆ చిచ్ఛక్తియే తానే శివజీవులై తోచె .

శి - అవిద యొక్క ధర్మములేవి? అవి జీవుని యందెట్లు గలిగినవి? దాని చేత జీవునకు గలిగి పరిణామమేమి?

గు- క యందు నిజమనుబుద్ధియేఅవిద్య. అవిద్యయందు రజోగుణాధిక్యము వలన విపరీ తెలివియు (భ్రాంతి) విషయాదుల యందు ఆశగలదియై దుఃఖము గలదియై యుండును. సత్వగుణము అల్పము గలదైనందున స్వల్ప తెలివి గలిగినది. మాయయొక్క కార్యమైనందున పరతంత్ర అల్పశక్తి గలిగినది. తమోగుణము వలన ఆలస్యము, మదము, మందత్వము గలిగినదై యున్నది. ఈ అశుద్ధోపాధి యందు ఆవరణ శక్తియున్నందుచేత తనను ఆశ్రయించిన వారికి స్వరూపము మార్చి అనిత్య, అశుచి, అనాత్మలగు దేహేంద్రియాదుల యందు నిత్య, శుచి, ఆత్మ (తాను) యను మోహమును గలిగించి నందున ఇది అవిద్య అధోమాయ యనబడు చున్నది. జీవాత్మలు ఈ అశుద్ధమైన అవిద్యయొక్క అనేక భేద ములచేత అనేక ప్రకారులైరి

అవిద్యచేత కూడిన తెలివియే జీవుడయినందున పుష్పకాంతి స్ఫటికము నందు కన్పించినట్లు అవిద్యయందు గల పై ధర్మము జీవుడయి నీయందు ఉపాధి వలన కన్పట్టు చున్నది. ఆ ఉపాధి ధర్మములు నిజముకావు. అయినను సంగ దోషము వలన సజ్జనుడు దు నుడయి నట్లు జీ డు సర్వసాక్షియైన తెలివే తానని తెలియక అవిద్యాసం ము వలన దాని అధీనుడై (మోహితుడై) భ్రాంతిచేత అవిద్యా ధర్మములనే తన ధ. ములని తెలియు చుండును. అనగా అవిద్యయొక్క కార మైన అహంకా సంబంధముచేత దేహాదులు తాను కాకున్నను తానని అ మానించి దేహమును పోషించుటకై రాగద్వేషములు గలవాడాయెను. మద యింద్రియాదులు క్రియాదుల చేయున ు వాటిఫలమును అనుభవించు ధర్మము ను తనయందు సంబంధించుకొని రెం వవాడు చేయు దానిని తాను చేసితినని వెట్లు శిక్షబొందునో అట్లే దుఃఖమును అనుభ వించును. జీవాత్ముడు అహంకారము తోడ ఎంతవరకు అభేదరూపము చేత కూడుకొని యుండునో అంతవరకు జనన మరణరూప దుఃఖము ననుభవించును. ఆత్మ అహంకారముల కూడికయే హృదయగ్రంథి యనబడును. ఇదే సర్వ అనర్థ లకు కారణమైనది. కారణ అవిద్యోపాధి నాశము కాగానే అవిద్య
73 ధర్మము నాశమై జీవుడు శివుడగును.

శి - మాయయొక్క ధర ములేవి? అవి శివుని యందెట్లు గలిగినవి? వాటిచేత ఏమి పరిణామము గలి ను?

గు - మాయయందు కేవలము సత్వగుణము గలదు. సత్వగుణము కేవల ప్రకాశముగలదై నందున యథార్థ తెలివిగలిగినది. సకల కార్యములకు కారణమైనది. సర్వశక్తిమంతమైనది. జ్యోతి ప్రతిబింబగ్రహణము జేయు సామర్థ్యము గలిగినదై నందున ప్రకాశ స్వరూపము గలిగినదాయెను. అగ్నియొక్క జ్యోతియు సామాన్య ప్రకాశమాత్రమైనదైనను, నిర్మలగ్లాసు ఆవరణము వలన నెల్లు అతిశయప్రకాశము గలదానియట్లు సామాన్యమైన పరిపూర్ణ (జ్యోతి) శివు మాయోపాధి చేత విశేషప్రకాశము గలదై సర్వజ్ఞత్వాది గుణములను బొందెను. సృష్టియొక్క రచన లయాదులు సహా మాయయొక్క ధర్మములయి లవి కూడ శివునియందు ఉపాధివలన గలిగి యున్నవి. ఈ మాయోపాధి వలననే శివుడు బ్రహ్మాది దేవతలకు ధర్మశాస్త్రము వేదవాదకష్టములనిచ్చు శక్తిగల వాడాయెను. ఈ మాయయందు అసంగశక్తి (తనను మరగించుశక్తి) లేనందున శివుడు తన స్వరూపమును మరువక మాయను తన యధీనము నందుంచుకొని యుండెను. ఈ మాయోపాధియు తనను ఆశ్రయించిన వారికి మోహమును గలుగజేయక యున్నందున మహామాయా, అథవా శుద్ధవిద్యాయని పిలువబడును. దీని స్థూలరూపమునే పార్వతియనెదరు. ఇట్లే మాయా అవిద్యలను ఉపాధులచేత కూడిన శివజీవులయందు విరుద్ధ ధర్మములు తోచుచున్నవి. ఈ రెండు ఉపాధులు రాజసేవకుల పోషాకులవలె మిథ్యలైయున్నవి. ఉపాధులు నశించినంతనే శివుడవే నీవని తెలియుము.

శి - శివుడనే నేనైన తర్వాత శివునివలె నాకు సృష్టి రచనాదులు యేల తెలియవు?

గు - సరోవరములోని నీరు పాత్రలోని నీరు ఒకటియే యైనను, సరోవరమునందు ఓడలు నడచునట్లు పాత్రయందు నడువలేవు. మరియు చెరువునీరు వలన తోటలలో చెట్లు పెరుగును. చెంబునీటితో చెట్లు పెరుగవు. సరోవరము యొక్క పాత్ర పెద్దది కనుక కార్యము పెద్దది. చెంబుపాత్ర చిన్నది కనుక కార్యము చిన్నది. కాని నీరుమాత్రము ఏక గుణము గలిగినదే. నీరు ఒకటియైనను పాత్రభేదము వలన కార్యములు భిన్నమవుచున్నవి. తద్వతే శివుని మాయోపాధియు కారణమై గొప్పదైనందున సృష్టి మొదలయిన గొప్ప కారములు గలుగును. జీవుని అవిద్యోపాధియు కారమై చిన్నదైనందున సమ సృష్టి

యొక్క రచనయు కానేరదు. మరియు ఈ సమస్త కార్యములు ఉపాధి సంబంధమైనవేకాని శివునివికావు. అనగా సృ నిపుట్టించుట శివునికర్తవ్యముగాదు.

శి - మాయా అవిద్యోపాధులు మి య్యెట్లు?

గు - లేకున్ననూ యున్నట్లు తోచి మూలకారణ వస్తువును మరిపించి తానే ముందునవ నామరూపములు గల కార్యవిశేషమే మాయ.

"వాచారం ణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్"

యనునట్లు సత్యమైన మన్నునందు దానికార్యమైన గణపతి మొదలైన మూర్తులు కేవల శబ్దమాత్రమై యున్నందున యెట్లు మిధ్యయనుపించు చున్నవో అట్లే సద్రూపమైన పరశివునందు నామరూపములు గల మాయకూడ (సృష్టి)మిధ్య యనబడును. మరియు మాయ రజ్జువునందు కన్పట్టు సర్పమువలె అవిచా కాలమునందు తోచి, విచార (పరశివుని స్వరూపమును తెలిసిన) కాలమునందు మి యగును. ర వునందు తోచిన సర్పమును భావన బీజమై సర్పము కా ని తెలసినంత సర్పమును భావనకూడ యెటుల పోవుచున్నదో అట్లే జగత్తను భావనయే జగదుత్ప త్తి కారణమై జగత్తంతయు అబద్ధము (కారణ లింగము) యని తెలిసిన మాత మననే జగత్తను భావన (మాయా) కూడ నాశమగును. భావము ర నది కాదు. కడకు పరశివునియందు లీనమవును. అందువలన మాయ మిథ్యయైనది. లేని కారణమును కార రూపముగా తెలియుటయే మిథ్య (అజ ము) యని తెలియవలెను. మరియు మాయయొక్క కార మైన అవిద్యకూ మిథ యే. ఒకవేళ అవిద్య సత్యమైన పక్షమున దానిచే గలి న సంసారము జీవునకు త్యమైయుండును. యే ఉపాధి చేతను నాశము గాకయుండును. కనుక మాయా అవిద లు రెండు మిథ్యయైనవి.

శి - మాయా అవిద్యోపాధులను నశింప జేయు టెట్లు?

గు - రజ్జువునందు సర్పమును, మోట ముఖమునందు దొంగను కల్పించు చున్న తరా త వి కేవల మూలవస్తువుయొక్క జ్ఞానము చేతనే నాశనముపొందు నట్లు ఈరెడు పాధులు మూల లింగముయొక్క స్వరూపమును తెలియుట చేతనే నశింపగలవు.

౧ పృథివ్యాది మాయాంతము వరకు స ్వనామ రూపములు కల్లయని తెలిసియు అనగా కార్యమును కారణరూపము తెలియుటయే మాయ నాశ

నము, అథవా ఆకాశమువలె నిరవయవుడూ అవిరళుడూ, పరిపూర్ణుడు అయిన పరశివునికన్న అతనియంత లేక, అతని విరుద్ధ జాతి వస్తువేలేదు యను తెలివియే మాయానాశనము. మరియు జ్ఞానము వినా అన్యభావన పుట్టకుండుటయే మాయానాశనము.

౨ అగ్నియొక్క ధర్మమైన కాల్చుగుణము నశింపగా అగ్నియు తానే యెట్లు నశించునో అట్లే అవిద్యయొక్క ధర్మములు నశింపగా, అవిద్య తానే నశించును. విపరీతజ్ఞానము గల అవిద్యయొక్క ధర్మములు గూడా జ్ఞానము చేత తామే నశించును. ౧ విచారించగ లింగము వినా సర్వము అని మైనవి. ౨. లింగమొక్కటే పవిత్రమైనది. లింగము వినా దేహాదులు అశుచి యైనవి. 3. లింగమొక్కటే పరమానందము గలది. స్త్రీ మొదలగున విషయములు విషమువలె దుఃఖకరమైనవి. ౪ దేహము మొదలుకొని అజ్ఞానమువరకు సమస్త ము నాచేత తెలియబడినందున అవి నేనుకాను. సమస్తమును తెలియు తెలి వియే నేను. శరీరమునందుగల ఇంద్రియాంతఃకరణాదులే కర్మములను జేయును. అట్లే కర్మముయొక్క ఫలములను అనుభవించును. నాకు కర్తృత్వము ఎంతయు లేదు. అందువలన జనన మరణ రూప సంసారము నాయందు యెప్పుడు లేదను దృఢజ్ఞానము గాగను సూర్య ప్రకాశము వలన అంధకారము నశించినట్లు అవిద్యయు నశించును.

శి - ఆవి మాయలు మిథ్యయని తెలిసినను వాటియొక్క కార్యము లైన దేహ ప్రపంచములు నిజమేయై తోచుచున్నవి. దీనికి ఉపాయ మేమి?

గు - అగ్నియు నాశనమైనను దాని కార్యరూపమైన పొగ కొంతకాలము యుండును. యు భూమి యందు వైరత్వముచేత ఆయుధములను ధరించి యుద్ధము జేయుచు వైరి ప్రాణము నాశనము అతడు దేహముతో మొదటి వలె ఆయుధధారియై పడియున్నను ఆ విరోధ భయము యెట్లు లేదో అట్లే సత్యమతిచేత దుఃఖము కలిగించుచున్న నామ రూపములుగల జగత్తు మిథ్య యనియు తెలియుగా అదినీకు మొదటి దానివలె తోచినను దుఃఖము కలిగింప జాలదు. పెట్టెలోనుండి కర్పూరము తీసివేసినను కొంతకాలము వరకు కర్పూరము వాసన యుండునట్లు మరియు ఆ వాసన తనకుతానే పోవునట్లు అవిద్యయు నశింపగానే అవిద్యయొక్క కార్యమైన దేహాదులు కర్మయొక్క

వాసనయు కొన్నిదినములవరకు తోచిదామే నశింపగలవు. వాటిని నశింపజేయు యత్న మనావశ్యకము. మరియు నామరూపముగల జగత్తు కల్ల. సమస్తము లింగమని తెలిసిన తర్వాత మిగిలియున్న వ్యవహారము బంధముగలుగ జేయ నేరదు. యేలననగా ముసిమబ్బున రవునందు తోచినసర్పము కాటువలనవిషము యెక్కి మరణమును బొందినవారు లరా? శ్రీ మైనగురు మంత్ర (పంచాక్షరీ) జపమువలన సర్పము (అహంకారము) కరిచినవిషము వేగిరము దిగిపోయి పునః ఆవిషము (సంసారదుఃఖము) యొక్క సామర్థ్యము ఆపురుషునకు మొదటివలె యెట్టి మోహమూర్ఛను గలుగజేయుదో, ఎట్లు స్వప్నావస్థయందు కామిని యొక్క సంగమును మనస్సుకు వచ్చినట్లు అనుభవించినను ఆమెకు గర్భము గలిగి పుత్రసంతానము గలుగజాలదో అటులే స్త్రీ మొదలైన విషయములు మిథ్యయని తెలిసిన తర్వాత వ్యవహారము గలిగియున్నను దేహాది విషయాదుల యందు నేను, నాదియను అభిమానము లేనందున సంసారబంధము నీకు లేదు.

అఖండ సచ్చిదానంద పరబ్రహ్మ స్వరూపిణః
జీవన్ముక్తస్య ధీరస్య మాయా కింకర్య వాదినీ॥

యను వచన ప్రకారము పరిపూర్ణ సచ్చిదానంద లక్షణము గల మహాలింగమే తానని తెలిసినవాడు, జీవన్ముక్తుడు, దేహాదులయందు అభిమానము లేనివాడు, జితేంద్రియుడు, అయిన శివయోగి ఎదుట మాయ సేవకురాలై నిలచియుండును. యనగా మాయ బహుశక్తి సంపన్నురాలై యేమి అడ్డములేక సమస్త జగత్తును మోహింప జేయునదైననూ లింగాంగ సామరస్యమును పొంది ధీరుడై యున్న శివయోగిముందు ఆమె మోహితురాలై నిలువ సమర్థురాలు కాక దాసివలె యుండునని తెలియవలెను. అందు వలన నీకు దేహబ్రహ్మలు తోడ్పడినను బాధ గలుగదు.

శి - జీవభావముయొక్క సంశయములు నశించుట కుపాయమేమి?

గు - నీవేపరశివుడవని భోధించి నిన్ను ఉద్ధారముజేయుచున్న పంచాక్షరి, మంత్రము మరియు త్వం తదసి (నీవు ఆ శివుడవే అయి యున్నావు.) తత్వమసి
74 ఇత్యాది మహావాక్యములందు పూర్ణ నమ్మిక నుంచుము. పరిపూర్ణ జ్ఞానమే యొక్క స్వరూపమనది మరచి సంశయాదుల చేత జీవభావమునందు జిక్కినను, చింతామణి చేజిక్కి యున్నను పాషాణమని విసిరినట్లు అనర్థమునకు గురియగు

దువు. సంశయా ు పుట్టపైని పగ్గము ముట్టినను చచ్చును. సంశయ రహి తుడు సర్పము మః నను కూడ చావకుండును.

తత్వమసి మరియు ంచాక్షరీ మంత్రముయొక్క అభి యమును తెలిసి సత్యమని నమినవాని జననమరణములు గలుగవు. న నను నీవే శివుడవు. సందేహించి "సంశయాత్మా వినశ లీ" యను నట్లు నాశ మందెదవు.

శి - జీవ వ్యవహారము తోపకుండ పాయమేమి?

గు - దేహ మారోగ్య తి యంను నూ పు కొరకు ఔషధము సేవించునట్లు లింగాంగి జీవన్ముక్తియొక్క వి షణానం ను నను భవించుటకై ఆరు ప్రకారముల జ్ఞాన మాధు లను చేయ వలెను. అనగా విజాతీయ రూపమైన సమస్త ప్రపం ము తోపట్ట. కావున వాటిని చక్కగా గుర్తించి పాటివలెనే ఆచరించుము.

౧ మనుష్యనంగు యేకాలమునందైనను కామాదివికారములు ప నను అవి నీ చేత తెలియబడుచున్నవి. అవి నీవికావు. వాటిని తెలిసికొను తెలి యే నీనను బిరుగను విడువకుండుటయే అంతరంగముయొక్క మొదటి సమాధి. నగా మామిడికాయ మొదలైనవి ఉప్పు వలన ఉప్పు మయమై ఉప్పుకాయ నిపించు కొనినట్లు సంసారమును పొంది సంసార మయమై యున్న మూఢుని వలె వర్తించక, క్షుః గి పురుగు బురద యందున్నను ఏ లేపము లేనిదై యున్నట్లు సంసారమునం దున్న - సంసార లేపము లేనట్లుగా యుండవలెను. మరియు నర్తకియు స్వర, అభినయ, తాళ, రస భావములను సరిగా నడిపించుచున్నను తలపై యున్న పాత్రను యెట్లు మరువకుండునో అట్లు కరణేంద్రియములు తమ ధన వనితాది విషయ భోగములం దున్నను తాను మాత్రము జ్ఞానము దప్పకుండ యుండవలెను.

౨. మనస్సునందు యే వికారములు లేకుండ యుండి అహంకారాదులను కూడకుండు శుద్ధస్వయం ప్రకాశమైన జ్ఞానమే తానని అనుసంధానము పొందు యే అంతరంగము యొక్క రెండవసమాధి.

3 స్త్రీ మొదలయిన యేవస్తువుల జూచినను వాటి నామరూపములను జేసి, మిగిలిన అ భాతి ప్రియాములనే శివుడని తెలియుచుండుట బహి రం మయొక్క మొద సమాధి. అనగా కృత్రిమ గారడివాని ఆటను నిజమని

నమ్మియున్న మూఢునివలె వర్తించక గారడి ఆటవలె ఈ అఖిలజగము కల్లయని మోహరహితుడవయి యుండవలెను.

౮ సచ్చిదానందనిత్యపరిపూర్ణమైన పరశివునితప్ప ఏ వస్తువును చూడకుండుట; అనగా పరిపూర్ణజ్ఞానానుసంధాన మందుండుట బహిరంగముయొక్క సవికల్ప సమాధి. ఇట్లు అంతరంగ బహిరంగముల రెండేసి సమాధులు బహులాభ్యాసముచేత నభ్యసించిన తరువాత నిర్వికల్ప సమాధుల చేయవలెను.

భ్రమరము కమలమధ్యమును ఆశ్రయించి సూర్యాస్తమైన తర్వాత దానినుండి వెడలలేక అందే మూయబడి యుండునట్లు మనస్సు లింగమునందు లీనమైయుండుటయే అంతరంగము యొక్క నిర్వికల్ప సమాధి.

౯ తరంగములు లయించిన సముద్రమువలె భావరహితుడై లింగమునందు లయించియుండు స్థితియే బహిరంగ నిర్వికల్ప సమాధి.

అంతర్బహిరంగములరెండు ఈప్రకారము అభ్యాసము జేయుచుండ శరీర ధర్మాదులు నశించి, మనస్సు ఎటుతిరిగినను లింగము ందే కూడియుండును. ఈ సమాధిబలముచేత భేదము నశించి నిజ జ్ఞానము వలన శివజీవులు యేకమవుదురు.

భిద్యతే హృదయగ్రంథిః ఛిద్యంతే సర్వసంశయాః
క్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరాపరే॥

యను శ్రుతి వచనప్రకారము పరిపూర్ణజ్ఞానసాక్షాత్కారము కాగానే అనగా పర - శివ, అపర - జీవ, తస్మిన్ దృష్టే - శివ జీవుల స్వరూపము తెలియగా అర్థాత్ లింగదర్శనమునందు నిపుణుడుకాగానే) ఆత్మ అహంకారముల తాదాత్మ్య అధ్యాసము గలిగిన (ఆత్మధర్మము అహంకారమందు అహంకారధర్మము ఆత్మయందు తోచుచున్న) హృదయగ్రంథి నాశన మవును. రాజు నాశన మైనంతనే సైన్యము నలుదిక్కుల పరువిడునట్లు దారము (సూత్రము) తెగినంతనే ముత్యములు వేరు వేరైనట్లు, హృదయగ్రంథి నాశన మైనంతనే ఇంద్రియములు వేరు వేరై వాటి కార్యము తెలియ యుండును. లింగమే తానను దృఢజ్ఞానముచేత సర్వసంశయములు లేకుండ యవును. స్వప్నమునందు తోచిన దుఃఖము జాగ్రతయందు యెట్లు నాశన మవునో అట్లే అవిద్యానాశనము కాగానే అవిద్యయొక్క అవరణ శక్తివలన గలిగిన జన్మజన్మాంతర అపక సంచిత కర్మసమూహము కూడ నాశనమగును. అహంకారము నశించినంత

దానిని ఆశ్రయించియున్న ఆగామి సంచిత కర్మములు జలముచే లిప్తము గాని జలజముభంగి శివయోగిని అంటకుండును. అది ఎట్లనగా:—

౧ శివయోగియొక్క ధన, గృహ, మద, పుస్తకములను పుత్రులు అథవా శిష్యులు తీసుకొందురు.

౨ జ్ఞానమును ముముక్షులు తీసుకొందురు.

3 శుభకర్మ ఫలములను సకాము భక్తులు తీసుకొందురు.

౪ అశుభ కర్మ ఫలములను నిందకులు తీసుకొందురు.

ఇట్లు సంచిత, ఆగామి కర్మములు నశించి ప్రారబ్ధ కర్మరూపమైన దేహము మాత్రము నిలుచును. నిలచినను దానియందు రభిమానము గలిగినందున జీవన్ముక్తుడే యనబడును. యీ శరీరము నశించిన పిదప విదేహ కైవల్యము లభించును. ఈ ప్రకారము భేదములు పోగా నిశ్చింతచేత రెండులేక ఒకటే పరిపూర్ణ మహాలింగరూపమై నీవే కన్పట్టుచుందువు. మాయా నివృత్తి వలన జీవుని సర్వ వ్యవహారములు నాశమైనందున జీవన్ముక్తుడ వగుదువు.

శి — జీవన్ముక్తుడైన శివయోగికి శరీరము పడులువరకు కర్మము జేయుట అవశ్యము గాదా?

గు — శివుడు తనచే చెప్పంబడిన ఆగమములయందు శివార్చనాదులను దేహము పోదలువరకు ఆచరించు చుండవలెనని విధించెను. తాను జీవన్ముక్తుడైనను అజ్ఞులు తనను చూచి ధర్మాచారములను నడచుకొందురు కనుక ధర్మములను చేయుచుండ వలెను.

"జ్ఞానామృతేన తృప్తోపి యోగీ ధర్మం న సంత్యజేత్"

శివయోగి జ్ఞానామృత పానముజేసి తృప్తుడయిన స్వధర్మములను విడువకూడదు. జ్ఞానులు లోకహిత దృష్టిచేత ధర్మమును ఆచరించవలెను.

శి — జ్ఞానయోగి యే ఆచారములను ఆచరించ వలెను?

గు — ఏ శివయోగికి సర్వజగత్తు శివరూపమై కన్పట్టుచున్నదో అతడు స్వేచ్ఛచేత యే ఆచారమును ఆచరించినను అది అంతయు శివ పూజ యయి పరిణమించును. కనుక జ్ఞానయోగి చేసిన సేవా, గమన, వచన, కార్య, బుద్ధి స్తుత్యాదులు శివారాధనయే యనబడును. కనుక వేరే నియమముల చెప్పరాదు.

శి — శివుడయిన తర్వాత స్వస్థుడయి యుండవలె ననగా యేమి?

గు - స్వ-తన స్వరూపమునందు స్థ-యుండుట అనగా ద్వైతదర్శనము లేక శివ స్వరూపమునందు స్థిరమై యుండుటయే స్వస్థ మన బడును. యే శివ యోగి నిరాకారుడయి భేదరహితుడై యున్న పరశివునియందు, ఈ కాన్పించు చున్న జగత్తంతయు శివస్వరూపమే యని తెలియు చున్నాడో అతడు జ్ఞానా చారి యనబడును. అతడే స్వస్థుడై యుండును.

శి - పరాత్పర లింగ స్వరూపమునందు యున్న జ్ఞానయోగి పరశివుని పూజ చేయవలయునా?

గు - నీటియందు మునిగి యున్న వానికి నీటిదప్పి కలుగనట్లు శివ యోగికి ఆరాధనాది కోరికలు పుట్టకుండును. యేలననగా అతనినితప్ప అన్య దేవుడే లేడు. పరశివునియందు లీనమైనదే పరాపూజ. ఆపరశివునకు కేవల జ్ఞానమే అర్పణీయము. కనుక ఈ పరాత్పర లింగమునందు ఐక్యమై యున్న శివయోగికి యితర పూజోపచార వందనములు సిద్ధించవు.

పరిపూర్ణ వస్తువును పిలుచుట, సర్వాధారమైన వస్తువునకు ఆసనము వేయుట యెట్లు సదా శుచియు పవిత్రుడు మరియు నిర్మలుడయిన వానికి అర్ఘ్యపాద్య స్నానాదులచేత ఉపయోగమేమి?

విశ్వాతీతునకు వస్త్రధారణము, నిరాలంబునకు యజ్ఞోపవీతము, నిర్వాస నునకు పుష్పము, నిర్లేపునకు గంధధారణము మంగళక నకు ఆభరణము యెట్లు ఉపయోగము?

స్వయం ప్రకాశునకు దీపారాధనము, నిత్యతృప్తునకు నైవేద్యము, గుణా తీతునకు తాంబూలము ఎట్లు సిద్ధించును?

అనంతునకు ప్రదక్షిణము, వేదవిదూరునకు (వేదవాక్యములచేత అగో చరునకు) స్తోత్రము యెట్లు?

తానే పరాత్పరుడయిన వానికి నమస్కారము జేయుటెట్లు? అంతర్బ హిరంగ పరిపూర్ణునకు విసర్జన మెక్కడిది ఈ ప్రకారముగా సర్వ కాలముల యందు బ్రహ్మజ్ఞానులచేత పరశివుడు పూజింపబడ దగినవాడు.

75 -నయోగి పరిపూర్ణమునందు ఐక్యమును పొందగా మాయా శక్తి న మైనాదున దానివలన తోచబడు జగత్తుయొక్క దర్శనమే కాకుండును. అట్లే పుణ్యకర్మములవలన లభించు దేవతాజన్మము కేవలము

పాపకర్మములచేత లభించు క్రిమికీటకముల జన్మము మరియు స్వర్గాది లోకముల గమనాగమనములు అతనికి గలుగవు. యెందుకనగా అతడు పరిపూర్ణ మహాలింగస్వరూపుడే అయియుండును.

శి - మహాలింగమునందు ఐక్యమయిన శివయోగికి జగద్దర్శనము గాక అది యెక్కడ లయమై యుండును? అప్పుడు శివయోగి యేమగును?

గు - రజ్జువుయొక్క జ్ఞానము లేనందున రజ్జువునందు కన్పించుచున్న సర్పము, రజ్జు జ్ఞానము గలిగినతరువాత రజ్జువునందే లయమైనట్లు, పరశివ స్వరూపము తెలియనందున అతనియందు దోచుచున్న జగత్తు, అతని స్వరూపము తెలిసిన తర్వాత జగద్రూప ప్రపంచము తనకు కారణమైన చిచ్ఛక్తియందే లయమవును. ఆ పరశివుడే తానను స్వజ్ఞప్తియే చిచ్ఛక్తి. అందువలన ఆ శివయోగి చిచ్ఛక్తి స్వరూపము గలవాడగును.

శి - చిచ్ఛక్తి వలన జగత్తు జన్మించుచున్నట్లు శివయోగికి పునఃసంసారము ప్రాప్తించునా?

గు - లేదు? ముత్యము నీరునందుపుట్టి మరల నీరుగు పొందునా? పాలు సంస్కార రూపముచేత పెరుగు రూపమును పొంది మరల పాలు యగునా? పర్శవేది జనిత సువర్ణము మరల యినుము యవునా? సర్పమునకు కూసము విడిచిన తరువాత ఆ కూసముయొక్క సంబంధము యెట్లు గలుగదో అటులే దేహాదులను వదలి సర్వమును వ్యాపించిన పరిపూర్ణ పరశివుడే తానైనందున వలన జనన మరణరూప సంసారము అతనికి యెన్నటికి పునః లభించదు.

శి - షట్స్థల బ్రహ్మజ్ఞానమువలన గలుగు లింగాంగ సామరస్య మెట్లు?

గు - షట్స్థల బ్రహ్మము వలన గలుగు లింగాంగ సామరస్యవిధి అతి శ్రేష్ఠమైనది. యేలననగా ఈ మార్గమునందు భక్తస్థలమునుండి ఐక్యస్థలము వరకు క్రమముగా సాగుచు కడకు మహాలింగమునందు ఐక్యమగుటచేత సాయుజ్యముక్తి సిద్ధరూపముగ గలుగును. కనుక నిదియే సంపాదించ దగినది.

శి - షట్స్థల బ్రహ్మజ్ఞానము దేనిచే సాధ్యమగును?

గు - భక్తిచేతనే సాధ్యమగును.

శి - జ్ఞానమే ముక్తి సాధనమై యుండగా భక్తిమహత్వమేమి?

గు - ముక్తి ప్రాప్తికి భక్తి సమానమైన అన్యోపాయమే లేదు. భక్తి

వలన జ్ఞానము గలుగును. మరియు భక్తి అభ్యాసము వలన ఆ జ్ఞానము దృఢ పడును. దృఢజ్ఞానముచేత యోగము (శివునియందు కూడుట) సాధ్యమవును. జ్ఞానము మరియు యోగము ఇవిరెండు సాధ మయి ముక్తుడవును.

జ్ఞానమనగా తెలివి. భక్తియనగా అను వము, అనగా: ఆనందించుట. జ్ఞానము తెలుపుచున్నది. భక్తియు తత్ప్రకారము జేయుచున్నది. కనుక జ్ఞానము మొదలు తర్వాత భక్తి తోడ్పడును. యెట్లన శర్కర తీపియని చెప్పనదియే --నము. శర్కరను సేవించి రుచిచేత ఆనందించుటయే అనుభవము. ఈ అనుభవ మునే భక్తి యనెదరు. జ్ఞానము శివజీవులు ఒకటియే యని చెప్పును. భక్తియు వాటిని ఒకటిగా జేయును. మరియు జ్ఞానమనగా తెలియుట, భక్తియనగా ప్రేమ జేయుట. వస్తుజ్ఞానము లేక యెట్లు ప్రేమ గలుగ నేరదో అట్లే శివుని జ్ఞానము లేక ప్రేమ పు నేరదు. కనుక ఇట్టి భక్తిచేత ప్రాప్తమవుచున్న షట్స్థల బ్రహ్మ జ్ఞానమే సంపా ంచ వలెను.

శి - ఉపాసనముచేతనే ముక్తి దొరుకు ననుటకు ఆధారములు గలవా? ఉపాసనమే యోగము. సంయోగమే భేదమును తెంచును. భేదము నశించు టయే నివృత్తి, ఈ నివృత్తియే విశ్రాంతి. వి శ్రాంతియే పరమపద మనియెదరు

సమ్యగ్ గోహి సంయోగో వే ంగాంగయోః సదా
సంయో ఏవ సాయుజ్యరూపా ముక్తిర్న సంశయః॥

యను ఆగమవచనానుసారము సదాలింగాంగముల ఉత్తమప్రకారముగా కూడు టకే సంయోగము గాక శే ముక్తి వేరేలేదు. శ్రేష్ఠతరమైన ముక్తియే భక్తి (ఉపాసన) యని ఉత్తమ ల యొక్క అభిప్రాయమై యున్నది.

శి - లింగాంగముల సదానందయోగము యెట్లువుండును?

గు - దీపము ప్రకాశము, నీరు తంపు, కర్పూరము వాసన ఇవి ఒకటికొకటి శ భేదము గలిగినను స్వాభావికముగా యెట్లు సంయోగము గలిగి యుండునో అ లింగాంగ సంయోగ రూపముచేత ఆత్మయందు బీజరూపముగా యున్న పరాభక్తి అన్ని భాగములయందు యిమిడి యుండును.

శి - లింగాంగ సంగముగల శివయోగికి జగత్తు తోపకుండునా?

గు - పురుషుడు ప్రియకరమైన స్త్రీని ఆలింగనము జేయగా యెట్లు అతడు లోన బయట ఏభిన్న భావము తెలియడో అట్లే ప్రాజ్ఞుడైన పురుషుడు

మహాలింగమును ఆలింగనము జేయగా (ఐక్యము కాగా) మహాలింగము వినా యేమియు తెలియదు. అద్వైత భక్తిచేత పరశివుని పూర్ణ ప్రసాదము సిద్ధించి నందువలన అతనికి సర్వజగత్తు శివరూపమై తోచును.

శి - అద్వైతభక్తి గలిగిన కర్మలోపము యెందుకు కాదు?

గు - అద్వైతభక్తిగలవాని సర్వ క్రియలు ఫలాపేక్ష కొరకై కాక స్వాభావిక క్రీడా రూపముగ యుండును. రూపక్రియలు శివార్చన శివార్పణ రూపముగా యుండును.

శి - అద్వైతభక్తి గలవానికి ఫలాపేక్ష యెందు కుండదు?

గు - పరిపూర్ణ పరశివస్వరూపమే తానైనవాడు ఇతర క్షుద్రవిషయముల కోరడు. అమృతము త్రాగినవానికి ఆకలి, జలమునకు దప్పి యెట్లు గలుగదో అట్లే ఆనంద స్వరూపమే తానై యున్న భక్తియోగికి విషయముల కోరిక యుండదు.

శి - అద్వైతభక్తిగలవానికి ముక్తియొక్క కోరిక యెందుకు గలుగదు?

గు - క్షీరసాగరములో నున్న హంస పాలను, పుష్పములో యున్న తుమ్మెద పరిమళమును యెట్లు కోరకుండునో అట్లే పరిపూర్ణ శివస్వరూపుడైన శివయోగి ముక్తిని కోరకుండును. ఏలననగా ముక్తి అతనికి సహజ స్వభావము.

ఈ షట్స్థల బ్రహ్మజ్ఞానము వేదాంతసారమై యున్నను అతి రహస్యమైనది. దీనియందు అంగము లింగమునందు ఐక్యమగు రీతియు వివరింప బడినది. ఇదియే లింగాంగ సామరస్య విధి. పరిపూర్ణవస్తువే తానని తెలిసి యున్న జ్ఞాన యోగి దేహము గలిగినను ముక్తుడే యగును. అగ్ని వనమును కాల్చి తానుకూడ నశించునట్లు తెలియదగినవేరు వస్తువున్నంత వరకు జ్ఞానము యుండును. తెలియదగిన మరేవస్తువులు లేకుండగా జ్ఞానము లేకుండ ఉండును. నిద్రయందు నేను ఇతరుడను అను భావము, జ్ఞాతృ, జ్ఞాన, జ్ఞేయములను త్రిపుటి మరియు జగత్తు లేనందున స్వయం ప్రకాశుడై ఆనంద రూపముచేత యెట్లు యుందువో అట్లే తెలివియందే నేను జ్ఞానశక్తి అడగినగా సచ్చిదానంద నిత్యపరిపూర్ణ రూపమైన మహాలింగమే నీవై ప్రకాశించు చుందువు.

ఓం శాంతిః శాంతిః శాంతిః

శ్రీవీరశైవ సిద్ధాంత శిరోమణి యందు లింగాంగ సామరస్యమును తొమ్మిదవ ప్రకరణము సమాప్తము.

ఓం

శ్రీ శివాయనమః

శ్రీ వీరశైవ సిద్ధాంత శిరోమణి

షట్‌స్థలములు

ప ది య వ ప్ర క ర ణ ము.

ఆదౌ భక్తస్థలం ప్రోక్తం తతో మాహేశ్వరస్థలం
ప్రసాది ల మన్య తు ణలింగి లం తతః॥
శరణ మా తం ష మైక్య లం మత ॥

వీరశైవులు భ, మాహేశ ర, ప్రసాది, ప్రాణలింగి, రణ, ఐక యను స్థల నామకభేదముచే ఆరు విధముత్తె . వీరశైవశాస్త్రము కూడ ల దముచేతను, ఆయా స్థలములందు బోధింపబ వ ఆచారభేదము చేతను, ధికార భేదము చేతను, ఆరు (కారములైనది. వీరశైవశాస్త్ర ప్రసిద్ధమైన షట్ లములలో మొదటిది భ లము, రెండవ మాహేశ్వ లము, మూడ ది ప్రసాది లము, నా వ ప్రాణలింగి లము, ఐదవ రణస్థలము, ఆరవది ఐక్య లము; ఈ రీ గ స్థలము ఆరు ప్రకారములైనది.

వీరశైవ సి ంతమునందు పరశివ బ్రహ్మము "స్థల" మని చెప్పబడును.

యతే యతే యత్ర గదేత చ్చరాచరం
ద్బు) స్థల మి ం లతత్త్వ విశారదైః॥

యనుప్రమాణానుసా ము చరా రాత మైన ఈ జగత్తు దేనియందు ఉత్పత్తి లయములను పొందుచున్నదో, ఆ ప బ ము స్వలీలచే అంగ లింగ మని రెండుప్రకారము లాయెను. చిచ్ఛక్తివిశిష్ట జీ మే అంగ మనబడును, చిచ్ఛక్తి విశిష్ట పరశివుడే లింగ మనబడును. లింగాంగపదవాచ్యులైన శివజీవుల ఐక్యమే "లింగాంగసామరస్య" మనబడును. ఈ లము భక్త, మహేశ, ప్రసాది, ప్రాణ లింగి, శరణ, ఐక్యయను భేదమువలన ఆ ప్రకారములైనది.

షట్ స్వరూప నిరూపణము.

౧ గురౌచ జంగమే లింగే తారత విశేషతః
పూజ్యతే త్రివిధం రూపం తద్భ స్థల ముచ్యతే॥ ర

౨ యో గురూక్తేన మార్గేణ లింగపూజారతః సదా
జంగమా నర్చయే ద్భక్త్యా సహి మాహేశ్వరః స్మృతః ॥ ౧౩
౩ యో౽నర్పితం మహేశాని నార్చయిత్వాపి జంగమాన్
నాశ్నాతి న ... హ్యా నర్పితం కృచ్ఛ్ర గో౽పి వా ॥ ౧౪
సో౽యం ప్రసాదీ కథితః సో౽హమేవ న సంశయః
౪ యథా ప్రాణే తథా లింగే యథా లింగే తథా శివే।
ప్రాణ లింగ శివేష్వేక బుద్ధిమాన్ ప్రాణలింగకః॥ ౧౫
౫ దారపుత్రాది నిర్ముక్తో నిత్య మేకాన్తసేవనః
సదా ధ్యానరతో నిత్యం శరణః పరికీర్తితః ॥ ౧౬
౬ న పూజా నైవ చ ధ్యానం న యోగ కరణాదికం
అహంతాభావనాధీరః స లింగైక్య సంజ్ఞకః ॥ ౧౭
౭ ఇదం షట్స్థలం నామ రహస్యం పరమం పదమ్ ౧౮
యద్జ్ఞాత్వా ముచ్యతే సద్యో జన్మసంసారబంధనాత్ ॥ పార.ఆ.ప.౫

గురు, లింగ, జంగము లను తారతమ్యముతో త్రిమూర్తులను పూజించు వాడే భక్తుడు. గురూక్త మార్గప్రకారము లింగపూజయందు అత్యంత ప్రీతిగలవాడు, జంగమ మూర్తులను అధికభక్తిచేత పూజించువాడు మాహేశ్వరు డనబడును. జంగములకర్పించక మరియు లింగార్పితము గావించక భుజింపనివాడును, మరియు చరాచర లింగార్పితమును గ్రహించువాడు ప్రసాది యనబడును. ప్రాణమునందును, లింగమునందును మరియు శివునియందును ఏకబుద్ధి గలవాడే ప్రాణలింగి యనబడును. దారేషణ, ధనేషణ, పుత్రేషణ యను నేషణాత్రయములు వదలినవాడు, ఏకాంతవాసము జేయువాడు, ఎల్లప్పుడు శివధ్యానము నందునిరతుడై యుండువాడు శరణు డనబడును. పూజా, ధ్యాన, యోగాదు లనువాటిని వదలి "అహం శివో౽హం" యను భావము దృఢమైన వాడే శివలింగైక్యు డనబడును. ఈ షట్స్థలములు అతి రహస్యమైనవి. ఈ షట్స్థలజ్ఞుడు జన్మసంసారబాధను వదలి పరమపదమును పొందును.

త్యక్తాభిమానో దేహాదౌ భక్త ఇత్యుచ్యతే బుధైః
తచ్చిత్త మచలం యస్య సవై మాహేశ్వరః స్మృతః॥

చిత్తశు ర్భవే ద్యస్య స ప్రసాదీ ఉదాహృతః
త్యక్తజీ భ్రమ . యం లింగాత్మా పా ణలింగకః॥
శివ త్వత్వ నిశ్చిం ః సానందః శరణోభ త్
శివ వోభయభ్రాంతి రహిత శ్చైక్య ముచ్యతే॥ శివాగమే॥

ఎవనికి దేహాదులందు, దేహసంబంధ విషయాదులందు అభిమానము వద ... అతడే భక్తుడని చెప్పబడును. అందువలననే భక్త స్థలమునకు నివృ తలయే వీరశైవశాస్త్రములందు చెప్పబడినది. మరియు తాను భక్తుడై విశ్వాత్మకుడయిన శివుడే నేనను అంతఃకరణ వృత్తియు శివునియందు అచలమైన మాహేశ్వరు డనబడును. ఆ అంతఃకరణము ...మైన ప్రసాది యనబడును. అనంతరము నేను సుఖిని, నేను దుఃఖిని, నేను కించి డను, నేను పూ డ గాను, నేను జీవుడను, పరశివుడను గాను యను జీవభ్రమ లయమొందిన , అనగా సూ శరీరముయొక్క అభిమానము అడగిననే ప్రాణలింగమునందు ప్రీతిగలిగి ణ ంగి యగును. పశ్చాత్ ను శివస్వరూపుడను శివునివలె నేను నిత్యు ను. నాకు జనన మరణములు యని తెలిసినవాడై వాటికై చింతించక ఎల్లప్పుడు ఆనందపరవశుడైనవాడే రణు డనబడును. ఆ సర్వాత్మకశివస్వరూపమే నేను యను శివాద్వైత (లింగాంగ సామరస్య) జ్ఞానము దృఢమైనంతనే ద్వైత జ్ఞానముబాసి ముక్తుడగును. ఇతడే ఐక్యుడనబడును.

శివే భక్తి స్సముత్పన్నా య సౌ భక్త ఉచ్యతే
స్యానుే య ధ ణో ము ర్భక్త లం మతం॥
వలం హాజే దా నిష్ణాతః శివతత్వ ః
బ్రహ్మాది స్థాన విముఖో భక్తో మాహేశ్వరః స్మ ః॥
మనః ప్రసాద సిద్ధ్యర్థం నిర్మల జ్ఞాన కారకం
శివప్రసాదం స్వీకుర్వన్ ప్రసాదీత్యేష కథ్యతే॥
లింగం చిదాత్మకం బ్రహ్మ తచ్ఛక్తిం విభావయన్
త ప లింగ విజ్ఞానీ ణ ంగీతి కథ్యతే॥
వ రమణే యస్తు శి భ ం విభావయన్
దన విముఖః సోఽయం జ్ఞాతః శరణ నామవాన్ ॥
ప్రా లింగాదియోగేన సుఖాతిశయ మేయివాన్

శరణాఖ్యః శివేనైక్యభావనా దైక్యవాన్ భవేత్॥

ఎవని యందు నిజమైనశివభక్తి యుత్పన్నమై యున్నదో, అతడు భక్తుడనబడును. సహజ దానమునందు నిష్ఠ గలవాడు, శివాసక్తుడు, బ్రహ్మాది స్థాన విముఖుడు అయినవాడే "మాహేశ్వరు" డనబడును. ఈ మహేశ్వరుడు [illegible] ప్రసన్నత్వమై నిర్మలజ్ఞాన కారణమైన [illegible] ప్రసాదమును స్వీకరించు [illegible] ప్రసాది యనబడును. పరశివబ్రహ్మము చిత్స్వరూపుడనియు, ఆ [illegible] బ్రహ్మము [illegible] గల శక్తియు ప్రాణస్వరూప మనియు [illegible] ప్రసాది [illegible] "ప్రాణలింగి" యనబడును. తన పతినిగాక పరపురుషులందు విముఖురాలగు [illegible] ఎవడు తనను శివుని విషయమునందు సతిగా భావించి [illegible] దేవతలు [illegible] నందు విముఖుడగునో ఆ ప్రాణలింగియే "శరణు" డనబడును. [illegible] ణలింగాది యోగముచేత సుఖాతిశయమును పొంది శివో[illegible] భావనచేత వునియందు ఐక్యమును పొందుట వలన "ఐక్యు" డనబడును. [illegible] సిద్ధాంత శిఖామణియందు శ్రీ రేణుక భగవత్పాదాచార్యులవారు షట్స్థల స్వరూపమును నిరూపించి యున్నారు.

షట్‌స్థల సామాన్య లక్షణములు

సదాచార శ్శివే భక్తి ర్లింగజంగమయో [illegible]

లాంఛనే శరణే భక్తి ర్భక్త [illegible] ముత్తమః॥ ౧

సదాచారము, శివునియందు భక్తి, లింగ జంగములందు ఏకభావము, శివలాంఛన యందనురక్తి గలిగియుండుట ఇవియే భక్తస్థల లక్షణములు.

పరస్త్రీయాం పరార్థేషు చ వర్జయన్ భావను మాన్

లింగ నిష్ఠా నియుక్తాత్మా మాహేశ్వర మహోజ్వలః॥ ౨

పరస్త్రీని, పరద్రవ్యమును వర్జించుచు పరను భావము లవాడయి లింగనిష్ఠ యుక్తాత్ముడగుటయే మాహేశ్వర లము [illegible] లక్షణము.

లింగార్పిత పదార్థం చ [illegible]భోగీ లింగమోహితః

అనర్పిత వివర్జీ చ ప్రసాదస్థల ముచ్యతే। 3

లింగమోహియై లింగార్పిత పదార్థములను భుజించుచు లింగానర్పిత పదార్థము విడుచుటయే ప్రసాదిస్థల లక్షణమని చెప్పబడినది.

వాయుప్రాణగుణె లింగం లింగ ప్రాణ సమాహితః
సుఖదుఃఖోభయం నాస్తి ప్రాణలింగ లం భవేత్॥ ౭

ప్రాణవాయువు గుణమునందు లింగమును భావిం లింగ ణ సమాహితుడై సుఖ దుఃఖములు రెండు లేనివాడై యుండుటయే ప్రాణ ంగ ల మగును.

పతి లింగం సతీ చాహం హృదియుక్త స్స్వయం ప్రభుః
ప్రాపంచిక సుఖం నాస్తి శరణ ల ముత్తమం॥ ౫

ఆత్మాంతర్యామియైన పరమా డు తా లింగస్వరూపమైన మగడు, నేను భార్యనని లౌకికసుఖము లేనటు ంటివాడే శరణస్థలుడు ఈ లమే ఉత్తమమైనది.

షడూర్మయ శ్చ షడ్భావా నాస్తి చాష్టవిధా నం
నిభావో నిజలింగైక శ్శిఖి కర్పూర యోగవత్॥ ౬

డూర్ములు, షడ్భావములు అ విధా నములు లేక భావశూన్యుడై శిఖి కర్పూర సంయోగమువలె నిజలిం క్యుడగుటయే ఐక్యస్థల లక్షణము. కనుక ఈ షట్స్థల లక్షణయుక్తుడైనవాడే వీరశైవుడన బడును: కనుక అట్టి షట్స్థల ములయొక్క సవిస్తార విచారము జేయవలయును.

అంగస్థలము

భ క్త లము.

నిజమైన శివభక్తిగల మానవు భక్తు నబడును. ఆ భక్తుడు అనుష్ఠింపదలచిన ధర్మముల ఉపదేశమే భక్త మనబడుచున్నది. బహు జన్మములందు జేసిన పుణ్యములచేత పాపసమూహము నశించి జీవుడు శు ంతఃకరణయుక్తుడగును ఆ శుద్ధాత్ముడయిన జీవుడు శివ జీవోభయ భేదాభే ములను తెలిసినవాడంౘు తనజీవత్వమును శివతత్వమునందు ఏకీభవించుటకై ప్రయత్నించును. జీవులు తమ తమ కర్మానుసారముగ అన్యయోనులయందు జనించి, జాతి ఆయుష్య సుఖ దుఃఖ ఇత్యాదులచే పీడితులగుచురు యని ఈ కర యంత్ర నియంత్రితమైన ఈ ంసార చక్రమునందుండి దాటు ప్రయత్నము జేయును. ఈ నిత్యపరివర్తనము
77 ందుచున్న శరీరసంబంధ జడపదా ములు నేనుగానని తెలిసి ఆత్మమాత్రము నాశరహితమైనదని తెలిసి, నితా నిత్య వివేకియై, అ నాత్మ జ్ఞానియై జీవుని కన్న ప్రేరకుడయి యున్న ఈశ్వ డు భిన్నమైయున్నా ని జీవాత్మ పరమాత్మ

స్వరూపమును తెలిసి, ఈ నశ్వరమైన సంసారమునందు హేయబుద్ధిగలవాడయి, ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవికములను తాపత్రయములను దూరము చేయుటకై మార్గాన్వేషణను చేయనారంభించును. సుతదారాది బంధువ మిత్రాదు లన ప్రేయోమయములు మాత్రము కాని తెలిసినవాడగు, సమస్త వస్తువుల యందును అనిత్య బుద్ధి గలవాడయి ప్రకృష్టమైన వైరాగ్యమును అవలంబించును. ఇట్టి వానికే పరశివబ్రహ్మమునందు శ్రద్ధ పుట్టును. ఆ నిర్మలాత్మకుడు శ్రద్ధాన్వితుండై, జగత్సంసార దుఃఖనివారకుడయిన, చంద్రచూడామణియైన శివునియందు శుద్ధభక్తి యుత్పన్నమగును.

ఈ సంసార విముక్తమనస్సు గలవాడు నిర్మలాంతఃకరణ యుక్తుడై, సదసద్వివేకము గలవాడై, విరాగియై యున్న సాధకుడు సత్యవాదియై శివాద్వైత సిద్ధాంత తత్త్వ జిజ్ఞాసువై, విషయవిభ్రమముక్తుడై, శివపర నిష్ఠుడయి, సుస్నాతాచారమార్గుడై, శివధ్యానాసక్తుడై, శాంతుడై, శివస్వరూప [illegible]డై, భస్మ, రుద్రాక్ష శివలింగధారణ యుక్తుడై, శివలింగపూజానిరతుడై, లింగాంగసామరస్య స్వరూప [illegible]డై, శివాద్వైతనిష్ఠుడై, శివాగమసిద్ధాంత ప్రతిపాదిత సాధనపరిణా గ్రగణ్యుడై యున్న సద్గురువు నాశ్రయించును.

ము యందు ప్రీతి, సంసారమునకు ద్వేషము, శివభక్తులయందు భక్తి, శైవ శాస్త్రములందు శ్రద్ధ ఇత్యాది గుణవిశిష్టుడైన శిష్యుని శివశక్తిపాతత్వమును పరీక్షించి ఆ సద్గురువు శిష్యునకు శివదీక్ష యను సంస్కారము చేయును. ఈ సంస్కారముచే శిష్యునికి అజ్ఞానతిమిరనాశకమైన శివజ్ఞానము బోధింపబడును. ఈ దీక్ష మూడు విధములైనది. వేధాదీక్ష, మంత్రదీక్ష, క్రియాదీక్ష. శ్రీగురువు యొక్క కృపాకటాక్ష వీక్షణ మాత్రమున హస్తమస్తక సంయోగము చేత ఏ జ్ఞానక్రియాత్మక తత్త్వసమావేశము ఉత్పన్నమగుచున్నదో అది వేధాదీక్ష యనబడును. శివ పంచాక్షరీ మంత్రోపదేశమును చేయుటయే మంత్ర దీక్ష యనబడును. పంచకలశముల నిర్మించి దీక్షాంగభూతక్రియలచే యుక్తమైనదే క్రియాదీక్షయనబడును. ఇ త్రివిధదీక్షలను గావించి ఆ సద్గురువు శిష్యునకు లింగధారణముగావించును. తర్వాత ఆ లింగముయొక్క తత్త్వమును, పూజాక్రమమును, ధారణమహిమను బోధించును. ఈగురుదత్త లింగము ప్రాణలింగమే యయ్యు, ఈ లింగమును తన ప్రాణమువలెనే కాపాడి ఎల్లప్పుడు త్రికాల

